

## చలచిత్ర కథలు

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

"దిగలేవా?.. ఒక కథ చెబుతానువిను" అన్నాడు నరసన్న నవ్వుతూ.

.. ఇలాగే ఓసారి తంజావూరునించి చలనచిత్ర రాజధానికి ఒక రైలు పరిగెడుతోంది. అందులో ఒక ప్రముఖదర్శకుడు ఉన్నాడు. ఒక "మామూలు ముఖ" నటుడు కూడా ఉన్నాడు, చెప్పలేము గదా ఏ ముఖం వెనక ఎంతటి మహానటుడున్నాడో

"మరేండి ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు అన్నాడు. వెనకటికొక మహాకవి" అన్నాడు రాజు తకిమని.

"భేష్. నువ్వు మామూలు డైలాగులే కాదు అడిషనల్ డైలాగులు కూడా రాయడానికి పనికొస్తావు నేచెప్పలే? నీకాశక్తి ఉన్నట్టుందని?"

"థాంక్యూ సార్. చిన్నప్పట్నించీ డైలాగులంటే నాకు చాలాయిష్టం. అవే నాజీవిత లక్ష్యమండి. అవిలేంగే బతకలేనండి . ఓకోసారి అర్ధరాత్రి గబుక్కున డైలాగులు రాసేస్తానండి ఏమిటో మా వూళ్లో నాగయ్యగారు ఊహూ మెచ్చుకునేవారు. మీరు డైలాగ్సులు రాయాలండీ అసలందుకే పుట్టారండీ అని" అన్నాడు రాజు వినమ్రత ఉట్టిపడేలా,

"ఎవరూ? నేనా" అన్నాడు నరసన్న తుళ్లిపడి.

"కాదు. నేనండి"

"నాన్సెన్స్ నేనెందుకు పుట్టినట్టు, మరి?"

"మీరు అడిషనల్ డైలాగు రాస్తానన్నారుగా?"

"గ్రాండ్! నీది బలే చురుకైన బుద్ధి సుమా అసలు ఇవాళ సినేరియోలు రాసేవాళ్లెంతమందికి ఇంత దారుణమైన చురుకుతనం ఉంది?" అంటూ.

"ఒక్కడిగూడా లేదుటండి. మా ఊళ్లో నాగయ్యగారు చెప్పారు. అందరూ ఉత్తిమప్పులుటండి. నువ్వొక్కడివే జీనియసువోయ్ అన్నారండి."

"ఎవరు నేనా?" అన్నాడు నరసన్న మళ్ళీ తుళ్ళిపడి

"కాదు నేనండి" అన్నాడు రాజు వినయ వేషం వేసుకుని

"మరి నేనెవణ్ణట?"

"మీరు అడిషనల్ డైలాగురైటరన్నారు కదండీ ఇంకోటి. నాగయ్యగారు మీకు తెలీగుగా అందుకని ఆయన చెప్పేవి నన్ను గురించేండి."

"ఏనాసరే నేనుకూడా జీనియస్ నే"

"పోన్లెండి మనిద్దరం జీనియసులమే"

"రైటో. అలా సర్దుకుపోవాలి గుత్తి

## ఎస్. పార్థసారధి

తీసుకుంటే ఎలా? మనిద్దరం జీనియసులమే చూట్టానికి వేరే వేరేగాఉన్నా అసలు జీనియసులమే ఇందాక డైలాగు చెప్పావు ఏమిటదీ ఉప్పుగురించి దాన్ని తిరగేస్తే మనం."

"మరేండీ"

"అన్నట్టు అ ఉప్పు డైలాగు మనకన్నా ముందరే ఎవడో రాశాడన్నావు ఎవడు వాడు?"

"వాడాండి వాడిపేరు పోతన్న అండి"

"ఐసీ ఇదివరకు ఎన్ని పిక్చర్లకి రాశాడు?" ఇదెందులో పెట్టాడు?" బావుంది లిరికల్ బ్యూటీవుంది. అందుకే అడిగాను రేపు నేను తెలుగు పిక్చర్ కిరాస్తే వాడుద్దామని" అన్నాడు నరసన్న గంభీరంగా.

"ఆయన ఏ పిక్చరుకి రాసినట్టే లేదండి కాని, ఓ పిక్చర్ లో వేశాడు. దాని పేరు కూడా పోతన్నే అనుకుంటా."

'ఐసీ' అన్నాడు నరసన్న.

ఈ సంగతి ఆయనకి నచ్చలేదనిరాజుకి అనుమానం వేసింది

"వేమన్న" అనుకుంటానండి వున్నాడు గబుక్కున ఉత్సాహంగా.

"వేమన్న కానీ ఇంకేమన్నా కానీ ఐవిల్ యూజ్ దిడైలాగ్. నేను దీనిని వాడుతాను. ఇది బాగుంది. నువ్వేమన్నా సరే"

"నేనేం అంటానండి నేను హీరో ఛాన్సు దొరక్కపోతే, డైలాగులు రాద్దామనుకున్నాను. ఈలోగా వాడనులెండి"

" అన్నట్టు ఛాన్సులగురించి కదు మాట్లాడుకున్నాం? వడివేలు కథ చెప్ప బోయాను

### వడివేలు కథ

" అదేఓరోజున రైలుపరుగెడుతోంది మెద్రాసుకి అందులో ఒక పెద్ద డైరెక్టరు ఉన్నాడు. మన కథకి సదుపాయంగా ఉంటుందని సెకండు క్లాసులోనే ఎక్కాడు అందులోనే ఈ వడివేలూ ఎక్కాడు. అతడు రైలుగుమాస్తా ప్లాసులూ అవీ దొరుకుతాయి నాటకాల్లో దారుణంగా నటించేస్తూ ఉంటే చూసి అతని స్నేహితులంతా, మెద్రాసుపోయి సినిమాల్లో చేరిపోరా బాబూ అని పోరారు. అందుకని సెల్లాళ్లు సెలవు పెట్టి, పెళ్ళానికి నచ్చచెప్పి, ప్యాసు పుచ్చుకు రైలెక్కాడు

డైరెక్టరు అతన్నిచూసి అనుమానపడి ఇది సెకండుక్లాసు అన్నాడు

ఔను తెలుసు అని అరవంలో అని, కాస్త వెటక్క నభినయించి ఎక్కిపోయాడు వడివేలు. సరే రైలు కదిలింది.

కదుల్తూ ఉండగా ఎవరో వచ్చి డైరెక్టర్ని పలకరించి ఈ పిక్చర్ ఐపోగానే మళ్లీరండి అని చెప్పి వెళ్లిపోయారు

మీరు డైరెక్టర్లా అన్నాడు వడివేలు హడలిపోయి

'కాదు నేను ఒకణ్ణే డైరెక్టర్ని' అన్నాడు డైరెక్టరు కొంచెం ఈసడింపుగా.

(53-వ పేజీ చూడండి




(గతసంచిక తరువాయి)

వరహాలరాజు మొహం ముత్యం అంత అయిపోయింది

దిగాలుగా తలవంచుకున్నాడు

సినిమాలో ఇలాంటి సీను వస్తే నేపథ్యగీతం రావాలి.

నా, ఇంతేజీవిత మింతేనా, ఈ జీవిత మింతేనా అని మాధవపెద్ది సత్యం, కొండొకచో ఎం. ఎస్ రామారావూ, రాజా వరిభాషలో "ధణుతెగర గొట్టేలా" పాడాలి.

వరహాలరాజు తలవంచుకుని చాలాసేపు చూశాడుగాని అతనికి అలాటి సదుపాయం జరగలేదు. ఇక తప్పదని తనే పెదిమలు కదలేదా మనుకుంటున్నాడు

అంతలోకి హఠాత్తుగా "ఇంతేలే-జీవిత మింతేలే-ఈ జీవిత మింతేలే-ఈ నీ జీవిత మింతేలే" అన్న పాట-లేక మాట, కొత్త కఠినంగా వినబడింది.

"ఛీ వరస తప్పింది గొంతు బొంగురు పోయింది" అనుకుని పాడిదగ్గుతో సర్దుకున్నాడు రాజా

అయినా ఆ పాట వినబడింది! తల ఎత్తాడతడు.

ఆత్మహత్యకి ప్రయత్నిస్తూన్న హీరోయిన్‌ని ఆపడానికి వచ్చే సినిమా సాధువులా నవ్వుతున్నాడు వరసన్న. అతని పెదిమలు కదులుతున్నాయి.

'ఓహో ఈయనా పాడుతున్నాడు ఇంకో నేనే ననుకున్నాను నయం' అనుకున్నాడు రాజా. అనుకుని, "ఓమీరా!" అన్నాడు

"మీరా కాదండి మా ఘంటసాలదే అనుకుంటా.. తెలుగు సాంగు" అన్నాడు వరసన్న రాజుని అపార్థం చేసుకుని.

"మీరా ఎవరూ?" అన్నాడు రాజా.

"మీరా అంటే ఎం. ఎస్ సుబ్బులక్ష్మి కదండి బ్యూటిఫుల్‌గా పాడింది. నేను పాడింది అదిగాదులెండి తెలుగూనే పర్షుపు సాంగు మీకు తెలిసుండాలే. మీ ఫేసు మీద చాలా ఫీలింగు కనబడితే పాడాను."

## ఎస్. పార్థసారధి

రాజా సిగ్గుపడిపోయాడు "ఎప్పుడూ అంతేనండి నా ఫేసుమీద మంచి ఫీలింగులు ఉంటాయి ఇప్పుడు పాడింది మీరన్న మాట."

"నా పేరు మీరన్న కాదు వరసన్న... మీకు తిగులుగా ఉంటే ఉందికాని, అలా పరాగ్గా మాటాడి నా పేరు మార్చకండి" అన్నాడు వరసన్న కొంచెం చిరాగ్గా.

"మీరు నన్నర్థం చేసుకోటం లేదు వరసన్నా"

"ఏవయ్యోయ్! ఎక్కడేనా బావగాని వంగతోటదగ్గిర కొదన్నారు. ఈ సినిమా డైలాగులు బాగానే ఉన్నాయికాని నాకు టోకరా ఇవ్వడానికి కాదకు. మళ్లీ చెబుతున్నా స్పష్టంగా. ఇందాక నేపరుషుపుసాంగు పాడింది. మీరా కాదు; మీరన్నా కాదు. నేను నాపేరు వరసన్న బోధపడిందా?"

"పడిందండి"

"సరే ఇంక అలా ఏడుస్తున్న పోజు మార్చెయ్యి ఎందుకలా బెంగపడడం?"

"మీరు చెప్పినకథలు వింటే, భయం వేస్తోంది డబ్బాయించడం కొంచెం కూడా చేతకాదుగదా, ఈ 'పాపం పసివాడు' ఎలా ధాన్ని సంపాదించగలడాఅని ఏడుపొస్తోంది. అన్నాడు రాజా వినమ్రుడై నవ్వుతూ.

వరసన్న పకపకనవ్వేసి, రాజా భుజంమీద చరిచాడు

'మరేం ఫరవాలేదు తప్పక పైకొస్తావు. ఏడుపొస్తోంది అన్నమాటని నవ్వుతూ సినిమాటిక్‌గా,స్టయిలిష్‌గా చెప్పగలిగావంటే నువ్వే మన్నా సాధించగలవు. నోసలు నిజంచెబితే నోరు అబద్ధం చెప్పాలన్నారు ఆసదుపాయం కోసమే దేముడు మనకి నోరు సప్లయిచేశాడు కదా నోరు నిజంచెబితే నొసలబద్ధమాడాలి. నీకీవిద్య వచ్చింది. వస్తా! భయపడకు. ఇంక ప్రపంచతంత్రం కొస్తా నేర్చుకుంటే నీకు ధోకాఉండదు" అన్నాడు వరసన్న గంభీరంగా

రాజా నొసలే ప్రశ్న అడిగాయి. అదేమిటని.

## ప్రపంచతంత్రం

పంచతంత్రంలో వలెనే ప్రపంచతంత్ర మును నైదుభాగమ్ములు అన్నాడు వరసన్న.

"మళ్ళీ నామీదకోసం వచ్చినట్టుంది. మనిద్దరికీ అరగని తిరగలి భాషలో పడ్డారు అన్నాడు" రాజా.

"ఫరవాలేదు ఏం ఈ అయిదూ ఏమిటంటే-ఒకటి. నోటితో మెచ్చుకుంటున్నా నొసలతో వెక్కిరించి "ఆత్మ గౌరవం" నిలుపుకుంటూ, పబ్బం గడుపుకోవడం.

రెండు; నోటా నొసటాకూడా దాత




# ఆరోగ్యమునకు అతి సులభమార్గము



మీ బిడ్డలు యిష్టముతో పాలు సేవించే విషయమై యిక మీరు శ్రమ పడనక్కర లేదు. బ్రౌన్ అండ్ పోల్సన్ కస్టర్డ్ పొడరుతో తయారు చేసిన మీగడ పదార్థము వారికి చాలయిష్టము. అందులో ఆరోగ్యధాతువులు వున్నవి యిది మీరు పాలతో తయారు చేయండి. యిది పరిశుద్ధమైన శాఖాహార వుత్పత్తి.

ఉచితం— అగ్ర శాసతోమున్న "అనేక మంచి తినుబండారములు" అను ఉల్లాస ప్రేరేపకమైన క్రొత్త వింటివంటల చిన్న పుస్తకము మీ పేరు, చిరునామాతో, పోస్టు ఖర్చుల నిమిత్తం రెండు అణాలు లేక పదమూడు నయాపైసల తపాలా బిళ్లలను పంపుచూ దిగువ చిరునామాకు వ్రాయుడు

కార్న్ ప్రాడక్ట్స కో., (ఇండియా) ప్రయివేట్ లి.,

పోస్టు బాక్సు నెం. 994, బొంబాయి.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

ణంగా మెచ్చేసుకోవడం.

రెండిటా—అనగా ద్వికరణ శుద్ధిగా అసహ్యించుకుని ఆ సంగతి చెప్పడం

'త్రికరణశుద్ధి' అన్న మాట కరించి పట్టించుకోకూడదు మనసావాచా ఒక పద్ధతిలో నడుచుకున్నా, క్రియచేత స్వతంత్ర విధానాలు అనుసరించడం.

ఐదవదీ ఆఖరుదీ ఏమిటంటే శత సహస్రాధిక ముఖాలుగల టోకరా కళను కూలంకషంగా వంటబట్టించుకుని, జీవితానికి పటించి కథ నడపడం టోకరా అంటే చెడ్డపని అనుకోకు అవసరాన్నిబట్టి ఆ మహావిద్యని వాడితే తప్పులేదు అబద్ధం ఆడడానికి లైసెన్సు ఇచ్చిన ఛాన్సులు ఎన్ని ఉన్నాయో జ్ఞాపకం ఉందా వారి జాతులందు వైవాహికములందూ అంటూ ఎవడో ఒక లిరికల్ డైలాగు రాశాడు చూడు. అది రాసుకొచ్చి కంఠతాపట్టేయ్. ఒంటికి మంచిది.

ఏం? ఇప్పుడు ప్రపంచం తంత్రం అనే హెడ్డింగుకింద ఒక టోకరాసురుడి కథ చెబుతాను విను: అన్నాడు నరసన్న.

## టోకరాసురోపాఖ్యానము

"పూర్వము హాలీవుడ్డు అనే గ్రామంలో హరనాథ్ బాబా అనే అసహాయ శూరు డుండేవాడు "

"అదేమిటి మేష్టారూ-హాలీవుడ్ లో హరనాథ్ బాబా యెలా ఉంటాడండి? మీ బొందలా ఉంది."

"ఎందుకుండడు యతికోసం చచ్చినట్టు పుచ్చిన దుక్కలా ఉంటాడు. ఎదో ఇంక తెలుగు పిక్చర్ లకి డైలాగులు రాయాలి కదా. అలవాటై పోయింది పోన్లే. హాలీవుడ్ లో హారిసన్ అనేవాడున్నాడు"

ఇంకా ఉన్నాడాండి

"ఇప్పటి సంగతి కాదు పదిహేనేళ్ల క్రితం ఉన్నాడుట దరిమిలా ఉండడం మానేశాడేమో తెలీదు" అన్నాడు నరసన్న.

"వాడేం చేసేవాడంటే-" అని కొనసాగించాడు నరసన్న.

అంతలోకే స్టేషనువచ్చింది.

"చూడు బ్రదర్, నీపేరేమిటి" అన్నాడు నరసన్న కథనుఆపి.

"రాజు" అన్నాడు రాజు.

"భేష్ రైలాగ్గానే వెళ్ళి మనిద్దరికీ కాస్త టిఫినూ కాఫీ, ఓపెట్టె సిగరెట్లు కొట్టుకొచ్చేయి. నేనో రూపాయిస్తాలే అలా చూస్తావేం కథని మాంఛి రసపట్టులో

(56-వ పేజీచూడండి)

# అంటార్కిటికాలోని అమూల్య జీవకోటి

(31-వ పేజీ తరువాయి)

చేస్తాయి.

## వెడెల్ సీల్స్

వెడెల్ సీల్స్ అనేరకం జంతువులకు కొన్ని అపూర్వలక్షణాలున్నాయి. ఇవి మంచు అడుగున శీతకాలపు రాత్రిళ్ళ కటిక చీకటిలోనైనా దారికనుక్కొని ప్రయాణం చేయగలవు. ఎలా తెలుస్తుందో వాటికి, ఎక్కడెక్కడ చేపలగుంపు లుంటాయో అక్కడక్కడికి సూటిగాపోయి మింగేస్తాయి. మంచు అట్టడుగున తిరుగుతూ, ప్రతి 15 నిమిషాలకీ సరిగ్గా ఎక్కడ రంధ్రాలు ఉన్నాయో అక్కడికిపోయి గాలిపీల్చుకుని మళ్లీ తమ దారిన తాము పోతూవుంటాయి. ఎక్కడ రంధ్రా లున్నదీ అవి ఒకసారి చూసి గుర్తుపెట్టుకుంటాయని కాదు. మనం ఒకచోట మంచులో పెద్ద రంధ్రంచేస్తే కానేపటికల్లా అక్కడొక సీల్ మంచు అడుగునించి తయారవుతుంది.

గబ్బిలాలు రాత్రిళ్ళ ప్రతిధ్వనినిబట్టి దారి కనుక్కుంటాయి. ఈ సిద్ధాంతం జలాంతర్గాములను కనిపెట్టి భగ్నంచేయడానికి యుద్ధాల్లో ఉపయోగపడుతోంది. అదేవిధంగా సీల్స్ మంచుఅడుగున చీకట్లో దారి ఎలా కనుక్కుంటాయో తెలిస్తే ఆ సిద్ధాంతం మనకు శాంతికాలంలోనూ, యుద్ధకాలంలోనూ కూడా ఉపయోగపడవచ్చు.

అంటార్కిటిక్ సముద్రంలోని అనంతమైన జీవకోటివలన అనేక అమూల్య పరిశోధనలు జరగడానికి వీలున్నది. ఆ సముద్రంలో కొన్నిచోట్ల లోతు రాత్రి ఒకరకంగాను, పగలు ఒక రకంగాను ఉంటున్నట్లు అమెరికన్ నావికులు కనుక్కొన్నారు. పగలు 1800 అడుగులు లోతుఉంటోంది. రాత్రి నేలమట్టం పైకి వచ్చేస్తోంది. ఈ మట్టం సమంగానే ఉందిగాని మిట్టపల్లాలుగా లేదు. దీన్నిబట్టి అక్కడ చేపలు, పురుగులు, మొక్కలు దట్టంగా కట్టకట్టుకుపోయి ఉండవచ్చునని, ఆ చేపలు, పురుగులు వగైరా ప్రాణికోటి పగటిపూట సూర్యరశ్మికి జడిసి లోతుకుపోయి, రాత్రిళ్ళ పైకి వస్తుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

అక్కడ జీవశాస్త్ర పరిశోధనలు చేయడానికి చాలా అవకాశా లున్నాయి. బహుశా కొత్త రకాల ఔషధాలు, ఆహారం లభించవచ్చు. వివిధ శాస్త్రాలలో పరిశోధనలకు, ప్రయోగాలకు అంటార్కిటికా ప్రకృతి సిద్ధమైన పరిశోధనాలయం లాంటిది.

★

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

(12-వ పేజీ తరువాయి)

ఆపేశానని నిరుత్సాహంగా ఉందా ?"

"మీ రింకా మొదలెట్టలేదుగా" అనుకుంటూ, "ఔను మరే" అంటూ నవ్వాడు రాజు.

రైలాగింది. రాజు మరచెంబు పట్టుకు వెళ్లాడు కాఫీకోసం.

బీదలకు అంబలిదానము చేస్తున్నవాడి తరహాలో అక్కడి హోటేలువాళ్లు చాలా తీవిగా చిరాగ్గా. సరుకు లమ్ముతున్నారు.

తను తిని. గురూజీకి ఫలహారం కటించే వరకు రైలు కూతకూసింది. ఉరకలూ పరుగులుగావచ్చి పెట్టెలో ఎక్కిపోయాడురాజు.

నరసన్న లేడు.!

ఏడీ! నరసన్న! అని ఆశ్చర్యపడ్డాడు. రాజు.

"అన్నా నరసన్నా లేవా ఇక లేవా" అనే పాట పాడబోయి, ఈలోగా వచ్చేస్తాడేమోనని ఓ క్షణం తటపటాయించాడు రాజు.

"మీ బాబాయిగారు అర్జెంటుగా రైలు దిగి వెళ్ళారండి ఎవరో ఫ్రెండు కనబడితేను" అన్నాడు అసింటా కూచున్న రైల్వే బైరాగి లాలనగా నవ్వుతూ.

"మా బాబా యెవడు? మధ్య నువ్వెవడు? అంటూనే అప్రయత్నంగా వంగి బల్లకిందకి తొంగి.చూచాడురాజు.

పెట్టె గల్లంతు!

"హరినీ!" అన్నాడు రాజు హడావుడిగా.

"ఆయన మీ బాబాయికాదా? నేఅనుకున్నాలెండి. ఆ హడావుడి చూసి. పాపం మీ పెట్టె తీసుకుపోయి ఆయింది వదిలేశాడు కాబోలు. ఆ పక్కకి చూడండి" అన్నాడు బైరాగి.

దానికి తాళం గీళం లేవు. రాజు ఆ పెట్టె తెరిచాడు.

సుమారు రెండువీశల న్యూస్ పేపర్లూ, రెండు మూడు కాళీసీసాలూ అందులో ఉన్నాయి.

రాజుకి నోట మాటరాలేదు. 'కథన్నా పూర్తిచెప్పివిగాదు నరసన్నా' అన్నాడు మెల్లిగా.

'ఆయన చెబుతున్న కథ ఏమిటండి ?' అన్నాడు రైల్వే బైరాగి.

"బకాసురోపాఖ్యానంట." అంది రాజునోరు; నీకెందుకు అన్నాయి. అతని నొసలు.

"అదే ఇది" అన్నాడు బైరాగి బీడీ ముట్టిస్తూ

★

ఇంకా వుంది.

# కొత్తరకం తెలుగు టైప్ రైటర్

(6-వ పేజీ తరువాయి)

త్రం, తత్సంబంధమైన ఇతర యంత్ర సాధనాల విషయంలో ఇంకా పరిశోధన సాగిస్తూనే ఉన్నాడు.

తెలుగుముద్రణ విషయంలోకూడా పరిశోధన జరుపుతున్నాడు. చేతితో అక్షరాలు కంపోజుచేసే ముద్రణాలయాలలో ఉండే తెలుగు అక్షరాల కేసులకు మామూలుగా దాదాపు 700 ముద్రలుంటాయి. వాటిని 300 కు తగ్గించవచ్చునని శ్రీ రావు సూచించాడు. మోనో టైపు కాస్టింగ్ విధానంలో కూడా కొన్ని మార్పులను సూచిస్తున్నాడు. వీటివల్ల అనేక భారతీయ భాషల ముద్రణ విషయంలో ప్రగతిని సాధించగల అవకాశం కలుగుతుంది.


రాజమహేంద్రవరంలో శ్రీ పిఠాపురం కుమారరాజాగారు ఏర్పరచిన టైపురైటింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థిగా చేరిన నాటినుంచే శ్రీ రామచంద్రరావుకు వీటిపట్ల ఆసక్తి కలిగింది. ప్రస్తుతం వాడుకలో ఉన్న తెలుగు టైపు మిషన్ కీబోర్డును కనిపెట్టి, తయారుచేయించింది శ్రీ పిఠాపురం కుమారరాజాగారే.

1940 సంవత్సరంలో తెలుగు టైపు హైయ్యరు పరీక్షలకు కూర్చొన్న మొదటి జట్టు విద్యార్థులలో శ్రీ రామచంద్రరావు ఒకడు. ఆసందర్భంలో రాజమండ్రి ట్విన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారు శ్రీ రావు టైపులో సాధించిన వేగానికి ప్రశంసా చిహ్నంగా ప్రథమబహుమానం ఇచ్చారు.

రాజమండ్రిలో విద్యార్థిగా ఉన్నప్పటినుంచి కూడా శ్రీ రామచంద్రరావు ప్రస్తుతం వాడుకలో ఉన్న టైపు యంత్రంలో గల లోపాలను గురించి, చేయదగు మార్పులనుగురించి సదా ఆలోచిస్తూనే ఉన్నాడు. శ్రీ రావు మద్రాసు ఆలిండియా రేడియో కార్యాలయంలో తెలుగు టైపిస్టుగా మొట్టమొదటగా చేరాడు. ఆతరువాత అమెరికా సమాచార కార్యాలయంలో ఉద్యోగంలో చేరి పనిచేస్తున్నాడు. అప్పటినుంచి తన తీరికసమయాలలో ఈ పరిశోధనకృషి సాగిస్తున్నాడు. అమెరికా సమాచార కార్యాలయంలో ఉద్యోగం చేసుకుంటూనే, ఈ పరిశోధన చేస్తూనే ప్రయివేటుగా పరీక్షకు కూర్చుని శ్రీ రావు బి. ఏ. డిగ్రీ సంపాదించారు. శ్రీ రావులో గల అసాధారణ మేధాశక్తులకు ఇది మరొక నిదర్శనం.

★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



చలచిత్ర కథలు

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

"వీడిదుంపతెగ! వీడి కెప్పుడూ ఒక్కలాంటి వేషాలే దొరకవా. టోకరా కథలు చెబుతూ చెబుతూ నాకే టోపీవేసి మస్కాకొట్టాడే.. ఆ పెట్టెనిండా ఫిలిం స్టోరీలూ, డైలాగులూ, స్టిల్సూ, సినిమాటోగ్రఫీ-అన్నిటికన్న ముఖ్యం త్రీథౌజండ్ సాంగ్సూ ఉన్నాయిగదా. ఇప్పుడెలా?" అన్నాడు రాజు మెల్లిగా

"అవన్నీ మీరు రాసినవే? ఓరిబాబో" అన్నాడు రైల్వే బైరాగి అద్భుత రసాన్ని నటించి

"ఔనండీ నేను చాలా బ్రిలియంట్ ఫెలోని లెండి అన్నీ నేనే రాశాను.. మావద్ద అన్నిరకముల సాంగ్సూ దొరకును.., ఏడిచేవి, నవ్వేవి, జోలపాటలూ, సేపర్టు పాటలూ అన్నీ హోల్ మొత్తం త్రీథౌజంతో ఉన్నాయండి. ఈదొంగపీనుగ వాటితో గబుక్కున, నాకన్న ముందర గొప్పవాడై ఊరుకుంటాడు . ఇంత పచ్చిదొంగ అనుకో లేదు రైల్వే బైరాగిగారూ...వీణ్ణేమన్నాలో తెలీటం లేదు స్వామీ"" అన్నాడు వరహాల రాజు హృదయ విదారకంగారుగా

రైల్వే బైరాగి ఒక్కక్షణం ఆలోచించాడు. తనకు తోచినమాటలు సూచించడానికి.

"పుస్తకాల్లో రాసుకునే మాటలే చాలనేపత్యంలో, దొంగపీనుగ, కంత్రీవెధవ, పచ్చికేడీ, దంగు వెధవ, ఇంగ్లీషులో రాస్కెల్, ఇంకా దుర్మార్గుడు, క్రూరుడు మరీ ఘాటుగా తిట్టాలంటే అప్పులవాడూ, టిక్కెట్టు కలెక్టరు, అనవచ్చును అన్నాడు రైల్వేబైరాగి గుక్క తిప్పుకోకుండా.

గుక్కతిప్పుకోడానికి తెరిపిచేసుకోగానే,

"అయ్యా ఒక చిన్న మంగుళూరుబీడీ- అణా కొరకం ఇవ్వండి" న్నాడు.

రాజు బైరాగికి సలహాలు నచ్చలేదు

"థాంక్యూ మీ డైలాగు బాగానే ఉంది గాని ఘాటుగా లేదు. మాట మాటకీ నూటొక్క అర్థాలుండాలి. సినిమా డైలాగులు మీరు వినలేదు కావును. ముఖ్యంగా ఆస్నెపు డైలాగులికి, ఉండేవి రెండర్థాలే అయినా ఎంత బ్రహ్మాండంగా ఉంటాయని!" అన్నాడు రాజు.

"నీకు నాలుగు చేతులున్నాయిస్మీ" అంటూ భక్తుడు చెబుతుంటే, వింటూ నిల్చున్న విష్ణుమూర్తిలా నవ్వాడు రైల్వే బైరాగి.

"ఎందుకు నాయనా! మానిన గాయాలని, మరచిన ఆశయాలని రేపుతావు." అన్నాడు మందహాసంచేస్తూ. అది కాస్తా అతగాడిగడ్డంలో చిక్కడిపోయినందువల్ల

**ఎస్. పార్థసారథి**

రాజుకి కనబడలేదు. కాని ఇతగాడూ ఇంకో కథ చెప్పి ఇంకేమన్నా ఎత్తుకపోతాడేమోనని భయంవేసింది. అందుకని మాట్లాడకుండా, బైరాగులతో నాకేమిటన్న పోజును అభినయించి, తల అటువేపు తిప్పాడు.

"హుఁ అన్ని పోతేపోయాయిగాని ఎడ్రసులు పోతే ఎలాగ?. " అని గొణుక్కున్నాడు ఉండబట్టలేక.

"ఎవరెడ్రసులు బాబూ-బీడీ ఇచ్చావు గాదు" అన్నాడు బైరాగి కాస్త దగ్గరగా జరిగి ముందుకు ఒరిగి

రాజుకి దుఃఖం, తిక్కకోపం జమిలిగా ముంచుకొచ్చాయి.

"ఎవరెడ్రసులేమిటయ్యా సినిమా స్టార్ల ఎడ్రసులు. ఒకటా రెండా? వందా? యాభయా? వందాయాభయీ. చచ్చి చెడి సంపాదించాను."

"దానికేముంది నాయనా. ఏ సినిమా పత్రికొక్కన్నా కొల్లలుగా దొరుకుతాయి ఈపాటి దానికే ఏటికి బెంగ? ఒక్క బీడీ ఇచ్చావుగాదు" అన్నాడు.

రాజు ఉలిక్కిపడ్డాడు. "మీరు సాంగు రైటరాండి కొంపతీసి?" అన్నాడు.

బైరాగి బాధగానవ్వాడు. "వద్దన్నా నా నాన్నా? నా మానిన ఆశయాలూ, నేమరచిన గాయాలూ ..మళ్ళీ'

"సార్...తప్పుచెబుతున్నారండి మానిన గాయాలూ మరచిన ఆశయాలూ అనాలి... ఇంకోటి. నన్నడిగితే ఆశయాల్లో శకారం తీసిపారెస్తే బెష్టు. గాయాలూ, ఆయాలూ అని న్యూత్రుగా ఉంటుంది." అన్నాడు రాజు.

బైరాగి, 'బాధను అణచుకొనుట' అభినయించి 'విషయమును మార్చ ప్రయత్నించుట'ను నటించి, "ఆఎడ్రసులు దొరకవన్నారు చూడండి......ఎక్కడన్నా దొరుకుతాయిగా.. నా బీడీ డైలాగు మీరు వింటం లేదు" అన్నాడు.

"లేదులెండిసార్...మీరు చెప్పే పుస్తకాలోసినిమావాళ్ళ పేరుఉంటుందికానిఎడ్రసులు సరిగ్గాఉండవు. అంతెందుకు నాకు తెలిసిన ఒక అసిస్టెంటు డైరెక్టరు పేరేసి, అడ్రసు కేరాఫ్ కోడంబాకం హైరోడ్డు అని రాసి ఊరుకున్నారు..."

"అంతేలెండి మీకు తెలిసిన ఆ అసిస్టెంటు ఆ రూటులోనే తిరుగుతూఉంటాడు. పెర్మనెంట్ అడ్రసు అన్నమాట" అన్నాడు బైరాగి ముక్కుపుటాలు ఎగరేస్తూ.

"హాఁ. అలాగాండి. నాకు తెలీదులెండి. నేను ఒకొక్కపత్రికకి ఒకొక్క స్టారు అడ్రసు అడుగుతూ రాసి జవాబు తెప్పించి అవన్నీ పోగేశానులెండి ఎలాగైనా ఎడ్రెసు లేకుండా మెడ్రాసువెళ్ళడం ఎందుకని—"

బైరాగి మాట్లాడలేదు. నిముషం తల వంచుకు ఆలోచించాడు, ఇంకోనిముషం

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

రైలుటాపు వేపుచూస్తూ ఇంకా ఆలోచించాడు. ఆనక రాజు మొహం 'లెవెల్'కి దింపి "ఎవరెడ్రసులు కావాలి మీకు?" అన్నాడు. గంభీరంగా

రాజు బాధగా నవ్వాడు.

"మీకేం అర్చేవారాతీర్చేవారా స్వామీ?" అన్నాడు.

"వాళ్లిద్దరూ ఎవరో నాకు తెలీదుగాని మీరు నామానిన గాయాలూ, మరచిన ఆ (శ) యాలూ రేపారు. ఇంకెందుకు చెబుతున్నా నేనొహ కారక్టర్ యాక్టర్ని లెండి" అన్నాడు బైరాగి బాధగా తలవంచుకుని.

"ఛా!...నాకు తెలిదుసుమండీ. కల్లో కూడా అనుకోలేదు. అయితే మీరూ మెడ్రాసేనన్నమాట ... సినిమాల్లోనే చేరతారా?"

"కాపోతే పెరంబూరు కోచి ఫాక్టరీలో చేరతానండీ? మీరు మరీ ఇదిగాని...బీడి ఇచ్చారుగాదు."

"అయితే మీకు అందరి ఎడ్రసులూ తెలుసున్నమాట—".

బి. ఎ. ప్యాసైనవాణ్ణి ఎ. బి. సి. డీలు వచ్చునా అంటూ చిన్న పిల్లాడు అడిగే ప్రశ్నకి, జవాబులా నవ్వాడు బైరాగి. "ఎ. నాగేశ్వరరావుకి, 38 సారంగపాణి స్ట్రీటు టినగర్, ఎన్. టి. రామారావు 63 బజుల్లా రోడ్డు టినగర్..." అంటూ ఏ బీ సీ డీల వరుసగా ఏకబిగిన ఏకరువు పెట్టాడు.

రాజుకి అతనిమీద ఎవలేని భక్తి తాత్పర్యాలు కలిగాయి.

"నివురుగప్పిన నిప్పులా—" అన్నాడు ఆనందగాద్గదిక స్వరంతో

"విదకపోయిన తీగలా — బీడీ లేదా?" అన్నాడు బైరాగి ఉత్సాహంగా.

"సార్ తీగల డైలాగులు వద్దండి. ఇందాక నాపెట్టి ఎత్తుకుపోయిన వాడితో మాటాడుతూ ఇదే అన్నాను. ఇప్పటికే రెండు తీగలు తగిలాయి వెతక్కండానే. వాటిలో చిక్కడి బోల్తా కొట్టాను"

"అలా భయపడితే ఎలా? సినిమాలో చేరి పైకిరావాలంటే ఎంతధైర్యం ఉండాలి, ఎంతశక్తి ఉండాలి."

"అదేం ఫరవాలేదు సార్, ఒక్కొక్కసారి భయపడ్డవాళ్ళకీ, ఎవరూ తెలీని చిన్నవాళ్ళకీ ఛాన్సులు వస్తాయి. లెండి. దేవికా రాణి కంటబడేదాకా దిలీప్‌కుమార్ పళ్ళ దుకాణం నడిపేవాడట ఆవిడ, అతను మంచి నటుడవుతాడని పసిగట్టి, సిఫార్సు చేసి సినిమా ఛాన్సు ఇప్పించిందట. అలాగే, లైట్‌బాయ్‌గా ప్రవేశించి తారాపథాన బ్రహ్మాండమైన కీర్తి ప్రతిష్ఠ లార్జించి పెద్ద యాక్టర్ ప్రొడ్యూసర్ డైరక్టరయిన రాజ్‌కపూర్—"

"హూఁ...ఈ కథలు అందరికీ తెలుసు. వాళ్ళకి తెలివితేటలూ అదృష్టమూ కూడా కలిసొచ్చాయి. వుత్త తెలితేటలతో ఛాన్సులు సంపాదించిన సూర్‌దాస్ కథ చెబుతా విను" అన్నాడు బైరాగి.

## సూర్‌దాస్ కథ

సూర్‌దాస్ మొదట సూరత్‌లో ఒక దుకాణంమీద రైటరుగా ఉండేవాడు. హఠాత్తుగా పరారై బొంబాయిలో తేలి, అక్కడో ఇంగ్లీషు హోటలులో వెయిటరుగా చేరాడు. నీలాగే డైలాగులూ, సాంగులూ, కథలూ రాసేవాడు తీరిక వేళలో ఇలా ఉంటూ ఉండగా, రోజూ ఆ హోటలుకి కాఫీ తాగవచ్చే ఒక డిస్ట్రిబ్యూటరు కొడుకుతో పరిచయిరి కలిగింది. అదెలాగంటావేమో, ఇంగ్లీషుహోటేలు కదూ మరి. అందుకని, అక్కడ వెయిటర్లంటే మామూలు సర్వర్లులా సామాన్యులు కారు. మాన్యులు. డైలాగు గుర్తుంచుకో బాగుంటుంది ఏం కాఫీ తాగబోయేవారికి కూడా వాళ్ళంటే ఒక రకమైన భయభక్తులుండేవి. వేడ కాఫీ తాగి, పావలా 'టిప్' అంటే బహుమానం ఇచ్చి, అణా ఎత్తు సలాం పుచ్చుకు మురిసిపోతారులే. కాఫీ బాగుండకపోయినా ఫర్వాలేదనుకో. ఈ హోటేలుకి లాలారాం అనే డిస్ట్రిబ్యూటరు కొడుకు రోజూ వచ్చేవాడు. అతను ఫలానా అని సూరదాసు పసికట్టేశాడు. అక్కణ్ణించి అతనికి సకల మర్యాదలూ చేయడం మొదలెట్టాడు. కాఫీ అడిగిన 30 నిముషాలకల్లా కలిపి తెచ్చిచ్చేవాడు. పావలా టిప్ ఇస్తే రూపాయెత్తు సలాంపెట్టి "ఆప్‌కే గులాం జనాబ్" అన్నంత పని చేసేవాడు.

లాలారాం కొడుక్కి ఆనందంపట్టశక్యం కాక, వత్సా వరమడుగు అన్నాడు హిందీలో.

"సినిమా ఛాన్సు" అన్నాడు సూరదాసు దర్జాగా.

"అది తప్పు" అన్న ముక్క అనడం పొరబాటున మర్చిపోయిన ఆ డిస్ట్రిబ్యూటరుకు నాలిక్కరచుకుని, ఇది వీడి అదృష్టంలే అనుకుని, సరే రేపురా మాపురా అని కొన్నాళ్ళు తిప్పి, చివరకు ఒకరోజున తండ్రి ఎదట నిలబెట్టి తన మాట నిలబెట్టుకున్నాడు.

ఇంగ్లీషు హోటలు వారికిచ్చే వాగ్దానాలు అవశ్యం నిలబెట్టుకోవలసినవిగదా!

సరే, లాలారాంగారు అవేళ మంచి హుషారుగా ఉన్నారు. సూరదాసును చూస్తూనే ఏంకావాలన్నారు.

"సినిమా ఛాన్సు" అన్నాడు సూరదాసు ముక్తసరిగా.

"ఎందులో? యాక్టింగా, రాయడమా, ఫొటోగ్రఫీయా, డైరక్షనా? ఏమిటి?" అన్నాడు లాలారాం.

"ఏదేనా సరేండి. అన్నీ చెయ్యగల్ను అందుకే చెప్పలేదు." అన్నాడు సూరదాసు ఠీవిగా.

లాలారాంగారు మురిసి పోయాడు ఈ ఆసామి తెలివితేటలకు. ఫలానా అని చెబితే 'అయ్యో అందులో ఖాళీలేదు' అని చెప్పి తప్పించుకోవడం లాలారాంకు అలవాటు. ఆ సంగతి సూరదాసుకు తెలుసు.

"ఇన్నాళ్ళకి తెలివైన వాడిని చూశాను. నీకేమివ్వడానికీ నాకభ్యంతరం లేదుగాని, కొత్తవాడివి కాబట్టి కొన్నాళ్ళు కథలూ, డైలాగులూ పాటలూరాయి" అన్నాడు లాలారాం.

"పోనీ డైరెక్షన్ చెయ్యమనరాదూ నాన్నా?" అన్నాడు పక్కనేవున్న అతని

(49-వ పేజీ చూడండి)

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం,
(ప్రైవేటు) లిమిటెడ్., మద్రాసు-17.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

(8-వ పేజీ తరువాయి)

కుమారుడు.

"ఏదేనా ఒకటే అనుకో. నాకభ్యంతరం లేదుగాని, డైరెక్టరుకి ఇంకొంచెం ఒడ్డూ పొడుగూ ఉండాలి" అన్నాడు లాలారాం.

ఆతరవాత నాలుగైదు ప్రశ్నలు వేశాడు నిగ్గుతేల్చుకోడానికి.

"సుర్ దాస్ జీ! రామాయణం చదివారా?"

"విన్నానండి. చిన్నపుడు మా బామ్మ ఆకథంతా చెప్పేసింది. అనక, ఇంక చదవడం ఎందుకని ఒరిజనల్ చదవలేదండి."

"వెరిగుడ్ చాలు. బాల్యంనుండీ రామాయణం అంటే అభిమానగ్రంథం అన్నమాట. మీరు డైరెక్టరయ్యాక ఈ పాయింటుకి పబ్లిసిటీ ఇద్దాం. ఇండియన్ కల్చరు ఇపుడు ఫాషన్ లెండి'...సరే వాల్మీకి రాసినవి ఇంకేమన్నా చదివారా?"

"ఏవో చాలా చదివానండి గుర్తులేదు."

"ఫరవాలేదు. మీరు ఇపుడు సినిమా రైటరు. జాగ్రత్తగా ఈ ప్రశ్నకు జవాబివ్వండి. రామాయణం ఎండింగ్‌లో ఏమవుతుంది? సీతదొరుకుతుందా?"

సూర్ దాసు ఆలోచించాడు. "ఏం చెప్పగలమండి. మీరు ఇలా హఠాత్తుగా అడిగితే. స్క్రిప్టునిబట్టి ఉంటుంది."

"ఒకొక్క జపాన్‌చిత్రాన్ని లేక ఇటాలియన్‌చిత్రాన్ని ఎన్ని ఇండియన్‌ఫిలిములకి వాడొచ్చు?"

"కనీసం ఆరు కథల్లోకి లాగొచ్చునండి" అన్నాడు సూర్ దాస్ వినమ్రత ఉట్టిపడేలా.

"వండ్రఫుల్" అని ఎగిరి గంతెయ్యబోయాడు లాలారాం. మనిషిలావైనందువల్ల అది సాధ్యపడలేదు.

"ఒక సీనులో హీరోయిన్, తల్లిని లాగి లెంపకాయ కొడుతుందనుకో. అప్పుడేం జరగాలి?"

"భోరున ఏడుస్తూ మీదపడి కౌగలించుకోవాలండి. అదయిపోయాక పాట పాడొచ్చు."

"బ్యూటి...సోషల్ పిక్చర్‌లో కొయిమాక్సు సీనులో తప్పకుండా రావాల్సిన డైలాగు ఏమిటి?"

"శైరో...అండి"

"సెబ్బాస్...అన్నట్టు అబ్బాస్ ఎవరు?"

"'రాహి' సినిమాకి స్టోరీ రాసినవాడు"

'మళ్లీ సెబ్బాస్ అంటున్నాను. అని విన్న తక్షణం బుక్ చేస్తున్నాను. నేనుడిస్ట్రిబ్యూట్ చేసే పిక్చర్లలో మూడింటికి నువ్వే రైటరువి. స్టోరీలాలోచించు" అన్నాడు లాలారాం.

"విన్నావా. నువ్వెంత నేర్పుగా చాకచక్యంగా మాట్లాడి మాట నిలబెట్టుగలవా? రాముడి కథ ఎండింగ్ ఏమవుతుందో ముందుగా చెప్పలేమన్న నగ్నసత్యం నీకు తట్టి ఉండేదా?" అన్నాడు రైల్వే బైరాగి.

రాజా అడ్డంగా తల తాటించాడు.

"అయితే లాభం లేదు...ఒక బీడీ ఇయ్యి" అన్నాడు బైరాగి బాధగా. ★

(పైవారం మద్రాసు ప్రవేశం)

# 1857 నాటి మహాజ్వాల గాథ

(33-వ పేజీ తరువాయి)

కోట ఆంగ్లేయుల వశమైంది.

## వీరోచిత మృతి

లక్ష్మీబాయి కల్పికి పారిపోయింది. అక్కడినుంచి బగోడా వెళ్ళింది. కాని సర్ హ్యూరోజ్ ఆమెను, తాత్యాను వదల్లేదు. ఎక్కడికి వెడితే అక్కడికి వెంటబడి తరిమికొట్టాడు. చివరికామె గ్వాలియర్ ప్రవేశించింది. గ్వాలియర్ పాలకుడు జయాజీరావు సింధియా ఆమె రాగానే పారిపోయాడు. కోట ఆమెవశమైంది. కాని సర్ హ్యూరోజ్ సేనలు తరుముకుంటూ కోటను సమీపించాయి. ఆయుద్ధంలో ఆమె మళ్ళీ ఓడిపోయింది. ఆమెను బ్రిటిష్‌సేనలు తరిమాయి. చివరికామె యుద్ధభూమిలోనే మరణించింది. ఆమెవేషం చూసి పురుషుడనుకుని బ్రిటిష్ సైనికులు ఊరుకున్నారు లేకపోతే ఆ శవాన్ని కూడా వారు మానభంగం చేసేవారేమో. ఆమెశవానికి రామచంద్రరావు దేశ్ ముఖ్ అనే ఆయన దహన సంస్కారాలు కావించాడు.

## విషాదాంతం

ఆతరవాత తాత్యాతోపే సింహంలాగ విజృంభించాడు. బ్రిటిష్‌వారిని అతడు పెట్టిన తిప్పలు, అతనిసాహసం ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. లండన్ "టైమ్స్" అతని వీరగాథలను గొప్పగా ప్రచురించింది. ఎక్కడచూసినా అతడే. ఒకసేనపోతే మరొకసేనను చిటికెలో సమకూర్చుకునేవాడు. రోజుకి ముప్ఫయ్ నలభై మైళ్లు నడిచి, కోశాగారాల్ని దోచుకుని, కొండల్లో అడవుల్లో ఇంగ్లీషువారిని చిందరవందర చేసేవాడు. ఇలా పదినెలలతడు దెబ్బతిన్న పులిలాగ తిరిగాడు. చివరికి గ్వాలియర్‌లో ఒకద్రోహి అతన్ని బ్రిటిష్ వారికి పట్టిచ్చాడు. వారతన్ని ఉరితీశారు.

నానాసాహెబ్, బాలాసాహెబ్‌తో కలిసి నేపాల్ పారిపోయాడు. కాని నేపాల్‌లో అతనికి ఆశ్రయం లభించలేదు. బాలాసాహెబ్ నేపాల్ అడవుల్లో దిక్కులేనిచావు చచ్చాడు. నానాసాహెబ్ ఏమైనాడో ఎవరికీ అంతుచిక్కలేదు. హఠాత్తుగా అంతర్థానుడై మళ్లీ కనిపించలేదు.

ఈవిధంగా 1859 మే నాటికి, అనగా ప్రారంభమైన రెండేళ్లకి భారతస్వాతంత్ర్య ప్రథమ సంగ్రామం విషాదాంతంగా ముగిసిపోయింది. భారత దేశమంతా ఆంగ్లేయులకు లోబడిపోయింది. దేశపరిపాలన ఈస్టిండియా కంపెనీనుంచి బ్రిటిష్ రాణి చేతుల్లోకి మారింది. కానింగ్ మొదటి వైస్రాయి అయినాడు.

బ్రిటిష్‌వారు కేవలం స్వీయశక్తితోనే భారతీయులను లొంగదియలేదు. సిక్కులు, గూర్ఖాలు, ఇంకా ఇతరరాష్ట్రాల భారతీయ సేనలు వారికి తోడ్పడ్డారు. భారతీయులే భారత దేశానికి ద్రోహం చేసుకున్నారు. కాని ద్రోహుల సంగతి కాదు మనకి కావలసింది; దేశభక్తుల సంగతి; స్వాతంత్ర్యంకోసం ప్రాణాలర్పించిన మహావీరుల సంగతి.

అది కేవలం సిపాయిల తిరుగుబాటని బ్రిటిష్ పరిపాలకులు మనల్ని నమ్మించారు. కాని కేవలం సిపాయిల తిరుగుబాటే అయితే, ఆ మహావిప్లవ జ్వాలల్లోంచి ఝాన్సీరాణి, నానాసాహెబ్, తాత్యాతోపే, మౌల్వీ, ఇలాంటి వీరశిఖామణులెందుకు ఉద్భవించి ఉంటారు?

వారిత్యాగం నిరుపమానమైనది. వారి త్యాగం చిరస్మరణీయమైనది. వారు తమ పరాజయ పరాభవాగ్నితో భారత స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు. ఆ జ్యోతికి ప్రణమిల్లి భక్త్యంజలి ఘటించడం ఈసమయంలో ప్రతిభారతీయుని విధి. ★


**తెల్ల వెంట్రుకలుండవు**

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు, అది తాత్కాలికము. మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సం॥ ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును, ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5-0-0. 3 సీసాలు రు.12-0-0. పగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 8 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి ప్రూఫ్.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).

కుని" అన్నాడు రాజు పుంజుకుని.

బైరాగికి హఠాత్తుగా ఉత్సాహం ఉప్పొంగింది.

"భేష్. సరేగాని మరి వాళ్లు దండలు తేకపోతే?"

"తెస్తారు"

"అక్కడే పొరపాటుపడ్డావు. వాళ్ళు షూటింగునించి హడావుడిగా వచ్చేస్తున్నపుడు దండలు దొరక్కపోతే? మనం సప్లయి చెయ్యాలి. ఇంకోటి నాయనా: వాళ్ళందరూ సినిమావాళ్లుగదా! వాళ్ళు చూస్తూ ఉండగా నాన్ సినిమావాళ్ళు నాలుగైదో రెండు మూడో దండలు వేస్తే గొప్పగా ఉంటుంది. వీడెవడో చాలా గొప్పవాడురోయ్ అనుకుంటారు. లేపోతే లోకువకట్టేస్తారు." అన్నాడు.

రాజుకి ఈ ఊహ వచ్చలేదు. "మీరు దండవేశారనుకోండి. మీగడ్డంగట్రా చూసి, నన్ను స్వామి వివేకానందస్వామి అనుకున్నారంటే ఏంజరుగదా......బుక్ చెయ్యరు. నిజంగా గొప్ప జ్ఞానకుని" అన్నాడు రాజు.

"నాయనా తిరిగి పొరబడుతున్నావు సుమా."

"ఇగో! రైల్వే బైరాగిగారూ. మీరలా సినిమా డైలాగులా మాట్లాడకండి. నాకు భయంవేస్తుంది. ఇందాక టోకరాఇచ్చిన వాడూ ఇలాగే మాట్లాడాడు."

"దానికేం గురూ."

"గురూ అనకండి బాగులేదు."

"పోన్లే తమ్ముడూ నే చెప్పేదేమిటంటే, ఈ లోకంలో డబ్బు చాలా ముఖ్యం. అన్నిటికన్నా సొంతడబ్బు బెష్టు. అది లేపోతే నెత్తిన కొనీపెట్టి వేలంవేస్తే దమ్మిడీ పాడేవడూను .....సినిమాలాంటి చోట మరీ అవసరం, "సొంతడబ్బు ఎంత ముఖ్యం, అదే తెచ్చును ఎంతో సౌఖ్యం" అన్నారు."

"ఎవరు?"

"గుర్తులేదు. భవుశా నేనే అనిఉంటాను. ఏం? వేయేలగాని. నిన్నుచూస్తే నాకు ఎందుకో దయకలిగింది. నేను హృషీకేశం పోతున్నాను ఎలాగాను. పోతూ పోతూ నీకు కొస్త హెల్పుచేద్దామని...ఒక్క కథ చెబుతా విను..." అన్నాడు బైరాగి.

రైలు గూడూరులో ఆగింది. "మొహం కడుక్కు రెండు మాత్రలేసుకుని కొస్త కషాయం సేవించివద్దాంపద. ఆనక సవిస్తరంగా చెబుతాను మంచి కథ." అన్నాడు బైరాగి.

గూడూరు రైల్వే హోటేలు మాత్రం ఆయన సయించలేదు. ఎలాగో అవి తినేసి, కొస్త ఉప్మాకూడా పుచ్చుకుని, కషాయం, ఉరఫ్ కాఫీ తాగి, బీడీల కట్ట కొనిపించుకుని వచ్చికూర్చున్నాడు.

"చెప్పండి గురూ" అన్నాడు రాజు, ఉత్సాహంగా.

గురువు, కథచెప్పాడు బీడీ ముట్టించి.

## సొంతడబ్బు మాహాత్మ్యము

ఇది నాసొంతంకాదు. ఎవరో ఎవరికో చెప్పగా ఎక్కడో ఎప్పుడో విన్న బాపతు.

ఒక వలచిత్రనటపితామహుడిని, మరొక కాబోయేనటుడు పలకరించి, నమస్కరించి, "స్వామీ, శక్తిఉన్నా చెల్లనివారూ, లేకపోయినా చెల్లుచలాయించుకున్నవారూ ఫెళ్ళుమంటూ వెలగాలంటే, ఏంచెయ్యాలి స్వామీ"అని పృచ్ఛచేశాడు.

వత్సా వినుమని ఒకకథచెప్పాడావృద్ధుడు. ఈప్రపంచంలో డబ్బుఅనేది చాలగొప్పది. విజయసాధనకు ఉత్తమపరికరం. 'డబ్బు' మూడువిధములు. సొంతడబ్బు, పరడబ్బు, పరస్పరడబ్బు.

వీటిలోసొంతడబ్బు కొంతమందికే చెల్లుతుంది. రెండోది మనకిపనికిరాదు. మూడోది బెష్టు.

దానివల్ల ఏకోదమ్మునేన ఇద్దరేసి వృద్ధిలోకి వస్తారు. కొండొకచో ఒకడు ముందర పైకెక్కిపోయి, అక్కడనించి రెండోవాణ్ని జుట్టుకు పైకి లాగేస్తాడు. (కొండొకచో నెత్తిన కాలేసి తొక్కేస్తాడనుకో) ఫలానా ఆయనకి దారుణమయిన తెలివితేటలున్నాయి అని ఒకడు మొదలెడితే, ఆ ఫలానావాడు 'అడుగో ఆ ఒకడు లేడూ,...వాడు అలా ఉన్నాడుగాని నివురుగప్పిన నిప్పు, మసిపూసిన మాణిక్యం' అని ప్రచారంచేస్తాడు. అదీఏర్పాటు.

పోతే రెండోమార్గం ఉందేం, పరడబ్బు. అదిఒకవిధంగా సొంతడబ్బుకి రూపాంతరం. పరడబ్బు అంటే, ఇంకోడు గొప్పవాడూ అని మనం పల్లీకున ఒప్పుకోవడమే అన్న అర్థం సరేసరిఅనుకో. అలా కాక మనం ఘనులమంటూ 'ప్రతీఇంకోడ్నీ కోడైయ్యడం అనికూడా ఒకఅర్థంవస్తుందిగా. రామచామి అనే మ్యూజిక్ డైరక్టరు, ఈ రెండోఅర్థం ప్రకారం, చూస్తువుండగా కళ్ళెదుట, పట్టపగలు గొప్పవాడై ఊరుకున్నాడు.

పాపం అతడుముందర, నీలాగేవేషం వేద్దామని వచ్చాడు. అదికుదరక, డైరక్షన్ చేస్తానన్నాడు. పోనీ ఫోటోగ్రఫీఅన్నాడు. ఆఖరికి కథలూ, డైలాగులూ రాయసిద్ధపడ్డాడు. నటనలోను, రాయడంలోను అతనికి కొస్తో కూస్తో ప్రవేశం వుంది. కొంత అనుభవం వుంది. అయినా అతన్ని గురించి డబ్బు వాయించి ఓహో అనేవాడు లేక, అర్ధణాకి చెల్లలేదు అతని కక్కి.


ఒకొక్క శాఖలో ఛాన్సుకోసం వందేసిమందిని అడిగి లేదనిపించుకోవడంతో, ఒకొక్క శాఖకీ ఉద్వాసన చెబుతూ వచ్చాడు. చివరికి, సంగీతదర్శకత్వం ఒకటే మిగిలింది. అందులోకూడా లాకేత్వం ఎదురైతే అతనిగతి ఏమయేటట్టూ?

ప్లేబాక్ పాటలు పాడతానని ప్రయత్నించవోయ్ అన్నాడు అతనిమిత్రుడు.

మనకి పాటలు రావుగదయ్యా అన్నాడు రామచామి.

చిక్కు. అయితే మ్యూజిక్ డైరక్షను కోసం ట్రయిచెయ్యి. అది సులభంకూడా. కిటుకులు నాలుగూ చటుక్కున తెలుసుకు అవీఇవీ కాపీకొట్టి కాలక్షేపం చెయ్యొచ్చు. కొస్త పేరొచ్చి గొప్పవాడి వయేసరికి, సంగీతంకూడా చచ్చినట్టు వచ్చేస్తుంది. అని సలహాచెప్పాడు ఆ స్నేహితుడు.

అడిగి లేదనిపించుకుంటే, ఆ దెబ్బతో

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

అతనికథ ఆఖరైపోతుంది. అందుకని చాలా జాగ్రత్తగా ఆలోచించాడు.

అప్పటికి అతనికి ఎకరం బాతిక సెంట్ల భూమివుంది.

ఆ పెపాతిక సెంట్లూ తెగనమ్మి, ఒకళిద్దరు జతగాళ్లతో కలిసి చిన్న ఫిలిం కంపెనీ తేపాడు. పావలా అర్ధణా పెట్టుబడితో పది లక్షలఆర్భాటం చేసేసరికి, 'వీడిదగ్గర చచ్చు సంభావన పాతిక వేలుఉంటుందితే, అనుకుని పదివేలున్న ఒక పెద్దమనిషి అందులో చేరాడు.

సరే రామచామి మ్యూజిక్ డైరెక్టరు; ఆ పెద్దమనిషి ఫిలిం డైరెక్టరూను. మిగతాకంపెనీలకి ఈ రామచామి సంగతి తెలిసింది.

ఓహో కాబోలనుకున్నారు.

అక్కడినుంచి రామచామి తనప్లాను ఆచరణలో పెట్టేశాడు.

రామచామిది భారీవిగ్రహం. తెలుగు సినిమా అంత—ఆ మాటకొస్తే దాదాపు అరవ సినిమా డైలాగంత పొడుగ్గా ఉండేవాడు. కాగా సగటు భారతీయ హీరోయిన్ అంత లావుగా ఉండేవాడు.

చక్కగా పొద్దుటే స్నానంచేసి, విభూది పిండికట్లు దిద్ది, అర్ధరూపాయంత కుంకుం బొట్టు పెట్టి, గజంబద్ద మింగేసినట్లు నిటారుగా నిలబడేవాడు.

ఏం? ఇలా తెల్లారే సరికల్లా ముస్తాబై, కంపెనీ వానులో కూర్చునేవాడు. అతని శిష్యబృందం పదిహేనుమంది.

వాళ్ళంతా చూడటానికి శిష్యుల్లా ఉన్నా నిజానికి గురువులన్నమాట. రామచామికి ఒకడు వణకడం నేర్పాడు. ఆ వణకడాన్ని సంగీతపు గమకంగా మార్చడం నేర్పాడు మరొకడు. రాగాల పేర్లన్నీ రాసిచ్చి బట్టీ వేయించాడు మరొకడు. వాయిద్యాల పేర్లూ, వాటి తప్పొప్పు గుర్తులూ తెలియ చెప్పాడు మరొకడు. హిందీ, అమెరికన్, లాటిన్ అమెరికన్ రికార్డులను తర్జుమా చేయడంలో సుళువు బలువులు బోధించాడు మరొకడు. (ప్రొడ్యూసరు డైరెక్టరు అవాల్సిన వాడు).

ఇలా వర్తక రహస్యాలు బాగా నేర్చుకొని, అనక సంగీతంకూడా నేర్చేసుకుని నిజంగానే కొంత సాధించాడు రామచామి.

"జి. ఎస్. బి., ఎమ్మే పాసయాక, పాలికేళ్ళు పైబడి పనికి రాడనిపించుకున్నాక సరిగమలు మొదలెట్టాడు. తెలుసా?"—

మొదలగు పెద్దల కథలను పారాయణం చేసేవాడు, నిరాశ చుట్టుముట్టినప్పుడు.

ఇదంతా ఇలావుండగామరోపక్క అసలు ప్లాను అమలు జరిగేది. చక్కహా పొద్దున్నే ముస్తాబై శిష్యబృందాన్ని వెంటేసుకుని నాలుగైదు కంపెనీలకెళ్ళే వాడు కుశలం అడిగే నెపంతో.

అరవై డబ్భై అడుగుల పొడుగనిపించే ఈ ఆసామి, అతని వెనక పదిహేను గురు శిష్యులూ బిలబిల్లాడుతూ వచ్చేస్తే, ఎవరు మటుకు మర్యాద చేయరు?

"వణక్కం సార్ వాంగో" అనేవారు.

"బణక్కం బళక్కం" అనేవాడు రామచామి తాంబూలపు నోటితో ముద్దగా ముద్దుగా.

అంటూనే 'తరన్నరనా' అని ఆలపించి చుట్టూ చూసేవాడు. తక్షణం శిష్యులు పదిహేనుగురూ "ఓహో! సెబ్బాస్! సెమ్మంగుడి దానె! వహా ప్రమాదమాకిది" (ప్రమాదమా ఇరికిదిఅని తాత్పర్యం) అంటూ హాహాకారాలు చేసేవారు.

అవి పూర్తికాకుండానే రామచామి మళ్లీ "దారలారలాల లారలాలలా" అని స్పానిష్ ట్యూను ముక్క విసిరేవాడు. మళ్ళీ సముద్రపుహోరులాగా ఒక కెరటంవిరిగిన చప్పుడు పూర్తికాకుండానే మరోదాని హోరు మొదలయేది. ఆ దెబ్బకి ఇతర కంపెనీల విద్వాంసుల చెవులు 'హోరెత్తిపోయి, మనసులు దారుణంగా ఉప్పొంగిపోయి, మాకంటె మాకని బుక్ చేసుకున్నారు.

ఆర్నెల్లు గిర్రున తిరిగేసరికి రామచామి పెద్దసైజు మ్యూజిక్ డైరెక్టరయిపోయాడు.

ఆ సరికి, అతను చాలాకష్టపడి సాధన చేసి నిజంగానే సంగీతం నేర్చుకున్నాడు కూడా.

అయితేనేం. తీరా చూస్తే అది పనికి రాలేదు. అందరు ప్రొడ్యూసర్లూ హిందీవీ, చేతనైతే విదేశీవాళ్ళ ట్యూన్లూ ముక్కకి ముక్క దింపాలనే వాళ్ళే. అది వేరే సంగతి అనుకో.

రామచామి, కొన్నాళ్ళు అలా ఉన్నాక చిరాకేసి, అప్పటికి సంపాదించిన పలుకుబడితో, తనకు ఇష్టమైన నటనాశాఖలో ప్రవేశించి మళ్ళీ పైకొచ్చాడు.

పోతే, తనుగొప్పవాడవడానికి కావలసినంత డబ్బా వాయించి సాయంచేసిన శిష్యపరమాణువులకి ఛాన్సులిప్పించి వాళ్ళకి దారి చూపాడు. నమ్మి చెడినవారు లేరు అన్నారు పెనకటికి.

అదీ కథ. అని కథ ముగించాడు ఆ అనుభవజ్ఞుడు" అని కథ ముగించాడు రైల్వే బైరాగి.

* * *

"బాబూ నీకు ఇంతటి ధైర్యం తెగింపు ఉన్నాయా? విద్య నేర్చుకోకుండా, అందులో ప్రవీణుడనని డబాయించి డబ్బా వాయించి నెగ్గుకొచ్చే పట్టుదలా తెగింపూ ఉన్నాయా?" అన్నాడు.

అడ్డంగా తలతాటించాడు రాజు.

"అయితే లాభంలేదు" అన్నాడు బైరాగి. రాజు దిగులుపడిపోయాడు.

"అయినా భయపడకు. నేను చెప్పేట్టు చేస్తే వృద్ధి కొచ్చేస్తావు. నా చేతిలో ఐదు రూపాయలియ్యి. బేసిన్ బ్రిడ్జి స్టేషను లో రైలాగ్గానే స్టేషన్ వెనుక ఒక ఇంటి కెళ్ళి ఓ పూలదండకొని తెస్తాను. లేపోతే పూలే నా కొంటాను. రైల్లో దండ కడదాం. సెంట్రలు రాగానే అది వేసుకు దిగు. నీకు స్వాగతం ఇచ్చే సినిమా వాళ్ళు, 'ఫలానా వాడివి నువ్వే' అని గ్రహించడానికి కూడా గుర్తు ఉండాలి కదా. అదే ఈదండ అన్నమాట. తే డబ్బు" అంటూ బైరాగి అతన్ని లేవదీశాడు.

బేసిన్ బ్రిడ్జి స్టేషనులో బైరాగి రైలు దిగాడుగాని, ఎంచేతనో మళ్ళీ ఎక్కలేదు.

అందుకని వరహాలరాజు బిక్కమొహం వేసుకుని ఒక్కడే మద్రాసు సెంట్రల్ రైల్వేస్టేషన్లో రెండో నెంబరు ప్లాటుఫారంమీద కుడికాలు మోపాడు దేముడిని తలచుకుని.

చుట్టూ పరకాయించిచూశాడు తనకోసం ఎవరన్నా ఎదురొచ్చారేమోనని.

పది నిమిషాల తర్వాత అతనికి బుర్ర పని చేసింది. తనకి సినిమావాళ్ళు స్వాగతం ఇవ్వబోతున్నారని తను ఊత్తినే బైరాగికి అబద్ధం చెప్పాడన్న సంగతి జ్ఞాపకం వచ్చింది. మర్చిపోయి, అది నిజమే అనుకున్నందుకు, అనుకుని నిరుత్సాహ పడ్డందుకూ, నవ్వుకుని, ధైర్యం తెచ్చుకుని, నరసన్న తనకు వదిలిపెట్టిన పెట్టెని (చిత్తుకాగితాలు సహా) చేతబట్టి, ముందరకు అడుగుపెట్టాడు వరహాలరాజు.

(పైవారం దండయాత్ర)



## తెల్ల వెంట్రుకలుండవు

(GOVT REGD).

రంగులనుచూచి మోసపోవద్దు, అది తాత్కాలికము మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సం॥ ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును, ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బులు రానీయదు. జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును, కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).

chalachitra kathalu



# చలచిత్ర కథలు

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

రెండువారాల క్రితం మద్రాసు సెంట్రల్ రైల్వేస్టేషనులోని రెండో నెంబరుప్లాటుఫారం మీద నిలిచి సాహసంతో కుడికాలు ఎత్తిన వరహాల రాజు ధైర్యంగా, ధీమాగా గాఠిగా ఆ కాలును నేలమీద మోపాడు. నేలకీ, అరికాలికీ మధ్య ఒకానొక బలసిన కొండ అరటిపండు తాలూకు దళసరితొక్క ఉండడం వల్ల, ధైర్యంగా, ధీమాగా రెండోఅడుగు వేయబోయిన రాజు ప్రయత్నానికి ద్వితీయవిఘ్నం లాటిది వాటిల్లింది అయినా, ఆ ప్రయత్నం అవసరం లేకుండా ఆ కుడికాలు మీదనే ఎక్కి అతడు చాలా అర్జెంటుగా ఐదారు గజాలదూరం, వెళ్లిపోయాడు, పెట్టెసహా. ఆ స్పీడుని అలాగే ఉండనిస్తే కాస్సేపటిలో బస్సు అవసరం కూడా లేకుండా కోడంబాక్కం చేరుకునే వాడేగాని, మధ్యలో ఒకాయన తెలిసినట్టు కనబడడంతో ఆయన భుజం పట్టుకొని హాలో అని ఆగాడు. ఆయన బోల్డు ఉన్నందువల్ల ఇతడే బోల్తాబడిలేచి, సారీ అని ఆ మొహం చూచి అట్టే ఆశ్చర్యపడి మళ్ళీ లేచి, హాయ్యాబా బోయ్ అన్నాడు.

ఎదటిమనిషి విస్తుపోయాడు. "సార్ ... మీరు...యు...ఐ యామ్ ఎసినిమా ... ఆవాళ్ళరోజునే...యూ. మీ...." అన్నాడు రాజు కర్తకర్మ క్రియలను వరుస ప్రకారం పేర్చి ఖాళీలు భర్తీ చెయ్యడం వాయిదా వేసి.

"వాట్ సార్ ...వాటయు...వాట్ మీ? యూరనీ? ఎన్నా ఇదెల్లాం?" అన్నాడు. లావుపాటి ఆసామి చిరాకులోనే కాస్త జాలిరంగరించి.

"నో సార్ ...యు ఆరె నైట్ ... అయామే టికెట్...మీరు...అవేళరాత్రి సినిమా లోంచి ఊడిపోయారు కదండీ.

...అప్పుడు మేమందరం మళ్ళీ మమ్మల్ని ఎక్కించెయ్యలేదు?... నేను మీకు తెలీదూ...సన్మానం చేస్తానన్నాడు కూడా మావాడూ,"

"యన్నయ ముతాళ్ మాదిరి ...ఎన్న... ఊ్రడది." అన్నాడు ఎల్. ఆసామి.

"ఏం చేస్తాం. మీరు కోస్తున్నారు నన్ను ఎరగనట్టు. మీరు మహానటులనుకోండి

**ఎస్. పార్థసారథి**

స్వామీ అవేళే అడుగుదామనుకున్నా మీతోకలిసి తెరలోకి అప్పుడే ఎక్కిపోనా అని...పోనీ ఈవూరొచ్చి అడగొచ్చుకదా.. అనుకుంటే. ఏంచేస్తాం మీరు కోస్తునారు నన్ను ఎరగనట్టు!" అని దిగులుగా ప్రాధేయపూర్వకంగా చూశాడు రాజు. అతనికి భయంవేసింది ఎదటి మొహాన్ని చూసి. ఏం తోచక పాతపాట పల్లవినే పట్టాడు పుంజాకున్నాడు గాడిచెడిన గ్రామఫోనులా. "ఏంచేస్తాం...మీరు కోస్తున్నారు నన్నెరగనట్టు ఇంకేంచేస్తాం మీరు కోస్తున్నారు..." ఇలా పల్లవిని కొంతసేపు ఆలపించే సరికి కొండవంటి ఎదటిమనిషి మంచుల్లా కరిగి మాయమైపోయాడు.

"హమ్మయ్య" అనుకుని రాజు మళ్ళీ ముందడుగు వేశాడు...అలా అడుగులు వేస్తున్నాడు కాని అతని బుర్రలో ఇందాకటి రైలు పరిగెడుతోంది. మూడ్రోలు క్రితం చూసిన సినిమా ఇంకోమూల మ్యాటనీలాఆడుతోంది. బైరాగి,లావుపాటిఆసామీ, కూడా కాస్త చోటుచేసుకుని డైలాగులు చెబుతున్నారు. ఇలా నుదురుమీద ఇవన్నీ తిరిగితే సూపర్ ఇంపోజు పాటు అంటారని జ్ఞాపకం వచ్చింది అతనికి. ఆనక, తెలుగు సినిమాలోని నేపథ్యపు పాట ఓటి మననం చేసుకుంటూ,



స్వాతంత్ర్యోత్సవాల సందర్భంలో విద్యుద్దీపాలంకృతమైన సెంట్రల్ స్టేషను.
ఫొటో: టి. వాసుదేవన్-మద్రాసు.




చిత్రమాసపత్రిక
సంపాదనం

కొంతదూరం సాగిపోయాడు.

అతని చేతిలో పెట్టి, 'బస్సెక్కు బ్రదర్ ఎంతసేపు మోస్తావు' అంది.

'మరే నువ్వు నాగానివి కూడా కావు' అన్నరిప్పై డైలాగు కూడా అనుకుని, ఒక వడివేలు నడిగి బస్సెక్కి పాండిబజారులో దిగాడు......

పూటుగా గాలిపీల్చి హమ్మయ్య ఈ లోకంలో పడ్డాం అనుకున్నాడు సంతోషంగా.

"మెడ్రాసులో ఎవర్నీ నమ్మకు, మూర్ మార్కెటుకి వెళ్ళకు, అరవం నేర్చుకో, ధైర్యంగా ఉండు డబాయించి బతుకు' అని తన నేస్తం ముత్యం చెప్పిన మాటలు అతనికి ఆకాశంలోంచి ముందర మెల్లిగా, ఆనక కొంచెం గట్టిగా, తరవాత ఇంకా గట్టిగా వినిపించాయి.

'అబ్బ ఉండవోయి కొఫితా గాలి' అని విసుక్కుని, ఆపనిచేశాడు. ఆనక గుట్టు చెప్పకుండానే ఒక పత్రిక ఎడ్రసు కనుక్కుని అక్కడకు వెళ్లాడు.

ఒకాయన తలవంచుకు రాసుకుంటున్నాడు ఒకగదిలో.

'డబాయించి బతుకు' అని ముత్యం మళ్ళీ చెప్పాడు నేపథ్యం లోంచి.

"ఏవండి నాగేశ్వర్రా విక్కడ" అన్నాడు గడపమీద నించుని గంభీరంగా.

"ఏ నాగేశ్వర్రావండి?"

"ఇంకే నాగేశ్వరావు. ఆ నాగేశ్వర్రావే" అన్నాడు రాజు ఇంకా గంభీరంగా.

"ఇక్కడ ఆ. నాగేశ్వర్రావు అని ఎవరూ లేరు. ఆ. నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వర రావూ ఉన్నారు."

"తెలుసు" అన్నాడు రాజు టెక్కుగా.

"ఎవరు తెలుసు?

"ఆ నాగేశ్వర్రావు లిద్దరూ తెలుసు."

"మళ్ళీ అదేమాటా? ఇక్కడ ఆ. వారూ ఆర్. వారూ ఉన్నారంటే—" అన్నాడు పత్రికలో ఆయన కొంటెగా.

"అదేనండీ. నేనడిగేది. మొదటాయన సంగతి."

"ఓహో ఆయనా? అలా చెప్పరాదూ ఏం గిరాకీ?"

"పనుంది."

"ఎడ్రసు తెలీకుండా ఎలా వచ్చారు"

"పాఠకుల ప్రశ్నల్లో అడిగితే, 1953 ఏప్రిల్ 15 వ తేదీ దాంట్లో ఉందని వాళ్ళ వళ్ళో జవాబిచ్చారు. అయినా ఎడ్రసు

(54-వ పేజీ చూడండి)

# "నౌ దో గ్యారా"

కటించింది.

చివరకు మదన్ హత్యానేరంపై పరిశోధన సాగిస్తాడు. నేరారసులకు దొరకని అసలు విలువామాను (తనపేరిట) ఉన్నది కూడా కనుక్కుంటాడు.

చివరకు ఉత్కంఠరసప్రధానమైన ఘట్టం ఉంటుంది. దర్శకుడు విజయానంద్ ఆ ఐదు నిమిషాలూ దీని మహోత్కృష్టంగా కట్టుకు వచ్చాడు. బరితెగించిన దుష్టుడుగా జీవన్ ఆఘట్టంలో మంచి నటన ప్రదర్శించాడు. మదన్ సాహసం చూపించాడు...


ఐదారేళ్ళనాటి హాలీవుడ్ చిత్రాలూ, ఆతరవాతి దేవానంద్ చిత్రాలూ చూచినా, ఖులాసా కాలక్షేపానికి ఈ చిత్రం ఫరవాలేదు.

ఈ చిత్రం గత వారం మద్రాసు ప్లాజా టాకీసులో విడుదల అయింది. ★


బిలుబులను
మరియు
చలిని
ఆపుటకు
పెప్స్
సేవించుడు



జలుబు, చలి, దగ్గు, గొంతు నొప్పి, ఇన్ఫ్లుయంజ లేక రొమ్ము పడిసెముల చిహ్నం కనిపించగానే పెప్స్‌ను సేవించుడు. పెప్స్‌లోని శమనకర అంటు నిరోధక ఔషధ సారములు, గుండెలు, ఊపిరి తిత్తులలోకి లోతుగా చొచ్చి—త్వరగా ప్రమాదకర క్రిములను నశింపజేయును—మంటతో గూడిన వాపును రహిత మొనర్చును—రేగిన నొప్పిని శమనపర్చి వేయును డాక్టర్లు పెప్స్‌ను శిఫారసు చేసి యున్నారు. పిన్నలు, పెద్దలు కూడ సేవించవచ్చును, ఇందు ప్రమాదకర ఓషధులు లేవు.




PEPS

పెప్స్ గొంతు మరియు గుండెల అంటు నిరోధక బిళ్లలు

FPY-41-TEL

సోల్ ఏజెంట్లు. దాదా & కంపెనీ, 86, నైనప్ప నాయకన్ వీధి, మద్రాసు.

రామన్ ప్రొడక్షన్స్‌వారి హిందీచిత్రం "ఆశా"లో వైజయంతిమాల, అశోక్.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

(12-వ పేజీ తరువాయి)

తెలుసనుకో... ఇక్కణ్ణించి వెళ్ళేదారి కావాలి."

"వెనక్కి తిరిగితే వెళ్ళొచ్చు వీధిలోకి."

రాజుకి ధోరణి లాభం లేదనిపించింది.

"అయ్యా ఎడిటర్జీ. మీరు యాంధ్రులు నేనూ ఆంధ్రుడినే. నన్ను మీరు పైకి తీసుకురావాలి. నవయువకులను పైకి తేవటం మీ బాధ్యత గదాండి. అది కుదరపోతే రామారావిలేనా, నాగేస్రావిల్లేనా ఎక్కడున్నారో చెప్పండి." అన్నాడు గబగబ

"అలాగే చెబుతాను. వాళ్లు తెలుసా"

"ఓ. మావూరు వచ్చినపుడు నాట్రామెటిక్కు సంఘం సెక్రటీగా నేను దండ వేశానుకూడా. వాళ్లకి బాగా తెలుసు."

"ఇంకేం భేష్. అయితే షూడియో కెళ్లండి తిన్నగా. ఈ వేళప్పుడు అక్కడేఉంటారు"

"సరేండి... ఈ పెట్టె, సంచీ, ఇక్కడ పెట్టి వెళ్తానండి... కాస్త దయుంచి."

పత్రిక ఎడిటర్ కి జాలేసింది. మొహం కడుక్కోమని చెప్పి, కాఫీ తెప్పించి ఇచ్చి, వెళ్లిరమ్మన్నాడు.

రాజుగోడున పడిపోతూ సంతోషించారు. 'ముత్తెంగాడికి ఏం తెలీదు. మరీ డబాయిస్తే అర్థణాకి చెలం'... అంతా ట్రిక్కులుగా మాట్లాడి యాక్షను చెయ్యాలి. అనుకున్నాడు.

పోగాపోగా గేటు వచ్చింది. అల్లంతదూరాన చూస్తూనే జాగ్రతపడ్డాడు రాజు. మహామహా కార్లకే దిక్కులేనట్టుంది. వరసగా ఆగిఉన్నాయి.

మహానటులు కావలసిన బోల్డుమంది, ముందస్తుగా ఈ గేటుదగ్గిర గుర్ఖావాడిమూలంగా 'గేటు క్రాషింగు' చెయ్యలేక ఇంటికొచ్చేశారుట. గూర్ఖావాడికి చాలా అధికారాలుంటాయి, ఎవడేనాసరే వాడు వద్దంటే ఆగిపోవాల్సిందే. లేపోతే లాఠీతో తోసేస్తాడు. ఇంకా మాటాతే బాకుతీసి చూపిస్తాడుట.

ఇక్కడ డబాయించి లాభం లేదు ట్రిక్కులు అంతకన్నా లాభం లేదు.

అందుకని ఒకవారనించి ఒదుపుగా కార్లు తప్పించుకుంటూ గేటుకు దగ్గరకు వెళ్ళబోయాడు. గాని ఐదారుగజాల ఇవతలే గుర్ఖావాడు యముడిలా నిల్చున్నాడు.

హారినీ. గేటివతల కూడానా. అనిఆశ్చర్యపడ్డాడు రాజు. తక్షణం జేబులోంచి రూపాయనోటు తీసి గుట్టుగాగుప్పిట పెట్టుకుని, వాడి దగ్గర రక్కున ఆగిపోయి "తుమ్ ఘుర్కా హై, మై ఆద్మీ హుం" అనేశాడు.

"జీహా" అన్నాడు గుర్ఖా కొంచెం ఆశ్చర్యంగా.


తక్షణం రూపాయతీసి వాడి గుప్పిట్లో పెట్టేసి గబగబా ముందరికెళ్ళిపోయి రక్కున ఆగి, అర్జెంటుగా వెనక్కి పరిగెట్టుకొచ్చాడు రాజు; 'హారినీ ఇది రైలు గేటు' అనుకుంటూ.

(ఇంకావుంది)

## గమనిక

ఆగస్టు, 21 వ తేది ఆంధ్రవార పత్రిక 49 వ పుటలో హాస్యనటుడు స్టాన్‌లారెల్ మృతి నొందినట్లు ఉన్నది. అది సరికాదనీ లారెల్ సజీవుడై ఉన్నాడనీ గమనించ ప్రార్థన.

## చలచిత్ర కథలు



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

ఆశ్చర్యపడ్డ గూర్ఖా విగ్రహంలా నిల్చున్నాడు ఆశ్చర్యపడ్డగూర్ఖా. అతడిచేతిలో రెపరెపలాడుతున్న పాత రూపాయినోటు చైతన్యంవల్ల ఆశాస్త్రీ, పోతపోసిన విగ్రహమే అన్న భ్రమ మరింత బలపడింది రాజుకు.

'రూపాయి నాదేగాని గుర్ఖా వీడు కాదు కాబోలు—వీడు విగ్రహం. బొమ్మ' అనుకున్నాడు రాజా. రూపాయి తీసుకోడానికి మనసొప్పలేదు. మరీ నోరూ వావీ లేని బొమ్మచేతిలో రూపాయ చెక్కెయ్యడం బొత్తిగా ఇది అనిపించింది.

ఆ పక్కనేఉన్న ఒకాయన్ని పలకరించి, 'అయ్యా! ఇక్కడ ఆశ్చర్యపడ్డ గుర్ఖాగారు ఒకాయన ఉండాలి మీరుగాని చూశారా?' అన్నాడు.

"అదేమిటయ్యా అలాఅడుగుతావు. ఎదురుగుండా పోతపోసిన బొమ్మల్లే ఉండగా" అన్నాడు ఆయన.

"మరేండి అదే చూస్తూన్నా. ఇది పోత పోసిన బొమ్మగదా అని. అసలుగూర్ఖా కావాలండి." అన్నాడు రాజా కొంచెం సందేహంగా; బొమ్మలాఉన్న గూర్ఖావంక ఓరకంటచూస్తూ. అపుడు గూర్ఖాలాఉన్న బొమ్మ కదిలినట్టనిపించింది.

"హారి నీ. వీరి నే ఇం దా క నే ను పలకరించింది? వీరు బొమ్మలు కాదన్నమాట. ఆశ్చర్యపడ్డ నిజం గూర్ఖాలే" అంటూ వరహాలరాజా ఒకడుగు ముందుకు వేశాడు. ఓక్షణం ఆలోచించి అటూ ఇటూ చూసి, ఆ బొమ్మలా ఉన్న గూర్ఖాచేతిలో రూపాయినోటు గబుక్కునలాక్కున్నాడు. 'ఇది నాది' అంటూ.

అంతలోకే ఒకడుగు అసింటా ఉన్న ఒకడు, ఒకడుగు ముందుకువేసి "ఏయ్ మిస్టర్! ఏందయ్యా ఆ పని" అని రాజా చెయ్యి పట్టుకున్నాడు.

"య్యయ్య స్సార్. నో సార్. గుర్ఖా ఈ జెయబీసార్. అయిమె గేట్ సార్...ది... దిసీజె బోల్తాసార్... అయామెబోయ్... నేను, మాది మావూరులెండి. ఈ గేటుమాని అసలు గేటనుకుని వీరికి డోరీ ఇచ్చానండి... అదే దెబ్బ...నాది నేననుకుని."

"ఓహో అట్టనా విషయం... ఏమ్రా నిండా అవసరంగా ఉండాడు వీడు అని చూస్తిని... ఈ గూర్ఖా అటనే బొమ్మె మాదిరి ఉండాడే... వీడు దొంగపిల్లకాయ మాదిరి వాడి పక్కలో నిల్చుకున్నాడే... ఏమ్రా కతా, అని యోచన చేస్తిని...అద్దాని

**ఎస్. పార్థసారధి**

బ్రదర్, ఈ కిల్లాడి పిల్లకాయలతో నిండా తొందరు వా పోచి ... అప్పుడు ఈనోటు నీదిదానె... వీనికి బ్రైబ్ ఇస్తివా ?...యేమి ఇదిదా స్టుడియో గేటు అని ఎంచుకున్నావా ...హుడరామా... సరియాన వేళై ... అడ! ఎన్నబా ఆమాదిరి కన్నులో చూస్తావే..." అన్నాడు. ఆ ఒకడు.

"సార్. మీరు చెప్పేది తెలీలేదండి. ఐరీడిఫికల్టు. వెళ్ళొస్తా. గేటు తీశారు... వస్తానండి గూర్ఖాగారూ. క్షమించండి" అంటూ హడావుడిగా వెళ్ళిపోయాడు రాజా.

పదడుగులు వేసేవరకూ ఇందాకటాయన అదరా బాదరా వచ్చి కలుసుకున్నాడు.

"ఏవండి మిస్టర్." అన్నాడు.

"అరె మీకు తెలుగొచ్చునే" అన్నాడు రాజా ఆశ్చర్యపోయి మళ్ళీ వచ్చి.

"నాకు అన్ని భాషలూ వచ్చును. ఇందాక ఊరికే రా వట్టు మాటా డాను. పరేగాని ఎందాక?" అన్నాడు.

"గేటుదాకా."

"ఏ గేటు?"

"అజే."

"ఓ... నీపేరు"

"వి. రాజా. నీది?"

"టమిల్ కంపెనీలో అయితే రాఘవాధన్. తెలుగువాళ్ళ దగ్గిర రామనాధం."

'ఎందుకూ అలా?'

"అంతా వుందిలే—గాని నీకు గేటవతల ఎవరు తెలుసు?"

"చాలామంది. నాగిరెడ్డి అండ్ చక్రపాణి, బి. ఎన్. కె. వి; నాగయ్య ఇంకా చాలామంది తెలుసు?"

మునిషి నవ్వాడు.

"బాబూ మంగేవూరన్నావూ?"

"ఏవూరూ, అనలేదే?"

"ఏదైతేనేంగాని కోతలు కొయ్యడం ఇలాకాదు. నే చెబుతా పట్టు కోవాలంటే... పూర్వం నేనూ దిలీప్‌కుమారూ కలిసి ఓ గదిలో అద్దెకున్నపుడు ఇలాగే తెలీక—"

"సార్! మీరూ దిలీప్‌కుమారూ కలిసి ఓ గదిలో అద్దెకున్నారా! అయ్య బాబోయ్. నిజమే?" అన్నాడు రాజా.

'ఏం అందులో ఆశ్చర్యం ఏముంది?... నేను అతనూ ఓ కంచంలో తిని ఒక మంచంలో పడుకొని'

"రెండేసి ఉండేవ్వి కావా"

"అప్పు డొక్కడుండేవిలే ... గాని... అలా మేం ఉండగా, ఇంకో ఫ్రెండొచ్చి, సార్ మీరు మాయింటికివచ్చి నాకంచంలో తినాలని బతిమాలాడునన్ను. సరేనని విచాణా ఎత్తేశాను అక్కడికి దిలీప్ వద్దయ్యా అంటూనేఉన్నాడు. నేను విన్నానుకాదు. తీరా వెళ్లాళ్ళేసరికి అతను గబుక్కుని గొప్పవాడైపోయి అవెళ్ళిపోయాడు. నేను

## కాళీ హైమవతీ శివా త్రినయని

(10-వ పేజీ తరువాయి)

కానీ 'వేయి పడగలు' చదివినా దానికి కొంత అర్థమవుతుంది. మీ అమ్మ కేమిటిలే కడుపు నిండిన బేరం. పురాణాలూ, హరికథలూ, పూజలూ, పుష్కర స్నానాలూ అన్నీ సాగిస్తుంది.

అయితే మీ అమ్మ బెజవాడ కనకదుర్గ సన్నిధానానికి వెళ్ళదులే? అయితే ఆవిడ పంచాంగంలో యింకా గురుడు కన్యా ప్రవేశం చెయ్యలేదేమోలే! ఈవిడ ఈ యాత్రలకు పోసే డబ్బు పెడ్తే మీ చెల్లెళ్ళు ముగ్గురికీ మువ్వల వడ్డాణాలు అమిరేవి!

సరేలే, ప్రభుత్వమే పుణ్యం కట్టుకుంటోంది, వస్తువాహనాలు స్వాధీనం చేసుకుని. ఈలోగా మీ చెల్లి లాంటి వాళ్ళెందరు అవస్థపడాలో. మీఅమ్మ నోటికి భయపడికాదూ మీ మేనత్త కొడుకు నివ్వనంట, చింతచచ్చినా పులుపు చావదనీ, పళ్ళూడినా గొంతుపోలేదు!

కానీలే, ఆవిడ పుణ్యం బావుంది. మగాడై పుట్టవలసింది అసలు. అలా అయితే మరి మీ అందర్నీ ఎలా హింసిస్తుందిలే. అయినా ఏమిటో నాకు బుద్ధిలేక కానీ, మీ అమ్మ గొడవ నాకెందుకే. ఏదీ ఆ లాగూ, చొక్కా ఇలా పారెయ్యి. తిన్నది అరక్క ఏదో అనటం, దాన్తో నేను నీ మనస్సు పాడుచేసి బాధించటం, ఎందుకులే!

అహాఁ,

నువ్వన్నావని కాదు. నాకు మాత్రం తెలవొద్దులే ఆపాటి! ఎంతచెడ్డా, నిన్నుకన్న తల్లి, నాకు సాక్షాత్తూ అత్తగారూనూ. అంచేత ఆవిడకూ, ఆవిడకన్న కూతుళ్ళకూ నా సలాంలు.

మళ్ళీ నేను మరిచిపోతానేమో మీ మరిది ఎల్లుండిరాత్రి మేలులో వస్తున్నాడు.

నవ్వుతావెందుకే, మేలు నాలుగింటికే కదా వస్తుందీ, రాత్రి జనతా వస్తుంది. చానా? నాకు తెలుసులే, నీ కోర నవ్వు! కానీ ఈ ఎండలకు తాళలేక మేలు రాత్రిపూట ప్రయాణం చేస్తోందట. రాత్రి పదింటికి వస్తుంది. దాని తరవాత రావలసినదే కనక, జనతా ఫీంకరిస్తూ ఉదయం ఎనిమిదింటికి వచ్చి మూడువందల అరవై నిమిషాల ఆలస్యాన్నీ ఇక్కడ దులుపుకుంటుంది. తెలిసిందా?

ముందు నీ మృదుహస్తంతో ఆ పాడు సిగరెట్టొకటి నా పెదవులమధ్యనుంచి అగ్గిపుల్ల గీయగదవే అలినీలవేణీ, శివారాధ్య సుందరీ...ఔనుకానీ ఒసే, ఇలా చూడూ, మీనాన్న మీయింట్లో అందరికీ ఆదిశక్తి స్వరూపంయొక్క పేర్లే పెట్టాడేమే! మీ అమ్మ పరాశక్తి కనకనా!

ఏదో మీనాన్న ఏంచేస్తే నాకెందుగ్గానీ. తొందరగా అగ్గిపుల్ల ముట్టించు. వారం రోజుల్నుంచి రోజూ కాలేజీకి ఆలస్యమే అవుతోంది. ఈవేళకూడా ఇంతే అయితే, ఆయన మూలుక్కుంటాడుకూడా. పాపం! మా ప్రిన్సిపాలుకూడా మీ పెద్దన్నయ్య లాంటివాడే నే. బహు సౌమ్యుడు సుమీ.

ఊఁ లేచి చంటాడు సంగీతం మొదలెట్టబోతున్నాడు చూడు...సెలవా దేవి!" ★




## విక్రమార్కుడి సింహాసనం

(10 వ పేజీ తరువాయి)

ఇటొచ్చేశాను. అంతేగా."

"మరి ఇపుడెళ్తే మాటాడ్డా అండి?" అన్నాడు రాజు గజగజ వణికిపోతు.

"ఎందుకు మాట్లాడ్ను... నేనంటే ఎంతో గౌరవం. కావలిస్తే నీకు ఛాన్సిప్పిస్తా కాని...అలా వణికిపోతున్నా వెందుకు?"

'భయభక్తుల మూలాన్నండి.'


'నామీదే? ఆ య్యో బాబోయ్!' అన్నాడు పక్కాయన.

'కాగు మరి నా షోత్తూ దిలీప్‌కుమార్ చేస్తాలు మీరు! ఒక్కసారి ముట్టుకోనిస్తారు?'

'కానీ, నిన్ను నిరుత్సాహపరచడం ఆశ్తే ఇష్టంలేదు నాకు.' అని చూపుడువేలు చాచాడు రామనాథనాథం.

ధనాధన ధనాధనమంటూ ఎలక్ట్రిక్ రైలు వెళ్ళిపోయింది.

తుళిపడి మెలుకుని కళ్లునులుపుకున్నాడు రైలుగేటుకు చేరబడ్డ రాజు. (సశేషం)




## అదిగో భద్రాద్రి

6

"అయితే ఇది కలా? ఇలాకా?" అని గొణుక్కున్నాడు వరహాలరాజు గూర్ఖా సౌభాగ్యాన్ని బాధగా పీకుతున్న దవడలతో చెమట వేస్తూ. అతని చేతిలో రూపాయి నోటు అమాయకంగా, రెపరెపలాడుతోంది.

'కలా ఇలా' అన్నాడు రాజు ఇంకోసారి.

"రెండూ కాదు. అలా వలా తలా ను. గేటు తీశారుగాని కాస్త తప్పుకోండి మేస్టారూ" అన్నాడు ఎవరో.

రాజు వెనక్కి తిరిగి చూశాడు. చూసి తుళ్ళిపడ్డాడు 'హలో సార్. ..చిన్న సందేహం అండి. కాస్త ఇపింటారండి" అన్నాడు వినయంగా.

ఆయన తెల్లబోయి అలాగే అని ఓ పక్కకి వచ్చాడు.

"మేస్టారూ ఒకటి కాదండి. రెండున్నాయండి.

"సరే చెప్పండి"

"ఈ రూపాయనోటు నాదేనా?" అన్నాడు రాజు ఆ రూపాయి చూపించి.

"మీ చేతిలో ఉంది కాబట్టి మీదే అయింటుంది."

"ఇందాకళ ఇక్కడ ఆశ్చర్యపడ్డ గూర్ఖా గారు ఒకరు ఉండాలి. వారి చేతిలో రూపాయి నోటు ఎవరిది?"

"వారిదే కాబోలు... మేస్టారూ ఏమిటిది? మీరు పొద్దుట్నించీ ఏం పుచ్చుకోలేదా? లేపోతే కాస్త కాఫీ ఎక్కువైందా? మరోలా అనుకోపోతే 'తీర్థం'గినా పుచ్చుకున్నారా?... ఏమిటి మీరడిగేది? నాకు పనుంది వస్తా" అన్నాడు ఆయన అక్కడే నిల్చుని.

రాజు సిగ్గుపడుతూ తలవంచుకున్నాడు. "అది కాదండి. మీరు మంచివారిలా ఉన్నారు. నేను కొత్తవాడిని లెండి నాకంతా తికమకగా ఉంది. పోనీ ఇంకోటి చెప్పండి. మీరిందాకళ చూపుడు వేలు ముందరికి పెట్టారా?" అన్నాడు.

"ఏమో గుర్తులేదు."

"పెట్టారు సార్. గుర్తుచేసుకోండి. అసలు ఇంకోటి చెప్పండి చెబుతా. మీరూ దిలీప్ కుమారూ ఒకే గదిలో ఉన్నప్పుడు ఎన్ని కంచాలలో తినేవారు? ఎన్ని మంచాలమీద పడుకునేవారు?"

ఎదటాయినకి మతిపోబోయింది. కొంచెం ఆగమన్నాడు "నేనూ దిలీప్ కుమారూ ఒక గదిలో ఎందుకుంటామండి. ఉంటేటంత స్నేహితులమే అయితే, ఒక్క కంచంలో

ఎస్. పార్థసారధి

ఖచ్చితంగా తింటాము. రెండేసి ఉన్నా చెరో పూటా వాడేవాళ్ళం" అన్నాడు హుషారు తెచ్చుకుని.

రాజుకి ఉత్సాహం పెల్లుబికింది. కల సంగతి తెలిసిపోతోంది.

"కరెక్ట్ సార్. అదే కావాలి. అదే అడిగాను. ఇంకొక్కటి చెప్పండి. మీ పేరు రామనాథమా-థనా?" అన్నాడు.

ఎదుటాయన పకపక నవ్వాడు. "పోరిపిడుగా. ఎలా కనిపెట్టావు?" నా పేరు రెండూను. టమిల్ కంపెనీలో అయితే రామనాథన్, తెలుగు కంపెనీలో అయితే—"

"నిజమే?" అన్నాడు రాజు కొయ్యబారిపోయి "అయితే ఇందాకటిది కల కాదన్నమాట. నేను మూర్ఛపోలేదన్నమాట. ఈ రూపాయి నాదే నన్నమాట. గూర్ఖా చేతిలోంచే తీసుకున్నా నన్నమాట. మీరు చూపుడు వేలు ముందుకు పెట్టారన్నమాట. రైటేనా?" అన్నాడు రాజు గుక్క తిప్పుకోకుండా.

"కొన్ని రైట్లూ కొన్ని తప్పులూ కొన్ని నాకు తెలీదు. మీరు గూర్ఖా చేతిలో రూపాయి పెట్టి పరుగెత్తి మళ్ళీ లాక్కున్నారా; వాడు కాస్త బెదిరిపోయాడు. మీకు వేపకాయంత వెర్రి ఉందని. కరుస్తారని భయపడి కాబోలు, లాగి లెంపకాయకొట్టాడు. ఆ దెబ్బకి మళ్ళీ మీరు అర్జెంటుగా రైలుగేటు దగ్గర కెళ్ళి జేరబడ్డారు. నేను ఇది చూసి మీ దగ్గరకు వచ్చేసరికి అలా వలా తలా అంటున్నారు. నాకింకా అనుమానంగానే ఉంది." వెళ్ళొస్తా అన్నాడు రామనాథన్.

అంతలోకే గేటు మూసేశారు.

రాజు రామనాథన్ చొక్కా పట్టుకున్నాడు. "క్షమించండి మేస్టారూ గేటుకి దారి చెప్పి వెళ్ళండి" అన్నాడు.

ఏ గేటు?

"అదే..."

"ఓ. మీ పేరు?"

"వి. రాజు...మీది?"

"రామనాథ్. టమిల్ కంపెనీలో థన్, తెలుగు చోట థం." అన్నాడు రామనాథ నాథం నవ్వుతూ.

ఆ నవ్వు చూస్తే రాజుకి ఆరోజు టెంటు సినిమాలోంచి ఊడిపోయిన నటుడు జ్ఞాపకం వచ్చాడు.

"మేస్టారూ ఇంకొక్క సందేహం. మీరెప్పుడైనా మొవ్వారం టెంటు సినిమాలోంచి ఊడిపోయారా?" అన్నాడు జంకుతూ.

రామనాథం ఉలికిపడి వింతగా చూశాడు రాజువంక. ఒక క్షణం ఆగి కొంచెం అవతల ఉన్న కొట్టుకువెళ్ళి సోడా ఒక కొట్టి పట్టుకొచ్చి ఇచ్చి 'ఇది పుచ్చుకో ముందర. అనక మాట్లాడదాం' అన్నాడు గంభీరంగా.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

పెద్ద సంబరంలో తప్పిపోయిన పసిపిల్లాడిలా అయిపోయాడు రాజా. అమ్మమ్మ, ముత్యం, వాళ్ళింకా గుర్తొచ్చారు. గబగబ సోడా తాగేసి, బ్రేవుమని త్రేన్చి బాధను విడిచేశాడు కూలబడి.

## గేటు కాపరి కథ

రామనాథంగారు రాజాని ఓదార్చేసరికి గేటు మూడుసార్లు మూసి నాలుగు సార్లు తెరిచారు.

రాజా కథ విన్నాక రామనాథంగారికి జాలి వేసింది.

"అయితే గేటు అంటే అంతభయం అన్నమాట. గేటుదాటడంకోసం గూర్ఖాకి రూపాయిద్దా మనుకున్నావా? ఏంలాభం బాబూ" అన్నాడాయన.

ఏ లాభం లేదని ఆయనే జవాబూ చెప్పాడు.

"ఆ స్టుడియో గేటు దాటడం మాటల్లో పనికాదు రాజా. ఓ డికి రూపాయిచ్చి దాటడం ఓ దాటడమా, దానివల్ల ఏంలాభం లేదు. నిజంగా ఆ గేటు దాటడానికి ముందర ఎన్నో గేట్లు ఎన్నో సార్లు దాటాలి. సినిమా పరిశ్రమలో పెద్దపెద్ద మావయ్యలూ బావమరుదులూ, బాబాయిలూ బంగారు బొమ్మలాంటి అమ్మాయిలూ లేకపోతే ఇదేరూటు అనుకో. కాని దీనికెంతో ఓర్పు కావాలి. చాలా నేర్పు కావాలి. మజాకా కాదు.

ఓకథ చెబుతాను విను... వాహినీ గేటు కేగా నువ్వెళ్లేది. నేనూ ఆపేటే, కబుర్లు చెప్పుకుంటూ పోదాం. కాస్త చురుగ్గా అడుగెయ్యి.

పూర్వకాలంలో నేనూ దిలీప్ కుమారూ కలిసి ఓకగదిలో ఉండేవప్పుడు—ఎప్పుడూ లేపుకుని—నేను బొంబాయిలో లాట్రీ కొట్టేవాణ్ణి. లాట్రీ అన్నమాటకి టీకా తాత్పర్యాలు నీ జేబులో డబ్బులయిపోయాక తెలుస్తాయిలే. తొందరేదు. ఏం? అప్పుడు లాలా అని ఓ ఫ్రెండు ఉండేవాడు. వాడు నాకు గురువనుకో అప్పుడు... అతను నీలాగే ముందర గూర్ఖాకి రెండబ్బులు పారేసి స్టుడియోలో పాగా వేద్దామని ఆశపడ్డాడు. కాని, కలిసిరాలే. అసలే నీవంటిది-దేవుడా వాడిమీద జాలిపడి ఎన్ని గేట్లుదాటాక స్టుడియోకి రావాలో చెప్పాడు. ఎక్స్ట్రా వేషాలయితే సరేసరి అనుకో, మరి కొత్తగా వచ్చినపుడు హీరో రోలుకి హీనపక్షం ఏదీ గిట్టదు గదా.

సరే లాలా గేట్లదండయాత్ర ఆరంభించాడు.

రోజూ పొద్దున్నే ఒక ప్రొడ్యూసరుగారి గేటుదాటివెళ్ళి దండంపెట్టి, చివాట్లు ఫలహారం చేసి వచ్చేవాడు. అక్కడినించి, ఒక గేట్ డైరెక్టరు ఇంటికి వెళ్ళేవాడు. వాళ్లది చిన్నగుమ్మం అనుకో. అయితేనేంగాక అని, అదే ఓ గేటు అనుకుని దాటి, మాటలు పడి తిరిగివచ్చేవాడు. అసలే ఒక డాన్సు డైరెక్టరు ఇంటికి వెళ్ళి ఆయనతో కలసి ఇవతలకొచ్చి చాయ్ ఇప్పించి సాగనంపి, మళ్లీ డ్యూటీమీద పోయేవాడు. ఒంటిగంటకి పెద్దపెద్ద హీరోలు హీరోయినులు భోజనాలకు ఇళ్ళకు వస్తారు. ఆ వేళకి ఒకరి ఇంటికెళ్ళి వరండాలో నిల్చుని మీడియం సాట్ దూరంలోంచి వారికి దండం పెట్టి చరితార్థుడయేవాడు. మధ్యాహ్నం, హీరో చిరునవ్వుకో, తల తాటింపుకో అర్థం, భావం అంటుకట్టి కమ్మగా కలలుకన్ని, అవే తిని పడుకుని లేచి మళ్లీ రెండో షిప్టు మొదలెట్టేవాడు. ఈ షిప్టులో టెక్నిషియన్ల ఇంటి గేట్లను పవిత్రం చేసేవాడు. డైరెక్టరు దగ్గిర్నించి లైటుబోయిదాకా ఏదన్నా సరేనన్న స్థితికి వచ్చాడనుకో.

"కాస్త కాలంపోనిస్తే చాలు అక్కణ్ణించి అలా అలా పైకి పాకేస్తాను" అని వాడు ధైర్యంగా.

అందుకనే వాడంటే అందరికీ భయం అనుకో. వాడు అలాగే అనేవాడు. నేనూ అంతేలే. ఆ భయంకొద్దీ చాన్సులు రాకుండా చేసేస్తారు.

ఊరి అసూయ అనుకో. వేషానికి మూడు వేలుచ్చుకునే వాళ్ళు కొత్త పీటక్కడ చేరిపోతాడో అని, ముప్పావలాకే ఒప్పేసుకునే వారంటే నమ్ము. నేను నమ్మనులే.

ఏం? ఇంక సాయంత్రం మళ్ళీ ప్రొడ్యూసర్ల దర్శనం చేసేవాడు.

ఇలా గేట్లుదాటగా దాటగా దాటగా కొన్నాళ్ళకి, ఒకాయనకి జాలికలిగింది.

'బేటా! బాత్ క్యా హై' అన్నాడు.

'బాత్ యే హైజీ' అంటూ లాలా తన కథ చెప్పుకొచ్చాడు.

పదిరూపాయలు తెమ్ము తో సిఫార్సు చేపిస్తా అన్నాడాయన జాలిగా.

లాలా పరుగెత్తుకుని వాడగ్గరకొచ్చి దుంపతెంపేసి, పదీ పుట్టించాడు. చెప్పద్దూ నాకూ ఆశ పుట్టింది. పది పది పోతే పోయిందిగాని, హీరో ఛాన్సు ఎందుకు వదులుకోవాలని నేనూ ఓపది పట్టుకువెళ్లా. ఆ వెధవ మా ఇద్దరిచేతా అడ్డమైన రోలూగులూ అనిపించి రెండు పదులూ పుచ్చుకుని రేపు రమ్మన్నాడు.

అంతేనయ్యా.

'కల్లో జావ్ బేటా' అన్నాడు. వాడికళ్లు తగలెయ్యా. వట్టి కల్లముండాకొడుకు. ఆ రేపు రేపే. ఎన్ని రేపులు వాడిదిక్కుమాలిన గేటు దాటామో తెలీదు. ఓ రోజున వాడి ఖర్మంకాలి దొరికాడు.

'క్యా బేటా తుం ఆగయా?' అన్నాడు సాదాగా నవ్వుతూ.

'నీ బేటా సిగతరగ. దొంగ నాయాలా,' అంటూ లేచి తన్నబోయాడు లాలా.

సరే నానాగోలాఅయ్యాక వాడు, 'మీ ఓపిక పరీక్షించాను' అంటూ మరిచిపోయి బతికిన శవంలానివ్వి రెండు ఉత్తరాలూ రాసిచ్చాడు.

సరే ఇద్దరం ఒక్క దగ్గరకే ఎందుకని, లాలా ఓ పెడకీ, నేనో పెడకీ పోయాం.

వాడి ఉత్తరాలు తెగలెయ్యా. అవి చూడగానే గేటులోఉన్న ప్రతివెధవా అవి చూసి నవ్వడమే. అది విన్నాక అప్పుడు గేటులో లేని వెధవాయిలు కూడా పగలబడి నవ్వారు.

'గర్మాగరం టోపీ ఖాయా క్యా భయ్యా' అన్నారు వాళ్లు.

మాకు ఉత్తరాలిచ్చిన గడ్డపువెధవకి ఇదే వృత్తిట. ఇలా సిఫార్సులు ఇస్తూ డబ్బు సంపాదిస్తున్నాడుట. వాడి ఊహకూడా మంచిదేననుకో. ఇలా పోగేసిన డబ్బుతో ఓ సినిమా తీసి, అప్పుడేమో తనదగ్గిర టోకరా తిన్న వెధవలందరికీ హీరో రోల్సు ఇచ్చి ఉద్ధరిస్తాడుట. అయితేమటుకు?

నేను ఓపిక విడిచి ఊరుకున్నాగాని, లాలా దీని అంతు కనుక్కుంటానన్నాడు.

వాడు పాపం అలాగే గేట్లు దాటిదాటి, చివరకి స్టుడియో గేటులో జూనియర్ గుమాస్తాగిరీ సంపాదించాడు. అక్కడినించి మెల్లిగా స్టుడియోలోకి ఎలాగో జారుకుంటే ఆ పైన అలా అలా పైకి పాకేస్తాడుట. నేను ఇటు వచ్చేశాననుకో. వాడింకా అందంబట్టి ఉన్నాడు.

ఏమిరా నాన్నగారికిందా అంటే 'అదిగో భద్రాద్రి! టూ యంత స్టాలో దొరుకుతుంది' అంటాడు. అది పురి ఎండమావులని నా నమ్మకం. నువ్వూ అలాగే అనుకో. అయినా వాడి ఓర్పువల్ల అనంతరం ఎప్పుడో మహానటుడో ఇంకోడో అయిపోతాడు. అప్పుడు ఫిలిం పేజీలో రాసుకోవచ్చు. వెండితెరకి వచ్చేదాకా గేటులో నిలబడి కాసిన మహా ఘటానాదుడు అలాని.

బాబూ నీకు అంత పట్టుదల, ఓపికా ఉన్నాయా? అన్నాడు రామనాథం కథ ముగించి.

'చాలాకష్టం అనుకుంటాను' అన్నాడు రాజా నానుస్తూ.

'అయితే లాభం లేదబ్బాయీ' అన్నాడు

( 55వ పేజీ చూడండి)

పరిశోధక చిత్రానికి రాజ్ ఖోస్లా దర్శకత్వం నిర్వహిస్తున్నారు నేరం ఆపాదించబడిన ఈ కథానాయకుడికి ఇద్దరు నాయికలు యథాశక్తి సహాయంచేస్తారు వారిలో ఒక చిన్నది ఒక పత్రికకు విలేఖరి చివరకు ఆమె అతన్ని పెళ్ళాడుతుంది రెండో యువతి వేశ్య అతన్ని గెలిపించి, ఆమె ఓడిపోతుంది నాయకుడుగా దేవానంద్, రిపోర్టరుగా వహీదా రహమాన్, వేశ్యగా నళినీ జయవంత్ నటిస్తారు మరొక ముఖ్యభూమిక (పబ్లిక్ ప్రాసిక్యూటర్) ను కిశోర్ సాహు నిర్వహిస్తాడు నవకేతన్‌వారి తాజాచిత్రం 'నౌ దో గ్యారా' సంగీత దర్శకుడు సచిన్‌దేవ్ బర్మన్ దీనికీ సంగీతం సమకూర్చుతారు.

*  *  *

దర్శక నిర్మాత మహబూబ్ తన కొత్త చిత్రం "మదర్ ఇండియా" కు రంగులలో ప్రతులు తీయించే నిమిత్తం లండన్ వెళ్లారు ఆ చిత్రం ప్రారంభోత్సవ ప్రదర్శనంకూడా లండన్‌లోనే జరుగుతుంది నాయకీనాయకులు నర్గీస్, సునీల్‌దత్‌లను బ్రిటిష్ ప్రేక్షకులకు అప్పుడు పరిచయం చేస్తారు

*  *  *

దర్శకనిర్మాత ఎం వి రామన్‌కూడా లండన్‌లోనే ఉన్నారు ఆయన నిర్మిస్తున్న 'ఆశా' చిత్రంలోని కొన్ని సన్నివేశాలకు రంగులలో ప్రతులు తీయిస్తున్నారు ఆ చిత్రం త్వరలోనే విడుదలకాబోతోంది వైజయంతిమాల, కిశోర్‌కుమార్ ఇందులో ముఖ్యభూమికలు నిర్వహించారు వైజయంతిమాల నృత్యాలు, సి రామచంద్ర సంగీతం, ఇందులో విశేషాకర్షణలు

*  *  *

గత వారం పృథ్వీ థియేటర్స్ వారి 'పైసా' చిత్రం విడుదల అయింది నిర్మాత పృథ్వీరాజ్ కపూర్, రచనా, దర్శకత్వంకూడా నిర్వహించారు రంగస్థల నటులే ముఖ్యపాత్రలు ధరించారు మంచి నాటకంగా రాణించిన ఈ 'పైసా' చివరకు చలనచిత్రంగా పూర్తిగా దెబ్బతింది 'స్క్రీన్‌ప్లే' సవ్యంగా రూపొందించనందువల్ల కథ జవసత్వాలుడిగి చప్పగా తయారైంది నిజానికి ఇందులో సినిమాకు అవసరమైన ప్రయత్నం ఏమీ లేదనిపిస్తుంది ఉన్నదున్నట్టుగా నాటకాన్నే తెరమీదకు ఎక్కించారు దాదాపు తెరమీద నటన అనేది కనబడదు చైతన్యం లేదు ఉన్నవల్లా పొడుగుపాటి సంభాషణలు

ఈ చిత్రంలో బాగున్నదల్లా సంగీతమే అది సమకూర్చిన వాడు రామ్‌గంగూలీ ★

('ఆంధ్ర వారపత్రిక' బొంబాయి విలేఖరి)



అనుపమావారి 'ఎం ఎల్ ఎ' దాసుగా జగ్గయ్య

# బడిపంతులు బ్రాండన్

(5-వ పేజీ తరువాయి)

వుండగానే ఇతడు ఒక చర్చికి అనుబంధితమై పనిచేస్తున్న చిన్నపిల్లల పాఠశాలకు తరుచూ వెళ్ళి అక్కడి పరిస్థితులను శ్రద్ధాసక్తులతో పరిశీలిస్తుండేవాడు తర్వాత డిగ్రీకోర్సు చదువుతూండగా ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం ఒక కిండర్‌గార్టెన్ తరగతికి పాఠం చెప్పవలసిన బాధ్యత ఇతడిపైన పడింది తన అభిరుచికీ ఉత్సాహానికీ తగిన అవకాశం అప్పటిలో అవిధంగా లభ్యమైంది

ఆరోగ్యశిక్షణ పట్టభద్రుడైన తర్వాత, అమెరికన్ సైన్యంతో వెళ్ళి కొరియాలో రెండేళ్ళపాటు బ్రాండన్ పనిచేశాడు 1956లో ఐదోతరగతి పిల్లలకు పాఠాలు చెప్పి వారి లేతహృదయాలను బాగా ఆకర్షించగలిగాడు తిరిగి ఈ సంవత్సరం హవాయి దీవులలోని కిండర్‌గార్టెన్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేయడానికి వెళ్లబోతున్నాడు

ఇరవై రెండేళ్ల వయస్సులో వుండగానే ఓహియో రాష్ట్రంలోని విల్లోబీ అనే పట్టణంలోని చిన్న బడిలో ఉపాధ్యాయుడుగా బ్రాండన్ నియుక్తుడైనాడు. ఒక మొగవాడు తమవూరి చిన్న పాఠశాలకు ఉపాధ్యాయుడుగా రావడం అక్కడితలిదండ్రులకు ఆశ్చర్యం కలిగించింది కిండర్‌గార్టెన్ తరగతికి మొగవాళ్లు కూడా పాఠాలు చెప్పగలరనే విషయాన్ని పిల్లల తల్లులు నమ్మలేకపోయినారు ఉదయం, సాయంత్రం ఆడపిల్లలు, మొగపిల్లలు కలసి 30 మందికిపైగా అబడికిపోజరయే వాళ్లు ఆ పిల్లలు ఇతడిని 'మిస్ బ్రాండన్' అనీ, 'మిసెస్ బ్రాండన్' అని (స్త్రీ లింగ ప్రయోగంతో) పిలవడం మొదలుపెట్టారు.

డిక్ బ్రాండన్‌ది మంచి కంఠం పియానో వాయిస్తూ పిల్లలచేత పాడిస్తాడు, వారిచేత అభినయంచేయిస్తాడు, అప్పుడప్పుడు వారితో కలసి తనూ పాడతాడు వారితో కలసి ఆడుకుంటాడు పాఠాలు చెప్పవలసినప్పుడు చెబుతాడు ఉపాధ్యాయిని కంటే ఎక్కువ లాలనతో, పాలనతో తన తరగతిని నిర్వహిస్తాడు చివరకు భేష్ అనిపించుకున్నాడు

"ఐదారేళ్ల చిన్న పిల్లలకు పాఠాలు చెప్పడానికి ఆడవాళ్లే వుండాలని మొగవాళ్ళు ఇందుకు అనర్హులనీ వాదించే వాళ్లు అసలు రహస్యం,అర్థం చేసుకోలేకపోతున్నారన్నమాట," అంటాడు బ్రాండన్. తన లాంటి యువకులు ఇంకా ఎక్కువమంది ముందుకు వచ్చి కిండర్‌గార్టెన్ తరగతులకు పాఠాలు చెప్పాలని ప్రబోధిస్తాడు.

—యు ఎస్ ఐ ఎస్ ]

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

(12 వ పేజీ తరువాయి)

రామనాథం

*  *  *

"అదిగో భద్రాద్రి!" అన్నాడు రాజు మాటాతుగా


ఏదిగో ?

"అదిగో!" అన్నాడు రాజు ఒక షెడ్డను చూపించి

"అది స్టుడియో కాదు మాజీ కాఫీ హోటలు స్టుడియోలు చాలా పెద్దవి ఇంకొంచెం ముందుకు చూడు అల్లదిగో భద్రాద్రి! వెళ్లిరా" అన్నాడు రామనాథం మలుపు తిరుగుతూ ★

# కృష్ణన్ మృతికి సంతాపం

దక్షిణభారత ఫిలిం వాణిజ్య మండలి ఆధ్వర్యాన సెప్టెంబరు 8వ తేదీ సాయంత్రం మండలి కార్యాలయంలో జరిగినసభలో తమిళ హాస్యనటుడు ఎన్ ఎస్. కృష్ణన్ మృతికి సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు పలువురు తెలుగు తమిళ చలనచిత్ర కళాకారులు కృష్ణన్ ప్రతిభాసంపత్తిని, గుణగణాలను ప్రస్తావించి ప్రశంసించారు. ★



## చలచిత్ర కథలు

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

వరహాలరాజు ఆయొక్క భద్రగిరి దరిచేరే వరకు ఒక విచిత్రమైన సన్నివేశం దృగ్గోచరమైంది.

ఒక కారు గేటు ఇవతల హఠాత్తుగా వైరాయింపుసమ్మె చేసినట్లు ఆగిపోయింది. బహుశా డ్రైవరుకి జీతం అందలేదు కాబోలు, అందుకని ఇది సింపతటిక్ లేక సానుభూతి సమ్మె అని చూపరి దురభిప్రాయపడవచ్చు. కాని అది సత్యదూరము. దాదాపు ఆమడ దూరము. సత్యం చాలా మంచివాడు. సత్యం అంటే ఆ కారులో ప్రొడ్యూసరు. మంచివాడు. జీతాలు బకాయి పెటడు. అయితే కారు ఆగిన కారణం యేమిటి? ఇందాక దురభిప్రాయపడిన చూపరి ఇంకో క్షణం ఆగిచూస్తే, స్వామిభక్తివల్లనే అని చటుక్కున గ్రహించేసేవాడు.

ఎందుకంటే ఆ స్వామి ఆనందంతో ఉబ్బి లావుగా అయిపోయాడు. కారు కూడా ఆ ఆనందం కొస్త పుచ్చుగుని బరువెక్కి ఉక్కిరిబిక్కిరై ఆగిపోయింది. సరే అందుకని అందులోని లావుపాటి సత్యం ఇంక ఉండబట్టలేక ఇవతలికి ఊడిపోయాడు. ఆపైన, ఆనందంతో, వినాయకచవితిలో బొడ్డపాటి కృష్ణారావులా మనోహరంగా విలాసంగా చిందులుతొక్కుతూ అలా కాలినడకనే స్టుడియోలోకి వెళ్ళిపోతున్నాడు. గేటు దాటుతూవుండగా ఎదురుగా ఇంకో కారు వచ్చింది.

అందులో ఆయన ఈ ఆనంద నృత్యం చూసి ఏమిటి గిరాకీ అన్నాడు.

'పడుతుటాంగో బా ... పడుతుటాంగ. రెండుపేరుం ఒకే అడి కాల్ షీట్ పడుతుటాంగ. ఇది ముడింజిదన్నా వేరెన్నదా వోణుం.. అడ మురుహా, ఎన్నా చ్చొల్లరిదన్లే. అంద పయలెకిటె బీడీవాంగి పుడిచేంబార్.....అవ్వాళవ్వ త్తా.....ఒకే అడ్డియా రెండుపేరుం, 'సర్దా సార్ ఇన్నికి ... ఫుం నంబ సెట్ లెత్తాన్ వేలెపణ్ణువో... అదుక్కెణ్ణె ...అర్దీను టాంగ ...అడ! యన్నాల నంబవే ముడీలెణ్ణాకా...కణ్ణె యారుకుం చొల్లాదె...మనదిలె వెచ్చికో... అంద గోంఖురా పయ్యనాలెత్తాన్ ఇవ్వాళవు అదిష్టం." అంటూ ఉభయభాషాప్రవీణ లావుపాటి సత్యం ఉహూ మురిసిపోతూ పల్లవికి ముక్తాయింపు డాన్సు పూర్తిచేసి రెండో చరణం ఆరంభిస్తూ, అలా అలా తోకలేక తూకం చెడ్డ గాలిపడగలా పల్టీలు కొట్టబోయి తమాయించుకుంటూ, 'తెరవేలుపుల విహార సీమయగు చలనచిత్ర స్వర్గసీమలోకి' సాక్షీగా ఫెడౌట్ అయిపోయాడు.

## ఎస్. పార్థసారథి

కారులో కూర్చున్న రెండో ఆయన తక్షణం కారుదిగి, గేటుదగ్గర నిల్చున్న ఒక నవయువకుడిని ఆప్యాయంగా పలకరించి ఆ బీడీ నాకిచ్చేద్దూ బాబ్బాబూ అన్నాడు

ముట్టించబోతున్న బీడీ అపశకునంగా తీసేసి బిక్కమొహం పెట్టి ఒక్కసారి నాకిచ్చేశాడు ఆ యువకుడు.

ఉత్వసంధి చేసి మాట్లాడినందుకు స్వగతంలో చెంపలేసుకుని, ప్రకాశంగా నోరుమూసుకుని కారులో దూరి తుర్రుమన్నాడు ఆ పెద్ద మనిషి.

బీడీ యిచ్చిన యువకుడు ఉస్సురని నిట్టూర్చి గోడకు చేరగలబడ్డాడు.

* * *

ఈ దృశ్యం చూచిన వరహాలరాజు విస్మయచకితుడైపోయి, దగ్గరకువెళ్ళి 'సార్' అన్నాడు.

"ఇంక లేవండి" అన్నాడు ఆయువకుడు.

"అది కాదుసార్" అన్నాడు రాజు.

"రూపాయలు అసలే లేవండి. బీడీలే అయిపో ఆ' అన్నాడు ఆయువకుడు విసుగ్గా.

"అదికాదుసార్. ఇందాకా ఆలావుపాటి ఆయన ఎందుకు డాన్సు చేశాడు! ఈ కారువాడితో ఆయన చెప్పిందేమిటి? ఈయనకి ఇంతపెద్ద కారూ బోల్డు డబ్బూ ఉంది గదా మిమ్మల్నిలా పీడించి బీడీ లాక్కోవడం ఎందుచేత? ఇదంతా పెద్ద మిస్టరీగా ఉంది. విప్పగొట్టరూ?" అన్నాడు.

ఆయువకుడు రాజువంక తేరిపార చూచాడు మీరు ప్రొడ్యూసరు కాదుకదా? అయినా నన్నేం అడగరు గదా?... జేబులో ఒకటే బటాణీ ఉంది. కాస్సేపుండి మధ్యాహ్నం లంచిగా తిందా మనుకుంటున్నాను. అది ఇవ్వమనరు గదా?" అన్నాడు.

"నేను ప్రొడ్యూసర్ని కాదండి. హీరో అవుదామనుకుంటున్నాను ఇప్పటికి. నాపేరు రాజా" అన్నాడు రాజు.

"నాపేరు బాబు, నాది పెద్దకథ. కదిలిస్తే కథ చెప్పేడు చూశావా లోకువకట్టి అని తిట్టుకోనంటే నాకథ చెబుతా. అది వింటే మీ మిస్టరీ విచ్చిపోతుంది. బైదిబై మీరు డిటెక్టివ్ నవల్సు రాసేవాళ్లు కారుగదా?"

"కాను" అని ఒట్టుపెట్టి అరచేయి గిల్లాడు రాజు.

"అయితే పదండి నాకథ చెబుతా. ఇక్కడికి దగ్గరలోనే టీకొట్టులో కూర్చుందాం. టీ తాగఖర్లేదు లెండి. ఊరికే కూర్చోనిస్తాడు. నేను కూర్చుంటేచాలు వాడికి రోజుకి లక్షరూపాయల వ్యాపారం జరుగుతుంది" అన్నాడు బాబు.

"ఆ! అలాగా" అని ఆశ్చర్యపడబోయాడు రాజు.

బాబు అతన్ని గబుక్కున పట్టుకున్నాడు పడకుండా. "అలాటి పిచ్చిపనులు చేస్తే చెప్పను" అంటూ.


ఇద్దరూ కొంతదూరంవెళ్ళి స్థిమితంగా

బిల్ట్ - ఇన్
రేంజిఫైండరుతో
అచ్చమైన ఆగ్‌ఫా లెన్స్‌తో ఆగ్‌ఫా
రకము కెమెరా ధర
రు. 189 మాత్రమే!

దూరం ఎంతుందో అని ఊహిస్తు మీరు ఇక కాలం వృధా పుచ్చ అవసరం లేదు! ప్రజాదరణ పొందిన ఆగ్‌ఫా ఐసొలెట్ III కెమెరా - కెమెరాకు మీరు ఫోటో తీసే దృశ్యానికి ఎంత దూరం వుందో తెలుపుతుంది. అదీ ఒక్క క్షణంలో! పేరొందిన ఈ ఆగ్‌ఫా కెమెరా కొని జయప్రదంగా ఫోటోగ్రాఫులు తీయండి.

* Agfa ఐసొలెట్ III

ఐసొలెట్ III - ఆగ్‌ఫా ఆపోటార్ 4.5 లెన్స్‌తో, బిల్ట్-ఇన్ రేంజిఫైండరు, ప్రంటొ 4 - స్పీడ్ ఫ్లాష్ సింక్రొనైజ్డ్ షట్టర్,
సెల్ఫ్-టైమర్, డబుల్ ఎక్స్‌పోజర్
ప్రివెన్షన్ ఏర్పాటు, వగైరాలు కలవు.
బొమ్మ సైజు 2¼ × 2¼ అం.



* లీవర్‌కుసన్ వారి
ఆగ్‌ఫా ఎ. జి.
ట్రేడ్ మార్క్.

ఇండియా లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఆగ్‌ఫా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • న్యూ డిల్లీ • కలకత్తా • మద్రాసు

టీ కొట్టులో కూర్చున్నాక, రాజె వద్దన్నా వినకుండా రెండు అరలు తెమ్మన్నాడు.

## కలియుగ కుబేరుడి కథ

"నేను పూర్వ జన్మంలో కుబేర్ణి" అన్నాడు బాబు టీ కొస్త చప్పరించి. ఇంకో క్షణం ఆగి లొట్టవేసి, ఆలోచించి, 'టు' అన్నాడు గ్లాసుని తక్కున బల్లమీద పెటి.

"ఓహో" అన్నాడు రాజు అందులో ఆశ్చర్యంలేదన్న భావాన్ని కాయశక్తులా నటిస్తూ.

"ఎందుకు మీరు ఆశ్చర్యపడలేదు?" అన్నాడు బాబు.

"అంతా చిత్తగా ఉందండి" అన్నాడు రాజు నేలవేపు చూస్తూ.

"అదీ సంగతి. పూర్వం నేను కుబేర్ణిట. దరిమిలా ఇలా పుట్టాను. పూర్వజన్మంలో అలవాటుమూలాని ఈ జన్మంలోకూడా దేశీ వాళీరకం కుబేరుడిని కావాలని బుద్ధిపుట్టింది. ఒరిజనల్‌గా ఆస్తి కొంత ఉందనుకోండి. బెంగుళూరు రేసుకోర్సులో చాలవరకు ఒలికిపోయింది. సరే సినిమా తీద్దాం అని వచ్చాను.

మా మావయ్యకి ఇది గిట్టలేదు. ఒద్దు సుమీ అన్నాడు.

సినిమాలు తియ్యనులే, ఊరికే పాటలూ అవీ రాస్తానూ, మహాఅయితే డైరెక్షను చెయ్యడంలాంటి పనులే చేస్తానూ అని చెప్పి ఈవూరు వచ్చేసి, కంపెనీ పెట్టేశాను. ఇంకా యేమీ మొదలెట్టకుండా నే దురదృష్టదేవత నా కంపెనీలో షేరు కొని తినెయ్యడం మొదలెట్టింది. మా మావయ్య యిలా చెప్పి లాభంలేదని మారువేషం వేసుకుని ఈ వూరొచ్చి ఎవరితోనో మాట్లాడాడు నన్ను ఇంటికి మళ్ళించడం ఎలాగా అని.

వాడు వెయ్యినూట పదహార్లు ఫీజు పుచ్చుకుని, "నే చూస్తానుగా సినిమా ఎలా తీస్తాడో" అన్నాడు. ఆనక వాడేం మంత్రం వేశాడో నాకు తెలీదు కాని, నేను ఒరిజినల్‌గా పూర్వం కుబేరుడినని పుకారు పుట్టేసింది. నిజమే కాబోసుమరి. అందరూ నమ్మేస్తున్నారు. పూర్వజన్మంలో బంగారం పట్టి పట్టి బాగా సార్వ్సైపోయినందువల్ల ఇపుడు పట్టిందల్లా బంగారం అవుతోందిట. కాని అది నా కోసం అయితే మాత్రం పనిచెయ్యదుట. ఇప్పటిగొప్ప ప్రొడ్యూసర్లందరూ నా దగ్గర అప్పులు పుచ్చుకున్నారట పూర్వం. షోహ్రాబుమోడీ, మెహబూబ్, ఏ. ఆర్. కర్దార్, నాగిరెడ్డి, శీనా చెట్టి

(55- వ పేజీ చూడండి)



"ప్రేమే దైవం"లో గుమ్మడి

దలన చిత్ర కళాకారుడూ, ఈ విజయాలను సిటికి కారణమైన కృషిని, చిత్తశుద్ధిని దృష్టిలో ఉంచుకొని, ఆత్మ విమర్శన చేసుకొని ఉపక్రమించడం మంచిది

'పథేర్ పాంచాలీ' పుటకలకు పూర్వం సత్యజిత్ రాయ్ చిత్రకారుడు వ్యాపార ప్రకటనలకు చిత్రాలు వేసి ఆకర్షణీయంగ రూపొందించడం అతడి పని చలనచిత్ర నిర్మాణం అనుభవం ఏమీ లేదు—ఇతగాడి మిత్రుడు సుబ్రత మిత్రా కూడా ఇలాంటి వాడే అతనికి ఫోటోగ్రఫీ అంటే అభిమానం ఫిలిం కెమేరాతో అప్పటికి ఆట్టే పరిచయం లేదు అయినా ఇద్దరికీ ఒకలక్ష్యం ఉండేది, 'పథేర్ పాంచాలీ'ని చలన చిత్రంగా నిర్మించాలని ఒకనాడు అంధుకు పూనుకొని పని ఆరంభించారు ఆ చిత్రంలో నటీనటులంతా కొత్త వారే (ఒక్కరు తప్ప) అనుభవం లేదు గ్లామర్, స్టార్ వాల్యూ అంతకన్న లేవు వారితో ఈ దర్శకుడు తీసిన చిత్రంలో కూడా బాక్సాఫీసు సూత్రాల ఛాయలు—ఫైట్లు డాన్సులూ, వికిలి హాస్యమూ వగైరా ఎక్కడా పడలేదు చివరకు ఆ చిత్రం, బెంగాల్ లో ఆర్థిక విజయమూ సాధించింది, కాన్స్ ఉత్సవంలో బహుమతి, ప్రపంచ కళాకారుల ప్రశంసలూ సాధించింది ఒక ఘట్టంలో డబ్బులేక చిత్ర నిర్మాణం ఆగిపోగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి సి రాయ్ అదుకుని లక్ష రూపాయలు ధన సహాయం మంజూరుచేశారు చిత్రం ఏమిటంటే, ఆ విధానికి ఈ చిత్రం ఉత్తమ భారతీయ చిత్రంగా రాష్ట్రపతి బహుమతి (సువర్ణ పతకం) సంపాదించుకున్న సందర్భంలో, బహుమతిని అందుకొన్న వాడు సత్యజిత్ రాయ్ కాదు డబ్బు పెట్టుబడి పెట్టిన ప్రభుత్వం అందుకై ఒక ఉద్యోగిని పంపింది

"అపరాజిత" ఇతడు స్వయంగా నిర్మించిన చిత్రం

డబ్బు ఇబ్బందులు ఎన్ని ఉన్నా, వ్యక్తిలో కళాత్మకమైన శక్తి ఉండి, అతడు చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తే సర్వసర్వత్రా ప్రశంసలూ, అంతర్జాతీయ బహుమతులూ అందుకోగలగడం అసాధ్యం కాదని ఋజువు అవుతోంది అంతే కాదు "స్టార్ సిస్టం" అనబడే తారారాధనా విధానానికీ, చిత్రం విజయానికీ (కళాదృష్ట్యా) ఏమీ సంబంధం లేదని కూడా ఋజువవుతుంది ★

(ఆంధ్ర వారపత్రిక బొంబాయి విలేఖరి)

## న్యూఢిల్లీ లేఖ

(5-వ పేజీ తరువాయి)

లాయా అందజేయలేదని హారాతుగా శ్రీ జగ్జీవన్‌రాం గ్రహించారు అయితే కొంచెం ఆలస్యంగా గ్రహించారు కాని బండారం బయటపడనే పడింది దీనివల్ల టాటా కంపెనీ తయారుచేసే రైల్వే ఇంజనుల ధరలను పునర్విమర్శించవలసి రావచ్చు దీనితో పాటు మరొకటికూడా జరగాలి ఆశ్చర్యం లోకోమోటివ్ షాపు 1950 నుంచీ కాక 1940 నుంచీ ఉత్పత్తి మానేసిందని రైల్వే బోర్డు ఎగుమతి దిగుమతి సుంకాల సంఘంతో ఎందుకు చెప్పిందో విచారణ చెయ్యాలి ఎందుకంటే ఆ తప్పుసమాచారం మీదనే ఆ సుంకాల సంఘం చాలావరకు ఆధారపడి సిఫార్సులు తయారు చేసింది

ప్రజాప్రతినిధిగా శ్రీ ఫిరోజ్ గాంధీ తన కర్తవ్యం తాను చక్కగా నెరవేర్చారు ఈయనగాని, మరో సభ్యుడుగాని దామోదర్ లోయ కార్పొరేషన్ గురించిన ప్రశ్న కూడా వేస్తారేమోనని కొందరు ఎదురు చూస్తున్నారు దామోదర్ లోయ కార్పొరేషన్ ఒకానొక కంపెనీకి ఇవ్వవలసిన దానికంటే ఒక కోటి ఇరవైలక్షల రూపాయలు ఎక్కువ చెల్లించినట్లు ఒక ఆరోపణఉన్నది ఆ అదనపు ధనాన్ని తిరిగి ఎందుకు వాపసు చెయ్యలేదని ఇక్కడి లాబీ వర్గాలు అడుగుతున్న ప్రశ్న ★

## విక్రమార్కుడి మార్కు సింహాసనం

(12-వ పేజీ తరువాయి)

యూర్, మెయ్యప్పన్, ఇంకా, ఇలా ఎందరో కొత్తగా సినిమా తీసినప్పుడల్లా నాదగ్గర ఎలాగో అలా లాంఛనానికి ఒక్కొక్కటేమో వంద రూపాయలో పుచ్చుకున్నారట సిసెల్ డిమిల్ 'శామ్సన్ డిలైలా' తీసినప్పుడు విమానంమీద మా అంగలకుదురు వచ్చేసి, నాదగ్గిర రూపాయ తీసుకొని దాన్ని డాలరుగా మార్చుకుని మళ్లీ విమానం మీద వెళ్ళిపోయి, శామ్సను వేషం వేసిన విక్టరుమెచూరుకి ఇచ్చిన ఎడ్వాన్సులో ఈ డాలరు ముక్కని గుటుగా కలిపేశాడుట ఇది పెద్ద సీక్రెటు అనుకో ఎవరికీ చెప్పకు సుమీ ఒట్టేనా? (ఒట్టేను అనిరాజా ఒట్టేసి అరచెయ్యి గిల్లాడు )

ఏముంది ఎంత రహస్యంఅయినా మూడో నాటికల్లా గుప్పుమంది అందరూ ఇదే గుసగుసలాడడం ఒకాయన నాతోనే చెప్పేడు నువ్వు పూర్వజన్మంలో కుబేరుడివి తెలుసా? అని

ఒక సెంటరుందిలే అక్కడ చెప్తారు మనం పూర్వజన్మంలో ఎవళ్లెవళ్లమో


నాకొంచెం గర్వం వచ్చింది, ఇంకా భరవాలేదూ లికమెం జేమనులు చాలా లేకుండానే హైకోర్టు స్టార్టని బుక్కు చేసెయ్యొచ్చునని మందగ్గిర డబ్బులేదుగా నాకు దొరికితే డబ్బువచ్చేస్తుందిలే డిస్ట్రిబ్యూటర్ల దగ్గిర్నించి

ఓహో ఎంతవాణ్ణి నేను అని ఘంతో షపడడం మొదలుపెట్టాను ఓ పావుగంటో పది నిముషాలో సంతోషించేసరికి ఏమయిందంటే,—

అంటూ బాబు గబుక్కున బల్లకింద దూరి పోయాడు హాఠాత్తుగా — 'తరువాతికథ తరవాత చెబుతా కొంచెం ఆగు' అంటూ— (సశేషం) ★



## చేతి గడియారం రు. 20/-

అన్నియు స్విస్ తయారు, జ్యూయల్సుగలవి 8 సం॥ గ్యారంటీ, గంట సరిగా చూపును.



గుండ్రని లేక చదరం 6 జ్యూయల్సు క్రోమ్ కేస్ రు 20/- సుపీరియర్ రు 22 రోల్డుగోల్డు కేసు రు 25 15 జ్యూయల్సు క్రోమ్ కేసు రు 25 రోల్డుగోల్డు రు 30 రెకాంగిల్ లేక టోనియో షేప్ (బొమ్మలో వలె) 5 జ్యూయల్సు, క్రోమ్‌కేసు రు 28 రోల్డ్‌గోల్డ్ రు 32 15 జ్యూయల్సు క్రోమ్ కేస్ రు 32 రోల్డుగోల్డు రు 36 జేబుగడియారం రు 12 అలారం టైమ్‌పీస్ రు 16 పోస్టేజి అదనం ప్లాస్టిక్ పట్టీ, కేసు ఉచితం

BRITANIA WATCH Co (SEC No I4)
103 Hari Ghosh Street Calcutta-6



చలచిత్ర కథలు

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

శ్రీ కొట్టుకు ఎదురుగా ఒక పెద్దకారు ఆగింది. అందులో ఆసామి దుకాణం లోకి పరకాయించిచూసి, కారుతోలుకు వెళ్లి పోయాడు.

బల్లకిందనించి కుబేరావతారం మెల్లిగా ఇవతలికొచ్చి కూర్చుంది.

'భలే డేంజరు తప్పింది. వారు కనక చూస్తే ఈ బటాణీ నాకు దక్కేదికాదు—' అన్నాడు కుబేరుడు ఉరఫ్ బాబు తృప్తిగా నవ్వి.

"సార్! మీ మిష్టరీ రానురాను మరింత మహాంధకారంగా ఉంది. చప్పున మీకథ విప్పెయ్యండి."

బాబు ఉలిక్కిపడ్డాడు. 'నా ఏమిటి విప్పెయ్యమన్నారూ' అన్నాడు.

'కథండి. కథ,'

"ఓ అంతేగదా ... చెప్పేస్తాను...సరే అలా పుకారు లేచిందండి. పుకారేమిటి, పుట్టు అనుకోండి. నా జన్మపుట్టు... కొన్నాళ్ళవరకు నాకే తెలీదు. జనం నాకేసి వింతగా చూసేవారు. ప్రొడ్యూసర్లు అభిమానంతో మాట్లాడేవారు. అతనే అతనే అని నాకేసిచూసి గుసగుసలాడుకునేవారుట.

నాకేం తెలుసు, నేను ఉన్న కొంచెం డబ్బుతో ప్రొడక్షను మొదలెడదామనుకున్నాను.

కొంచెం అంటే ఇంతా అంతా కొంచెం కాదు. దారుణమైన కొంచెంలెంకే చెప్పితే విసిగేస్తుంది. కాని చాలామంది అంతేనట. ఎవరన్నావస్తే కాఫీ ఇవ్వడానికి, ఎక్కడి కన్నావెళ్తే టాక్సీ ఎక్కడానికి అని కొద్దిగా ఉంచుకున్నాను. మరయితే సినిమా ఎలా తీద్దామనుకున్నావు అంటారేమో.

అక్కడే తెలివితేటలు. అదో మేధస్సు. అంతే. ఉత్తి మేధస్సే అనుకోండి.

ముందర గిరాకీలేని ఆర్టు డైరెక్టరుదగ్గర కెళ్లాం, నేనూ మా శనిగ్రహమూను. శని గ్రహం అంటే, చెప్పానుగా మా డాంటో షేరుహోల్డరని. షేరంటే షేరుకాదనుకోండి. నేను మైనార్టీవాణ్ణి అయినప్పుడు నాకు బీడీలు ఇవ్వడం, మా నానకి చెప్పకుండా అప్పులివ్వడం అవీఉండేది. అవన్నీ

ఎస్. పార్థసారధి

పదిలక్షల రూపాయలు అయ్యాయిట. ఇప్పుడిచ్చెయ్యి అన్నాడు వచ్చి. నేను లేదన్నాను. అయితే నీదాంట్లో పార్ట్నరుని అవుతాను అదే పెట్టుబడిమీద అని కొముతం మీద పంతకం పెట్టేశాడు. నేను పెట్టలేదనుకోండి. వెర్రివెధవ.

సరే ఆ ఆర్టువాడిదగ్గిరకెళ్లి ఇలా ఓ పిక్చరుకేముచ్చుకుంటావయ్యా అన్నాం. చెప్పాడు. ఇదుగో అబ్బాయి. నువ్వుకోపి లాభంలేదు. పచ్చికొత్తవాడివి. నీకేం గిరాకీ లేదు. మేము కళాభిమానం కొద్దీ నీలాంటి నవయువకులను, యువనవకులను ఫీల్డులోకి రానిచ్చి పైకి తేవాలనుకున్నాం. అందువల్ల నీ రేటు తగ్గించి ఇంతకి ఒప్పుకుంటావా లేదా అన్నాం.

సరే అన్నాడు వాడు. ఇంద ఎడ్వాన్సు అని వాడి గుప్పిట్లో ఓ రూపాయి పెట్టేసి ముందర బోర్డు రాసియ్యి చిన్నది అన్నాం. దానికి రేకూ రంగులూ వాడే చూసుకుని



మహాదేవి దుర్గ [కటక్]

—ఫొటో : క్రముద్దీన్]

## ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

రాసిచ్చాడు. దమ్మిడీ ఖర్చు లేదుగదా.

సరే ఇంకకథ. కో అంటే కోటిమంది కథ లిస్తారు.

"సార్ నాదగ్గిర మూడు బ్రిలియంట్ స్టోరీసున్నాయండీ" అన్నాడు రాజా ఉత్సాహంగా అడ్డుతగిలి.

"నా దగ్గర మూడు వందలుండాలి. మొన్న నే వీశలెక్కన అమ్మి పారేశాను. కావలిస్తే గంటకి వంద రాయగలను ఎడం చేత్తో...ఏం?

ఆఖరంగా ఓ రోజున 'క-' అన్నాను. -థలూ, సినేరియాలూ సాంగులూ గ్రటా రిక్షాలమీద వచ్చేశాయి. వాటిమీద కూర్చుని ఒకటే డిస్కషన్లు ఒహటే డిస్కషన్లు. కాఫీ ఖర్చులుకూడా ఆటే అయ్యేవి కావనుకో. ఎందుకంటే, మనం తెప్పించకుండా ఊరుకుంటే, ఆ రాసినవాడున్నాడుచూడు వాడే గాలన్లకొద్దీ తెప్పించేస్తాడు ఆ ఊపులో. అలా ఆశ్చర్యపోతావేం. కూర్చో. అది అంతేలే.

ఇలా డిస్కషన్లు ఎంతకీ తెమలకుండా సీరియల్ గా జరిగిపోతూఉంటే, నా రంగా, ఉళ్ళో ఎంత సస్పెన్సో నే చెప్పలేను. మాకసలు పిక్చరు పూర్తిఅయేదాకా డిస్ట్రిబ్యూటరే అక్కర్లేదని ఓ ఫస్టుక్లాసైన పుకారొకటి ఊపులోవేసి పాండీబజారులో పబ్లిక్ టీ పార్టీ ఇచ్చేశాం.

ఈ దబ్బన పెద్ద స్టార్లు నేనంటే నేనని మా కంపెనీకి వచ్చేస్తారని లెక్కేశాం. వచ్చే వారేగాని కొన్ని చిన్న చిన్న ఫిట్టింగులు అడ్డుపడ్డాయనుకో.

సరే డిస్ట్రిబ్యూటర్లకోసం ప్రయత్నం చెయ్యాలిగా. ఒకటి రెండుపత్రికల్లో న్యూసు వేయించాం. ఇలా ఫలానావాడు-మాంచి నవనవలాడే నవయువకుడు, ఆదర్శజీవి, కళామూర్తి, స్వార్థజీవి, శాంతిమూర్తి, ఫిలిము తీస్తున్నాడూ, వీరు గొప్ప కళాఖండం ఉత్పత్తి చేయగలరని ఆశిస్తున్నామూ అలాని రాశారు.

సరే పిక్చరు ఎక్కడో అక్కడ మొదలెట్టాలిగా. సెట్టు తగ్గితే కథ చెడిపి కొడుతుందికదా.

డబ్బు ఖర్చులేని ఉత్తమ బిగినింగు మ్యూజిక్కగదా. అది అందరికీ తెలుసులే.

అద్దెవాడిలాగే ఆటే గిరాకీలేని ఓమ్యూజిక్కువాణ్ణి పట్టాం. ఆయనకి డ్రామా సాంగులు ఆర్మోణీమీద కొన్ని వచ్చు. పాడతానంటాడుకూడా. ఇంకో అసిషెంటున్నాడు. ఈయన నోటితో వరసలు అంటే, ఆయన వాటికి సరిగమలు రాసిస్తాడుట. ఈ మనిషి బాగా లావుగాని గొంతుకమటుకు సన్నమే. బంగారంతీగలాగ సాగుతుంది.

సరే ఆయన్ని బుక్కుచేశాం. ఒకటే కండీషననుకు. ఎడ్వాన్సు లేదు.

"అయ్యా ఇది టెక్నిషియన్ల పిక్చరు. కళాజీవులందరు పోగై ఈపనికిఒడిగట్టారూ. అంజలీ నాగేశ్వరరావు ఊరికే నే కోపరేషను చేస్తామన్నారూ. రంగారావు, రేలంగీకూడా ఒప్పేసుకున్నారు. ఎవరికీ (వాళ్ళకీ) చెప్పకండీ వీళ్ళందరికీ ఫిజాలూ, బోనసులూ ఆఖర్న ఇస్తాము" మాకూ అంతేను. కావలిస్తే కొంతపని అయ్యాకా మీకోసం ప్రత్యేకం కొంత డబ్బు ఇస్తామూ అని చెప్పాం.

ఇంతకన్నా తక్కువకే - అంటే, డబ్బు ఎదురిచ్చి మ్యూజిక్కు డైరక్షను చేసేసేవాళ్ళు చాలామంది ఉన్నారని చెప్పడంతో ఆయన తక్కువమని ఒప్పుకున్నాడు.తరవాత, ఆమన్నాడు అసలు కండీషను పెట్టాం.

"ఇదుగో బ్రదర్. కంట్రాక్టు కాయితం రెడీగా ఉంది. నువ్వు ఏంచేస్తావో ఎలా చేస్తావో నీయిష్టంగాని, మళ్ళీ సోమవారం నాటికి మూడుపాటలు రికార్డింగు చేయించి మాకు ఒప్పచెప్పాలి. ఆర్కెస్ట్రావాళ్ళని కుదుర్చుకోడం, వాళ్ళ చేత రిహార్సలు చేయించడం, వాళ్ళకి కాఫీ ఉప్మాల దగ్గిర్నించీ డ్వాన్సు లివ్వడంవరకూ అంతా నీదె పూచీ. స్టుడియో గిడియో అన్నీ నువ్వే అరువుకి మాట్లాడాలి. పాటలుమటుకు మేం రాసిస్తాం. కావలిస్తే పూజ రోజుని కొబ్బరి కాయలూ అవీ తెస్తాం చూసుకో దాన్ను. ఇవి కనక చేస్తివా మా నెస్టు పిక్చరుకికూడా నిన్ను ఇపుడే బుక్ చేస్తాం. అది పెద్ద కాష్ట్యూం పిక్చరు. కలర్ బై టెక్నికలర్ లో తీస్తున్నాం. కొన్నిదృశ్యాలు జీవాకలర్ లో ఉంటాయి చూస్కో" అన్నాం. ఆ మ్యూజికు డైరెక్టరు సోలలైపోయి సరే నన్నారు. కాని పాడేవాళ్లు వాళ్లు అరువు పాడరేమో అన్నాడు మా శనిగ్రహం. నాదగ్గిర మేథస్సు ఉండబట్టి సరిపోయింది. లేపోతే పెద్ద సమస్యే. మ్యూజిక్ డైరెక్టరు హీరోవీ, అసిస్టెంటు హీరోయినువీ పాడెయ్యొచ్చుగదా అన్నాను. శేష


ఆ విషవ్రణమును,
పుండును, లేక వావును
జామ్-బక్ తో
మాన్పండి



Zam-Buk

ZY-36 TEL

జామ్-బక్ ప్రపంచంలో సర్వోత్కృష్టమైన బాధానివారిణి; చర్మానికివాడే మలామా. జామ్-బక్ ఉపశమనం కలిగించునట్టి క్రిమి విధ్వంసిని. ఇది సత్వరం పనిచేస్తుంది. పుండ్లలోని విషాన్ని జామ్-బక్ హరించి, వావు తగ్గించి, చీమును కట్టివేసి, త్వరలో చర్మాన్ని తిరిగి ఆరోగ్యవంత మొనర్చుతుంది. ఏనుగుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నిర్మూలనకు, క్రిమికాటు విషాన్ని హరించుటకు, ఒరిప, అలిపి. పుంతువడిన పాదాల బాధోపశమనానికి, బాధ నివారణకు కూడా జామ్-బక్ అద్భుతంగా పనిచేస్తుంది.



జామ్-బక్ లో అమూల్యమైన ఇతర ఔషధవస్తువులతోపాటు, బాధానివారణశక్తి, క్రొత్త చర్మాన్ని పుట్టించేశక్తి, ఇంకా ఇతర సుగుణాలుగం క్లోరోఫిల్ కూడా చేరివున్నది.

ఇంతువుల కొవ్వు చేరలేదని హామీకలది.

జామ్-బక్ మీ దగ్గర ఉంటే ఎప్పటికీ మేలే.

మందుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది

మద్రాసు పోల్ ఏజంట్లు దాదా & కంపెనీ, పార్కుటౌను మద్రాసు-౩.

అన్నారు వాళ్ళు.

ఇంకేముంది వాడు ఆ మూడు పాటలూ రికార్డుచేయించి ఇచ్చేస్తే పత్రికల్లో రెండు సార్లు న్యూసుపడిపోతే, అవి డిస్ట్రిబ్యూటర్ వింటే, దుమ్మని డంగైపోయి డబ్బిచ్చేస్తాడంతే.

బ్రదర్ ఇదంతా నా కథలో సగం అన్న మాట. ఊరికినే చెప్పాను. ఇంట్రెష్టుగా ఉందని. ఇది సులభ పద్ధతిఅన్నమాట. ప్రతివాళ్ళనీ అలా అందరూ నమ్మరనుకో నేను పూర్వజన్మంలో కుబేరుణ్ణి గదా మరి. అందుకని మనమాటకి విలవ.

కాని అదే కొంప ముంచింది చివరికి.

చెప్పానుగా నా దగ్గిర చాలా కొంచెం, దారుణంగా కొంచెం డబ్బుందని? ఆ మ్యూజిక్కువాడు వారం అల్లా నాలుగు వారాలు సాగతీశాడు. డబ్బు కొంత లేక పోతే లాభంలేదని కాళ్లు తేలేశాడు. కొంత సెట్టుచేసి, ఇంక ఇద్దామా అని అనుకుంటూ ఉండగా ఓ పెద్ద ప్రొడ్యూసరు ఓ రోజు పొద్దున్నే వచ్చాడు. 'నమస్కారం సార్' అన్నాడు.

హడిలిపోయాను. వాటీజ్ దిస్ ఈనతో మాట్లాడానికే అవకాశం దొరకదనుకుంటే, ఈయనే మనింటికొచ్చాడే అని ఆశ్చర్యపడి లేచాను.

సార్ నాకు లైమైంది కాని ఒక్క చిన్న ఉపకారం చెయ్యాలి. ఒక హండ్రెడ్ రుపీస్ ఇవ్వండి. కొంచెం ఇబ్బంది ఉంది. ఆనక సర్దుకుందాం అన్నాడు.

నేను షాకు తినేశానులే. ఏమిటిది. ఇంత పెద్దవాడు ఇంత పొద్దున్నే వచ్చి మన్ని వందరూపాయలు అప్పడగడం ఏమిటి అని. నేను అప్పుడే హైక్లాసు ప్రొడ్యూసర్లలో కలిసిపోయానన్న మాట. ఓరిబాబో అనుకున్నాను.

అనుకుని వెంటనే చెక్కు రాసేసి, రైటో బ్రెదరూ విష్‌యూ గుడ్‌లక్ అన్నాను.

ఆయన ఆనందానికి పట్టపగ్గాలు లేవు. ఊన్నా పట్టడం కష్టం అనుకో. ఆనందం గుర్రమా దున్నపోతా.

ఆయన ఆనందంగా నన్ను కౌగలించేసుకుని విడిచేసి కారెక్కి వెళ్ళిపోయాడు.

ఇంకో గంటకి ఇంకోఆయన వచ్చాడు. ఆయనా ఇలాగే అర్జెంటుగా హండ్రెడు కావాలన్నాడు. వాటీజ్ దిస్, అనుకుని ఇచ్చేశాను. సాటి ప్రొడ్యూసరికి సర్దని బ్రతుకెందుకుఅన్నాను. ఆయనా ఆనందంతో నన్ను కౌగలించుకుని గదినిండా వాల్ట్జ్ అనే డాన్సుచేసేసి వెళ్ళిపోయాడు. మధ్యాహ్నం మూడింటికి ఓ డిస్ట్రిబ్యూటరు వచ్చి వెయ్యి రూపాయిలియ్యి అన్నాడు. అదివరలో మాకు పరిచయం ఉంది. నేనే ఈనదగ్గర మాట్లాడి డిస్ట్రిబ్యూషను కాంట్రాక్టు రాయాలనుకుంటున్నాను. వెదకబోయే డిస్ట్రిబ్యూటరే వేడుకుంటున్నాడే అనుకుని చెక్కు రాసేశాను. డబ్బెక్కడికి పోయేనులే అని.

మర్నాడు ఒక యాక్టరు సెక్రటరీవచ్చేసి, ఒక ఫిఫ్టీ రుపీసు తీసుకెళ్లాడు. ఇంకోగంటకి ఇంకో కొత్తాయనవచ్చి కొత్తగా కంపెనీ పెడుతున్నాను, పూజకి రావాలి అని పిలిచి పది రూపాయలు అడిగి పట్టికెళ్ళాడు.

ఏమిట్రా ఇది అనుకుంటూ ఉంటే, శని గ్రహం వచ్చి మిష్టరీ విప్పగొట్టాడు. మనం పూర్వ జన్మలో కుబేరుడిమి అని అందరికీ తెలిసిపోయిందట. మనచేత్తో ఒక కానీ పెడితే చాలు అది కోటిరెట్లు పెరిగి కోట్ల కొద్దీ లాభాలు తెస్తోందట. అంతెందుకూ క్రితంరోజు పొద్దున్న వంద పట్టుకెళ్ళి నాయన దగ్గిర డబ్బులేదనా? బోల్డుంది. అయితేనేం నా దగ్గిర డబ్బు తన దాంట్లో కలిపేసి పని మొదలెట్టాడో లేదో టామిల్ నాడ్, సిలన్, సర్కార్స్, నైజాంలకి డిస్ట్రిబ్యూషన్ బేరాలు కాళ్ళదగ్గిర కొచ్చాయట సాయంత్రానికల్లా. మళ్ళీ మెడ్రాస్ సిటీ, కోయంబటూర్, స్పెషల్ అన్నమాట. మరి చూసుకో తడాఖా. అలాగే రెండో ఆయన్ని మూణ్ణెల్లనించి తిప్పుతున్న బాక్సాఫీస్ స్టార్ తక్కున సంతకం పెట్టేశాడు కాంట్రాక్టుమీద ఇంకో ఆయన డబుల్ వర్షన్ పిక్చరు తీస్తున్నాడు. ఏక్ దమ్మన మూడు రోజులు ఇద్దరు హీరోలు, హీరోయన్లు, కమీడియన్లూ ఒక్క సెట్ మీద కలసి పనిచేశారు.

సరే ఇలా నా కీర్తి దారుణంగా కాఫీ హోటలు కాశాలా పెద సైజుకి పెరిగిపోతోంది. రాను రాను ఈ కీర్తివల్ల చాలా బాధ అయిపోయింది. నాకు కౌతాదార్లు పెరిగిపోయారు. ఇటు నామహిమలూ, వాటి గురించి కథలూ పెరిగిపోతున్నాయి.

బ్రదర్ ఏం చెప్పమన్నావ్ నా అవస్థ! చూస్తూ ఉండెగా నెలరోజుల్లో నాడబ్బంతా హారతి కర్పూరం లా హరించిపోయింది. ఇంక సినిమా ఏం తీస్తాను చెప్పు. అంతా కుట్రలా జరిగిపోయింది. ఉన్న సామానులు అన్నీ అమ్మేశాను. ఏం చెయ్యను. పెద్ద పెద్దవాళ్ళు వచ్చి ఐదూ పదీ అణా బేడా అప్పడుగుతే? వాళ్ళకి లేక కాదు గదా. లేని వాళ్ళడిగితే గట్టిగా గసిరి కొట్టొచ్చు.

నాదగ్గిర నిజంగా డబ్బయిపోయాక కూడా కొందరు నన్ను వదల్లేదంటే నమ్మ. నాకు లేదు మొర్రో అని మొత్తుకున్నా దమ్మిడీ అప్పు దొరికేది కాదు. నాకు అప్పిస్తే మళ్ళీ నామహిమ పనిచెయ్యదట. అదీ మా మావయ్యగాడే ప్రచారంచేసి ఉండాలి. మరి నాదగ్గిర డబ్బయిపోయాక ఏం చెయ్యాలి? ఏపని తలపెట్టినా నన్ను తలచుకుని నాచెయ్యి వేయించకుండా ముందడుగు వెయ్యరు కొందరు. అందుకని వాళ్ళే శక్తికొద్దీ భక్తి అన్నట్టుగా ఓ ట్రిక్కు చేశారు.

ముందస్తుగా ఒకాయనొచ్చి అయ్యో ఇబ్బందిగా ఉందా అని ఓ పది చేతులో పెట్టి అలా చాటుకెళ్ళి ఈలేసేవాడు. ఇంకో ఆయన గబుక్కున వచ్చి సార్ మీ చల్లని చేత్తో ఆపదీ ఇటు పారెయ్యండి. అని అది పుచ్చుకు చక్కాపోయేవాడు. నేను కొయ్యబారిపోయేవాణ్ణి ఈ డ్రామా చూసి. ఉండండి, ఓనాడు బొంబాయి లేచిపోయాను. అక్కడకన్న ఇక్కడే నయం అని తోచి మళ్ళీ తిరుగుటపాలో వచ్చేశానులే. ఏం.కొందరు డబ్బుదాకా ఎందుకని ఓసిగరెట్టో,— ఓ బీడియో పుచ్చుకుని అదే పదివేలని కళ్ళకద్దుకుపోయేవారు. ఖచ్చితంగా వాళ్ళనుకున్న పని జయం అయేదనుకో.

అయితే నాకేలలాభం.ఆఖరుకి నాగురించి అల్లిన కథల పుస్తకాల డబ్బులో రాయల్టీ కూడా రాలేదు. ఒకాయన నాకథ సినిమా తీస్తానని డిస్ట్రిబ్యూటర్లదగ్గర డబ్బుకి ట్రై చేశాడుకూడా. ఎవడేం చేసినా నా పరిస్థితి నానా అధ్వాన్నంగానూ తయారైపోయింది. ఇలా తిరుగుతున్నాను.

ఇపుడు నా పెట్టుబడితో సినిమా తీస్తున్న వాళ్ళు చాలామంది ఆ పిక్చర్లు రిలీజయ్యాక, నేను సినిమా తియ్యడానికి కావలసినంత పెట్టుబడీ అదీ ఇచ్చి సాయంచేస్తామని చెప్పారనుకో. అందాకా నాకు లాట్రీ తప్పదు. మా మావయ్య విలన్‌లా నవ్వి కసి తీర్చుకుని ఊరెళ్ళిపోయాడు. అదీ నా కథ అన్నాడు బాబు.

* * *

"బాగానే ఉంది. ఇందాక డాన్సుచేసినాయన ఎందుకు డాన్సుచేశాడు" అన్నాడు రాజునిగరెట్టు ముట్టించి, బాబుకొకటిఇస్తూ.

బాబు నవ్వాడు. ఆయన ఒకడుకాడు. ఒరిజినల్‌గా పూర్వం ఇద్దరు ప్రొడ్యూసర్లు. తరవాత ఒకడైపోయి డబుల్ వర్షన్ సినిమాలు తీస్తున్నాడు.

ఆయన పొద్దున్నే వెళ్తూ వెళ్తూ నా ధగ్గర బీడీ తీసుకుని అది కాల్చి వెళ్లాడు. అంతే వెళ్ళినపని జయం అయిపోయింది. ఇందాక చెప్పాడువినలే? 'రెండు పేరుకుడుకుటూంగ' అని?అంటే ఇద్దరుహీరోలూ— తెలుగాయన అరవాయనకూడా ఒక్కసారే కాల్ షీటు ఇచ్చారట. ఆశ్చర్యపడటం లేదేం? హుఁ నీకేం తెలుస్తుంది కాల్ షీట్ దెబ్బ.

బ్రదర్ ఒకటి చెబుతా గుర్తుంచుకో. నువ్వు ఈ సినిమా ఫీల్డులో ఎన్ని కష్టమైన

(34-వ పేజీ చూడండి)

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

(19 వ పేజీ తరువాయి)

పనులేనా సాధించవచ్చు. వెయ్యిమందిచేత ఒక్కటే రిహార్సలు, ఒక టేకుకూడా వేస్టు కాకుండా పెద్ద డాన్సు తీయ్యొచ్చు. బాక్సాఫీసు రైటరుచేత కావలసిన వేళకి డైలాగులు రాయించేసుకోవచ్చు. పాటలు రాసేవాడికీ, మ్యూజిక్ డైరెక్టరుకీ పోట్లాట రాకుండా ఒక పూరిపాట తయారు చేయించవచ్చు. కొత్త నటులచేత ఓవరాక్షన్ మానిపించవచ్చు. శివాజీ గణేశన్ చేత చిన్న చిన్న డైలాగులే అనిపించవచ్చు. ఇంకా ఎన్నైనా సాధించవచ్చు. వాడెవడో చెప్పినట్టు తివిరి ఇసుం దెటి కొమ్మున తైలంబు తీయవచ్చు. వాడి దుంప తెగ! చిన్న డైలాగులో మూడుసార్లు 'తి' పెట్టి రాశాడు. ఎడ్రసు తెలిస్తే నా పిక్చరుకి బుక్ చేస్తాను—ఏం? ఎన్నైనా చెయ్యొచ్చుగాని ఇద్దరు బాక్సాఫీస్ స్టార్లని ఒక్కసారిగా ఒక సెట్ మీదకు తీసుకురావడం మాత్రం ఆపాటి ఈపాటివాళ్ళు ఓపట్టాన సాధించలేరు. సాధించినవాళ్ళు ఆనందం పట్టలేరు. అందుకే ఆయన అలాడాన్సుచేశాడు. విచ్చిం గానీ మిషరీ? అన్నాడు బాబు.

ఆహా జ్ఞాననేత్రం ఒకటి ఓపెన్అయింది సార్. ఇంకోఆయన—మీదగ్గిర ఆఖరి బీడీ లాక్కున్నాయన ఎవరోకూడా తెలిపి, రెండోజ్ఞాన కన్నునికూడా తెరువరా అన్నాడు రాజు.

* * *

## 'యద్రివ్నగ్జరసమువశ్ఛ్ఛిన్నం'

బాబు కథ సాగించాడు:

ఆయనా. ఆఅవస్థ శత్రువుక్కూడా వద్దు. మూడ్రోజుల్నించి జరుగుతోంది ఆ కథ. రెండ్రోలు ఆయన నన్ను ఖాతరు చెయ్యలేదు. వట్టి సూపర్ స్టిషన్ అని కొట్టిపారేశాడుట ... చివరికి ఏపనీ తెమలక ఖర్చుతడిసి మోపెడయేసరికి, తోటివాళ్ళు ఆయనకి సలహా ఇచ్చారు. "కలియుగ కుబేరుడు చాలా సత్యమైన దేముడు. తక్షణం వెళ్ళి ఒక్క బీడీ వేడి పుచ్చుకో" అని. ఆయన మూడ్రోలు నించి ఒక్క సెట్ మీద తిప్పలుపడుతున్నాడు. అందులో హీరోకి ఓ డైలాగు అనడం బాగా కుదరటం లేదు. అందులో ఓమాట మార్చాలి. దానికి డైలాగు రైటరు రావాలి. ఆయన అండర్ గ్రౌండులో వుంటూ, ఇపుడు ఇంకో కంపెనీకి రాస్తున్నాడు. అంటె ఏ దాసప్రకాశ్ హోటలులో, వుడ్ లాండ్సో, కన్నెమెరానో అన్నమాట. ఆ రైటరుకి ఓ ప్రొడ్యూసరు టైముకి డబ్బివ్వలేదట. ఆకోపంకొద్దీ ఆ ప్రొడ్యూసరు శత్రువు పిక్చరుకిఅడ్వాన్సైనా అడక్కుండా సొంతఖర్చుమీద ఆహోరాత్రాలు చెడరాసేస్తున్నాడు ఆ కవి. మధ్యని ఈ నిర్మాత అవస్థపడుతున్నాడు.

"ఆడైలాగేదో ఈ ప్రొడ్యూసరో డైరెక్టరో యాక్టరో డిస్ట్రిబ్యూటరో మార్చిపారెయ్యొచ్చుగా. అది మామూలేగా" అన్నాడు రాజు.

మామూలే అనుకో, ఈసారి ఆమాట ఎవ్వరికీ కొరకుడుపడటంలేదుట అన్నాడు బాబు.

"సందర్భాన్నిబట్టి ఇంకో డైలాగు రాసేస్తే?"

వెర్రినాయనా ఏమాత్రం పిలైనా వీళ్ళు సందేహిస్తారా? సందర్భం తెలియడం అనేది కథమీద అధారపడి వుంటుంది. కథ డిస్ట్రిబ్యూటరులమీద, హీరోయిన్ల గార్డియన్ల మీదా ఆధారపడి వుంటుంది. ఇంతకీ పిక్చరు సగమవ్వాకొకుండా కథ ఏమిటో ఎవరు మాత్రం చెప్పగలరు?

సినిమా కథలు వారఫలాలవంటివి. గ్రహబలాలను బట్టి మారుతాయి: చెప్పొచ్చింది. ఆసందర్భం సంగతికదూ. అది రాసీనుట. హీరో ప్రియురాలి జుట్టు నిమురుతూ "ప్రియా ఈ యద్రివృగ్జ రసమువశ్ఛ్ఛిన్నానికి కారణమేమిటి?" అని అడుగుతాడుట

"అది చెప్పడం కొంచెం ఇబ్బందేకదా. వాటీజ్ దిస్ నాన్సెన్స్" అన్నాడట హీరో.

"వాటిజ్ ది ఇంగ్లీష్ మీనింగ్ సార్" అని అడిగాడట దాన్ని తమిళంలోకి తర్జుమా చేసేకవి

సెట్ మీద అందరూ తర్జన భర్జనలు జరిపారు.

కొందరు అర్థం గంభీరంగా ఉంది గాని మాట కొంచెం తేలిగ్గా ఉండాలన్నారు. తేలికగా రాసినమూలాన్నే షేక్స్పియరు మహాకవి అయ్యాడని మరికొందరు ఇంగ్లీషులో అన్నారు. ఇంతకీ సంగతేమిటో తేలలేదు.

"కారణమేమిటి' అని డైలాగుచివర ఉంది కాబట్టి ఆ "యద్రివృగ్జ రసమువశ్ఛ్ఛన్నం" అన్న మాటకి అర్థం ఉండాలి గదా. చెట్టో చేమో, జబ్బో జీబూతమో, తల్లో పూలో పేలో ఏదో ఒకటి అఘోరించాలిగదా అదేదో తేలకుండా ఎలా మార్చడం?

"పోనీ హీరోయిన్ జవాబు డైలాగు రాసిఉంటుందిగా, దాని అర్థం బట్టి— అన్నాడు రాజు నానుస్తూ.

"హీరోయిన్ జవాబు ఏమిటో తెలుసా? కారణమేమిట అంటాడుగదా వీడు? ఆవిడ ఏమో ఏమిటో అంటుంది. కాపోయినా హీరోయిన్ డైలాగులికి అర్థంఏమిటి."

"హోరినీ చిక్కా."

"మరి ఆముక్కే అవాళ్ళంతా అనుకుని ఏం తోచక రైటరుకోసం వెతుకుతున్నారు. అందుకే ఇందాకటాయన ఇష్టం లేకపోయినా నన్ను బీడీ అడిగి పట్టికెళ్ళాడు తాయెత్తుగా. ఈపాటికి పని అయుండాలి మరి." అంటూ లేచాడు బాబు.

* * *

అంతలోకే ఒక ఆసామి అటువేపొచ్చి, బాబునిచూసి భక్తితో దండంపెట్టి, "గురూ నువ్వు నిజంగా కుబేరుడివే," అన్నాడు.

కుబేరుడి గుండె గుభేలుమంది. "ఈ సిగరెట్లు చచ్చినా ఇవ్వను ఇది వీరిచ్చారు. ఇది పనిచెయ్యదు" అన్నాడు చేతిలో సిగరెట్టు నోట బెట్టేసుకొని.

"వద్దులే ఆడైలాగు మిష్టరీ తెలిసిపోయింది తెలుసా! ఆ రైటరు దొరికాడట. అర్థం చెప్పేశాడు. సాయంత్రం చిన్న టీ పార్టీ గ్రటాఉంది. నిన్ను పిలవమన్నారు" అన్నాడాయన.

"ఏమిటిట అర్థం" అన్నాడు బాబు.

"ఆ ఏంలేదు ప్రేయసీ! ఈ పూవులు నవ్వడానికి కారణం ఏమిటి? అనిట, ఆవిడ 'ఏమిటో' అంటుంది. అంతే. వడ్డగింజలో ఆవగింజ ఇంతా చేసి" అన్నాడాయన.

"అయితే ఆ మాటకి నిజంగా అర్థం ఉందన్నమాట"

"ఎచ్చే వచ్చే అలాటిమాటే లేదుట ఆయన ఏదేదో రాయబోయి ఏదోరాస్తూ కొట్టేస్తూ, రాయబోయిన మాట మర్చిపోయాడు. తీరా దానికి సాపు రాసినాయన అదేదో గంభీరపు డైలాగు అని అనుమానపడి ఆ కొట్టివేతల అక్షరాలన్నీ పోగేసి ఒక మాటలా కట్టాడు. అది నానా గోడవా చేసింది. ఏమైతే నేం నీబీడీ మూలాన రైటరు పట్టుబడాడు. వాడి మూలాన సంగతి తెలిసి కథ కదిలింది వస్తా గురూ" అని వెళ్ళిపోయాడు ఆ పెద్దమనిషి.


"బ్రదర్. చూశావా అంతా చెత్త అని తెలిసినా నామహిమనుమాత్రం ఇంకా నమ్ముతున్నారు. ఇప్పుడు చెప్పు నేనెవర్ని?" అన్నాడు కుబేరుడు గర్వంగా.

"ఎవడివైనా సరేకాని కుబేరుడివి మటుకు కావు వఠిసూపరిషన్. మూఢ నమ్మకం. బాష్."

అంటూ బేపబిల్లు చెల్లించుకున్నాడు రాజు.

"సెబాష్" అన్నాడు కుబేరుడు పకపక నవ్వి. "నేను ముందే అనుకున్నాను నువ్వు ఈఫీల్డుకి పనికిరావని. నాకథనీ నన్ను చెత్త కింద జమకట్టడంతో నేనీ అయోగ్యత ఋజువైంది." ★

(సశేషం)



## చలచిత్ర కథలు

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

సిందుబాదు మసీపరుసు
కాదుకాదు బేవారుసు
నాదుమాట నమ్మతమ్ము
డా యిది నిక్కమ్ముసుమ్ము.

(వి॥ మా॥ సిం॥)

అని కుబేరుడు గభాలున అంతర్ధానుడై పోయాడు. రాజు తిరిగి స్టుడియో గేటు దగ్గరకు వచ్చాడు.

ఘూర్ఖాని ప్రసన్నుణ్ణి చేసుకోవడం, స్టార్ వాల్యూలేని పిక్చరుకి డిస్ట్రిబ్యూషన్ సంపాదించడం అంతటి కష్టం. డైలాగు మార్చేస్తాను అని పట్టుబట్టిన పెద్దనటుడిని బతిమాలి బామాలి ఆ 'మాట' దక్కించుకోవడానికి (సినిమాలోకి) దర్శక రచయితలు చూపేటంతటి నేర్పు కావాలి. మధ్యాహ్నం కాల్ షీటు కోసమని పెంద్రాళే ఐదుగంటలకల్లా వచ్చేసిన హీరో హీరోయిన్‌లను ఆరూ, ఆమాటకొస్తే ఆరున్నరవరకు కూడా సెట్ మీద పనిచేయించగలిగే టంతటి చాకచక్యం, మంచితనం కావాలి.

వరహాలరాజుకి ఈసాధకబాధకాల లోతుపాతుల తీరుతెన్నుల మంచిచెడ్డల కుడి ఎడమలు కూడా తెలీవు కాబట్టి అతను అటువంటి ప్రయత్నానికి పూనుకోలేదు. కొత్త రకం ట్రిక్కు, లేక ఉపాయం ఆలోచించాడు. ఉపాయం లేనివాణ్ణి ఊరు వెళ్లగొట్టమన్నారు.

ఐదు గజాల ఇవతల ఉండగానే వరహాలరాజు మొహంమీద చిరాకు పులిమేసుకున్నాడు. ఆపైన కీనిని తగిలించాడు. భ్రుకుటి ముడిచి ఆ ముడతలో ఆలోచన ఒకటి బిగించాడు. అర్జెంటు పని ఉండి, అంతలోనే కారు దారిలో చెడినందువల్ల కాలినడకనే వెళ్ళిపోతున్న షేరుహోల్డరులాగ హడావుడిగా గేటులోకి వెళ్ళబోయాడు—ఘూర్ఖా పెట్టవలసిన సలాంకు ప్రతి సలాం విసురుతూ.

వర్ధమాన నటతత్త్వవేత్త ఘూర్ఖాకి వరహాలరాజు తాపత్రయం క్షణార్థంలో అర్థమైంది. లోపల ప్రేమ పెల్లుబికింది. దాదాపు మందహాసం చేయబోయినంత పని చేసి, ఘూర్ఖాలు, అందులోనూ డ్యూటీమీద ఉన్న ఘూర్ఖాలు నవ్వరాదన్న నియమాన్ని తలపుకు తెచ్చుకు తమాయించుకుని "కేరో కేగో" అన్నాడు కఠినంగా.

షేక్ మధ్యలో డైలాగు మర్చిపోయిన నటుడు తనంతట తనే కట్ అన్నట్టుగా, హఠాత్తుగా అపశ్రుతి పలికేసరికి ఆపి తూనాబొడ్డు అనుకుంటూ సిగ్గుపడి పాట మానేసిన కొత్తగాయకుడిలా ఠక్కున ఆగి హోల్డాన్

### ఎస్. పార్థసారథి

అనుకుని గిరుక్కుని వెనక్కి తిరిగాడు వరహాలరాజు.

బామ్మ చెంగున ఉన్న వేడ కాసుని దొంగతనంగా విప్పి తీసుకోబోయి అమ్మకంటబడ్డ కుర్రనాగన్నలా సిగ్గుపడి నవ్వాడు.

'ఇప్పుకోటం లేదూ, చెంగునిముడేసి పెడుతున్నానూ' అని బుకాయించి తప్పించుకోబోయిన వెర్రినాగన్నలా మళ్ళీ నవ్వి, 'మై అంధర్ నహీ జా రహేహూఁ సిర్ఫ్ దేఖ్ నా, తు ఘూర్ఖా హై మై ఆద్మి హై' అనేశాడు గబగబ.

"నువ్వూ నేనూ కూడా మనుషులమే ఇద్దరిలోనూ సేం బడ్ రన్ అవుతోంది. అంచేత నామీద దయుంచి—"

—లోపలికి వదలిపెట్టు సోదరా అంటూ మానవుడు సాటిమానవుడికి చేసుకునే విజ్ఞప్తి పై వాక్యాల తాత్పర్యం.

భాష చాలకపోయినా ఈ భావం ద్వారపాలకుడికి కంఠతావే. ప్రజలకష్టాలు విని విని మామూలే అనుకుని యాదాలాపంగా తీసి అవతలపారేసే మంత్రుల మనసులలాగే, చిన్ననటుల మొరలు వినివిని మామూలే అనుకుని బకాయిలగురించి పట్టించుకోని చలనచిత్ర నిర్మాతలలాగే, డైరెక్టరు వివరణలూ సలహాలూ వినివిని మామూలేఅనుకునిపట్టించుకోని పెద్దనటులలాగే, కాలుషీటు కాలిపోతోంది చప్పునరమ్మన్న టెలిఫోను మొరలు వినివిని మామూలే అనుకుని కాలక్షేపం కావటంలేదని పడుకుని ఫాన్‌లెటర్స్ చదువుని ఆనందించే బాక్సాఫీస్ స్టార్‌లలాగే, ఆ ద్వారపాలకుడు కూడా అతిసహజంగానే ఓ హో అనుకున్నాడు. హో హో అని నవ్వాలనికూడా అనుకున్నాడు. ఘూర్ఖాలు హిందీ, హిందూస్థానీ, ఉర్దూలల్లో పండితులు కాకపోవచ్చు. వ్యాకరణంతో రణం సాగించి దాని అంతుకనుక్కోని వారే కావచ్చు. అయినా తుంతో హో, మైతో హూఁ, వహ్‌తో హై అనాలని వాళ్ళకి లీలగా తెలుసును. వరహాలరాజు తు హై, మై హై అనేశాడు. అందుకని నవ్వొచ్చింది. అయినా నవ్వకూడదని ముందరి పేరాలో అనుకున్నాడు కాబట్టి మాటతప్పనివాడు కాబట్టి ఈసారికూడా మానుకున్నాడు.

రైకో అనగానే ఆగిన రాజు భుజానచెయ్యివేసి 'హం కో మోట రాగయా' అన్నాడు.

రాజు కొంచెం తప్పుకున్నాడు. ఓకారు బయటకు వెళ్ళిపోయింది. అందులో ఒకాయన విలసంగా కూర్చుని, రాజునిచూసి హేళనగా నవ్వాడు.

రాజుకి పౌరుషం వేసుకొచ్చింది. "నవ్వు నవ్వు. అలాగే నవ్వు. నీకేం నువ్వుగాక ఇంకెవరు నవ్వుతారు. అప్పనంగా బోల్డు

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

డబ్బు, కారూ..." అని గొణుక్కున్నాడు రాజు.

'హాలో మోటర్ ఆటీ' అంటున్నాడు ఘూర్ఖా.

"నాయనా హిందుబాదూ!" అంది లావుపాటి కంఠం ఒకటి కారులోంచి.

రాజు వెనక్కి తిరిగి చూశాడు.

"స్టుడియోలో కెళ్ళాలా? గూర్ఖా వద్దన్నాడా? ఫరవాలే. కారెక్కు చెబుతా" అని తలుపుతీశాడు ఆ కంఠం తాలూకు ఆసామి.

రాజు కారులోపలకి ఆశ్చర్యపడ్డాడు.

తక్షణం ఆ కారు వెనక్కి జరిగి కుడి వేపుకి తిరిగి మళ్ళీ వెనక్కి తిరిగి ఊరి శివారు దాటి చల్లటి వల్ల నీడలమీద సాఫీగా సాగి పోయి ఒక పెద్ద చెట్టుకింద ఒక వారగా ఆగింది.

"స్టుడియోలోకి తీసుకెళ్తానన్నారుగదా" అన్నాడు రాజు ధైర్యం తెచ్చుకుని.

"తొందరలేదు హిందుబాదూ. ముందర నే చెప్పేది విను."

"నా పేరు హిందుబాదు కాదండి. వర హాలరాజు."

"మోస్ట్ అనో రొమాంటిక్......పోనీ పోన్లే...అసలు మనం విక్రమార్కుడి మార్కు కథల్లో మనుషులం-సిందుబాదూ హిందుబాదూ ఇందులో రాకూడదు. ఇంకో సీరియల్‌లో శాస్త్రీలు కాబోలు. అయితే నేం. నువ్వే కలగాపులగం చేసేశావు. ఇందాక కారులో-ఇంకో కారులో మనిషిని చూసి నువ్వేమన్నావు? — "నవ్వు నాయనా నవ్వూ...అప్పనంగా డబ్బు, కారూదొరికితే నవ్వకేంచేస్తావు?" అని తిట్టుకో లేదూ? ఆ డైలాగు నీబాబుగాడిదనుకున్నావా? అమూల్య చాలాలక్రితం సింద్‌బాద్ ది సెయిలర్ ఇంటి అరుగుమీద కూచుని హిందుబాద్ అనే బీదవాడు సరిగ్గా ఇలాంటి డైలాగే అన్నాడు. అప్పుడు సింగుబాదుజాలిపడి లేచి, హిందుబాదుకి తనకథ చెప్పేశాడు. అబ్బీ ఇది కష్టార్జితం అనిచెప్పాడు" అంటూ గంభీరంగా ఉపన్యసించి సిగరెట్టు ముట్టించి నవ్వాడుకారు ఆయన.

"మీరేనాండి సింగుబాదు?" అన్నాడు రాజు.

'కాదు నాపేరు వీరబద్ర్రావు. అయామె ప్రొడ్యూసర్స్ బ్రదరిల్లా......నేనొక ప్రొడ్యూసరు బామ్మర్దిని. చాలా విట్టీగా, హ్యూమరికల్ గా మాట్లాడతాను. మాపిక్చర్లలో జోక్సు నే నేకట్టి కవిగారికిస్తాను" అన్నాడు వీరభద్రరావు.

"మరి మీ కెందుకు కోపం అయన్నంటే."

'ఆయ నే మా బావగారు ఆయన సిందుబాదంత మనిషి......ఎన్ని కష్టాలుపడి పెద్దవాడయ్యాడో తెలుసా?"

"తెలీదండి. ఎన్ని?" అన్నాడు రాజు ఎందుకేనా మంచిదని.

"జ్ఞాపకం లేదు. బోల్డుంటాయి ఏం. తెలిసిందా. డబ్బు ఆయనకే కాదు ఎవరికీ అప్పనంగా రా లేదు ఇది సాహసించి, కష్టించి సాధించింది. బేవార్సు అనుకుంటే ఇక్కడ పనికిరావు. పైగా నువు సినిమాలో చేరే వాడిలా కనబడుతున్నావు.."

రాజు గుండె చిన్న పిల్లి మొగ్గ వేసింది ఆ ఇరుకులో నే చోటు చేసుకుని.

'వీరభద్ర్రావు గారూ! మీ యాశీర్వచనమువల్ల నేను యాక్టరునైపోతే మీనోట్లో వీసెడు పంచదార పోస్తాను...మీరే నన్ను రక్షించాలి," అన్నాడు. రావుగారు వెకిలిగా నవ్వారు.

"ఛాన్సిస్తే వీసెకాదు మణుగు పంచదార కొని గుమ్మరించే వాళ్ళున్నారు. అయినా పంచదారం చేసుకుంటాం లెస్తూరూ... నే చెబుతాగా ఏంకొనిపొయ్యాలో. మిమ్మల్ని చూస్తే నాకు చాలా జాలేస్తోంది. ఆనక మా బావకిచెప్పి ఛాన్సిప్పిస్తానుగాని, కాస్త అర్జెంటుగా ఎన్నూరు వెళ్ళిరావాలి. పెట్రోలుకో పది హేనంటే ఇవ్వండిచెప్తా" అన్నారు. రావుగారు ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ.

రాజు ఆఫీజుకట్టి ఇకిలించాడు. 'డౌను కానండి. మీరు సినిమావాళ్ళుకదా. మీదగ్గర నోట్లకి నోటు కట్టలుగా ఉండవు? కారు సీటుకిందా, టైరుల్లోపలా కూడా ఉంటాయని చెప్పాడు మా ముత్తెం?" అన్నాడు.

రావుగారు పకపక నవ్వారు. 'ఎంత పిచ్చివాడివి. ఎందుకుండవు. ఉంటాయి. అయితే అందరికీ జీతాలిచ్చుకుంటూ పెద్దసార్లకి బ్లాకుమనీ కట్టుకుంటూపోతేఅయిపోతాయి. అవన్నీ మా బావ చూసుకుంటాడనుకో. నువుచెప్పినట్టు టైర్లలోనూ, కారులైట్లలోనూకూడా డబ్బు లేకపోలేదు. వెనకటికోకు,మట్టిని బంగారం చేస్తానని చెప్పి,పొలం దున్ని పంటఅమ్మి, ఇదిగోఅన లేదు? అలాగే టైర్లలోంచి లైట్లలోంచి, సీట్లలోంచీకూడా డబ్బు తియ్యొచ్చు."

"టైర్లతోటీ, లైట్లతోటి, సీట్లతోటీకూడా పొలం దున్ని పంట అమ్ముతారాండీ?..."

"బావుంది అందరూ పొలాలు దున్నితే ఇంక తిని కూర్చునే వాళ్ళేరుట. టైరులోంచి డబ్బుతియడం అంటే అది కాదు. కొంతమంది పెట్టుబడిదారులుంటారా? తాకట్టుపార్శ్రామికులు? వాళ్ళకివిస్తే డబ్బు పుడుతుంది. అయితే, అది కష్టమే. నాకికారు ఎరువిచ్చిన మా పిక్చరు హీరో యనుందనుకో. నామీద అట్టే నమ్మకం లేదు. అందుకని ఆవుకి నాలుగు కాళ్ళు కారుకి నాలుగు టైర్లు అని లెక్క పెట్టి గట్టిగా చెప్పి ఇసుంది. సాయంత్రం ఓ టైరు తక్కువైనే ఇట్టే పట్టేసుకుంటుంది. బ్రిలియంట్ గరల్ లే. చాలా సూక్ష్మబుద్ధి... సరేకాని, కారు దిగు. రేపు సరిగ్గా ఈ వేళకే ఇటురా మిగతా పాఠికా పట్టుకుని. జాయనై పోదుగాని...ఉంటే యిప్పుడే ఇచ్చెయ్యి" అన్నారు రావుగారు హుషారుగా.

"సార్ మరి నన్ను ఎగ్జామినేషను చెయ్యక్కర్లేదా? నాయాక్షను మాడరా." అన్నాడు రాజు దీనంగా.

రావుగారికి జాలేసింది. "సరే చెప్పు నీ క్వాలిఫికేషన్లు... రెండు ముక్కల్లో అయిపోవాలి. వివరాలన్నీ రేపు చెబుదుగాని" అన్నారు.

"సిక్స్ డ్రామాస్...హీరో యాక్షన్" అన్నాడు సినిమా కాలం విలువ అప్పుడే పసిగట్టేసిన రాజు.

"వెరిగుడ్... వాటార్? ఏమిటవి?" అన్నారు రావుగారు చేతిన లేని గడియారంలో టైము చూసుకుని.

'అల్పిప్ప', 'నువ్వేనా?' ఇదా సంఘం!!!' డి. ఇ. వో., తిఖి,...ఆ...వానపాముండి. వానపాము."

అన్నాడు రాజు.

"వండ్రఫుల్. నీకొక్క వలసినదానికన్న మూర్తింతలు అనుభవం ఉంది. టమిల్, కానరీస్ ఫిలిముల్లో కూడా చేరిపోవచ్చు.


## శరీర మర్మ శాస్త్రము

చిత్రపటములతో వెల రూ 3/- "దాంపత్య రహస్యములు" పటములతో 284 పేజీలతో పటములతో వెల రు 2/- "కామకళ లేక కొక్కోకము" పటములతో వెల రూ. 1/- పోస్టేజివేరు.

మూడుకొనిన పోస్టేజి తక్కువ.

D. S మిత్రా & కో, 26 (Beat) వీటు— సౌకారుపేట, మద్రాసు. 1

వైటోడెంట్

దంతక్రిములను సంహరించే పండ్లపొడి

శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్ లిమిటెడ్. మద్రాసు-30.



సుఖంగా ఊపిరి పీల్చుకోండి!

'సాన్ఫొరైజ్‌డ్' ('Sanforized') ట్రేడు మార్కుగల బట్ట యిప్పుడు విరివిగా లభిస్తోంది కనుక మీ దుస్తులు కృంగిపోయి ఊపిరి సలపక బాధపడ అవసరము లేదు. మీరు కొనే బట్టలమీద 'సాన్ఫొరైజ్‌డ్' అని ఉన్న లేబిలు ఉంటే ఎన్నో సార్లు ఉతికినా కూడ అవి ఎల్లప్పుడూ సరిపోయేలా ఉంటాయి.

లేబిలుమీద '**SANFORIZED**' REGD TD MK
ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ కృంగవు!

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫొరైజ్‌డ్' అనే ట్రేడు మార్కునకు అధికారులైన క్లూయట్. పీబోడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు కృంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడు మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 95 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2


# విక్రమార్కుడి మార్కు సింహాసనం

పోయిరా. రేపురా. సేవస్తా" అన్నారు రావుగారు కారు స్టార్టు చేస్తూ.

రాజు మనసులో సముద్ర కెరటాలు లేచి విరుగుతున్నాయి. నుదురుమీద రైళ్లు పరిగెడుతున్నాయి. పిడికిళ్ళు బిగించాడు. లాభం లేదు. ద్రోహం కూడదు అనుకున్నాడు.

"మేష్టారోయ్" అని ఒక్క గావుకేక పెట్టి చప్పట్లుకొట్టి, పరుగెట్టాడు.

కారు ఆగింది. 'ఏం' అన్నారు రావుగారు కొత్తకంగారుగా. ఊటీలో చొక్కా లేని వాడిలా, వణికిపోతున్నాడు రాజు.

"అబ్బే డబ్బుకి ఫరవాలేదు. తప్పకుండా ఛాన్సు ఇప్పిస్తా. ఒట్టు. మై బ్రదరిల్లా ఈజ్ బ్రాడ్క్యాస్టర్స్ బ్రదరిల్లా..." అంటూ ధైర్యం చెప్పారు రావుగారు.

రాజుకి దుఃఖం ఆగలేదు. "హైయామే ఫ్రెండ్... నేను వానపాము. కాదండి... ఐమీన్..."

"బావుందోయ్ నే నన్నానా నువ్వు వానపామువని... ఇంకో నయం"

"అబ్బే మీరు కాదు సార్ ... అది కాదు సార్... వానపాము నాది కాదండి. మిత్రద్రోహం చేసి పెద్ద అబద్ధం చెప్పేశాను. ఈ పాపానికి పశ్చాత్తాపం లేదండి" అన్నాడు రాజు భోరున ఏడిచేసి.

"ఏం పాపం చేశావు?... నాకిచ్చినవి దొంగనోట్లా? లేకపోతే మా బావకి గూఢచారిగా వచ్చావా?... వాట్?" అన్నారు రావుగారు.

రాజు తెల్లబోయాడు నోటమాటరాక.


"క్యారక్టరాక్షన్ ఆనక చెయ్యెచ్చు. డైలాగులు తరవాత చెప్పొచ్చు... ముందు నే నడిగింది చెప్పు. ఏమిటి నువ్వు చేసిన ద్రోహం" అన్నాడు.

"వానపాము నాటకంలో హీరో నేను కాదండి మా మిత్రం. నావి మొత్తం అయిదే. 'సీన్లు అవుతాయి అని ఇదికూడా కలిపేసుకో' అన్నాడండి వాడు రైలుకొచ్చి. అందుకని నేను అబద్ధం చెప్పేసి మీకు ద్రోహం చేసేశాను" అన్నాడు.

రావుగారు విరగబడి నవ్వారు. "హారినీ, నిష్కారణంగా హడలగొట్టేశావే... ఇలాటి ద్రోహాలు మోసాలూ పెద్ద లెక్కా... ఏవకేనా నవ్వేస్తారు. గో..గో...కం టుమారో" అంటూ మళ్ళీ స్టార్టుచేశారు కారు.

కారు పది గజాలు పోయేసరికి రాజుకి మళ్లీ ఓ అయిడియా వచ్చింది. గబగబ చప్పట్లు కొట్టాడు. కాని కారు ఆగలేదు.

"హారినీ విడిపేరు మనకి తెలీదే. కారూ మళ్ళీ గుర్తు పట్టలేము. ఎంతపని జరిగిపోయింది" అనుకున్నాడు. (సశేషం.)



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

బాక్సాఫీస్ హిట్ కాబోయి మూడో రోజునే మానేసిన సినిమాలా, ఛాన్సు వస్తోందని గబుక్కుని ఉత్సాహపడబోయి, గారంటీలేదని జ్ఞాపకంరాగానే ఉసూరుమన్నాడు రాజు. అని వెనక్కి మళ్లి స్టుడియో వేపు మెల్లిగా నడకసాగించాడు. కడుపులో కామేశ్వరరావు హల్లో అంటున్నాడు. జేబులో ధనపతిరావు 'నిల్లో' అంటున్నాడు. ఇందాకటి కారువాడికి ఉన్నదంతా ఊడ్చి ఇచ్చేశాడు. ఇపుడు కోప వచ్చేలాఉంది. గబుక్కుని సినిమాఛాన్సు వచ్చేస్తే యాక్టు చెయ్యడానికి కూడా ఓపిక ఉన్నట్టులేదు.

గుక్కెడు కాఫీపోస్తే అల్లరి చెయ్యను అని ఆళపెడుతున్నాడు కామేశ్వరరావు.

"వాడిమాటకేంలే. ముందర కాఫీ పంపు. ఆనక ఆలోచిస్తాం పనిలోకి వచ్చేదిరానిదీ" అంటున్నాయి కాళ్ళూ చేతులూ.

రాజు కాస్త తటపటాయించి, తెగించి, 'సార్' అనేశాడు ఎదురుగా వస్తున్న ఒక సుబ్బారావుని ఆపి.

'సార్ మాది మొవ్వారం...సినిమాలో చేరాలి. ఇఫ్ యు డోంట్ కేర్. గివ్ మి— కాఫీ తాగాలండి. ఓ బేడ కావాలి. మళ్ళీ ఇచ్చేస్తాను" అన్నాడు.

సుబ్బారావు తెల్లబోయి నిల్చున్నాడు అర్థంకాక...అయ్యాక పకాలున నవ్వాడు. ఆనక దిగులుమొహం పెట్టాడు.

"పాపం..."అన్నాడు. "కాఫీ యా" అన్నాడు...ఇంకోక్షణం ఆగి 'ఇక్కడా?' అన్నాడు.

'ఔనండి' అన్నాడు రాజు విచారంగా వినయంగా.

"కాస్త ఇసింటా రండి కారుకింద పడతారు. ఇక్కడ మహాదూకుడుగా పోతారు. ...సరిగ్గా రెండేళ్ళ క్రితం నేను అచ్చు ఇలాటి సన్నివేశములోనే పాల్గొన్నాను... బొంబాయిలో లెండి...అవాళా మీలాటి వాడే కాఫీ గురించే బతిమాలాడు. ఎటొచ్చీ అతనికి కొంచెం పేరుంది లెండి. పెళ్ళి పెడాకులూ లేవోమో బాగా పొగరుగా ఉండేవాడు. అంటె ధైర్యం అనుకోండి. ఓరోజున నేను ఓ స్టుడియో గేటుదగ్గరకి వెళ్లాను; ఇప్పుడు మీరు వెళ్ళబోతున్నట్టే...కాని ఆశ్చర్యం! నన్న ఆ రోజున ఏ గూర్ఖా ఆపలేదు! పైగా జాయియే జనాబ్ ... జాయీయే. అందర్ జాయీయే అని ఆహ్వానించాడు. జనం తండోపతండాలుగా లోపలికి పోతున్నారు. స్టుడియోలో ఔట్ డోర్ దృశ్యాలు తీసేందుకని ఆట్టే పెట్టిన కాళీస్థలం అంతా నిండి ఉంది.

ఎస్. పార్థసారథి

దొరికిందే ఛాన్సు అని దూసుకుపోయాను నేను.

ఆ మధ్యన ఒక ఆసామి చేతులు కట్టుకు నిల్చున్నాడు. ఎదురుగా ఐదారుగురు పెద్ద మనుషులు చక్కగా ముస్తాబై నిలబడ్డారు. వాళ్ళముందర బాగా పెద్ద మనిషి ఒకడు ఉన్నాడు. అతనే ఓనరుడుట.

ఇవతలగా ఉన్న జనం చాలమందికి సంగతేమిటో తెలీదు కాబోలు. కాని, తెలిసిన వాళ్ళంతా ఊహు జాలిపడిపోతున్నారు దేనిమీదో ఎందుకో.

మధ్యన ముద్దాయిలా నిల్చున్న అతను గజ గజ వణికిపోతున్నాడు కారక్టర్ యాకర్ లా.

అతను చాలా ఘోరనేరం చేశాడట. నేను కనుక్కున్నానులే.

అతను కొత్తగా పైకొస్తున్న రైటరన్న మాట. రైటరంటే రచయిత.

ఓ పిక్చరుకి డైలాగులు రాస్తున్నాట్ట. ఆ పిక్చరు హీరో చాలా పెద్దవాడు. బోల్డు గొప్పవాడు. అందరికీ భయంలే. అతను ఇంకోళ్లు రాసిన డైలాగులు అనడు. రచయిత రాసినవి ముసాయదావి అనమాట. అవిమూసి సొంతంగా ఇంకో వాక్యం కట్టి దాన్ని డజను ముక్కలుగా విరకొట్టి, మరీ అంటాడు చక్కగా. అనుభవం, కీర్తి ఉన్న పెద్ద రైటర్లెవరూ అతని 'మాట' కాదనరు.

ఈ ముద్దాయికి ఆ సంగతి తెలీదుట. తెలీక, ఆ హీరో ఇతని డైలాగు చింపేసి కొత్తది కుడుతూఉంటే, 'అయ్యో దాన్ని చంపకండిసార్! అని ఏడిచేశాడు.

'హా! తెరీ ... నేను ఊరికే చింపుతూ ఉంటేనే చంపుతున్నవని అరిచావా. ఇపుడు నిజంగానే చంపేస్తాను కాసుకో" అని కొప్పడి అంతపనీ చేసేశాడు ఆ హీరో. ఈ రైట్రు వల్ల కాదు అన్నాడు.

'అయితే ఏడూ' అనేసి హీరో ఆవేశంగా ఇంటికెళిపోయాడు.

ఇంకేముంది? కొంపలు మునిగె.

హీరో అంతవాడిమాటకి రైటరు...ఉత్త రైటరుగాడు జవాబిస్తాడా...పుట్టగతు లుండాలనే? బతికి బాగుపడాలనే? బతికి బాగుపడాలనే?...అని అందరూ ఆశ్చర్యపడి చాలాసేపటికి తేచారు. ఈలోగా అన్ని స్టుడియోలకీ ఈ కబురు పాకిపోయింది. ఈలోగానే ఎమర్జెన్సీ మీటింగు జరిగిపోయింది. కోపంవచ్చిన హీరోగారి సెకర్టరీ అధ్యక్షత వహించాడు.

ఈ ఫలానా కవిగాడు ఇంత ధైర్యంగా జవాబెలా ఇచ్చాడు? వాడురాసిన కథ, మాటలూ వాడి బాబుగాడి సొత్తనుకున్నాడా?...అసలు వీడికిన్ని దమ్ము లెక్కడివి? అని చర్చజరిపారు. అందరూ గంభీరోపన్యసించి పారేశారు. సినిమా రైటరుగా చేరి ఏడాదిదాటినా వీడి కింత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, ధైర్యం, తనూ మనిషే,

(56- వ పేజీ చూడండి)

# మత్కుణాభి రామాయణం

కొద్దిగా మత్కుణయుద్ధాన్ని ప్రవేశపెట్టి ఉంచటంవల్ల, చాలామంది, ఈ ఏడుపంతా ఎందుకులెమ్మని రిజర్వుడుకు పోతుంటారు. అందుకే ఇప్పుడు చాలా హాళ్లలో రూపాయిన్నర టిక్కెట్టే ఎక్కువ పోతున్నాయి!

ఇంతెందుకూ? మొన్న మొన్న మా శేషుబావ నూక్కాలుపైనలునుంచి బయటపడేది మత్కుణ సహాయంవల్లనే నని గుండెమీద చెయ్యివేసుకు చెప్పగలను. సెలవుల్లో రాత్రి పదివరకూ రాని నిద్ర, మాసపత్రికలు పట్టుకుంటే పదకొండువరకూ రాని నిద్ర, పరీక్షల్లో రాత్రి ఏడింటికి క్లాసు బుక్కు విప్పితే చాలు, ముంచుకొచ్చేది వాడికి. మా పక్కింటి ఆచార్లుగారింట్లో నల్లులున్నాయి చూడండీ—అవి నల్లులా అని అనుమానం వేస్తుంది; ఒక్కొక్కటి అర్ధణా అంతవి వున్నాయి. మా శేషుబావ, ఇక ఇది పనిగాదని, ఒక్కసారి వాడి పరుపు తీసుకెళ్లి ఆచారుగారింట్లో పడకచుట్టలమీద రెండు నిమిషాలపాటు ఉంచి తెచ్చుకున్నాడు. ఆనాటినుంచి రాత్రిళ్ళు పుస్తకం పట్టుకున్నప్పుడు నిద్ర వస్తే వెళ్ళి ఒక అరనిముషం ఆ పరుపుమీద పడుకునేవాడు. పడుకున్న మరుక్షణంలోనే నవ చైతన్యం పొంది, ఆ దెబ్బతో ఇవతలికి వచ్చి చదువు మొదలెట్టేవాడు. మళ్ళీ నిద్ర వస్తే మళ్ళీ......

ఇంకా, పంచతంత్రాల్లో ఒకటైన 'విగ్రహానికి' కూడా నల్లులు పనికివస్తాయి. మొన్న ఒకసారి మా పొరుగింటి దుర్గమ్మబామ్మగారు మా తాతయ్యను రెండు నోటకూర కొనలడిగితే, ఆయన లేవు పొమ్మన్నాడట. ఆమె అందుకే కోపపడి "పామైన మరచిపోవును, భామిని మరువంగబోదు పగ నెన్నటికిన్" అని జ్ఞాపకంచేసేందుకు—వాళ్ళింట్లో అసంఖ్యాకంగా వున్నవాటిల్లో ఓ పది నల్లుల్ని పట్టుకొచ్చి మా యింట్లో వదిలిపెట్టింది. ఇంతా జరిగి వారం రోజులైనా కాలేదు; అవి బహుముఖంగా సంతానాభివృద్ధి చేసుకుని ఎక్కడా కూచోనివ్వకుండా అవస్థపెడుతున్నాయి. ఇంకా రాద్దామని వుంది కాని, అవి కుర్చీలో కూడా చేరుకుని కరిచి పారేస్తూ వ్రాయనివ్వటం లేదు. మరేం చెయ్యను? ★

# న్యూఢిల్లీ లేఖ

(10వ పేజీ తరువాయి)

విషికనిపించవు. చాపలుమాత్రమే. కనిపిస్తాయి. వాటిమీద పిల్లలు. పిల్లలవంటినిండా దద్దుర్లు. అక్కడక్కడ ఓ మేక. ఇంత దారుణం ఇక ఏనగరంలోను కనబడదనుకుంటాను. 70 లక్షలమంది పోర్చుగీసుప్రజల్లో బహుశా 70 వేలమందికి మాత్రమే కడుపునిండా తిన డానికి ఉన్నది."

పైతరగతుల ప్రజలను రచయిత్రి ఇలా వర్ణించింది:

"వీరంతా నల్లటిసూట్లు ధరిస్తారు. బాగా గంజిపెట్టిన కాలర్లు, బౌటైలుధరిస్తారు. పట్టిపట్టి మర్యాదగా మాట్లాడతారు. కాని ఉండుండి వారిముఖాలపై ఏదోగాఢమైన విద్వేషం రేఖామాత్రంగా కనిపిస్తుంది. వీరిలో కొందరు మాజీమంత్రులు. కొందరు మాజీ జర్నలిస్టులు. కొందరు మాజీప్రొఫెసర్లు. కొత్తప్రభుత్వం అడుగులకు మడుగులొత్తక పోవటంవల్ల వీరందరూ అణగారిపోయారు. అంతా బీదవారే. చెరలో బంధితుల్లాగ కనిపిస్తారు. ఇంకా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నవారెవరైనా ఉంటే, వారికికూడా లోలోపల ఏదోరాబోతోందనే భయం పీకుతూనే ఉంటుంది. డబ్బుతీసుకోకుండా బీదవారికి వైద్యంచేసే డాక్టరు, ఒక చిన్న ఆస్పత్రిని స్థాపించడానికి ప్రయత్నించిన డాక్టరు, కనీసం ఉన్నఆస్పత్రులను శుభ్రంగాఉంచాలనుకున్న డాక్టరు వెంటనే అనుమానాస్పదుడుగా జమఅవుతాడు. సాయంకాలాలప్పుడు విద్యాబోధన చేయదలచిన వాడుగాని, దానధర్మాలు చేయదలచినవాడు గాని ఉంటే చర్చి, ప్రభుత్వమూకూడా వెంటనే అతన్ని శత్రువుగా జమకట్టడం జరుగుతుంది. అయినా అలాంటి ఉదార స్వభావులు ఇంకా ఉన్నారు. నాజీలశకం అంతరించగానే తమదేశంలోని ఫాసిజం కూడా నశిస్తుందని వీరంతా ఆశలతో బ్రతికారు. సాలాజార్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని వీరు కలలుకన్నారు. కాని తాము ఏకాకులమని వారికి ఇప్పుడు తెలిసింది. పోర్చుగల్‌లో బ్రిటిష్ పెట్టుబడిదారులకు వ్యాపారాలున్నాయనీ, అజోర్స్‌లో విమానస్థావరాలకోసం అమెరికన్లు పోర్చుగీసు ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నారని వారు గుర్తించారు."

'స్వేచ్ఛ, వ్యక్తిస్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!' ఎంత చక్కని నినాదం! ★

# [illegible]

(11-వ పేజీ తరువాయి)

మొగాడేనన్న పిచ్చినమ్మకం, ఎలా ఉండిపోయాయా అని ఎడతెగకుండా ఆలోచించారు. తెగలేదు...ఎంతకీ తెలియలేదు వాడిగుట్టు...మీటింగు వాయిదా వేసి, షూటింగ్ కౌన్సెల్ చేసి, స్పెషల్ డిటెక్టివ్‌లచేత మూడు అహోరాత్రులు పరిశోధన జరిపించారు.

వాళ్లు, నీడలా వాడివెంట పడ్డారు. దురాశలా వాడిలోదూరి కూర్చున్నారు. మూడోనాటికల్లా వాడిగుండెనిబ్బరం గుట్టు కనిపెట్టేశారు. తక్షణం ఇంకో ఎమర్జెన్సీ మీటింగుచేసి ఓరహస్యతీర్మానం చేశారు. మర్నాడే బహిరంగ విచారణ జరిపారన్నమాట. ఇందాక నేచెప్పినట్టు ఆ రైటరుని మధ్య నించోపెట్టి అంతా చుట్టూరానిలబడి వాడి నేరం జాబితా చదివారు.

తరవాత కిరాయి జడ్జి గంభీరంగా నిల్చుని అతనికి అందరూ కలిసి విధించిన శిక్షను పైకి చదివాడు.

అదేమిటని అడగవే? ...అది వినగానే అందరూ హాహాకారాలుచేశారు. ఆరైటరు గోల చెప్పనక్కరేదు.

"ఆశిక్షమటుకు వద్దు...... అది తప్ప ఇంకేదేనా సరే" అని కాళ్లావేళ్లాపడి మొరపెట్టుకున్నాడు...

'ఏమిటండి ఆశిక్ష' అన్నాడు రాజు ఉండబట్టలేక.

సుబ్బారావు బాధగా నవ్వి ఒక నిముషం మౌనంపాటించాడు.


"అదా?......మూడు నెలలపాటు ఈ స్టుడియో కాంటీన్‌లో కాఫీ మువ్వాటలా పూటకి కప్పు చొప్పున ఈముద్దాయి త్రాగవలెను" అని శిక్ష వేశారు. డిటెక్టివ్‌లు కనిపెట్టిన గుట్టు అదే. ఆరైటరు ఇంటివద్ద దగ్గర్నించి వేరే కాఫీ తెచ్చుకుంటున్నాట్ట. స్టుడియో కాఫీ చుక్కకూడా ముట్టుకోటం లేదుట...అదే ఈ ధైర్యానికి కారణం... ఇంకేముంది వారంరోజులు తాగిసేచాలు... నువ్వు ఇక్కడ కాఫీ తాగుతానంటే నాకు ఈ గాథ గుర్తొచ్చింది. కావాలా చెప్పు? ఇంద అన్నాడు సుబ్బారావు.

"అయ్య బాబోయ్...వద్దండి" అన్నాడు రాజు.

సుబ్బారావు జాలిగా నవ్వాడు. అయితే లాభంలేదు బ్రదర్ ...నువ్వు సినిమాలకిపనికిరావు నీ ధైర్యం, గట్రా దాచుకోవాలంటే' అన్నాడు.

(పైవారం — హీరోయిన్ ప్రవేశం)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7. Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad




## వాడే! వీడు!

డ్యూయెట్ సీనులో 'హీరోయిన్ పాట వినటు' ను నటిస్తున్న హీరో లాంటి మొహం పెట్టాడు రాజు. "సొంత అయిడియాలూ, కళేజీ ఉంచుకుంటానంటే ఇందులో పనికిరావన్నమాట" అన్నాడు అమాయకంగా.

"కళేజీ లేదు కాలేజీ లేదు. అవన్నీ జాతా హై. అక్యా కావాలి బువ్వా కావాలంటే ఎలా?" అంటూ సుబ్బారావు వెళిపోయాడు.

"డబ్బు-లక్షులు, వెళ్ళు చంపు-వద్దు కీర్తి" అంటూ గావుకేకలు పెట్టే సినీమా ఆత్మ లాగా, రాజు కడుపులో కామేశ్వరరావు ఇవతలకొచ్చేసి ఎదటపడి పవర్‌ఫుల్‌గా చివాట్లెయ్యడం మొదలెట్టాడు. "బుద్ధిలేదా బ్రదర్...కాఫీకి డబ్బులు అడిగినా కూడా వద్దంటావా...ఏడూ నీ కర్మం" అంటూ. ఆపాటి పనికి కూడా ఏపాటీ ఓపిక లేక పోయింది రాజుకు.

సినిమా కథ, పానుపు సీనుమీదనుంచి కానుపు సీనుమీదకి 'కరిగి' పోయినంత తప్పున రాజు మనసు కలల అలలమీంచి జారి కల్లల కొల్లలమధ్య పడింది. ఆ కల్లలే నిజమని నమ్మ మనసైంది. కాని కల్లలవి తెలిసి తెలిసి నిజమని ఎలా నమ్మడం! కాని కల్లలు కావడానికి ముందు కలలని తెలుసుగా? అయితేమటుకు! కలలూ కల్లలేగా! అన్నీ కావు. తెల్లారుగట్ల కలలు నిజం అవుతాయిట. మరి ఈ సినిమా కలలలో రాత్రి వచ్చినవేమిటో తెల్లరుగట్లొచ్చిన వేమిటో ఎలా తెలీడం? తెల్లవార్లూ వచ్చినవాటి సంగతెలా? కలలు తెల్లవార్లూ రావు. కాసేపే వస్తాయి. వచ్చినా తెల్లవార్లూ వచ్చినట్టని పిస్తాయి. అంచేత ఇప్పుడేంచెయ్యడం? ఝూంమని రైలెక్కెయ్యడం.

టిక్కట్టుకి డబ్బులేవి? లేవు. కాబట్టి? రాబర్టు బ్రూసులా ఏడుసార్లు ట్రైచెయ్యాలి. భోజరాజులా 32 సార్లు ప్రయత్నించాలి. ఇప్పటికి ఆరు కథలయ్యాయి. ఆరుగురూ "భోజరాజా యుజ్ లెస్" అన్నారు.

*   *   *

తనూ మనసూ ఇలా డైలాగులిచ్చి పుచ్చుకొని మంచీ చెడ్డా మాట్లాడుకున్నాక మెల్లిగా బయల్దేరబోయాడు రాజు.

అంతలోకే అంతటా చిన్నరకం చీకట్లు కమ్మాయి. నీడపడింది. మబ్బేస్తోంది కాబోసని పైకిచూశాడు రాజు. అలాంటి ఏర్పాటు కనబడలేదు. కోపంవచ్చిన బాక్సాఫీస్ డైరెక్టరులా సూర్యుడుమండిపడుతున్నాడు. ఎలక్షన్ పొలిటీషియన్‌లా ఎండ కుడి ఎడమా లేకుండా పేల్తోంది.

మరి ఈచీకట్లేమిటి? ఈ నీడఏమిటి? అని తలదించాడు రాజు. మిస్టరీ విచ్చిపోయింది. ఈ ప్రకృతి విచిత్రానికి కారణం ఎదురుగా వస్తోంది. అది చాలా పెద్దకారణం. లావుపాటి, పొడుగుపాటి కారణం.

స్క్రిప్టు మొహం చూడకుండా సెట్ మీదికొచ్చిన డైరెక్టరు భావాలలా గజిబిజిగానూ, ఆర్సన్ వెల్స్ 'ఫ్రేం' కాంపోజిషన్‌లా భయంకరంగానూ, ఆహిరిరాగంలో రిషభగాంధారాలలా వల్లగానూ, జాదరి బాకీలలా దట్టంగాఉన్న ఒక పెద్దగెరాజుత్తు కనబడింది. దానికింద రెండురూపాయలంత ఎర్రటి కుంకంబొట్టు పెట్టుకున్న చిన్న నుదురు. దానికింద శివతాండవానికి పెట్టిన ఎగ్రషడ్ లైట్లలాంటి కళ్ళు, చాలా ఏపుగా ఎత్తుగాఉన్న శాల్తీమీద ఎక్కివస్తున్నాయి. అంబారీవేసిన ఏనుగలాంటి ఆ భారీ విగ్రహమే వరహాలరాజుకి ఈ భ్రమకలిగించింది. 'బాలనాగమ్మ' సినిమాలో డా॥ గో॥ సుబ్బారావుగారి వేషం వెయ్యొచ్చు ఈ ఆసామి' అనుకున్నాడు రాజు. అనుకుని, కాస్తవారకి జరిగి పక్కకి ఒరిగి సగౌరవంగా దారి ఇచ్చాడు.

అంతలో నేకొంచెం ఆ సింటూ ఉన్న స్టుడియో గేటులోంచి ఓ పెద్ద వానువచ్చింది దాన్నిండా రంగురంగుల అమ్మాయిలున్నారు. కవాలీపాటలో కోరస్‌లా, నానా గోలగాను ఉంది కారులో. ఆ కారు హఠాత్తుగా ఆగింది. అందులోంచి ఒక అమ్మడు దిగింది.

హాలీవుడ్‌వాళ్ళు ఆమెను చూస్తే మేరిలిన్ మన్రో ఎందుకు పొమ్మంటారు. ఇటాలియన్‌లు సోఫియా లారెన్‌కు సాటితెస్తారు. బ్రిటిష్‌వాళ్ళు "సౌతిండియన్ లక్ష్మీనరసు"కు 'బ్రిటిష్ జవాబు' అని పెద్ద హెడ్డింగులు పెట్టి వాటికింద జేన్‌మాన్స్‌ఫీల్డ్, డయానా డార్స్‌ల బొమ్మలు లంగోటీలు కట్టుకున్నవీ, —కుంటున్నవీఅచ్చు వేసిహడావుడిచేస్తారు. అయితేనేం, సౌతిండియన్ లక్ష్మీ నరసును హాలీవుడ్ కాదుగదా, దేశవాళీ హాలీవుడ్‌లో కూడా సినిమాదృష్ట్యా ఎవరూ ఇంకా చూడలేదు. చూసినవాళ్ళకి ఆమె నచ్చలేదు. ఇంకోలాఆమె నచ్చిందని అన్నవాళ్ళు ఆమెకు నచ్చలేదు.

అందువల్ల నరసు ఎక్స్‌ట్రా వేషాలే వేస్తోంది. ఆమెను నటీమణి చేస్తానని ఒట్టేసి పిల్చుకొచ్చిన ఒక ప్రొడ్యూసరు బ్రదరిల్లా, 'అదనీమణి'నిచేసి ఎక్స్‌ట్రా సప్లయర్ కాంట్రాక్టర్ల జాబితాలో వేయించాడు. తరవాత, నరసు వాళ్ళమ్మని పిలిపించుకుని, తేనాంపేటలో చిన్నకొంప అద్దెకుతీసుకుని కాపరం పెట్టింది. నా అన్నవాడు, మొగదిక్కు లేకుండా ఉండడం మంచిదికాదని రంగన్న అనేవాడిని చేరదీసింది.

ఒకప్పుడు లేలికగా తూలికలా ఫ్రెడ్ ఆస్టెయిర్‌లా శివరావులా ఉంటూ వచ్చిన



శివపార్వతీ శిల్పం

—ఫొటో: పి. సుబ్బారావు-చల్లపల్లి.]

నరసు క్రమంగా స్థిమితపడి మెరిలిన్‌లా తయారైంది.

ఆమె చేరదీసిన రంగన్న చాలా పెద్దవాడు. తెలుగు సినిమా అంత పొడుగువాడు. దాదాపు ఇండియన్ ఫిలిం హీరోయిన్ అంతలావూ ఉంటాడు. అతని భావాలుకూడా చాలా పెద్దవి. అయినా, ఇంకోచోటు దొరక్క నరసుతోనే కాలక్షేపం చేస్తున్నాడు— సినిమా తీయడానికి మెల్లిగా ప్రయత్నిస్తూ. ఆర్జన అనేది ఏమీ లేకపోయినా నరసు తెచ్చే దాంట్లోనే జాగర్త పడుతున్నాడు ఎంత జాగర్త చేసినా, 'దాహం' పుచ్చుకోవడంలో కొంత కరిగిపోతోంది. పొడక్షనంటే మాటలా? చాలా డబ్బు కావాలి. అందుకని రంగన్న నరసు డబ్బులో కొంచెం ఎక్కువ జాగర్త చేయడం మొదలుపెట్టాడు. ఫైనాన్షల్ సెక్రటరీ తనే కాబట్టి, నరసు వేషాలకి సినిమా కంపెనీలూ, ఎక్‌స్ట్రా సప్లయిర్లూ ఇచ్చే డబ్బు అతనే జమాలు చేస్తాడు. తనను నమ్ముకున్న మనిషి కాబట్టి నరసు జమా ఖర్చులు తేరిజా వెయ్యడు. తిండి గింజలూ గట్రా పడేస్తూ ఉంటేవాడు. ఎప్పుడన్నా 'మావా ఓ పావలా ఇద్దూ. గాజులు వేయించుకోవాల' అంటుంది.

"యెర్రిపిల్ల... ఇంద పూలు కూడా కొనుక్కో" అని అర్థరూపాయిచ్చేస్తాడు రంగన్న. నరసు మురిసిపోతుంది మామ ప్రేమకు. కాని ఈ సమస్యమా సేసింది మురిసిపోడం. ఎందుకంటే రంగన్నకి రాత్రిళ్లు కూడా రాచకార్యాలు ఎక్కువైపోయాయి. 'ప్రొడక్షన్ తీస్తున్నాను పిల్లోవ్, ఇపుడు కరుచులూ అయ్యేన్నీ అడగమాక!' అన్నాడు ఓసారి హుషారుగా. ఒక జూనియర్ నటుడి చేత కథా గట్రా రాయించి పట్టుకొచ్చాడు ఓ రోజున. మర్నాడు రాత్రి ఆ రచయితనే పట్టుకొచ్చాడు. అతను డబ్బు అడుగుతున్నాడు. ఇతడు "ఆగవయ్యా గురో. మనిద్దరం ముంగల ఈ సిర్రపుమీద ఈ మాపిటికి కూకుందారి. స్క్రిప్టుమెంటూ గట్రా అయితేనే గందా నీకు ఎడ్వాన్సు ఇచ్చేది' అని విసుక్కున్నాడు.

ఆ "నటయితి", "ఆక్రేస్టావుంటే, ఇవన్నీ ఎవరు చేస్తాడయ్యా?" అని విసుక్కున్నాడు. కాసేపు ఇద్దరూ గింజుకున్నాక, రంగన్న నరసుని పిలిచాడు.

"నరసూ సేనిప్పిడే టీ ఒట్టుకొత్తానుగాని, ఈలోగా నువ్వు ఈరితో డిస్కిషింగు సేత్తా ఉండు. ఈరోయిను పాటుటు మీద కూకుని మాటాడుతూ ఉండండి. నీదేలే ఆయేసం" అనిచెప్పి హడావుడిగా వెళ్ళాడు.

చిరాగ్గానే నరసూకూర్చుంది ఆగదిలో.

రైటరు కథగురించి కబుర్లుచెప్పడం మానేసి, గుటకలూ మింగుతూ గుడ్లుమిటకరించి చూస్తూ దగ్గిరా జరుగుతున్నాడు.

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

కూడ ఎంతకీ రాలేం అని విసుక్కుంది నరసు.

"వాడు ఈ పూటకి రాడు...నీతో చెప్ప లేదా నరసూ?..." అన్నాడు. ఆ ఆసామి వెకిలిగా ఇకిలించి నరసుభుజం మీద తేలిగ్గా వేళ్ళు వేస్తూ. ఇదివరకైతే ఊరుకునేదే గాని, ఇప్పుడు ఆకలిబాధ లేదు. ఒక వెధవాణ్ణి నమ్ముకుని బాడిచాటునపడుండ దలచుకుంది. అందుకని ఒళ్ళుమండింది. 'నీ జిమ్మడ......యెదవ వచ్చినోడా! ఎన్ని గుండ్రాలా నీకు' అంటూ లాగి లెంపకాయ కొట్టింది నరసు.

"నాకేం తెలుసు, ఎడ్వాన్సు అడిగితే, ఇలా సర్దుబాటు చేసుకుందాం...నీ కిష్టమేనా అని చెప్పాడు మీవాడు...నాకు దిక్కు లేకపోలేదు" అన్నాడు అతను లేచి నిలబడి.

ఆ రాత్రి రంగన్న రాలేదు. మర్నాడు కూడా రాలేదు. "మొగ సచ్చినోళ్ళని నమ్ముకుని ఫొవుకు సొప్పాను" అంది నరసుతల్లి ఆ మర్నాడు.

వారం తిరిగినా రంగన్నజాడ తెలియ రాలేదు. నరసుకి దిగులు పట్టుకుంది. తరవాత చిరాకు కలిగింది.

"యెదవనాయాల" అనుకుంది.

మర్నాడు డబ్బుకి ఇరకాటం అయింది. ఎక్స్ట్రా సప్లయర్ దగ్గరకెళ్ళి తనకు రావలసిన దాంట్లో కొంతేనా సర్దమంది.

"మీవాడు పట్టిగళ్ళాడుగదా ... నీకు చెప్పలేదా...చెడిందా కథ?" అన్నాడు అతను ఓరకంట చూసి నవ్వుతూ.

నరసు గుండె గతుక్కుమంది. గిరుక్కున తిరిగి ఇతరుల కొచ్చేసింది. తనకు డబ్బు రావలసున్న నాలుగైదు కంపెనీలకెళ్ళి కనుక్కునేసరికి, రంగన్న అన్నిచోట్లా ఇలాగే చేశాడని తేలింది.

"నువ్వే ఇమ్మంటివిగా అతగాడికి? ఊదరగొడితే ఇచ్చేశాం ... నీకు చెప్పలేదేం?... చెడిందా కథ?" అన్నారు వాళ్లు జాలి పడుతూ.

"కొంప ముంచేశాడు యెదవనాయాల" అనుకుంది నరసు.

దారిలో సుబ్బులు ఎదురైంది.

"రంగన్న సొంత కంపెనీ ఎడుతున్నాడంటగా?... ఏంగిరాకీ ... పిట్టనిగినా పట్టాలేం?" అంది ఒకరకంగా.

"నాబొంద ... అడు నాకొంప ముంచి పోయ్యాడు ... సినిమా తీత్తాడంట సినిమా. ఈడిబతుక్కడొకటే తక్కువ... యెదవాని యెదవ" అని తిట్టుకుంది నరసు.

"శాల్నే పీడా విరగడైంది. మనమూ నాన మనం బతుకు దారి..." అంది వాళ్లమ్మ ఆరాత్రి పన్నెండింటికి వండి, తిండి పెడుతూ.

పదిరోజుల తరవాత ఇప్పుడు నరసు కంట పడ్డాడు రంగన్న. స్టుడియో వానులోంచి చూస్తూనే ఆపించి కిందకి దూకింది నరసు.

రంగన్న అడుగు చురుగ్గా వెయ్యబోయాడు. నరసుకూడా పరుగెత్తిపోయి, ఎదట రాజుని చూసి "అన్నా! ఆ యెదవ నాయాల్ని ఆపు..." అని ఒక్క కేక వేసింది.

రాజు చేతుల్తో ఆలోచించి, రంగన్నను అటకాయించాడు.

"ఎరా...ఏటి? డబ్బేదీ?...సిగ్గు లేదూ?" అంటూ దమాయించింది నరసు.

రంగన్న కోపంఅంతా అప్పుడే తగిలిన రాజు మీదికి తిరిగింది ... ఎందుకు ఆపావంటూ తన్నబోయాడు.

"నా డబ్బు కక్కు..." అంది నరసు ఏడుపూ కోపం దిగమింగుతూ.

"ప్రొడక్షను తీశాక ఇత్తాలే...ఇప్పుడు కాని లేదు." అన్నాడు రంగన్న.

అతను తొడుక్కున్న గ్లాస్కో చొక్కా జేబులో ఐదు రూపాయల నోట్లదొంతర కనబడుతూనే ఉంది.

"అదేం? అది కాదు డబ్బు?" అన్నాడు రాజు.

"చప్ నోర్ముయ్."

"మూస్తానా మూసి చూపిస్తానా? అన్నా నువ్వు ముంగలా డబ్బు తీసుకో చెప్తా..." అంటూ నరసు గబుక్కున రంగన్న రెక్కలు వెనక్కి విరిచి పట్టుకుంది. రాజు మళ్ళీ చేతుల్తోనే ఆలోచించాడు. తక్షణం ఆ డబ్బు లాక్కున్నాడు.

"పట్టపగలు ఇట్లా దోచుకు బతుకుదామనే?" అంటూ రంకెవేసి, నరసు పట్టువిడిపించుకుని రాజుమీదకి విరుచుకుపడ్డాడు లావుపాటి రంగన్న.

రాజు ఈసారికూడా చేతుల్తోనే ఆలోచించాడు.

రిపబ్లిక్ స్టంటు సినిమాలు చూస్తున్నప్పట్నించి, వాటిలో ముష్టిప్రయోగాలు చేసి చూడాలని అతను ఎంతో ముచ్చటపడుతున్నాడు. ఇవాళ అనుకోకుండా ఛాన్సు వచ్చింది.

లావుపాటిరంగన్న డొక్కలో ఒక్క పోటు పొడిచాడు. ఎముకదెబ్బేమో అది బాగానే అనింది. 'అమ్మో' అన్నాడు రంగన్న. ఉత్సాహంతో, కుడిపిడికిటితో రంగన్న ఎడమదవడకింద పొడిచినట్టు కొట్టాడు రాజు. ఆ దెబ్బకి పెదిమ కరచుకున్నాడు రంగన్న. రాజు హుషారుకొద్దీ అలవాటులేని వాటంలో ఎడమచేతిదెబ్బ కొట్టబోయి గురితప్పి తూలాడు. రక్తం కళ్ళచూసిన రంగన్న రెచ్చిపోయి, రాజు మళ్లీ కోలుకోకుండా అదేపనిగా బాదేశాడు.

నరసు కేకలు మొదలెట్టింది. జనం పోగవుతున్నారు.

'నూడాసె వేరుకడలె' అని పాడుతూ వేరుశనక్కాయలబండివాడు ఉత్సాహంగా వచ్చి ఆగాడు. వాణ్ణిచూసి డబ్బాలాటరీవాడొకడు దుకాణం పెడదామని సరదా పడ్డాడు. పెడితే, వ్యాపారం బాగానే జరిగేదికాని, జనాన్నిచూసి, రంగన్న బెదిరి, గబగబా పెద్ద అంగలు వేసుకుంటూ వెళిపోయాడు.


## పూవు మీ అదృష్టం చెప్పగలదు



నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, నీ సరియైన చర్యనుగురించిన్ని నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

దెబ్బలకి స్పృహతప్పి పడిపోయినరాజుని చూస్తే నరసుకి ఏడుపు పెల్లుబికివచ్చేసింది.

"ముక్కు మొగంకూడా తెల్దు...నామూలాన ఇంత దెబ్బతిన్నాడు" అని నొచ్చుకుంటూ, గబుక్కున కూలబడి, రాజు తలను ఒళ్లో పెట్టుకుని చెంగుతో విసురుతూ "ఒరు సోడాకొండా అన్నా" అంది చుట్టూఉన్న ప్రేక్షకులనుచూసి.

* * *

# నివేనేను!

"నేనెక్కడున్నాను?" అన్నాడు రాజు ఓ గంట పోయాక, నరసు ఇంట్లో కళ్లుతెరచి.

అరగంట క్రితమే అతనికి తెలివి వచ్చింది కాని అప్పుడు టాక్సీలో నరసు భుజాని కానుకొని కూర్చున్నాడు. టాక్సీ వేగంగా పోతోంది. అలాంటపుడు 'ఎక్కడున్నాను' డైలాగు అనటం బాగుండదు. ఇంతవరకు సినిమాల చరిత్రలో ఎవరు అలా అనలేదు. జవాబు మాత్రం ఎలా చెబుతారు గనక. అందుకని మళ్ళీ కళ్ళు మూసుకుని ఊరుకున్నాడు.

కారుదిగి, చాపమీద ఏదో ఒక చూరు కింద పడుకున్నానుకున్నాక ఆ ప్రశ్న వేశాడు.

"యింటో...మా యింటోనండి......" అంది నరసు మెల్లిగా.

ఇల్లు అనగానేమి? అన్నట్టు చుట్టూ పరడాయించి చూశాడు రాజు తల కదపకుండానే. తల అసలు కదలేలా లేదు. దిమ్మెక్కిపోయి, అసలు లేనట్టు ఉంది.

నరసు, అతనివేపు దీనంగా చూస్తోంది. వారేపోయే ఈకుర్రాడు తనమూలానే ఇన్ని దెబ్బలు తిన్నాడు గదా అని బాధపట్టుకుంది ఆమెకు. క్షమించమన్నట్టు చూసింది. ఒక్క క్షణం ఆగి, 'నా పేరు లక్ష్మీనరసు అంది' అనే క్షమాపణ అనిపించేలా. రాజుకి ఆ రెండు మాటలలోనే, 'నన్ను క్షమించండి రాజ్' అన్న భావం కనబడి పోయింది.

"ఫరవాలేదు..."అన్నాడు.

అతనికి పేరు నచ్చింది కామోసు అనుకుంది నరసు. ఆమె చెంపలలో కెంపులువెలిగి తళుక్కుమని జారిపోయాయి సిగ్గుపడి. చెంపకి చారెడున్న ఆమె నల్లటి కళ్ళు వాలిపోయి వాటిని వెతకబోయాయి.

జారి, పారిపోయిన ఆకెంపులు తమచాయనే ఉన్న పెదిమెల చాయలకువెళ్ళి కొనలలోనించి తొంగి చూడబోయాయి.

'తప్పు' అంది సూటిగా ఉన్న ముక్కు. తెల్లటి మునిపంట ఆమె ఆపెదిమనదిమిపట్టి, పెంకె కెంపుల జతను అదులో పెటింది. రాజు సదరుకార్యక్రమాన్ని కలర్ టైకెక్నికలర్ లో మాసి ముగ్ధడైపోయాడు.

అమ్మాయిల చిరునవ్వులకు అర్థాలుతీసుకు సంతోషించడం అతనికి బాగా అలవాటు లేదు. చేతకాదు.

కాని, 'బాగుంది' అనుకున్నాడు టూకీగా.

'నాపేరు రాజు' అన్నాడు ముక్తసరిగా.

'నాపేరు నరసు. మీదేవూరు?' అంది నరసు సిగ్గుపడుతూ. రాజు చెప్పాడు.

"ఇక్కడే ఉంటున్నారా?"

'మరె'

'ఏంచేస్తున్నారు?'

'హీరో'

'హీరో?'

'మరే. హీరోరోలు'

'ఎందులో?'

రాజు తికమకపడ్డాడు. ఎందులోఅంటే ఎవరుమటుకు చెప్పగలరు? తనువచ్చి ఇరవైనాలుగ్గంటలన్నా కాందే.

'ఇంకా తెలీదు. ఇవాళే వచ్చాను' అన్నాడు.

నరసుకి తెలిసిపోయింది. నవ్వింది. 'చిట్టితండ్రీ అదా కథా?' అనుకుని.

శుభమాఅని ఊళ్ళోదిగిన రోజునే తనమూలాన తన్నులుతిన్న ఈకుర్రాడినిచూస్తే నరసుకి ఎక్కడలేని అభిమానం పుట్టుకొచ్చింది.

'ఎక్కడబస?...డబ్బు తెచ్చుకున్నారా?...' అంది.

'వ్యాంటీ' అన్నాడు రాజు గంభీరంగా కిటికటాలలోంచి చూస్తూ.

'అయ్యబాబోయ్! ఇరవై వేలే!! జాగ్రత్త బాబా' అంది నరసు ఎగిరిగంతేసి.

'నో...నో...నో' అన్నాడు రాజు కొంచెం కోపిగానే.

"ఓ...వందలా?" అంది నరసు కొంత స్తిమితపడి. "అయినా జాగ్రత్తగా ఉండాలి. రెండు వేలన్నమాట"

రాజుకి కోపం వచ్చింది. 'కొంచెం కూడా గంభీరంగా ఉండలేదీపిల్ల. అన్నీ తెలుగులో చెప్పెయ్యాలంటుందేలా' అనుకున్నాడు. అబద్ధం చెప్పడం ఇష్టంలేదు.

'వందలుకాదు...పదులుకూడా కాదు... ఒకట్లు. అంతే' అన్నాడు కొంచెం చిరాగ్గా.

'ఓ...' అంది నరసు నవ్వాపుకుంటూ.

'అవిలేవు, ఫీజు కట్టేశాను' అన్నాడు రాజు ఇంకా కోపం తెచ్చుకుని.

'ఫీ...జు!...ఏం ఫీజు?...ఎవరికట్టేశావ్...' అంది త్రుళ్ళిపడి.

'ఉందిలే...హీరో ఛాన్సుకి...ఆయన రమ్మన్నాడు...నేను వెళ్లాలి' అన్నాడు రాజు.

'ఎక్కడికెళ్లేది...కాసేపు నిదరోయి.... ఇంత తినెల్లచ్చు. కలుతిరిగి పడితే ఏటి దిక్కు?...' అంది కాస్త భయపెడుతూ; అతను వెళ్తాడని భయపడుతూ.

"మరి వెళ్లిపోతే ఎలా...హీరోరోలు ఊరికినే వస్తుందా?" అన్నాడు రాజు.

'నీ కట్టా వస్తదయ్యా...ఎవడిస్తాడంట. నీ కెవరు తెల్సు?'

'ఇంకా ఎవరూ తెలీదనుకో...ఎంతసేపేం తెలీడం. నే నందరికీ ఉత్తరాలు రాశానుగా వస్తున్నానని?" అన్నాడు రాజు ధీమాగా.

'ఏ బొందలే...' అని నాలిక్కరచుకుంది నరసు. జాలేసింది. తొలిరోజుల్లో తను అనుకున్నట్టే ఆశపడ్డట్టే, ఉంది కథ. తనతో తీసికెళ్ళి వేషా లిప్పిస్తే మంచి

(55-వ పేజీ చూడండి)




గొంతు నొప్పి
శమనానికి
పెప్స్‌ను సేవించుడు

గొంతునొప్పి, దగ్గులు, జలుబులు, ఇన్‌ఫ్లుయంజ మరియు రొమ్ముపడిసెముకు దారి తీస్తుంది— మీరు తక్షణం పెప్స్‌ను సేవించకపోతే. పెప్స్‌లోని శమనకర, అంటు నిరోధక ఔషధ సారములు, గుండెలు ఊపిరితిత్తులలోకి లోతుగా చొచ్చి, కఫమును పలుచనజేసి మంటతో గూడిన వాపును శమనపర్చును. డాక్టర్లు పెప్స్‌ను సిఫారసుచేసియున్నారు, హానికర ఓషధులు ఇందు లేవు.





PEPS

పెప్స్ గొంతు మరియు గుండెల అంటు నిరోధక బిళ్లలు

FPY-40-TEL

సోల్ ఏజెంట్లు: దాదా & కో.
88, సైనప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

(23 వ పేజీ తరువాయి)

దేవో...రెండ్రోలు కోసారేనా తిండి దొరుకుతుంది అనుకుంది. ఇలాంటివాడికి సాయం చేస్తేనే నయం. చూట్టానికి బాగున్నాడు. మంచివాడిలా, బుద్ధిమంతుడిలా ఉన్నాడు. లేపోతే ఎవడన్నా వరసగా ఇన్నిసార్లు నిజం చెప్తాడా?...

'ఏమిటి ఆలోచిస్తున్నావ్' అన్నాడు రాజు లేచికూర్చుని.

'నీ గురించే... నాకు నాలుగైదు కంపెనీలవాళ్ళు తెలుసు. నా రెయింటరా ఏసాలిప్పిస్తా...రెండో మూడో ఇత్తారు. కమీషను తెగ్గోసుకున్నా కూడుగడు సదిలే. ఆనక అదిట్టం ఉంటే నివ్వే పెద్దోడివౌతావు ఎవుడు కూకాడు' అంది నరసు.

'ఛీ ఛీ...చివరకి ఎక్ట్రా వేషాలెయ్యమంటావా? ఎవరనుకున్నావు నేను... ఆరు డ్రామాల్లో హీరో వేశాను...ప్రాణం పోయినా సరే హీరో రోలుకి తక్కువ ఏదీ పుచ్చుకోను' అన్నాడు రాజు కొంచెం కోపంగా.

నరసు నవ్వుకుంది. 'పోన్లే అలాగే ఈరోరోలే ఏద్దుగాని. ముంగల చిన్న చిన్న నీసుల్లో యాసం ఎయ్యాలి... నేనో, మా సుబ్బులో, ఊర్మిలో ఎవరో నీపక్కని ఈరోయినుంటారు' అంది.

రాజు గంభీరంగా తల తాటించాడు. నరసుమీద జాలేసింది. ఏమనడానికీ తోచలేదు.

'వెర్రిబాగులపిల్లా' అన్నాడు ఆలోచించి. "అమాయకురాలా. కఠినంగా మాట్లాడానని బాధపడద్దు. నేను నీతోటిగాని నీ సుబ్బులతోటిగాని ఆఖరికి ఆదేవరూ ఆయూర్మిళ తోటీగాని నటించను...నీయాశ నిరాశ చేయుచున్నందుకు క్షమించు లక్షిన్నరసూ" అన్నాడు.

'కొత్తలో నాయంటోళ్ళతో కాపోతే, అంజలీదేవికి ఈరో ఎత్తావేటి?"

"యస్ ... ఇఫ్ నాట్ సావిత్రి.... ఆర్, జానకి" అన్నాడు రాజు.

"ఆర్. జానకి అని ఎవరూ లేదు. షావుకారు జానకి ఉంది" అంది నరసు.

'నీ కింగ్లీషు అస్సలు రాదన్నమాట' అన్నాడు రాజు.

'మద్దిన ఇంగిలీసు గోడవెందుకు'... అంది నరసు చిరాగ్గా.

'అయామ్ సారీ'

'మళ్ళీ అదేకూతా...ఇక్కడెవ్వరికీ బయ్యం లేదు. యాసం ఎయికపోతే మాసెయ్యి నాకేం మద్దిని!

'అది కాదు నరసూ ...నేను హీరో వెయ్యాలనివచ్చాను. ఫిఫ్టీన్‌రూపీసు ప్రొడ్యూసరు బ్రదరిల్లాకి ఫీజుకూడా ఇచ్చాను ఆ కాంట్రాక్టు వదిలిస్తే ఎలా చెప్పు...అందులో మరి ఏ సావిత్రో ఎవరో ఉంటారా... అంతే కాని...నువ్వు నచ్చలేదని కాదు... ఆ మాటకొస్తే నువ్వు ఏంజల్‌లా ఉన్నావు. నీ అంత మంచి పిల్లని ఎక్కడా చూళ్ళేదు" అన్నాడు.

నరసు కోపం ఇట్టే కరిగిపోయింది.

"పోన్లె రాజా ... అదే పోయె. ఈరో వేసాలే ఏద్దుగానిలే...అవి దొరక్కపోతే, ఆనక చిన్నేసాలెయ్యి. నేనిప్పిస్తాను. ఎయ్యో ఒకటి దొరకేదాకా మాతోపాటే గంజో అంబలో తాగతా ఉండు. డబ్బులు కూడా లేనట్టున్నాయి' అంది.

అతి కష్టంమీద సరే నన్నాడు రాజు.

అమ్మయ్య అందినరసు. రాత్రిభోజనాలై, పడుకున్నాక, కమ్మటికల అల్లుకు చూడబోతూ ఉండగా పక్కగదిలోంచి లీలగా రెండు డైలాగులు వినిపించాయి రాజుకు.

"నీకేం ఒళ్ళు పై తెలుత్తున్నట్టు లేదే—ఈ యద వెవడు—ఈణ్ణెందుకు తెచ్చినట్టు. పొద్దస్నే లేసిపొమ్మను" అంటోంది నరసు తల్లి.

'అమ్మోవ్...ఇట్టంవుంటే ఉండు లేపోతే ఎల్లు. గాని, నా మాట కాదనమాక. నా అన్న మొగోడు లేపోతే, ఈడ పరువుగా బతకలేం. నాకు పరువుకావాల... ఈ యబ్బాయి మంచోడు. సెప్పినట్టింటాడు. మంచేనా సెడ్డేనా అతన్ని నమ్ముకుని ఆనీడని బతకదల్చుకున్నా. ఎదవేసాలేయక... ఇపుడే సెపుతునా ఆయన ఈ యింటి కల్లుడు. అదంతే. ఎల్లుండే, మంచిమాట చేసుకుని, నాలుగు డబ్బులు చూసుకుని తిరపతెల్తున్నా...ఏ మారాజునడిగినా ఇత్తాడు పదిరూపాయలు. ఇటముంటే కూడా వచ్చి దీవించు - అంతే ఒకటేమాట, అడ్డమైన ఎదవల్నీ నమ్మి గడ్డితింటం నాకిట్టంలేదు. ఈ బుల్లోడు ఇంక మనోడు ఆదుమన్నీ మనం ఆణ్ణి నమ్ముకుని పడుండాల్సిందే. అంతే ఒకటేమాట. ఇకనుంచి ఇట్టంవచ్చిన కూతలు కుయమాక. ఆడే నేను నేనే ఆడు. అనుకో అంతే ఒకటేమాట..."

రాజుకి సంగతేమిటో తెలీటంలేదు. తన గురించే వాదించుకుంటున్నా రనిపించింది. ఏమిటో ఎందుకో అనుకున్నాడు. అసలీ నరసెవరు; తనెవరు అనుకున్నాడు. నరసు మంచిపిల్ల అనుకున్నాడు. బావుంటుంది అనుకున్నాడు. 'చాలా' అందిమనసు. మరే అన్నాడురాజు. పెళ్ళాడరాదు? అంది మనసు. ఛీపో నువ్వు మరీ బడాయి అన్నాడు రాజు. ఏడిశావు నీ కిష్టమేలే అంది మనసు. ఏం లేదులే నేను హీరో వెయ్యాలి...అయితేనేం పెద్ద పెద్ద సినిమావాళ్ళందరూ సుబ్భరంగా పెళ్ళాడి కాపరాలుచెయ్యటం లేదూ? అంది మనసు. ఔననుకో అన్నాడు రాజు. అనుకో ఏవిట్రి నీ తలకాయి. పెళ్ళాడితే అదృష్టం కలిసొస్తుందికూడా. నలుగురూ గౌరవిస్తారు అంది మనసు. పోయింటే అన్నాడు రాజు.

అంతలో పక్కగదిలోంచి ఏడుపులాటి ఎక్కిళ్ళు వినబడ్డాయి. మొగుణ్ణిగొట్టి మొగసాలెక్కినట్టు నన్ను తిట్టి పైగా ఏడుపెందుకు? అంటోంది ముసలికంఠం.

'కాదు... ఏడుపుకాదు' అంటోంది నరసు.

'చూడు ఏడుస్తోంది' అంది రాజు మనసు.

'ఎందుకో తెలుసులే ... ఊరుకో బెడతా చూడు' అంటూ లేచాడు రాజు. లేచి గదిగుమ్మంలో కెళ్ళాడు.

వసారాలో స్తంభానికి చేరబడి ఉన్న నరసు దేదీప్యమానంగా వెలిగిపోతూంది. ఆ వెలుగులో మసిబారిన హరికెన్ లాంతరూ మాసిపోయిన ముసలమ్మా మసగ్గా కనబడ్డారు.

రాజుని ఆదరించి, అన్నం పెట్టిన నరసు మనసు,మధురమైన పరిమళాలుగుబాళిస్తోంది. ఆమె సిగలో మల్లెచెండు పరిమళాలు అందులోకలసి, ఆ ప్రజ్ఞ సాంతానికి జమకట్టుకోబోతున్నాయి.

గుమ్మంలో నిలిచినరాజు, గొంతు సరి చేసుకొన్నాడు మెల్లిగా. నరసు గబుక్కున తలఎత్తి చూసింది రాజువంక. ఆమె నుదుట ఎర్రటిబొట్టు కెంపులావెలిగింది.మాకన్నా నా అన్నాయి ఆక్షణాన ఆమె చెంపల్లో వెలిగిన కెంపులు.

రాజు సాహసించి, తెగించి త్యాగం చేశాడు :

'ఏడవకు నరసూ ఏడవకు......ఇందాక ఊరికినే అలా అన్నాను......నీతో నిజంగానే హీరో వేషం వేస్తాలే...ఏడవకు' అన్నాడు లాలనగా.

'అబ్బే ఏడవటం లేదు' అంది నరసు రుద్ధకంఠంతో. 'ఒద్దు ఏడవకు' అన్నాడు రాజుకూడా రుద్ధకంఠంతోనే.

(సశేషం.)



## నారసింహ లేహ్యము




బంగారుతో చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి. బలము రక్తవృద్ధికల్గించును. 20 తు. డబ్బీ రు. 3-4-0. పోస్టేజి రు. 1-1-0.

పి. వి. ఎ. అండ్ కంపెనీ, (ఆయుర్వేద సమాజం

పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

త్రొమ్మిదింటికి తెల్లవారింది. రాజు లేచి చేతిలో 'శ్రీ రాజ్' చుట్టుకుని కళ్ళు రుద్దుకున్నాడు. వంటింట్లో సరసు కనబడింది. చాలా అందంగా ఉంది. నీలిరంగు చీరకట్టుకుంది. దానికోచాయ తక్కువచేసి అదే రంగు రవిక తొడుక్కుంది. చీరమీద, జరీపోగులు సినిమా పాటలలో భావంలా, అస్తినాస్తి సందేహం కలిగిస్తూ మెరుస్తున్నాయి.

ఆ ప్రయత్నంగా తన అవతారాన్ని చూచుకున్నాడు రాజు. ప్రేమఘట్టంలో డ్యూఎట్ లాగ, దాని తరువాతి డైలాగులాగ మాసి మటెగొట్టిన తన లాగూ చొక్కా చూస్తే తనకే చిరాకేసింది.

సరసు చూడకుండా అమాంతం మాయమై పోదామని ముచ్చటపడ్డాడుగాని కుదిరింది కాదు. ఈలోగా సరసు చూడనే చూసింది. చూసి ప్రేమతో నవ్వింది. 'ముగంకడుక్కు స్నానంచేసిరా. కాఫీ తాగుదుగాని' అంది.

రాజు సిగ్గుపడి ముడుచుకుపోయాడు. స్నానం గీనం కానిచ్చి, తలా గిలా దువ్వుకున్నా, మాసినగడ్డం, బట్టలు మూలాన రోజూలా రాజు ప్రకాశించలేకపోయాడు.

కాఫీ తాగగానే సిగరెటుపెట్టె పట్టుకొచ్చి ఇచ్చింది సరసు.

ఈ అభిమానం, ఆదరణ, మర్యాద చూడగా రాజుకి మతిపోయింది. అణువణువూ కృతజ్ఞతతో నిండిపోయింది. ఏం చేస్తే తన కృతజ్ఞత తెలుస్తుందో బోధపడలేదు. నుదురుమీద ముంగురులు తిరుగుతున్నా బాగుండును; వాటిని సవరించి కొంత ఋణం తీర్చుకోవచ్చు. తిలకం కాస్త వంకరగా ఉన్నా బాగుండును. దిద్ది కొంత ఋణం తీర్చుకోవచ్చును. లిప్ స్టిక్ చెరిగినా, పౌడరు ఓచోట పేరుకున్నట్టున్నా బాగుండును. సర్దవచ్చును. పాదాలు బోసిగా ఉన్నటనిపించినా బాగుండు; పారాణి తీర్చి అలంకరించవచ్చు. పట్టాలున్న మూలాన వాటికా అవకాశం లేకపోయింది.

అయితే ఇలా దారుణంగా ఇంత కృతజ్ఞతా అజ్ఞాతంగా ఉండిపోయి వృధా కావలసిందేనా? దేవుడు లేడా? ఉంటే ఈ స్థితిని గమనించడా?

ఉన్నాడు. అందుకనే సరసు సిగముడిలో తురుముకున్న మూడుపూలలో నడి మధ్యనున్నది. పట్టు తప్పి, వాలి, రాలిపోయే ప్రమాదకర పరిస్థితిలో పడి, 'వాలి పోలి తినోయి, పోలిరాలెదనోయి' అని పోలో పాడింది.

భయపడకుము అంటూ రాజు ఆ పుష్పానికి అభయమిచ్చి, ఆదుకుని, దాన్ని సిగలో సరిగా అమర్చాడు. 'అరె. ఈ పువ్వు రాలిపోయేలా ఉంది' అని జనాంతికంగా ప్రకటించి

సరసు నవ్వింది.

తరించినట్లనిపించింది రాజు ప్రాణానికి. ఇంక టపాకట్టేసి పాడుకులోకం వెళ్ళిపోయినా ఫరవాలేదనిపించింది. అయితే అప్పుడే లాంగు జర్నీ ఎందుకులే అని నవ్వుకున్నాడు.

"అలావెళ్ళొస్తా!" అన్నాడు లేచినిలబడి.

'యాడకెల్లేది. ఈపూట నాకు షూటింగు నేదు, మద్దివాల నాతోనూడియోకిఒద్దుగాని' అంది సరసు.

"అదికాదు నిన్న పేపరాఫీసులో నా పెట్టె, సంచీ పెటొచ్చాను. అందులో గుడ్డలున్నాయి. తెచ్చుకుంటాను. ఇవి మరీ మాసిపోయాయి" అన్నాడు రాజు.

'సరె తొందరగా ఒచ్చెయ్' అందిసరసు.

"వెళ్ళొస్తాను సీతా." అన్నాడు రాజు వినయంగా.

"ఒహో హో. బలే వోడిలాగున్నావే. ఆగాగు!" అంది సరసు పక పక నవ్వుతూ.

లేచి, ఓ చిన్న కాగితం, పెన్సిలుముక్క తీసి రాజుకిచ్చింది.

'రాయి! నాపేర్రాయి అందులో సర్సు. యం. లక్ష్మిన్నర్సు...యమ్డసు—" అంటూ చెప్పింది.

'అయామ్‌సారీ... సీత అనుకున్నా' అన్నాడు రాజు.

'నయ్యంగదా ముంగలేసెప్పావు ఈమాట ఆనక తిరిగొచ్చి సీత ఇల్లేడ అంటే, ఈడ ఎవరూ సెప్పేవోళ్లు గాదు. మల్లా ఇంకెడకోబోయి మెత్తగా తన్నులిందువు' అంది సరసు పకపకనవ్వి ఆచీటి రాజు జేబులో పెడుతూ.

కనుక్కుని, వెతుక్కుని పేపరాఫీసు కెళ్లాడు రాజు.

నలుగు రైదుగురు కూర్చుని కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

తనని నిన్న ఆదరించి నాయనెవరో గుర్తు తెలీక, తటపటాయిస్తూ ఆగది గుమ్మంలో నిలబడి పోయాడు రాజు.

"నాకివాళా రేపూకూడా షూటింగులేదు సుబ్బరంగా రెష్టుతీసుకో అమ్మా అన్నాడు పాడ్యూసరు." అంటున్నాడొకాయన కాళ్లు ముడుచుకు కూర్చుంటూ.

రాజు తుళ్లిపడి అటు చూశాడు. అమ్మా అన్నాడంటాడేమిటి, అమ్మాబొమ్మాను' అనుకుని. చూస్తేఆయన మొగాడే, మరిత ప్రొడ్యూసరెవడో పిణ్ణిరెష్టుతీసుకో అమ్మా అని ఎందుకన్నాడు! చూస్తే పచ్చి మొగాడుగదా. బుగ్గ మీసాలూ గెరాజుట్టూ వాడూను. అయితే ఒకవేళ బాలనటుడేమోలే అని సర్ది చెప్పుకున్నాడు.

'నాగ్గూడా లేదుగా షూటింగు. ఎల్లుండే

# బిచ్చగత్తె

దానాలు జనట - ధర్మాలచ్చేవిమీ!
బిడ్డల్లు గలదాన - భూదేవి తల్లీ
పిడికెడూ బిచ్చాము పడవెయ్యితల్లీ
కళ్లులేనిదాన్ని - కాళ్ళవిటిదాన్నీ!

* * *

వ్యూహాలనూగూసున్న - వో ముసలయ్యా
యేమిటయ్యా నీవు - అంటువున్నావూ?
పంటల్లుబాగాను - పండలేదంటావ!
బిచ్చాము వెయ్యనూ - బియ్యమేదంటావ?
అట్లయితె వోకమాట - వింటావనువ్వూ?
దుక్కులూ బాగాను - దున్నావ తాతా?
యిత్తులూ సక్కనివి - వోశావ తాతా?
యెరువులూ మంచివి - యేశావ తాతా?
పెట్టావ నీళ్ళనూ - బాగుగానీవు?
పంటేల పండదూ - పనులిన్ని జేస్తే?
కూడేల దొరకదూ - కాపు బాగుంటేను?

* * *

పొయ్యికాడున్నట్టి - పెద్దదొరసానీ!
బిడ్డల్లు గలదాన - భూదేవి తల్లీ!
యేమిటమ్మా నువ్వు - అంటువున్నావూ?
యింటిలో రోగాలు - వున్నయంటావా?
ముద్దుబిడ్డలు మంచ - మెక్కరంటావా?
యేడదే బిచ్చాము - యేడదంటావా?
యెట్టనే బిచ్చాము - పెట్టుటంటావా?
అమ్మరో వోయమ్మ - అతివలచ్చీమీ!
ముమ్మగన్నాతల్లి - ముత్తయిదురాలా
మాటొక్కటున్నాది - మరివింటవమ్మా?
యెందుకు రోగాలు - వసయ్యొనూడూ
తిండి మంచిది మనము - తినబోమె తల్లీ!
మురికినీటినిచాల - మనము తాగుతున్నా
వుండేదిచీకంటి - యిళ్ళలోనమ్మా [మూ!
అందుకే రోగాలు - వస్తాయె తల్లీ!
సర్కారు శెప్పేటి - సక్కన్ని యిళ్ళూ
కట్టుకోవాలమ్మ - కష్టాలుపడి మనము.

* * *

మంచానకూసున్న - వో ముద్దులయ్యా
యేమిటయ్యానువ్వు అంటువున్నావూ?
సర్కారు ఈపనులు - శెయ్యాలె అంటావ?
సక్కగావున్నాది - శెప్పినట్టిమాట.
సర్కారు ఈపనులు - శెయ్యాలి నిజమూ
అయినగానీ మాడు - ఒక్కమాటున్నాది.
సక్కనయ్యా శెప్ప - సర్కారు యెవ్వారు?
వోటు లిచ్చినాము - వార్ని పంపాము
వారు శెయ్యగలది - వారు శేసున్నారు?
అటులానీ మనము - వూరుకోవచ్చునా?
దేశమెవ్వరిదయ్యా - దొడ్డమారాజా?
మూలేది యెవరయ్యా - ముద్దులామారాజా?
దేశాము మనదయ్యా - తెలిసికోవయ్యా
మూలేది మనమయ్యా - మాటనిక్కువాము!
మనమూలు లెవనుమరి - మాపుజేస్తారయ్యా
యింటిలో దీపాము - యెవరు ఎలిగిస్తారు?
మనమూల్లులను మనమె - మాపు జెయ్యాలా
మనయింటిదీపాము - మనమె ఎలిగించాల
మనదేశపూపనులు - మనమె జెయ్యాలి
పైసలున్నావారు - పైస లియ్యాలా
భూములున్నావారు - బూములియ్యాలా
బలుగురూ కలవాల - నడవాలి ముందుకే
సర్కారుకండగా - సక్కగా నిలవాల
మోచ్చిమ్ము అప్పుడే - మనదేశమునకూ
కరువుకాటాకాలు - కాసంత లేకుండ
చల్లగా అందరము - సక్కగావుంటాము!

★

లక్ష్మీకాంతమోహన్

---

నా డాన్సుంది. లైటింగూ అదీ అయే సరికి అవతి తెలుండవుతుంది. దానికే భవుశా వెళ్లను. స్పెషల్ గా సిలుకులంగాకుటెంచమంటే కుదర్దు పొమ్మన్నాడు డాన్సు డైరెకరు నే సెందు కెళ్లాలేం" అన్నాడు ఇంకో ఆయన. ఆశాశ్రీకీ బుగ్గమీ సాలున్నాయి జహంగీరులా.

రాజుకి గుండె గుభేలుమంది. ఏ మిటీ మిష్టరీ? ఆడాళ్లంతా మొగ వేషాల్లోవున్నారా ఇక్కడ షూటింగవుతోందా?...

"నన్నడిగితే మానెయ్యమంటాను. పట్టు పడితే వదలకూడదు. నేను మానెయ్యలే?... కిందటేన్నెల పిక్చరు మొదలెట్టినపుడు. సెకండు హీరోయనిమ్మని అడిగాను. లేకపోతే, ఒక డాన్సు ఉండేరోలన్నా కావాలన్నాను... అది కుదరదూ, కోయవాడి రెండోకూతురే వెయ్యమన్నాడు నన్ను...అక్కర్లేదుపొమ్మన్నాను" అన్నాడు తృతీయుడు.

'ఓయబ్బో నీకబుర్లకేం లేవోయ్. అది కుదరదన్నవాడివి మొన్న...లో చిన్నత్రి వేషం కావాలని అడగలేదు? నాకు పోటీగా' అన్నాది నాలుగోకాత్రి

రాజు బుర్ర పనిచెయ్యడం మానేసింది. ఉన్నా ఊడినా ఒకటేనన్న భావంతో కళ్లు ఊడిపడబోయాయి.

సన్నగా సళాకలా ఉన్న ఇంకో ఆయన హాండిల్ బార్ మీసం దిద్దుకుని, 'మేష్టార్లూ మీ సంగతికేంగాని మొన్న సుబ్బన్నగారూ నేనూ ఓఅమ్మాయిని ఆశీర్వదించాం...నారంగా ఏమిపిల్ల అనుకున్నారు. మన డిస్కవరీ లెండి మనకి తెలిసిన పత్రికల్లో ఒకటి రెండు వారాల్లో బొమ్మ అదీ వేయిస్తున్నాం...అబ్బ రెండుకళ్ళు చాలవనుకోండి అందుకే ఆశీర్వచనం రేటులో ఫిఫ్టీ పెర్సెంటు డిస్కౌంటు" అన్నాడు తన్మయానందంతో.

'ఎవరది?' అన్నాడు సెకండు హీరోయిను వేషంకోసం ముచ్చటపడ్డాయన.

'కళ్ళు కలువల్లు. ముక్కు సువ్వుపువ్వు. మురుదు 'రిఫ్లెక్లరే' ఆమెరుపూ ఆ తళుకూ నే చెప్పలేను'

'ఒద్దులెండి. అయినా ఆషోకులు మేకపులలో వచ్చేస్తాయి. ఒడ్డుపొడుగు ఉండాలి. ఏపుగా ఉండాలి' అన్నాడు పట్టుపరికిణీ కుట్టించమని డైరక్టరుతో పోట్లాడినాయన.

'వేరే చెప్పాలా మేష్టారు...అచ్చు ప్రబంధనాయికే.' అన్నాడు ఆమెను డిస్కవర్ చేసిన కొలంబస్ మధురస్మృతి పథంలో షికారు బయల్దేరుతూ. అందరూ ఒక నిముషం మౌనం పాటించారు; తాప సూచకంగా, కొందరు సంతాపసూచకంగా.

'అయితే ఒక్క విషయం' అన్నాడు కొలంబస్ కొంటెగా చూస్తూ.

ఏమిటది అన్నాయి ఎనిమిదికళ్ళు; ఒక్కలోపం ఉన్నా చాలునన్న ఆశతో.

'ఆ పిల్లకి నడుం లేదు.' అన్నాడు కొలంబస్.

'లేదు?' అన్నాయి ఎనిమిది గొంతుకలు.

'లేదు'

'అస్సలు?'

'బొత్తిగా'

'నిజం?'

'నిజం'

'ఓరిబాబోయ్!' అన్నాయి గొంతుకలు.

'ఆ...మరేమిటనుకున్నారు. నడుం లేదు. అస్సలు లేదంటే నమ్మండి మేష్టార్లూ' అన్నాడు కొలంబస్.

'అంటే రెండు సెపరేట్ ఒళ్లులు అన్నమాట' అంది ఒక గొంతుక అపనమ్మకం ధ్వనిస్తూనే.

'ఒళ్లులు అన్నశబ్దం లేదు. అలాటి బహువచనం ఎక్కడా కనబడదు మీకు' అన్నాడు కొలంబస్.

'మీ వ్యాకరణం తగలేసిరి. ధస్తుంటే సంధి మంత్రంలా అడిగిందానికి జవాబు చెప్పవయ్యా' అన్నాడు థర్ హీరోయిన్.

కొలంబస్ నిస్సహాయుడైపోయినట్లు చూచి, ఒక్కసారి విరగబడినవ్వేసి 'హారి మీ యిళ్లులు బంగారంగాను!...లేదంటే లేదనా అర్థం....ఛీ చ్ఛి వా రా...వుతినే చమత్కారానికన్నాను...లేదంటే, ఉందా లేదా అనిపించేటంత సన్నంగా ఉందన్నమాట. మిగతా బాడీమీద కంపేర్ అండ్ కాంట్రాస్ట్గా' అని మళ్ళీ పగలబడి నవ్వేశాడు ఆయన.

సభికులకు ఆటే నచ్చలేదు ఈ వివరణ. అనుమానంగా కోపంగా చూశారు.

(58-వ పేజీ చూడండి)

# ★ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయస్థానం ★

(32 వ పేజీ తరువాయి)

చింది. న్యాయమూర్తులు మిగిలిన హైకోర్టుల కంటె ఎక్కువకాలం పనిచేస్తారు; మిగిలిన వాటికంటే తక్కువకాలం వ్యర్థంచేస్తారు. న్యాయవాదుల సహకారంతో చురుకుగా పని చేస్తారు. ఏనాటికానాడు కేసులు నానుడుపడిపోతున్నాయి అంటే దానికి కారణం వేరేఉంది.

1956 వ సంవత్సరంలో అలహాబాదు హైకోర్టులో 26 గురు న్యాయమూర్తులున్నారు. బొంబాయిలో న్యాయమూర్తుల సంఖ్య 17. మనది ఉత్తరప్రదేశ్ తరువాత పెద్దరాష్ట్రాలలో ఒకటి. కోస్తా ఆంధ్రులు కోర్టు లావాదేవీలకు ఖ్యాతిగాంచారు. (క్షమించాలి! ఆంధ్రప్రాంతంలో 'న్యాయాన్వేషకులు' అధికసంఖ్యలో ఉన్నారని ఉద్దేశ్యం.) మదరాసు హైకోర్టులోని కేసులలో దాదాపుసగం ఆంధ్రకువచ్చాయి కాని ఆంధ్ర హైకోర్టు ప్రధానన్యాయమూర్తితో కలిసి ముగురు న్యాయమూర్తులతో ప్రారంభమైంది.

ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు, న్యా॥ పి. చంద్రారెడ్డి, శ్రీ ఉమామహేశ్వరం మన మొదట వచ్చిన హైకోర్టు జడ్జీలు. ముగురే న్యాయమూర్తులు కావడం వల్ల, కేసులు పేరుకొనిపోవడం ఆనాడే ప్రారంభమయింది. వెంటనే న్యాయమూర్తుల సంఖ్య హెచ్చించవలసింది. 1954 నవంబరు 1 వ తేదీన మరి ఇద్దరు న్యాయమూర్తులు—కె. భీమశంకరం, పి సత్యనారాయణరాజు - నియమించబడ్డారు. మరొక న్యాయమూర్తి-ఎస్. డి. కృష్ణారావు-1955 ఫిబ్రవరి 1 వ తేదీన ప్రమాణస్వీకారం చేశారు.

ఈనాటికి-నవంబరు 1, 1957-సరిగ్గా ఒక సంవత్సరంక్రితం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హైదరాబాదులో పనిచేయడం ప్రారంభించింది. హైదరాబాదు హైకోర్టులో పనిచేసిన మరి ఐదుగురు న్యాయమూర్తులు—రాయి మనోహర ప్రసాద్, సయ్యద్ ఖమర్ హసన్, మహ్మద్ అహ్మద్ అన్సారీ, ఎ. శ్రీనివాసాచారి, పి జగన్మోహన్ రెడ్డి—ఆనాడు ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తులుగా ప్రమాణం స్వీకరించారు. నవంబరు 19 వ తేదీన నాంపలి కుమరయ్య మొదట అదనపు న్యాయమూర్తిగా, తర్వాత శాశ్వత న్యాయమూర్తిగా నియుక్తులయ్యారు.

## కేసులు నానుడు పడేవికావు

మనకు పదిహేనుగురు న్యాయమూర్తులైనా కావాలి. ఆంధ్ర హైకోర్టు ఏర్పడిననాడే అవసరమున్నంతమంది న్యాయమూర్తులు నియమితులైతే, కేసులు ఈ విధంగా నానుడు పడేవికావు కోరగా, కోరగా పదకొండు మాసాలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు మరి ఇద్దరు న్యాయమూర్తులు నియమించబడ్డారు. ఈ అక్టోబరు 10 వ తేదీన శ్రీ బి. బసిరెడ్డి శాశ్వత న్యాయమూర్తిగాను, శ్రీ ఎ. రంగనాథంచెట్టి అదనపు న్యాయమూర్తిగాను ప్రమాణం స్వీకరించారు వీరిద్దరి నియామకం ఎంత ఆలస్యం అయిందంటే, త్వరలోనే మరి ఒకరిద్దరు న్యాయమూర్తులను నియమిస్తేగాని మన హైకోర్టులో పని తెమలదు.

ప్రధాన న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవి చాలా బాధ్యతలతో కూడుకొన్న పదవి న్యాయనిర్ణయ మాలస్యమయితే న్యాయం జరగనట్టే అని లోకోక్తి (Justice delayed is Justice denied) అయినా సత్వర పరిష్కారానికి సాకల్య విచారణను త్యాగం చేయకూడదు. సాకల్య విచారణ తరువాత న్యాయమూర్తులు నిర్వచించే న్యాయసూత్రాలు తరతరాల న్యాయపరిపాలనకు శృంఖలాలు తగిలించే అవకాశం ఉన్నది. భావిలో తమ నిర్ణయాల పరిణామాలను కూడా దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులు తీర్పులు చెబుతారు.

తీర్పులు తొందరగా చెప్పడం ఎంత అవశ్యమో, అంత తొందరగా అమలు జరపడం కూడా అంతే అవశ్యం. న్యాయమూర్తి తీర్పు చెప్పినప్పుడు, ఆయన క్రింద పనిచేసే, షార్టుహేండు రైటరు రాసుకొని, టైపు చేసిన తరువాత న్యాయమూర్తి దానిపై సంతకం పెడతారు. ఆ సంతకంతో వాది ప్రతివాదుల మధ్య ఒక సమస్య పరిష్కరించబడిందని భావించవచ్చు. తీర్పుకు సంబంధించిన రికార్డంతా బెంచిగుమాస్తాల సెక్షనుకు పోతాయి. అక్కడనుంచి ఏ వివరాలు ఎక్కడెక్కడకుపంపాలో అక్కడికి ఆ వివరాలు బెంచిగుమాస్తాలు పంపిస్తారు.

గజేంద్రుడు ఆ పరమాత్మ ముందు 'రిట్' దరఖాస్తు దాఖలుచేస్తే పరమాత్మ-సిరికి చెప్పకుండానే, శంఖుచక్రయుగమున్ చేదోయి సంధింపకుండానే-పరువు పరువునవచ్చాడు సత్వరపరిష్కారం ఆ పద్ధతిలో మానవ మాత్రు లెవరికీ సాధ్యంకాదు. సాధన సంపత్తి అంతా చేకూరిస్తే, మన న్యాయమూర్తు లెవ్వరూ సత్వర కార్యనిర్వహణంలో ఎవరికీ తీసిపోరు. న్యాయమూర్తి ఏ ఎస్. పి అయ్యర్ మన ప్రధాన న్యాయస్థానాన్ని గురించి ఇటీవలనే అన్న రెండు వాక్యాలు అవధరించండి

'పులిలాగ ఉండే మదరాసు హైకోర్టు, ఆంధ్ర విడిపోయిన తర్వాత పిల్లిలా అయిపోయింది. పిల్లిలా ప్రారంభించిన ఆంధ్ర హైకోర్టు పులిలా తయారయింది. మదరాసును మించిపోయింది'

ఒక ఆంధ్రేతరుడు మన ప్రధాన న్యాయస్థానానికి అర్పించిన నివాళి అది. దానికి మన మేమి చేర్చగలం? ★

## [illegible]

(7-వ పేజీ తరువాయి)

"ఏవయ్యోయ్! నాటకాలాడబోక మా కొడుకిందర్నీ ల నన్ను 'దీవించి' బొమ్మయించడానికి తాంబూలం పుచ్చుకొన్నప్పుడు ఏం చెప్పావు. ఆర్నెల్లదాకా, ఇంకెవర్నీ దీవించి కొంపతీసను రానివ్వను అని ఒట్టెయ్యలేదే? ఇపుడు మళ్ళీ ఇదేం కథ?"—

అని ఒకాయన అనబోయాడు

అలాంటిదేదో జరుగుతుందని కొలంబస్‌కు తెలుసు. తక్షణమే రాజా అతని కంటికి కనబడ్డాడు. కనబడగానే జ్ఞాపకం వచ్చాడు కూడా.

"హల్లో బ్రదర్, ఎప్పుడొచ్చావ్? రా. కూర్చో అలా నిలబడిపోయావేం?... ఖమాన్..." అన్నాడు రాజాతో అవురెంట రాజకార్యా లున్నట్టు.

రాజా తుళ్ళిపడి, మేలుకుని, ఈ హఠాత్సన్మానానికి ఆశ్చర్యపడి లేచి, 'యప్పార్ అయామె సుడియో సార్......యువార్ బాక్స్ యండు మైబాగ్ సార్..... యువర్ అయామే బీటింగ్...' అంటూ సాధ్యమైనంత లేటతెల్లంగా, సుళువైన పెల్లిగ్రామ్య భాషలో తన భావాలను బట్వాడా చేయడానికి ఉపక్రమించాడు.

"ఫస్ కం అండ్ ఫస్ట్ డౌన్ ఇన్ ది సిట్' అన్నాడు కొలంబస్ నవ్వుతూ.

తక్షణం సభికులు లేచి, నిరక్షరగా ముక్కుపుటా లెగరేసి, వెళ్ళిపోయారు.

రాజొక కుర్చీలో కూలబడి తన కథ చెప్పాడు తెలుగులో. (ఇంకా వుంది)


## కలవరపడు స్త్రీలకు




"కుమారి" మాత్రం మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చిరత్వఅవసరం వెల (సాదా) రు. 3 (స్పెషల్) రు 5/- (ఎక్స్ట్రా స్పెషల్) 8/- పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs P. Devee, F D S. (AP) Calcutta-40.

Stockists —(1) Indo Medical Supplies, 3 Pauliappan St G T Madras; (2) L M Mukerji & Sons Ltd, 167 Dharamtola St Cal—13


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలనచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

రాజా ఆత్మకథ మొదలు పెట్టబోయేవరకు కొలంబస్ తుళ్లిపడి హోల్డాన్ అన్నాడు.

"బాబ్బాబు నీ పుణ్యం ఉంటుంది. నీ కథతో నన్ను తోమి తోమి వదలిపెటకు కన్నీళ్లు స్టాకులేదు. ఈ సారికి నన్నొది లెయ్" అన్నాడు.

"వాట్ సార్ నిన్న నాకు కాఫీకూడా ఇచ్చి అంత ఆదరించి మాట్లాడారే-అయ్యో అని విచారించారే—ఫరవాలేదని ధైర్యం చెప్పారే.-పెట్టే, సంచి ఇక్కడ పెట్టుకో వచ్చు నన్నారే—ఇవాళ ఇంత కోపం ఎందుకు నా మీద ఎడిటరుగారూ?-బైదిబై డైలా గెలావుంది?" అన్నాడు రాజు బాధగా.

"హోరినీ యిల్లు బంగారంగానూ. ఇందా కట్నించీ నా మాటలువిని నేనే ఎడిటర్ననుకున్నావా? ధంపెళావు. వారు వేరు. ఇపుడే వస్తారు. నేను ఉత్త ఫ్రెండుని. ఊరికే వచ్చానన్నమాట. ఇంకో నయం ముందరే చెప్పావు. నేను ఒక ప్రొడ్యూసర్ బ్రదరిల్లాని. ఇంకో ఎగిబిటర్ మేనల్లుడిని... వెరి పవర్ ఫుల్ మాన్ని. ఏ మనుకున్నావో.—పోతే డైలాగు బ్రిలియంట్ గా లేదు." అన్నాడు కొలంబస్.

"అయ్య బాబోయ్! నిజంగానే?... అయామె యంగ్ మెన్ సార్. అయివాం టు జాయిం టు ఫిలింఫీల్డ్...అయామె హీరో ఫర్ సిక్స్ డ్రామాస్..."

"హోల్డాన్. తెలుగులో కంటిన్యూ చెయ్యి. అదర్ వైస్ సమ్ రీడర్స్ విల్ నాట్ అండర్ స్టాండ్యూ" అన్నాడు కొలంబస్.

"రైకో సార్. నేను చలనచిత్రములలో చేర నభిలషించుచున్న ఆంధ్ర యువకుడిని. ప్రతిభా వంతుడిని. బోల్డు ఉత్సాహం ఉంది."

"వెరిగుడ్. ఉత్సాహంకాక ఇంకేమిటి ఉన్నాయి.?"


"త్రాళయాలూ ఆదర్శాలూ, ఓ రేకు పెట్టి, ఎం. శ్రీరాములు యండ్ బ్రదరువారి పంచీ, (మా వద్ద యక్సర్ సైజు బుక్కులు, ఎక్కములుబుక్కులు, పెన్సిళ్లు, రబ్బర్లు, సకలాంధ్రవాచక పుస్తకములు మేలైన డిటెక్టివు నవలలు మొదలగునవి సరసమైన ధరలకు దొరకబడును ఇట్లు-) ఉన్నాయండి. పంచిలో ఓ చొక్కాలాగు, కొంచెం లిట్రేచరు ఉందండి."

"వెరీగుడ్. పెట్టెలో ఏ ముంది."

"పెట్టెలో నాండి...పెట్టెలో నవ ల్సులూ, స్క్రీన్ ప్లేలూ, సినిమా సాంగ్సులూ అవీ ఉన్నాయండి" అన్నాడు రాజు బోల్డు సిగ్గుపడిపోతూ.

'ఎన్ని వీళలు?' అన్నాడు కొలంబస్ సిగరెట్ ముట్టిస్తూ నిర్లక్ష్యంగా.

రాజుకు కోపం వచ్చింది. 'కళని పిసెల్లో తూచే నిమ్మకు లనుకోలేదు; మీరు.'

అన్నాడు గంభీరంగా ఇంటి పైకప్పువంక చూస్తూ.

"బాగుంది బ్రదర్. ఒక్క పెట్టే అన్నావు కాబట్టి వీశెలన్నాను. నాసొమ్మేం పోయె. మణుగులనమంటే అలాగేఅంటాను. పుట్లు అనమన్నా నాకు అభ్యంతరంలేదు. అవేవో పండుములు, గరిసెలు, ఇంకా తులాలూ ఫలాలూ, విబులాలూ, పేలాలూ, అమృత్ లాలూ ఇలా ఏ లెక్కన తూయించడానికి కూడా నేను పేచీపెట్టను" అన్నాడు.

'అసలు కళ్లనివరైనా తూస్తారేవిటండి.'

'లేకపోతే డబ్బు లెలా గిడతాయి. అమ్ముకోవూ?'

"బాగుంది సార్. అలా అమ్ముకునే టయితే అంతకష్టపడి రాయటం ఎందుకు?"

"ఎందు కేవిటి. తెల్లకాయితాలు అమ్మాలంటే కష్టంకదా? గవర్నమెంటువాళ్ళు ముందర లైసెన్సు అదీ పుచ్చుకోమంటారు. వాటిమీద ఏదోఓటి రాసిపడేసే ఆ బెడద లుండవు. అదృష్టంవుంటే ఏవహీదా రెహమానో చదువుతుంది. ఆనక నీమీద 'ప్యాసా' తియ్యొచ్చు."

రాజుకి బోధపడలేదు. అందుకని తనకు తెలిసిన పద్ధతిలోనే చెప్పదలచినది చెప్పడానికి ఉపక్రమించాడు. ఇపుడవన్నీ చెప్పకపోతే, ఆనక "చేజారినపిట్ట చిక్కిపోయేనే" అని డైలాగు అనుకుంటూ క్లోజప్‌లో విచారపడాల్సొస్తుందని అతనికి తెలుసు.

అందుకని పుంజాకుని, 'నావద్ద సినిమాకి మొత్తం నాలుగొందల యాభై సబ్జెక్టు రెడీగా ఉన్నాయి సార్. చూడరాదా?" అన్నాడు ఆశగా, సూటిగా.

"అయ్య బాబోయ్. అయితే నువ్వే రైటు. వీశెల్లో తూచలేం; అడుగుల్లో కొలవలేం. ఉజ్జాయింపుని వీశెడు కథ మూడుమైళ్ళు పొడుగుంటుందిగద ఆలెక్కన నీదగిర ఓ పదిపుట్ల కథలుంటే ఎన్నిమైళ్ళు? చెప్పు. ఖమాన్. వీశకి మూడు మైళ్ళు. పుట్టికెన్ని?...ముందర పుట్టి కెన్ని వీశెలో చెప్పు...ఉఁ. చెప్ప వేం? పుట్టి కెన్నిమైళ్ళు. మైలుకెన్ని వీశెలు, వీశకెన్ని గంటలు? ఇదికూడా తెలీపోతే యువార్ అన్‌ఫిట్..." అన్నాడు కొలంబస్.

'సారీ సార్. తెలీదండి.'

'హుఁ...ఇలాంటివాళ్ళంతా రైటర్లవుతున్నారు...బ్రదర్. ఓటే కొండగుర్తు. ఈ ప్రపంచకంలో నీకు తెలీంకేది లేదు. నీకు తెలీందేమైనా ఉందేమో ఒకవేళ ఆ సంగతి నీకుతెలీదేమో అని ఎవడైనా అంటే, అదీ తెలుసని వాదించు. ఝామ్మని డబాయించు' అన్నాడు కొలంబస్.

సబ్జెక్టు చూస్తారాండీ? ... అన్నాడు రాజు ఆయన ఉపన్యాసం కానిచ్చి.

'ఏమి సబ్జెక్టోయ్! సబ్జెక్టు పెసరట్లూను. పుట్లకొద్దే ఉంటే నేనెక్కడ చూడను. టైములేద్ ...నో టైమ్!

"ఇందాకళ్నే చెబుతూ ఉంటే, మీరు అంతా వినలేదండి. ఆ నాలుగొందల యాభయ్యీ నేనింకా రాయలేనివండి. రాయాలి. ఊరికినే హెడ్డింగులు రాశానన్న మాట. వింటారా? అంటూనే, గబగబ పక్కగదిలోకెళ్ళి ఓమూల ఉన్న తన పెట్టెతీసి చూసి, అయ్యోబాబోయ్! అని పరుగెత్తుకొచ్చాడు రాజు.

"పెద్దటోకరాండి, నా పెట్టె ఎవడో కొట్టేసి వాడిదినాకు తోసేశాడండి రైల్లో. మర్చిపోయాను. ఇప్పుడెలాగ? నాలిట్రేచరు...!

"నీ లిట్రేచరుపోతే మరేం ఫరవాలేదులే ఆ కొత్తపెట్టెలోఏముందోచూడు. అందులోనైనా కాస్త పనికొచ్చే కాయితం ముక్కలుండచ్చు...నోట్లు లాటివి."

"ఏంలేవండి. సుమారు రెండు వీశె న్యూసు పేపర్లు, రెండు కాశీసిసాలు ఉన్నాయండి. బెంగుళూరు బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో పాత పేపర్లు వీసె ఎలాగో నే రాసిన అట్ట ఓటి ఉందండి...అయితేనే ఫరవాలేదు. నాలిట్రేచరు నాకు కంఠతా వే చెప్పనాండి?"

"ఉఁ కానీ. ఏంచేస్తాం నీదయ." అన్నాడు కొలంబస్.

"శుక్లాంబరధరం విష్ణుం" చదువుకు పుంజాకున్నాడు రాజు రాబోయే చిత్రా జాబితా: "అతుకుల బ్రతుకులు, బతుకు అతుకులు, గతుకుల బతుకులు, బతుకుల గతుకులు, శిధిలగృహం, శ్మశానవాటి


## జయంతి ట్యుటోరియల్ కాలేజి

నెం. 48, హారిస్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.

### జయంతి కాలేజిలో జయం నిశ్చయం

గత సెషన్ల అతులిత ఫలితం.

### అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయముల
ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ
ఈ కాలేజీ ప్రొఫెసర్లు-
అనేక సంవత్సరాల అనుభవంతో
ఆరితేరిన అధ్యాపకులు, మాటలు వేయునేల?-
ఈ విద్యాపీఠము

### విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ:

**(I) I. A. (II) I. A. Sc. (III) B. Sc. (IV) B. A.**

సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరి
స్వగృహాలతో పాటిగా సర్వ సౌకర్యాలు గల హాస్టలు
1958 సం॥ మార్చి పరీక్షలకు

### 4-11-57 నుంచి క్లాసులు ప్రారంభం

"తామసించి చేయ దగ దెట్టి కార్యంబు"
వెంటనే దరఖాస్తు పంపండి.

25 నయా పైసలు పోస్టు బిళ్లు పంపినవారికి కాలేజిని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.

**జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్.**





అల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డ్
షాహిబాగ్ భవనం, విసెట్ రోడ్, బొంబాయి

ముద్దొచ్చే పిల్లలకు ముందు మంచి రోజులు — బాలల దినోత్సవం— 1957 నవంబర్ 14 వ తేది.


# విక్రమార్కుడి మార్కు సింహాసనం

సుందరి ఎ. మ్మే. బన్‌రొట్టి, నాన్‌రొట్టి, (ఈ రెండూ క్యామిడీ ల్లెండి) బావా మరదళ్ళు, వానా వడగళ్ళు, జోడెడ్ల బళ్ళు, ఆశ, (మూడక్షరాలవి, లక్కీ పేర్లు చెప్పనాండి?) నిరాశ, దురాశ, పేరాశ, ఖులాసా దిలాసా, (ఈ రెండూ హ్యూమరికల్) పలాసా, మసాలా (ఇవి ఫైటికల్ వి) లలాలా (మ్యూజికల్) సీత, లీల, బాల, గోల, రాధ, బాధ, బరి, శబరి, కబరి, అంబారి, లంబాడి, (ఇక్కణ్ణించి నాలుగు వండి) మామవయ్యా, మా అత్తయ్యా, శేషశాయి, హోయిహోయి, ఇరుగిల్లు, పొరుగిల్లు, గల్లుగలు, దుర్యోధడు, దుర్మార్గుడు, దుర్మార్గుడు, ధర్మరాజు, బెజవాడా, మెద్రాస్, గుడివాడ జంక్షన్, (ఇది డిటెక్టివు పిక్చర్‌కి హెడ్డింగులనుకోండి... మీ దయ అన్నాడు కొలంబస్) తరవాత, కాంచనమాల, యాటంబాంబ్, శిలీముఖం, సగం సగం, నువ్వూ నేనూ—"

"అట్టె అట్టె హోల్డాన్...శిలీముఖం అంటే ఏమిటి బ్రదర్" అని అడ్డుతగిలాడు కొలంబస్.

రాజు అరక్షణం ఆగాడు. 'తెలీదండి' ఏదో ఓటి. మన కొందుకు పోనిస్తురూ, ఏం...సోషల్స్...సుధా మధూ, నిర్మలా మోహన్—

"ఆగవయ్యాంటే ... శిలీముఖం సంగతి చెప్పవేం? అర్థం చెప్పూ."

'హెడ్డింగులికి అర్థం ఏమిటి సార్ నాబొంద...కథకి కాళ్ళూ చేతులా అన్నట్టు దీనికి అర్థమాపర్థమా...క్యాచీగా ఉండాలి అంతే.'

'మీబొంద...వెతికితే అర్థంపర్థం అన్నీ ఉంటాయి. శిలీమొహం అంటే...శిలి అనే వాడి ముహం అన్నమాట. బాగా దానాలూ అవీ చేశారు. వీడూ, దధీచి అనే ఇంకోడూ అసలు వారిద్దర్దీ జాయింటు షోరీ. నువ్వు విపదియ్యడం బాగానే ఉందనుకో. రెండు పిక్చర్లకి పనికొస్తుంది. ఏం? ఆ శిలి అనేవాడి ముహంతో ఓక్లాట్యూటు కట్టారు. దానికథ అన్నమాట. తెలిసిందా?"

'తెలిసింది కానండి. తప్పేమోనండి. మీరు చెప్పినవాడిపేరు శిబి అనుకుంటా!'

'లాభం లేదు. మోస్ట్ అన్‌ఫిట్. అర్థణాకి చెల్లవు. ఎప్పుడూ అలా నీకంటే పెద్దవాళ్ళ మాట రైటుకాదేమో అనకు. రైటో అనడమే. పెద్దవాళ్ళు సిలి అంటే సిలే. శిబిఅంటే శిబే. అయినా శిబేమిటి నాబొందలా ఉంది. సిలే అయుంటుంది వాడిపేరు.

నీ హెడ్డింగులు వింటే ఓటిజ్ఞాపకం

# బైరాగి

★

[కొత్తరకం జానపదగేయం]

★

చెప్పేమాక్తుల చెవినిడునరుడా—
రామగురుడా సీతారాం
తప్పదు గురునీ వాక్యంతథ్యం— ,,
భారతమాతా బిడ్డలందరం— ,,
పేరుగాంచినా పెద్దకుటుంబం— ,,
వీరులు శూరులు వున్నరు సత్యం— ,,
త్యాగులు తపసులు వున్నరు నిత్యం- ,,
అట్టి కుటుంబం యెట్టులుండవలె?— ,,
కులభేదాలూ కూడవు నరుడా— ,,
మతభేదాలూ మంచివిగావూ— ,,
మురాతత్వములు మట్టుబెటరా— ,,
అలసత్వాన్నీ అవల త్రోలరా— ,,
కన్ను విప్పరా కనరాదేశం— ,,
కొత్త వెలుగురా కనరాదేశం— ,,

పంచవర్ష ప్రణాళికతోటి? ,,
వురకలు వేస్తూ వున్నది దేశం— ,,
యిటు చూడుము యివిగో ప్రాజెక్టులు ,,
అటుచూడుము అవిగో ప్రాజెక్టులు— ,,

కొత్తమిల్లులూ కొత్తరోడ్లురా— ,,
అవి యివియంటూ యెన్నసేలరా— ,,
యిన్ని పనులు మరి యిట్టులు వుంటే ,,
వెర్రివాదనలు యేలర నరుడా— ,,
చిలిపికయ్యముల సారమేమిరా— ,,
లేలే నరుడా లెమ్మరవేగా— ,,
సోమరితనమును చేరనీకురా— ,,
అభివృద్ధీ ప్రణాళికలకురా— ,,
అండగ నిలిచీ ఆదుకొమ్మురా— ,,
మనదీదేశం మనదే బాధ్యత— ,,
భారతమాతా బిడ్డలందరం— ,,
పేరుగాంచినా పెద్ద కుటుంబం— ,,
చెప్పిన సూక్తుల చెవినిడు నరుడా— ,,

[లక్ష్మీకాంత మోహన్]

వస్తుంది అబ్బాయ్. ఓ కథ చెబుతా విను" అన్నాడు కొలంబస్.

* * *

నువ్వింకా ఉత్సాహిడ్డింపలే రాశావు. మా ఫ్రెండు శేషగిరి కటలిక్కట్టలు కథలు రాశాడు సినిమాలకని...ముఖ్యంగా పౌరాణి కాల మీద స్పెషలిస్టు అనమాట. సీతా రాముల దగ్గర్నించి సాయిబాబా దాకా ఎంతమందిదేవతలూ రాక్షసులూ ఆడామగా ఉన్నారో అందరికథలూ విడివిడిగాజమిలిగా సమిష్టిగా తయారుచేసి వాటికి ట్రీటుమెంటు రాసి అట్టే పెట్టుంచాడు. ఎవరన్నా ప్రొడ్యూసరు అర్థరాత్రప్పుడు ఓ సబ్జెటు కావాలంటే రెడీ అనేవాడు గిరి. అయితే నేం, ఎవడూ వీడికి కానీయిచ్చిన పాపాన పోలేదు. కథ వీడిదగ్గిర పుచ్చుకోడం మాస్తా వనడం. చూసి, దాన్ని ఇంకో పేద్దరైట రెవడికో యిచ్చి రాయించుకోడం...గిరి గాడు బోరెత్తి నెత్తి మొత్తుకోడం... నాన్సెన్స్, శూర్పణక ఖథ వాడిబాబు ముల్లా అని వీళ్ళుతిట్టడం...ఇదీవరస...

ఒకసారి ఈ గిరిగాడు జటాయువు కథ సినిమాకి బెష్టుగా ఉంటుందనుకున్నాడు. అనుకోడ మేమిటి ఇద్దరు ముగ్గురు ప్రొడ్యూసరు ఫ్రెండ్లకి మెల్లిగా ఈ సంగతి చెప్పి, రాత్రి తెల్లవార్లూ కూచుని తను కథ రాసిపారేశాడు. జటాయువు కథ తెలుసుగా. వాడి అన్న సంపాతి అని ఓడున్నాడు. ఇద్దరూ ఒకరి నొకరు ప్రేమించారన్నమాట. వాళ్ల నాన్న బీదపక్షి. అంటే ముసలాడు. బలం లేదనమాట. మరి డేగలకి బలమేగదా ఆస్తి. సరే ఆ ముసలాడు ఓ చెట్టుకొమ్మమీద కంబళి కప్పుకుని దగ్గుతూ కూర్చుండగా బిగినవుతుందన్న మాట.

డేగలు కంబళీ కప్పుకుంటాయాండి. అన్నాడు రాజా జంపతు నే.

"ఎందుక్కప్పుకోవు. అయితే, చేనేతకంబళ్లు కప్పుకుంటాయి. అలానిడిస్ట్రిబ్యూటరుకూడా చెప్పాడు. ఆనక రైటర్ని అడిగితే, ఆయన రైట్ అని చెప్పాడు. ఒరిజినల్ రామాయణంలో ఓ శ్లోకంలో బిట్వీన్‌దిలైన్సు-అంటే రెండు లైన్ల మధ్యన ఉందిట"

"ఏది? చేనేతకంబళీయాండి? అంత పల్పగా నేసేవారా?" అన్నాడు రాజా ఉత్సాహంతో, ఆశ్చర్యంతో


"నీబొంద. జటాయువులు కంబళ్ళు కప్పుకుంటాయా అన్న సంగతి ఉంది. సరే కథవిను. ఆ జటాయు తండ్రి అలా ఇంట్రవెల్ దాకా దగ్గుతూ బతికుంటాడు. ఈలోగా జటాయు, సంపాతీ, ఆ పిల్ల డేగకోసం పవర్ ఫుల్ డైలాగుల్లో చెడా మడా తిట్టుకుంటా యనుకో, అపుడే ఆకాశంలోకి ఎగిరి ఇద్దరూ రెక్కల్తో యుద్ధం చేస్తాయి. రెక్కల యుద్ధం....కనీవినీ ఎరుగని రెండుగండభేరుండాలు నోటిలోకా గడాలు పట్టుకొని రెక్కలతో కొట్టుకొన్నద్భుత భయానక రౌద్ర దృశ్యాలను చూడుము—అలాని రాసుకో వచ్చు పోష్టరమీద — ఏం. వాళ్ళు కొట్టుకున్నాక సంపాతికి రెక్కలు తెగిపోతాయి. అక్కడ శాడ్ సాంగ్...ఇది చూచి ఆ పిల్ల మనసు విరిగిపోతుంది.

వ్హాట్ లైఫ్! మామూలాన బ్రదర్స్ ఫైట్ చేశారు. వన్ ఫెలో కి రెక్కలు తెగిపోయాయి. పూర్ బర్డ్' అనుకుని ఓ పాట పాడి, బాగా పైకెగిరి రెక్కలు ఆడించడం మానేసి, కిందపడడం మొదలెట్టింది.

ఆ గండభేరుండి క్రింద పడిందా? పడితే గిడితే బతికి (చేనేత)బట్టకట్టిందా? (ఇక్కడ కూడా చేనేత ప్రాపగాండా పెడితే జనాభాని బాగా ఆకర్షించొచ్చు.) జటాయువేనా ఆమెని పెళ్ళాడాడా? వాడి రెక్కలు ఏమయ్యాయి? జటాయు సీతని రక్షిస్తాడా? సీతకి రాముడు కనబడతాడా? వెండి తెర మీద చూడుము (లేదా వచ్చేవారం పత్రిక చదువుము.) ★





మరియు హైదరాబాదు.



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

## చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి




"తరవాతికథ చెప్పడానికి వీల్లేదనుకో. అక్కడే కీలకం అంతా ఉంటుంది. అది కాస్తా చెప్పేస్తే, ఆకథని ఎవడేనా కొట్టెయ్యొచ్చు. అందుకని బేరం ఖరారని నమ్మకం కుదిరితేగాని ఎవరూ వివరంగా కథ చెప్పరు" అన్నాడు కొలంబస్.

"మరి నాకు మతిపోతోంది. ఎలాగా?" అన్నాడు రాజు.

"పోతేపోనీ మరేంఫర్వాలేదు. మిగతాకథ విను. అంటే జటాయుకథ కాదు. అది రాసిన గిరిగాడికథ. వాడు జాగర్తగానే ఉంచుకున్నాడు. వాడి బ్రోకరు ఫ్రెండు, పెద్దపెద్ద స్టార్లదగ్గిరా, ప్రొడ్యూసర్లదగ్గిరా చూచాయగా ఆకథ చెప్పి, దిన్ని ఫలానావాడు రాస్తున్నట్టు, అద్భుతమైన బాక్సాఫీసు హిట్టుకొంటు చేస్తున్నట్టూ ఆమాట అతిరహస్యమైనట్టూ, తనకే ఎలాగో తెలిసినట్టూ, నటుతూ, మెల్లి మెల్లిగా హుక్కి ఇస్తూ వచ్చేవాడు. ఒకానొక పెద్దస్టారు అదివిని బాగుందనడం జరిగింది. తక్షణం ఆ బ్రోకరుడు ఓ ప్రొడ్యూసరు దగ్గిర కెళ్లాడు.

"ఫలానా బాక్సాఫీస్ స్టార్కి ఫలానా కథమీద దారుణమైన మోజు ఉంది. ఈ సంగతి ఇంకా ఎవరికీ తెలీదు. మీరు కనక ఆకథ విని కొనుక్కుంటే, ఆస్టారుని సులభంగా బుక్ చేసుకోవచ్చు" అని చెవిలో చెప్పాడు.

ఆ ప్రొడ్యూసరు ఎంతలావువాడైనా యథాశక్తి ఎగిరి చిన్నగంతు వెయ్యడం సహజం కదా. సిఫార్సు తెచ్చుకోకుండా, పెళ్ళాం బిడ్డల్ని వెంటబెట్టుకువెళ్ళి ఆ స్టారు తన చిత్రంలో వేషం వెయ్యమని బతిమాల నవసరం లేకుండా, కేవలం ఒక్క కథ కొనడంవల్ల సులాగ్గా బుక్ చేయడానికి వీలవుతోందిగదా మరి.

సరే, అబ్బీ ఆ కథ ఎవరిదోయ్? అన్నాడు. ఫలానా శేషగిరిగారు రాస్తున్నారు అని చెప్పాడు బ్రోకరు. రైటో అని ప్రొడ్యూసరు బయల్దేరి వెళ్లాడు. గిరిని అడిగాడు. గిరి ఎంతో సంతోషించాడు. డబ్బు అదీ మాటాడుకున్నారు.

అంతలోకే చిన్న చిక్కొచ్చిపడింది. సదరు ఏర్పాటుచేసి పెట్టిన బ్రోకరు సగానికి సగం వాటా యివ్వమన్నాడు గిరిని. నేనింతగా కాన్వాసు చెయ్యకపోతే నీకు దిక్కేమిటి అని పోట్లాడాడు.

"అరే, నాకు ఆ ప్రొడ్యూసరు ఇచ్చిన డబ్బు చాలా కొంచెంకదా. దాన్ని రెండేట్టి భాగించడానికి వీల్లేదే. ఎలా?" అన్నాడు గిరి.

"ఎందుకు వీలుండదు? నా ప్రాపగాండా అప్పనంగా వస్తుందనుకున్నావేం పాపం" అని దబాయించాడు బ్రోకరు.

"అయ్యో. నీ కివ్వడానికి నాకేం అభ్యంతరం లేదు. కాని ఆయన నాకిప్పు డిచ్చినది ఛాలా కొంచెం కదా. దాన్ని సగం సగం వాటా వెయ్యడానికి అస్సలు వీల్లేదు. 'ఇప్పుడిది లాంఛనంగా తీసుకోండి' పిక్చరు రిలీజయ్యాక మిగతాది మీ కిస్తానూ అలాని చెప్పాడు ప్రొడ్యూసరుగారు. వృద్ధిలోకి రాదలచుకుంటే ఈ ఛాన్సు వదులుకోవద్దని బెదిరించాడు. అందుకని ఒప్పుకున్నాను" అని మొత్తుకున్నాడు గిరి.

"అదంతా నా కనవసరం. రిలీజయ్యాక వాడేమిస్తాడు. నువ్వేం పుచ్చుకుంటావు. ఇస్తే గిస్తే అదంతా నువ్వే ఉంచుకో. ఇప్పు డిచ్చింది మటుకు చెరిసగం వాటా వెయ్యాల్సిందే. వీల్లేదండానికి వీల్లేదు. ఎంతిచ్చాడో తియ్యి ఇటతలికి" అన్నాడు బ్రోకరు. అప్పుడు నేను అక్కడే ఉన్నానులే. అప్పటిదాకా గిరిని తిడుతున్నాను. ఇప్పుడు వీడిపాట్లాటచూస్తే నవ్వాగటం లేదు. ఆఖరికి ఆ గిరికికూడా నవ్వొచ్చేసింది అంత దుఃఖంలోను.

'ఇంద తీసుకో. ఇదే నా తొలి సినిమా ఆర్జన. చావుంటే, చాతనైతే దీన్ని భాగించుకొండుతోటి' అంటూ, గూట్లో పెట్టిన తాంబూలంలోని 'అడ్వాన్సు' తీసి గదిమధ్య పడేశాడు.

'అయ్యబాబోయ్' అన్నాడు బ్రోకరు కొయ్యబారిపోయి. ఎందుచేతనో తెలుసా?

"బహుశా చెక్కు రాసిచ్చి ఉంటాడు ప్రొడ్యూసరు" అన్నాడు రాజు దగ్గిరున్న తెలివితేటలన్నీ వాడేసి.

"నీబొంద.అయామ్ సారీ...మీబొందలు. ఆ ప్రొడ్యూసరుగారు తాంబూలంలో పెట్టి ఇచ్చింది కాసు. హార్డ్ కాసు. 1902వ సంవత్సరపు గుండుగల రాజాగారి రాగికాసు" అన్నాడు కొలంబస్.

రాజుకి అర్థంకాలేదు. ఆనక, 'వెళ్ళొస్తా బ్రదర్' అంది అతని మతి.

'1902వ సంవత్సరపు గుండు ఏమిటండీ? పేటెంటు చేసిన ఫామసా?' అన్నాడు ఇంకేం తోచక.

'ఆకాలమూనం గుండుకు విశేషణంకాదు. కాణీకి. గుండు, కాణీమీద రాజాగారి బొమ్మకి సంబంధించినది. సదరు గుండుగల రాజాగారి బొమ్మగల కాణి అన్నమాట. కర్తి

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

లేని కానీ. దాన్ని రెండువాటాలు వెయ్యడం ఎలా?

'మరేండి, మూడు వెయ్యొచ్చేమో.'

'దమ్మిడీలు దొరకలేదుగా. దొరికితే, ఓ దమ్మిడీ కమీషను ఇచ్చి, రెండు తీసుకుని చెరోటి పంచుకోవచ్చు. పర్లే అదెందుకు వీళ్లైతే మాత్రం ఏం చేసుకుంటారు గనక ఆ ప్రోకరు.

జాలుగుతిట్టి, నీపని చెప్తానుండు అని బెదిరించి వెళిపోయాడు. నమ్మ నమ్మకపో బ్రదర్. మూడోనాటికల్లా "జటాయువు పెళ్లి" అనే పిక్చర్ తీస్తున్నట్లు ఇంకో ప్రొడ్యూసరు ప్రకటించారు.

వీడికెలా తట్టిందిరా ఈ అయిడియా అని నేను వాకబు చేద్దునుగదా. జరిగిందేమిటో తెలుసా? మా గిరిదగ్గిర కథ తీసుకున్న ప్రొడ్యూసరు, దాన్ని ఇంకో రైటరుకి చూపించి, డైలాగులూ గట్రారాయమని చేర వాడి పుష్కలంగానే డబ్బిచ్చాట్ట. తీరా చూసి ఆ రైటరు తన ఆప్తమిత్రుడైన ఇంకో ప్రొడ్యూసరుకి దాన్ని అమ్మేశాట్ట. అదేంపన య్యా అంటే, జటాయువు నీ సొంతఖదా? దాన్ని నాయిష్టంవచ్చినవాడికి అమ్ముకుంటాను ఆపటా అన్నాట్ట ఆ పెద్దరైటరు. ఇటు గిరిగాడి గోలకి అంతులేదు. వీడూ, వీడితోపాటు, మొదట వీణ్ణి మోసంచేసిన ప్రొడ్యూసరూ కలిసి జాయింటయిపోయి డ్యూయెట్ ఆరం

భించారు. ఆ రెండో పార్టీవాళ్లు అట్నుంచి గోలపెడుతున్నారు. ఇంతట్లోకి చల్లగా ఓ రోజున "జటాయుపెళ్ళి" అనే ది ఎక్స్ ఫిలింస్ వారి సెక్సెట్ పిక్చరు అంటూ ప్రకటన వచ్చేసింది. ఆ పనిచేసిన ప్రొడ్యూసరు అమాయకుడే. కాని ఈ మాగిరీవాళ్ళు చేసిన గోలతాలూకు పుకారు షికార్లి అతనికి పోకింది. అతను తక్షణం ఇంకో రైటర్ని పుదుర్చుకుని తను విన్నకథయావత్తు చెప్పి, ఓ పెద్ద హోటల్లోఉంచి తాళంపెట్టి, రెండు గంటలసేపులో ఆ కథకి టెంపరరీ ట్రీటు మెంటు రాయించేశాడు. దాన్ని పట్టుకుని, మొట్టమొదట-ఆ ఖదమీద మోజుపడ్డ స్టార్ తెలుసుగా — అక్కడికెళ్లి చూపించాడు. ఆస్టార్ కి ఈ భాగోతం ఏంతెలుసు? కథ బాగుందని, డబ్బు బాగా వస్తుందని కాం ట్రాక్టుమీద సంతకం పెట్టెయ్యడం జరిగింది. వెంటనే ఆప్రొడ్యూసరు ఆ కథని ఆ సబ్జెక్టుని రిజిష్టరు చేయించేసుకుని ప్రకటన వేసేశాడు. ఇంకేముంది గోహోవింద.

పిట్టతగవు పిటతగవు పిల్లి తీర్చను. విన్నావా. ఆకథ ఎక్కడ పుట్టింది? ఏ కంపెనీ మెట్టింది? చిత్రంగా లేదు? నువ్వేమిటో సవాలక్షు హెడ్డింగులు వర్ణించావు ఇపుడు. ఇవన్నీ నీ వేనని గేరంటీఏమిటి. ఇవి దక్కుంచుకు గట్టెక్క ప్రజ్ఞఉందా? అన్నాడు కొలంబస్ కథ ముగిస్తూ.

జాగర్తగా ఉంటానండి.అసలిలాటి [illegible] కానియ్యనండి అన్నాడు రాజా ధైర్య[illegible]

"అయితే ఇది చెప్పు. నువ్వు గిరిగాడి [illegible] స్థితిలో ఉంటే ఏం చేస్తావు? ఆ స[illegible] ఎలా రక్షించుకుంటావు?" అన్[illegible] కొలంబస్.

"దాని విషయంలో చేసేదేముంది! [illegible] దులుకోడ మేనండి... కుభ్ర ర ఁ [illegible] సోషలుకథ రాసుకుంటా"

"యూజ్ లెస్. పనికిరావు, సోషల్ [illegible] ఎవడికొక్కవాలి. కాస్ట్యూమ్ పిక్చరు[illegible] మాట్లాడుతూ ఉంటే?... సరేవిను. [illegible] చేశాడో తెలుసూ? ఈ గోలమూలానా [illegible] పేరు నలుగురికీ తెలిసిందిగా మరి. అం[illegible] జటాయుసినిమా తీస్తానన్న వాడంటే [illegible] కోపం ఉన్న ఇంకోడి దగ్గిర కెళ్ళి [illegible] తంతా వివరంగాచెప్పి, వాళ్ళు తీస[illegible] చెక్కసింది అసలు కథకాదనీ, అది [illegible] తనకథలో హీరో సంపాతేకాని జటా[illegible] కాదనీ చెప్పాడు. అసలు వాల్మీకి [illegible] డియాకూడా అదేనుట. అయ్యా [illegible] గారు మీ జటాయు స్టోరీపిక్చర్ తీస్తా[illegible] హీరో ఎవర్ని వెయ్యమంటారూ అని [illegible] అడిగితే; ఫిచ్చివాళ్లరా సంపాతి నే హీరో పెట్టుకోండీ, పిక్చరు హిట్టవుతుంది చెప్పేవాడే వాల్మీకి అని చెప్పాడు అందుకని సంపాతి హీరోగా [illegible] మెంటు ఉందనీ అది [illegible] లెడితే వెప్తనీ వచ్చచెప్పాడు. అ[illegible] కూడా కలిసొచ్చిన మూలాన ఆప్రొడ్యూ[illegible] రైకో ఆ వేశాడు; అంతే ఈసారి [illegible] చప్పుడు లేకుండా, 'జటాయు' పి[illegible] హీరోచే వీళ్ల 'సంపాతి' పిక్చరుకి [illegible] ఎక్కువ డబ్బుమీద బుక్ చేసి, [illegible] 20 కాల్ షీట్ లు కుదిర్చుకుని 20 [illegible] లోనూ సగం పిక్చరులాగి అవతలపా[illegible] ఇంక అవతలి వాళ్లకి అపుడు తెలి[illegible] సంగతి. వాళ్లింకా షూటింగే [illegible] లేదు. అపుడు పోటీగా తీసినా [illegible] లేదని మానుకున్నారు. తక్షణం [illegible] 'సంపాతి' పేరుమార్చి మళ్ళీ 'జటాయు[illegible] పెట్టుకున్నారన్న మాట. ఆ వేషం [illegible] పక్షి జర్మనీలో ట్రైనింగ్ ఐ వచ్చి[illegible] థతే చురుగ్గా యాక్టుచేసి పారేసింది. [illegible] పార్టను మిగతా చప్పుడు పూర్తిచే[illegible] వాకు తెలీదు. అదీకథ. రాజా నీ [illegible] చురుకుతనం, నేర్పు ఉన్నాయా? అన్[illegible] కొలంబస్.

'లేవండి' అన్నాడు వరహా[illegible] నీరసంగా

"అయితే లాభంలేదు నువ్వు [illegible] చేరడానికి పనికిరావు" అన్నాడు[illegible]

(సైతారం మరోకథ)


# హెచ్చరిక!

## మీ జలుబు ప్రమాదకరంగావచ్చు!

మీ జలుబు ముదిరి, ప్రమాదకరమైన వ్యాధికి దించకముందే మూడైన ఈ పూత మందుతో జలుబును నివారించుకోండి.

**జలుబును 2 విధాల నివారిస్తుంది!**




1 ముక్కు ద్వారా పనిచేస్తుంది.

2 చర్మం ద్వారా పని చేస్తుంది.

విక్స్ వేపోరబ్ రుద్దినపుడు ఘాటైన ఆవి వాసన ముక్కులోగుండాను, గొంతులోగుండాను శ్వాస నాళాలలోనికి పోయి జలుబును నివారిస్తుంది.

విక్స్ వేపోరబ్ రుద్దినపుడు చర్మానికి వేడెక్కి గుండెలలోనించి జలుబు బాధను నివారిస్తుంది.




# విక్స్ వేపోరబ్

రొమ్ము, గొంతు వీపులపై రుద్దండి.

ఎక్కడినుంచో వచ్చి ఆగింది. దాన్ని వేలితో చూపిస్తూ కుప్పయ్య ఆ యువకుడిని "గుఱ్ఱాన్ని తెలుగులో ఏమంటారు?" అనే అర్థం వచ్చేటట్లుగా అరవంలోనే అడిగాడు. "గుఱ్ఱం" అన్నాడు యువకుడు. అంతే; కుప్పయ్యకు అంతులేని సంతోషం కలిగింది. 'ఓస్! తెలుగంటే ఇదేనా?' అనే భావం అతని కళ్లల్లో కనబడింది. "కుదిరైక్కు గుఱ్ఱం - కుదిరైక్కు గుఱ్ఱం..." అని వల్లెవేయసాగాడు. కుదిరై అంటే అరవంలో గుఱ్ఱం అని అర్థం. తెలుగులో జంతువుల మాటల చివర 'ఱ్ఱం' ఉంటుందనుకొని తనలోనే ఈ విధంగా అనుకోనడం మొదలు పెట్టాడు. "కుదిరైక్కు గుఱ్ఱం, యానైక్కు యఱ్ఱం, పూనైక్కు పుఱ్ఱం..." అని. తెలుగు భాష తన సొమ్మయినట్లుగా తలచి కుప్పయ్య ఎంతో సంతోషించాడు. కుప్పయ్య సంతోషానికి కారణమేమిటో తెలియక ఆ యువకుడు కన్నార్పకుండా ఆయనవైపే చూస్తూ కూర్చున్నాడు.

'కుదిరైక్కు గుఱ్ఱం'అని కుప్పయ్య మననం చేస్తూ వుండగా ఆ దోవనే నోట్లో ఎలుకపిల్లను కరుచుకొని ఒక పిల్లి లోపల్నుంచి బయటికి వెళ్లింది. దాన్ని చూడగానే ఎక్కడలేని సంతోషంతో "అదో - పుఱ్ఱం - పుఱ్ఱం..." అని కేకలు వేశాడు. తెలుగులో మాట్లాడాలని కొండంత ఆశ కుప్పయ్యకు! ఆ కేకలూ, ఆవాలకం చూచి కుప్పయ్య పిచ్చివాడని అనుకున్నాడు ఆ యువకుడు. అంతలో అక్కడ ఉన్న నలుగురూ ఆయన చుట్టుచేరి "ఏమిటి! ఏమిటి!" అన్నారు. కుప్పయ్య "పుఱ్ఱం - పుఱ్ఱం" అని సమాధానం ఇచ్చాడు. ఆ చేరినవాళ్లలో అరవం తెలిసిన ఒక వృద్ధుడు ఉన్నాడు. ఆయన కుప్పయ్యను అరవంలో "ఏమిటీ రభస?", అని ప్రశ్నించాడు. కుప్పయ్య ఏదో చెప్పబోతుండగా ఒకపిల్లి మళ్ళీ ఆ దోవనే వచ్చింది. దాన్ని చూచి "అదో పుఱ్ఱం" అన్నాడు. ఆ వృద్ధుడు తనలో తాను నవ్వుకొని "అది పుఱ్ఱం కాదయ్యా-పిల్లి" అన్నాడు.

అక్కడ చేరినజనం గొల్లుమని నవ్వింది. కుప్పయ్యకు కోపం వచ్చింది. "కుదిరైక్కు గుఱ్ఱం - పూనైక్కు పుఱ్ఱం" అన్నాడు

ఆ వృద్ధుడు నవ్వు ఆపుకోలేకపోయాడు. "కుదిరైక్కు గుఱ్ఱమే కాని పూనైక్కు పుఱ్ఱం కాదు పిల్లి—" అని చెప్పాడు.

కుప్పయ్య పిచ్చివాడని అనుకున్నారు కొందరు.

"ఏదో ఒకమాటను పట్టుకొని అన్ని మాటలూ అలాగే ఉంటాయనుకోవడం వెఱ్ఱి కాకపోతే మరేమిటి?" అని ఒకవృద్ధుడు అన్నాడు.

"ఇంతకూ......లోకజ్ఞానం ఉండాలి." అన్నాడు మరొకడు.

నలుగురూ నాలుగువిధాలుగా అనడం చూచి కుప్పయ్య సిగ్గుపడ్డాడు. కాని ఏం చేయగలడు? కథ కంచికి. మన మింటికి. ★

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

(12-వ పేజీ తరువాయి)

అన్నాడు రాజు.

"సంగతీ, చాలా విషాదకరమైనది పెద్ద ట్రాజెడీ థీము. దీనికి తర్టీసిక్స్ వయొలిన్సతో నాదనామక్రియలో ప్యూర్ కర్ణాటిక్ మ్యూజిక్ బాక్ గ్రౌండు కావాలి"

"మేష్టారూ మీరు తొరగా తెమల్చకపోతే లాభంలేదు. ఇక్కడ చోటు అయిపోతోంది. నలిగిపోతున్నాను నేను" అన్నాడు రాజు విసుగ్గా

"చోటైపోతె పక్క పేజీలో కథరాసిన మేష్టార్ని కాస్త అడుగుదాం. సంగతేమిటంటే ఇది పెద్ద ట్రాజెడీ. ఈ జుట్టంతా సంగీత కళారాధకులది."

"నిజంగా? ఎవరన్నా డెకేశారా. లేపోతే, మొక్కుబడుందా" అన్నాడు రాజు.

"ఆరెండూ కాదు. వాళ్ళ జుట్టువాళ్ళే పీక్కున్నారు."

"ఏం? ఎంచేత?...ఇంకోటి మేష్టారూ మీబుద్ధి పోనిచ్చుకున్నారు కాదు. మీరు ఇలా ముక్కలు ముక్కలుగా చెప్పి, ముక్క ముక్కకీ పోజుపెట్టి, తెలుగు సినిమాలా సాగిపోవడం బాగు లేదు. మీ గ్గాదు చెప్పేది?"

"సర్లే విను - ఇక్కడ కోట్ల కొద్దీపాటలు రికార్డు అయ్యాయి గదా. బాక్సాఫీసు సూత్రాలు అని ఉంటాయి మ్యూజు. అవి ఓగించేవారు జనానికి వాటికోసం అని' వాటి మూలంగా, ఇంగ్లీషు, స్పానిషు ఇటాలియన్, ఇండియన్, ఇంకావేవో బోల్డు దేశాలున్నాయి. ఆ రకరకాల సంగీతాన్ని తెచ్చి మనదాంతో కలిపి కాచి గిరగిర తిప్పి సాగదీసేవాళ్ళు. ఇలా చేస్తేనే పాటలు హిట్‌లు అవుతాయి గదా మరి. అయినా, కొందరు సంగీతం వచ్చినవాళ్ళు ముందర ఒద్దు మొర్రో అని తేలిగ్గా మొత్తుకున్నారు. అనక, భరించలేక జుట్టు పీక్కొని కుప్పలుపోశారు. ఆ పాటలుకట్టిన వాళ్లు కూడా అంతే అనుకో. ఇష్టం లేకపోయినా, ఆ పని చేసేసి, అనక, జుట్టు పీక్కొని కుప్పలుపోసి పోయేవాళ్ళు. కొందరు సంకర సంగీతానికి అంకిత మిచ్చారు కొందరు అపశ్రుతులికి అంకితం ఇచ్చారు తరవాత మానేశారనుకో. అలవాటైపోయి. ఇదే అది.—దీనిలో కొంత ప్రేక్షకుల విరాళం...బంగీలో పంపిస్తారు. తెలిసినవాళ్ళు తెచ్చిపడేశారు. అంతేగాని ఇవి మేక పురూము తోలూకు విగులూ, గడ్డాలూ కావు. తెలిసిందా"అన్నాడు కొలంబస్.


తెలిసిందండి అన్నాడు రాజు

"ఔనుగాని బ్రదరూ ఒక్క సందేహం. ఇందాక నువ్వేదో అడగబోయావు. నీకే కథ చెప్పాను. ఏమిటదీ నీకూ ఈ సందేహమే వచ్చిందా. నీకూ ఈ విగ్గులు కనబడ్డాయా? అన్నాడు కొలంబస్.

"ఔనండి"...అన్నాడు రాజు సిగ్గుపడుతూ.

"య్యుజ్-లెస్-అయితే నువ్వు పనికిరావు. ఇలాటివి నీకు కనబడకూడదు. కనబడితే నువ్వు బాక్సాఫీస్‌కి ఆమడదూరాన ఉన్నావన్నమాట. ఇందులో చేరలేవు చేరినా, ఫ్రెంచి గవర్నమెంటు ఉన్నంతసేపు కూడా నిలబడలేవు" అన్నాడు కొలంబస్. ★

(పై వారం మరోకథ.)



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

రాజా, కొలంబస్ అలా కొంచెందూరం నడిచేసరికి సన్నగా, పొడుగ్గా, వయొలిన్‌లా సొగసుగా ఉన్న చిన్నవాడొకడు ఎదురై 'హలోసార్' అన్నాడు కొలంబస్‌ని చూసి.

"ఏం బ్రదర్ ఖులాసానా?"

"ఆహాఁ మీదయవల్ల. రాత్రి పి. ఎన్. పి. వాళ్ళ ఫిల్ము కత్తిరించాను. ఇంకో గంటలో ప్రొజెక్టునుంది. ఈలోగా ఓసారి చూదాం వస్తారా" అన్నాడు."

"ప్రొజెక్షనా?...ఎన్ని రీళ్ళం."

"నాలుగు."

"బావుంటుందా."

"నా మటుకు నాకు బాగుంది."

"ఫిలిం కాదోయ్. నేను చూడటం. వాళ్ళేమనుకుంటారో అని."

"అదా. ఫర్వాలేదు రండి. మీ బావ వాళ్ళకి బాగా తెలుసు. ఆయన్తో పనుంది కూడాట."

"అందుకని నన్ను దువ్వుతున్నావా ముందు" అన్నాడు కొలంబస్.

"సార్ దువ్వటం చేతనైతే ఈ పాటికి ప్రొడ్యూసర్ డైరక్టర్‌ని అయి ఊరు కుందును....ఊరికే పిలిచాను."

అంతవరకూ వింతగా చూస్తున్న రాజా, అపుడు కొలంబస్‌కి గుర్తొచ్చాడు.

"ఓ, అయామ్ సారీ...ఈయన రాజా గారు...రాజా! వీరు బాబీగారు. అసలు పేరు నాకు గుర్తులేదు. మే మంతా ఎడిటర్ బాబీ అంటాం లే. బ్రిలియంట్ ఫెలో. ఎడిటరన్న మాట" అన్నాడు కొలంబస్ పరిచయం చేస్తూ.

"నమస్కారం" అన్నాడు బాబీ.

"నమస్తే సార్...అయితే ఎడిటర్జీ, ఎన్. టి. రామారావు కన్న నాగేశ్వరరావు ఆర్నెల్లు పెద్దవాడని నేనూ, కాదని నా మిత్రుడు ముత్యం వాదించుకుంటున్నాం. మీ రెవరితో ఏకీభవిస్తారెడిటర్జీ?" అన్నాడు రాజా.

"హోల్డాన్ బ్రదర్! మిస్టేక్. గ్రేట్ మిస్టేక్. పొరబడితివి. ఈ ఎడిటరు వేరు. ఈయన ఫిలింపత్రికల ఎడిటరు కాదు. ఉత్తి ఫిలిం ఎడిటరు. ఇక్కడ తయారయే సినిమాల్లో కొంత చెత్త కత్తిరించి మిగతా దాంతో కథలాంటిది చేసి ఇస్తాడన్నమాట. ప్రొడ్యూసరు నీకు వేషమిచ్చినా, ఈయనకి గిట్టకపోతే నీకు మామూలుగా దిక్కుండదు. అమాంతం కత్తిరించి అవతల పారేస్తాడంతే అదీ సంగతి" అన్నాడు కొలంబస్.

"ఓ, తెలిసింది సార్. ఎడిటర్ అంటే జంబులింగం, తిలక్, మాణిక్యం, వీళ్లందరూ కదూ. తెలుసునండి. దర్శకులుగా గూడా ప్రసిద్ధి కెక్కిన చలనచిత్ర ఎడిటరెవరూ అని మేం అడిగితే సి. హెచ్. నారాయణ మూర్తి, తిలక్ అని రిప్లయి కూడా వచ్చిందండి...సార్ ఎడిటరుగారూ యక్స్యూజ్ మీ. వినుకోకుసుమీ. అయామే మిస్టేక్...అయితే చలనచిత్ర నటీ నటుల భవిష్యత్తు మీ చేతులో ఉంటుంది అంతే నంటారా?"

"మీ ఇష్టం. అనమంటే అంటాను" అన్నాడు ఎడిటరు అతనికేసి చిత్రంగా చూసి.

"పోనీ ఓసారి అందురూ. మీ సొమ్మేం పోయె. ఔనుగాని ఎడిటరుగారూ దువ్వడమనగా నేమిసార్. కొంచెం వివరంగా సెలవిస్తారా?"

"ఆ? ఏమిటీ?" అన్నాడు ఎడిటరు బాబీ త్రుళ్లిపడి.

"మీ రిందాక చెప్పారుగదు సార్. ప్రొడ్యూసరు డైరక్టరు అయిపోడానికి దువ్వడం రావాలని...అయామె బ్రిలియంట్ యంగ్ మాన్...దారుణమైన తెలివితేట లున్నాయని మా ఊళ్ళో అందరూ అంటారండి. ఇది నేర్చుకుని ప్రొడ్యూసర్ డైరక్టరయిపోదామని...అంతకన్న ఇంకేం లేదు."

"అది చాలు. ఊహ మంచిదేగాని, మీ రడిగిన ప్రశ్నకి జవాబు బాగా తెలీదుకాని, అదుగో ఆ లావుపాటి ఆసామిని చూశారా. ఆయన క్రాపింగు అసలు దువ్వుకోలేదుగదా. ఆయన అలా మలుపుతిరిగి వచ్చేలోగా ఏంజరుగుతుందో చూడండి" అన్నాడు బాబీ.

అంతలోకే, ఆలావుపాటి ఆయనకి ఇద్దరు ఎదురై నమస్కారంపెట్టి ఏదోచెప్పారు. ఆయనతలతాటించాడు అలాగాఅని. వాళ్ళో అరనిమిషం మాట్లాడి వంగివంగి దండాలు పెట్టి వెళిపోయారు. చూస్తుఉండగా, ఆయన క్రాపు దానంతటదే సర్దుకొని, పాపిడతీసుకుని, నున్నగాదువ్వబడి ముస్తాబైపోయింది. ఆయన మొహం,హీరోయినుపాటఅయిపోయినపుడు వెలిగే హీరోవదనంలా ప్రకాశించింది.

"అదీ దువ్వడంఅంటే. మళ్ళీ వాళ్ళ చేతులో దువెన్న ఉందా? లేదు. వాళ్ళాయన తలకాయను చేత్తో ముట్టుకోనైనా ముట్టుకున్నారా? లేదు. చూచారా! అయినా ఆయన చింపిరిజుత్తు దానంతట అదే దువ్వబడింది. అదీసంగతి రండి టైమైంది"

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

అన్నాడు ఎడిటరు బాబీ.

* * *

థియేటర్‌లో ఆ నాలుగురీళ్ళు వేస్తున్నారు.

మొదటిసీనులో నిర్మల బి. య్యే అని పించేరకం అమ్మాయి వయ్యారంగా ఉయ్యాల ఊగుతోంది. పెద్దహాలులో

"ఆమె. రామయ్య అనే రైతు కూతురు నిర్మల బి. య్యే" అన్నాడు బాబీ.

"జమిందారుగారింటికొచ్చిందికాబోలు" అన్నాడు రాజు.

"అబ్బే వాళ్లిల్లే. జమీందారు ఇల్లు సెట్టు ఇంకా చిన్నది" అన్నాడు బాబీ.

"మరిబీదరైతుకి అంతపెద్దఇల్లుంటుందా?" అన్నాడు రాజు.

"ఉష్" అంటూ రాజు మోచేయిగిల్లాడు కొలంబస్.

"ఏం ఎందుకుండరు. రైతులుమాత్రము మనుజులు కారా. వారికిమాత్రము మేడలు లేవా...సార్! దేశంలో ఇలాంటిభావాలు ఉన్నంతకాలం ఈ దేశం బాగుపడదు" అన్నాడు బాబీ. ఇంకోక్షణం ఆగాక 'అసలింకోటిలెండి. ఇది ఫస్టుసెట్. అందుకని బెస్టుసెట్ వేయించారు. అవేళ షూటింగ్ కి జెమిందారు రోలువేసేఆయనరాలేదు. అందుకని ఈ సెట్‌ని పేదరైతురామయ్యఇల్లులాగా వాడుకున్నారు, అఫ్‌కోర్సు తరవాత కొంచెం మనకి ట్రబులొచ్చిందనుకోండి. డిస్ట్రిబ్యూటర్స్ వేళకిడబ్బుపంపలేదు. అంతలోనే హీరోయిను, హీరో ఇద్దరూ కాల్షీటు ఇచ్చారు. వరసగా త్రీడేసు. ఆమాడు రోజులూ వాడుకోపోతే, మళ్లీ మూణ్ణెల్లదాకా కలిసిరారు. అందుకని నూతుక్కంలో మోతుంగా చిన్నసెట్టు వేయించేశారు. జెమిందారు ఇంటికి, అంటే కొత్త డబ్బు జాగర్తగా వాడే జమీందారన్నమాట. ఇంక ఆ బీదరైతు చూస్తే వాడి అంతస్తుకి తగని మూడంతస్తులమేడ సెట్‌మీద కాపరం ఉంటున్నాడుగదా మాడండి. ఎంత దుబారా మనిషో. ఈరోజున దేశంలో బీదవాళ్లే ఎక్కువడబ్బు కర్చుపెడుతున్నారు. ఓమూల ప్రణాళికకు పొదుపుచేసి మిగల్చండని ప్రభుత్వం గోలపెడుతూంటే వీళ్ళు ఇలా ఖర్చుపెట్టడం తగునా...అందుకే ఈ రెండు సెట్టింగులూ జూక్స్టాపోజుచేసి సిక్స్‌మినిట్ సాంగు పిక్చరైజ్ చేస్తాం. ప్రభోదం అన్నమాట. బీదరైతుల్లారా! మూడంతస్తుల మేడల కోసం డబ్బు దండుగచెయ్యకండి. కావలిస్తే ఈ పిక్చరులో జమీందారు కొంప, రైతు భవంతిమాసి బుద్ధితెచ్చుకోండి అని చెప్పి హిట్‌లు కొడతాం. ఆ పాట ఏరువాక సైపులో రాయిస్తున్నాంలెండి. హిట్ అవుతుంది. తెలిసిందా?"

"లేదుసార్ ఏమీ తెలీలేదు సాపు." అన్నాడు రాజు.


'ఒంటికి మంచిది. మరేంఫర్వాలేదు' అన్నాడు కొలంబస్.

అంతలోకే లైట్లువెలిగాయి.

'అరె సినిమా అయిపోయిందే. మనవేం చూళ్ళేదు. ఇంతచిన్నపిక్చరేంటి' అన్నాడు రాజు.

'సారీ, కబుర్లగొడవలో చూళ్ళేదు. ఆపరేటరు నాలుగురీళ్ళు తీసేశాడు కాబోలు. మళ్ళీ వేయిద్దాం ఉండండి" అన్నాడు బాబీ.

(సశేషం) ★

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి



"శ్రీరాజా! అదీసంగతి. అంచేత కిందటి వారం పన్నెండోపేజీలోపడ్డ తెలివి తేటలు నీ దగ్గరున్నాయా? ఆ కథలో వాళ్ళలా నువ్వు అటువంటి సమస్యను అలా ఎదుర్కొనగలవా?" అన్నాడు కొలంబస్, గంభీరంగా అటూఇటూ చూసి.

"ఇంకా అన్ని లేవుసార్" అన్నాడు రాజు విచారపడిపోతూ.

"అయితే యూస్‌లెస్ లాభంలేదు" అన్నాడు కొలంబస్.

"అదేమిటిసార్. మొదట్లోనే లాభం లేదనేస్తే ఎలాగండి."

"రైటే ననుకో. ఓపిక్చరు ఫ్లాపుఅయి దెబ్బతింటేనేగాని, అనకూడదు. అదినీ అయిడియాలే." అన్నాడు కొలంబసు.

"జ్ఞానుగానిసార్. అడగడం మర్చిపోయాను. ఇప్పుడు మనంచూసిన పిక్చరు పేరేమిటిసార్?"

"బ్రదర్! ఇది బావులేదు. ఒక్క డైలాగులో రెండుసార్లు 'సార్'లు వాడేవు. నువ్వెందుకు పనికొస్తావు."

"నేనాండి!" అని ఉత్సాహంతో లేచిపోయాడు రాజు "నేను హీరో, హీరోయను, రేలంగి, రంగారావు, తంగవేలు, వేదముల, గుమ్మడి, పెరుమాళ్ళు, లాంటివి, సూర్యకాంతం, వంగరలగా నటించబడును. ఇంకా డ్యూయెట్లు పాడి, రాసి పెట్టబడగలను. డైలాగులు లేనిరోజు ఇచ్చి నా ముఖం నిండా ఫీలింగులు పెట్టేసి అమోఘముగా నటించిపెట్టబడును."

"హోల్డాన్ హీరో...ఎరక్క అన్నానయ్యా. ఆ మాట' అని విసుక్కున్నాడు కొలంబస్.

రాజుమనసు చివుక్కుమంది. నొచ్చుకున్నాడు. కాస్సేపాగి, నవ్వుటవభినయించి, 'అయితే ఈపిక్చరు పేరు చెప్పారు గాదు' అన్నాడు వినయంగా.

కొలంబస్‌కు జాలేసింది.

తారకమంత్రం ఉపదేశిస్తున్న సన్యాసిలా మందహాసంచేసి, వాత్సల్యంతో రాజు వీపు తట్టాడు.

"నాయనా రాజా. ఎంతఅమాయకుండవు ...ఆలకించు. మనం దేముళ్ళని రాముడనీ, కృష్ణుడనీ, అల్లాఅనీ, ఇల్లాఅనీ పిలుచుకుంటాం. పేరు వేరుగాని, దేముళ్ళందరు లేరు. ఈశ్వరుడొక్కడే. అతనికి అనేక రూపాలు. అనేక నామాలు. అతను మన సినిమాల్లాగే ఆదిమధ్యాంతరహితుడు. నాయనా రాజా! మన సినిమాలలో ఈ ఈశ్వరదర్శన రహస్యం దాంకుని ఉందన్నమాట. ఇది సరిగ్గా అంతే. "సుబ్బలక్ష్మి" అంటావు ఓ సినిమాని. "నూరజ్" అంటావుమరోదాన్ని. 'మరోజన ధూళి' అంటావు ఒక పోషలని. అలాగే బంగారుపువ్వు, వెండిబండి, అట్టబుట్ట, చెక్క చెక్క. ఇలా సవాలక్ష పేర్లు. కాని, సినిమాలోకి అవన్నీ ఒకటేగదా. వాటికి భాషా ప్రాంతం అనే భేదాలు లేవుగదా. నిన్నా రేపూ అనే తేడాలు లేవుగదా. మొదలూ తుదీ, తలా తోకా అనే పట్టింపులు లేవుగదా. నువ్వు ఓ పిక్చరు మాటినీ ఆట చూస్తావు. రెండో ఆట ఇంకో చోట చూడు. మాటినీ ఆటలో ఆఖరిసీనుతో ఇది మొదలవుతుంది. దాని మొదటిసీనుతో అఖ చేస్తారు. బాలురకిన్నీ సుఖపడితే అయిదేళ్ళ [illegible]. మధ్యమధ్య బాలురకి [illegible] పదన్నీ. ఇంకో రెండురీళ్ళలో కథ అవుతేసి, ఇవాన్న కలిపి వదిలిపెట్టేస్తారు. ఇంతేగదా. నాయనా." అన్నాడు కొలంబస్.

'ఇంతే వివరంటండి. [illegible] పొర్లను ఇవ్వకుండా [illegible] డైలాగు మాట్లాడారు' అన్నాడు రాజు వినయంగా.

"సరిగ్గా ఇంతే బ్రదర్. ఎడిటింగ్ అంటే ఇదే. నీవు ఉండనుకుంటున్న పొర్లను పిక్చరు విడుదలయేదాకా ఉండని గారంటీ లేదు. సినిమాలో, నీ నూరు గుర్తుకు [illegible]







## విక్రమార్కుడి మార్కు సింహాసనం

ఎవడో కొట్టాడనుకో. ఎవరో పెద్ద స్టార్ నీ తాలూకు బాధను క్లోజప్‌లో నటిస్తాడు. నిన్నెవడో తిట్టాడనుకో పెద్ద వాళ్ళెవరో కోపం నటిస్తారు. ఆఖరికి నీ కాలు జారిందనుకో. నీ బదులు ఇంకెవరో పడతారు. వీటినే 'ఫిట్టింగులు' అనబడును లే. ఇందాక అడిగావుగా అందుకు చెప్పాను. అలా కోడిలా చూడకు వాకిని—" అన్నాడు కొలంబస్.

రాజు, భయపడ్డకోడిలా చూస్తున్నమాట నిజమే. కాని, ఆ చూపుల చివర కొలంబస్ లేడు. అవి అతన్ని దాటిపోయాయి, మాంత్రికప్పాల ఘట్టంలోఉన్న కారెక్టర్ యాక్టర్ లా రాజు నిర్వికారవదనుడై, నిశ్చేష్టుడై, నిర్విణ్ణుడై చూస్తున్నాడు. (సశేషం)

## పిల్లలకోసం ప్రదర్శన మందిరం

(3-వ పేజీ తరువాయి)


వం చేశారు.

మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం బాల చలన-చిత్ర సంఘం తరఫున మాట్లాడుతూ పెద్దవాళ్ళకోసం తీసిన సినిమాల్ని పిల్లలుచూసి చెడిపోతున్నారనీ, పిల్లలకోసం సినిమాలు తీసి చూపించకుండా పెద్దల సినిమాలు చూడవద్దని చెబితే ఎవరూ మానరనీ, అందుకే పిల్లలచిత్రాల ఆవశ్యకత ఎంతైనా ఉందనీ చెప్పారు. పిల్లల చిత్రనిర్మాణ, ప్రదర్శనలకోసంగాను, అఖిల భారత స్థాయిలోను, రాష్ట్రస్థాయిలోనూ సంఘా లేర్పడి పనిచేస్తున్నాయనీ, ఈ సంఘాలు తీసిన చిత్రాలను, విదేశాలలో తయారైన బాలచిత్రాలనూ ఈ భవనంలో ప్రదర్శిస్తామనీ ఆయన చెప్పారు.

సభకి అన్ని పాఠశాలలనుంచీ పిల్లలు అసంఖ్యాకంగా వచ్చి మంత్రిగారి మాటలు శ్రద్ధగా విన్నారు. "జలదీప్" (లైట్‌హౌస్) అనే ఒకచిత్రము ప్రదర్శించారు.

తాత్కాలిక గవర్నరు శ్రీ రాజమన్నారు, ప్రభుత్వాధికారులు, సినిమా కళాకారులు, న్యాయమూర్తులు, పురప్రముఖులు, పిల్లల తల్లి దండ్రులూ అనేకులు సభకుహాజరయ్యారు.

★




# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

భయపడ్డ కోడిలా ఉన్న రాజు తాలూకు చూపుల చివర, ఆశ్చర్యపడ్డ కోడిలా ఉన్న కోటయ్య అనే శాల్తీ నించునిఉంది.

రాజు వాటంచూడగా కోటయ్యకు కోపంవచ్చింది. "ఏందది అట్టా చూస్తా. నాకేం నెత్తిన కొమ్ములు మొల్చినయ్యా?" అన్నాడు విసురుగా.

'యస్సార్. మరేండి ...రెండు...రెండున్నాయి' అన్నాడు రాజు కొంచెం జంకుతూనే.

కొలంబస్ బుర్ర గబగబ పనిచేసింది. కొద్దినిముషాలలోనే, తన వెనక ఎవరో ఉన్నట్టు పసిగట్టేసింది. తక్షణం అతని తల వెనక్కి తిరిగింది. నోరు, అరె! అంది.

"ఏంది గురూ. నువ్వూ అరె అంటావు?" అన్నాడు కోటయ్య ఆశ్చర్యపడబోయి కుర్చీని పట్టుకుంటూ:

"యస్ బ్రదర్ ...నీ ఉత్తమాంగం ఉపరి తలాన, పొగరెత్తిన గిత్తలయొక్క శృంగ ద్వయం—"

"ఈ యెదవేసాలన్నీ మీ బావదగ్గిరెయ్యి. డైలాగులన్నా రాయిస్తాడు పిచ్చరికి." అన్నాడు కోటయ్య నవ్వుతూ.

"లేదు బ్రదర్. నిజం. నీ నెత్తిన కొమ్ములు మొలిచాయి" అన్నాడు కొలంబస్.

ఇంక నమ్మకుండా ఉండలేక, తలతడిమి చూసుకున్నాడు కోటయ్య. ఎడా పెడా చెరో కొమ్ము తగిలాయి.

"హారినీ! అయిడియా వచ్చి గంటేనా కాలేదు; చేతికి వంకేనా అందలేదు-అప్పుడే కొమ్ములొచ్చేశాయి...వాట్ !" అని స్వగతంలో ఆశ్చర్యపోతున్నాడు కోటయ్య.

రాజూ, కొలంబస్ మాటాడలేదు.

ఇంక లాభంలేదని కోటయ్యే అందుకున్నాడు. "గురూ! నాదగ్గిర బ్రహ్మాండమైన అవిడియాఉంది. మీదగ్గిర డబ్బెంతుంది?" అన్నాడు.

'ఏం లేదు.'

'ధా. ఎక్కడి మనిషివయ్యా. సరే. నా అవిడియా చెప్పేస్తాగాని. వీరెవరు?"

"వేరు?"

'వీరే.'

'వీరా. వీరు మావాళ్ళే.'

"అంటే? ఏ గ్రూపూ?"

'నీకెందుకూ?...నా గ్రూపేలే.'

'నా గ్రూపా!' అన్నాడు కోటయ్య ఆశ్చర్యంగా.

'నీ గ్రూపు కాదోయ్! నా గ్రూపు' అని స్పష్టపరచాడు కొలంబస్.

"అదేగురూ! నా గ్రూపా అంటా."

'అరె. మళ్ళీ అదేమాటా. నా గ్రూపు అని చెబుతూంటే నీక్కాదు."

'ఏమో బాబూ, నీమాటలు నాకు తెలీటంలే. అంతా కంఫ్యూషన్‌గా ఉంది...ఏదైతేనేం గాని, మనసువిప్పి మాటాడచ్చా?"

కొలంబస్ ఉలిక్కిపడ్డాడు. "నాకు అర్జంటు పనుంది బ్రదర్. ఊరికి నేవచ్చాను."

'నాకూడా పనుంది. ఇహ ఉన్నదంతా పనే. కబుర్లకి తీరికెక్కడ. పెద్ద బిజినెస్ పెట్టబోతున్నా తెలుసా?'

'తెలీదు' అన్నాడు కొలంబస్ ముక్తసరిగా.

'అదగదీ. అట్టాదారికిరా. ఎట్టాతెలుస్తుంది. అవిడియా పుట్టి ఇంకా గంటన్నా కాలేదు. ఇపుడే ప్రాసెసింగు చేసి—'

'సింగెవరు. సార్' అన్నాడు రాజు కుతూహలం ఆపుకోలేక.

'ఈ భగవాన్లెవరోయ్' అన్నాడు కోటయ్య విసుగ్గా.

'ఆయనపేరు వి. రాజ్. హీరో వెయ్యబోతున్నాడు.'

'ఎందులో సార్' అని అడిగాడు రాజు మళ్ళీ కుతూహలం పటలేక.

'బ్రదర్! నీకు ఈ సీనులో పోర్షనోలేదు. అంచేత అడ్డురాకు నీ చవట ప్రశ్నలతో. ఊరికే మొహంమీద ఫీలింగు పెట్టి రియాక్షను చేస్తూ ఉండు. అంతే' అని మందలించాడు కొలంబస్.

గ్రూపుసీనులో ఓవరాక్షన్ చేసి చీవాట్లు తిన్న చిన్న నటుడిలా చిన్నబుచ్చుకున్నాడు రాజు. అయినా, ఉత్సాహంతోనే వినసాగాడు.

'అంచేత. అదీసంగతి గురూ. అవిడియా ఇందాకనే వచ్చింది. పేద్దస్కీములే. అలిండియా ప్లాను. ఇంక పెద్ద పెద్ద స్టార్లతో పిక్చర్లు తియ్యడం కష్టంకాదు. కాల్‌షీట్‌కి వాళ్ళొచ్చారు వీళ్ళు రాలేదన్న తెంగ ఉండదు. ఎట్టా చెప్పనా?' అన్నాడు కోటయ్య.

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

"తండ్రీ! వద్దంటే వదిలిపెడతావు గనకనా?... కాస్త త్వరగా తెమిలిస్తే అటు ఏడు, ఇటు ఏడూ మొత్తం 14 తరాలవాళ్ళు తరిస్తారు. కానీ. వన్ టూ..."

"ఏం లేదు. సింపుల్. ఇపుడు ఇండియాలో పెద్దస్టార్లగిరాకీ ఎక్కువగా ఉందిగదా. పెద్ద స్టార్లని బుక్ చేసుకుంటే, వాళ్ళు వేళకి రాకటం లేదని అందరూ గోలపెడుతున్నారు గదా. నా అయిడియా ఏమిటంటే –"

"మహాప్రభో. నీ అయిడియా ఏమిటి అని నేను అసలు అనలేదు. అయినా నువ్వే చెబుతున్నావు. అయినా మళ్ళీ ఏమిటంటే అంటే – ఏమిటీ అంటా" అన్నాడు కొలంబస్.

"ఏం లేదు. సింపుల్. నేనో సిండికేటు పెడతాను. ఫలానా పిక్చరు అని లేకుండా, ఊరికే నే స్టార్లని బుక్ చేసివెయ్యడం. వాళ్లు వచ్చినపుడల్లా ప్రేమఘట్టాలూ, పోట్లాటలూ, ఏడుపుసీనులూ, డ్యూఎట్లూ, డాన్సులూ, క్లయిమాక్సుసీనులూ, తరమడాలూ, దొరకడాలూ ఇలాటివన్నీ షూటింగ్ చేసేసి అట్టే పెట్టేసుకోడం. అందరివీ అన్న మాట. అంజలీ నాగెశ్వరావు, అంజలీ రామారావు, సావిత్రీ నాగేశ్వరావు, సావిత్రి రామారావు, సావిత్రి జగ్గయ్య, మళ్ళీ నేమో జానకీ, రామారావు, జానకి నాగేశ్వరావు, దిలీఫ్, మధుబాల, దిలీప్ నూతన్, దిలిప్ అంజలీదేవి, దేవానంద్ కృష్ణకుమారి, అశోక్ కుమార్ సావిత్రి, కిశోర్ కుమార్ ఎం. ఎస్. రాజం, శివాజీగణేశన్ మీనాకుమారి, జెమినీగణేశన్ పరీన్ ఇలా రకరకాల జోడీలతో ఒకొక్క కథలో వచ్చే అన్నిరకాల సీనులూ తీసెయ్యడం. ఆనక, రేలంగి, తంగవేలు, ఆగా, జానీవాకర్ వీళ్ళందరితోనూ రకరకాల కామెడీ సీనులు తీసెయ్యడం. ఎవరేనా ప్రొడ్యూసరు సినిమా తియ్యాలనుకో మనదగ్గిరికి రావాలన్న మాట. 'సార్! ఎన్. టి. రామారావు, మీనాకుమారి, సుచిత్ర సేన్, రేలంగి, అంగముత్తు, తంగవేలు, సురభిబాలసరస్వతి, రంగారావు, పృథ్వీరాజ్ కపూర్, నటీనటులుగా ఒకచిత్రము నిర్మించబోతున్నాము"అని మనని అడుగుతాడనమాట. వో! యెస్సార్! అని చెప్పి, మనం ప్రేమ సీనులు, నవ్వేవి, నవ్వించేవి, ఏడిచేవి, ఏడిపించేవి, కొట్టేవి, కొట్టుకునేవి ఇలాగ రకమునకు రెండుమూడు సీనులచొప్పున తీసిఇచ్చి, కావలసినవి వాడుకుని మిగతావి ఇచ్చెయ్యండిసార్ అంటాము. అపుడుఆప్రొడ్యూసరు ఒకఎడిటర్ చేత అవన్నీ కథలాగా పేర్పింపించి వాటికి డైలాగులూ అవీ రాయించుకుని, పేరుపెటిపిక్చరురిలీజుచేసెయ్యొచ్చు. ఇంకోటిసార్. ఇపుడు మనం ఇవన్నీ తియ్యడానికి డబ్బుచాలా కావాలికదా. అందుకని ముందరకొంచెం తెచ్చి, పాతపిక్చర్లు కొనేద్దాం. అవన్నీ కత్తిరించేసి, సీనులవారీగా వేరుచేసి, చక్కగా లైబ్రరీలా పేర్చిపెట్టుకుని బిజినెస్సు మొదలుపెటొచ్చు. పాతవాటిలో డూయెట్ పాటలసీను లుంటాయనుకోండి. అక్కడ రెండుచరణాలకి మధ్యన ఆర్కెస్ట్రావిచప్పుడు ఉంటుందేం? అప్పుడు, ఆకాశం, పూలకుండీలు, కలవపువ్వులూ అవీ చూపిస్తారుగా. పెద్దపెద్ద డైలాగులు రాయించుకున్న వాళ్ళు, ఈసీనులలో పాటలుతీసేసి, డైలాగులు అమర్చుకోవచ్చు చక్కగా. ఇలా కొన్నాళ్ళయ్యేసరికి మనసిండికేటునికి, హాలీవుడ్ లోనూ, లండన్ లోనూ కొలంబోలోనుకూడా బ్రాంచీలు పెట్టేయ్యొచ్చును. దానికి కోటయ్యా అండ్,—సార్. మీ పేరేమిటి మర్చిపోయాను?"

'నా పేరు-నా పేరు కొలంబస్' అన్నాడు కొలంబస్ ఎందుకేనా మంచిదని.

'రెట్-కోటయ్య అండ్ కొలంబస్ పిక్చర్స్ సిండికేటు అని బోర్డులు రాయించెయ్యొచ్చు...అన్నట్టు మరే. మర్చిపోయాను. బోర్డులు రాయించాలికదూ. అరెంట్. యమర్జెంట్. ఒక ఐదువందలు ఉంటే ఇవ్వండి. ముందర బోర్డులు రాయించేస్తాను. ఆనక మనం కాంట్రాక్టులు రాసుకోవచ్చు."

"అక్కర్లేదు" అన్నాడు కొలంబస్ గంభీరంగా.

"వాట్!" అని చట్టవిరిగేలా ఆశ్చర్యపడ్డాడు కోటయ్య. 'కాంట్రాక్టు అక్కర్లేదంటారా. నామీద అంత దారుణమైన నమ్మకం ఉందన్నమాట. మీరు చాలా గొప్పవారు సార్. సర్లెండి అలాగే కాంట్రాక్టులు రాసుకోవద్దు. ఆరువందలు ఇవ్వండి. కంపెనీ బోర్డులు రాయిస్తాను.'

'అక్కర్లేదు' అన్నాడు కొలంబస్.

'ఏమిటీ? బోర్డులుకూడా వద్దంటారా. పబ్లిసిటి చాలా ముఖ్యంఅండీ...అయినా మీరే రైటు...అంత ఖర్చెందుకు. నాలుగు వందలయాభై ఇవ్వండి.'

'లేవు' అన్నాడు కొలంబస్.

"ఆ? ఏమిటి?"

"ఇవ్వను."

"సార్...మీరు ఏదో ఒక మాట చెప్పండి. పాలిటిషియన్ లా ప్రశ్నకి రెండేసి జవాబులిస్తే ఎట్టా? లేదా? ఇవ్వరా?" అన్నాడు కోటయ్య శాంతంగా.

"లేదు; ఉన్నా యివ్వను."

"పోదురూ బడాయి. అయితే ఓ పని చేదాం. ఈ అయిడియా లేదూ ఈ బ్రహ్మాండమైన అవిడియా-దీన్ని హోల్ సేల్ గా నెగటివ్ రైట్స్ తో సహా మీకు అమ్మేస్తాను. జస్ట్ నాలుగువందలపాతిక ఇవ్వండి. మద్రాస్ సిటీ మటుకు నాది." అన్నాడు కోటయ్య తెగించి.

"అదేంకుదరదు" అన్నాడు కొలంబస్.

"పోనెండి. సిటీ రైట్సు కూడా తీసుకుని ఆ డబ్బిటు పారెయ్యండి."

"లాభం లేదు బ్రదర్" అన్నాడు కొలంబస్.

"లాభం బోల్డుంటుందండి. దారుణంగా లాభం వస్తుంది. మీరు ఇన్ కంటాక్స్ వాళ్ళ కోసం ప్రత్యేకం ఒక ఉపాయాల డిపార్టుమెంటు పెట్టాల్సి వస్తుందన్నమాట."

"అదేదో నువ్వే పెట్టు. పెడితే, అందులో మా బావమరిదొకడున్నాడు చదువు సంధ్యా లేకుండా అడ్డగాడిదలా తిరుగుతున్నాడు. వాడి కేదేనా ఉద్యోగం ఇయ్యి" అన్నాడు కొలంబస్.

"అంతమాటనకు బ్రదర్! నాకు నీమీద ఎంతో ప్రేమ. నీకు ఎలా ఉపకారం చేదామా అని పొద్దుట్నించి ఆలోచిస్తున్నాను. దీన్ని కాదనకు, నాలుగొందలొద్దుగాని ఒక హండ్రెడ్—కనీసం 75 ఉంటే ఇచ్చేయి. బ్లాక్ లో పాతిక. రెండూ రొక్కంగా ఇచ్చేయి. అవిడియానీ నీకు ఇచ్చేస్తాను" అన్నాడు కోటయ్య.

"హండ్రెడ్ కాదు. అరణాలు కూడా ఇవ్వను" అన్నాడు కొలంబస్.

"ఎక్కడి మనిషివయ్యా ప్రాణం తీసేస్తున్నావు. సరే వేడా అర్ధణా పారెయ్యి కాఫితాగిపోతాను" అన్నాడు కోటయ్య కోపంగా.

కొలంబస్ మాటాడకుండా, కోటయ్య జేబు తడిమి, ఓ సిగరెట్ తీసుకుని, లేచి 'వెళ్ళోస్తా బ్రదర్' అన్నాడు.

* * *

"రాజా విన్నావా వాడి ఊహ. ఎలా ఉంది కథ" అన్నాడు కొలంబస్ ఇవతల కొస్తూనే.

"బ్రహ్మాండంగా ఉండండి. మీరు కొనెయ్యాలిసింది." అన్నాడు రాజు సంభ్రమంలోంచి కోలుకొని.

"నీకిలాంటి అయిడియాలు వస్తాయా?" అన్నాడు కొలంబస్.

"అబ్బే. మన కెక్కడ వస్తాయండి".

"అయితే లాభం లేదు. యూజ్ లెస్" అన్నాడు కొలంబస్.

(పై వారం మరోకథ)



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

**ఎస్. పార్థసారథి**

రాజా ఆలోచనలో పడిపోయాడు. కొలంబస్ అతని భుజంతట్టి లేవదీశాడు. లేస్తూనే కళ్ళు నులుపుకుని "సారీ" అన్నాడు రాజా.

'ఏం గిరాకీ, ఏమిటంత దీర్ఘాలోచన?' అన్నాడు కొలంబస్.

'అట్టే ఆలోచన కాదు. అది మనకసలు అలవాటు లేదు. మీరే ఏదో చెప్తానన్నారుగా. పై వారం మరో కథని.'

'ఆముక్క నేననందే. పొసార్ది కొబోలు. వాడేనా పొరబాటున మరోవారం పై కథ అనబోయి, పైవారం మరో కథ అన్నాడు గావును. ఔను గాని—'

చూస్తూ ఉండగా రాజా బిర్రబిగుసుకు పోయాడు. తెలుగు సినిమాలో కష్టాలు భరిస్తూ, చీవాట్ల డైలాగులు వింటున్న మంచి పాత్రలా ముక్కుపుటాలు పూరించాడు. మోర పైకెత్తాడు. ఆనక ఊపిరి బిగబట్టాడు. లాంగ్ షాట్ లోంచి చూస్తే రవివర్మ విశ్వామిత్రుడి ఫక్కీలో తయారయ్యాడు.

అదేం అలా అయి పోతున్నావు? ఫట్లా ప్రాయా?" అన్నాడు కొలంబస్. రాజా మాట్లాడలేదు. తక్షణం, సూక్ష్మబుద్ధి కొలంబస్ క్షణంలో నలువంకలా పరకాయించి, పాతిక మూపైగజాల దూరాన మేనక ఉందని పసిగట్టేశాడు.

ఆ మేనక, ఫుల్ కాస్ట్యూమ్‌లో ఉంది. ఏ పిక్చర్ లోదో తెలీదుగాని, జనరల్ అప్సరస అనుకుంటే, ఇబ్బంది లేదు.

కొలంబస్, ఆప్యాయంగా. ఆమెవంక చూసి చిరునవ్వు విసిరాడు. మేనక రుసరుసలాడి, "నువ్వుకాదు నీ పక్కవాడిని ఇటు చూడమను" అన్న భావానికి అభినయం పట్టింది.

'ఏడా' అని ప్రతిసంజ్ఞ చేశాడు కొలంబస్.

ఔను మరే అంది మేనక తల.

'విన్నుట' అన్నాడు కొలంబస్ రాజా వంక చూసి. నిన్నే అన్నాడు ఇంకో క్షణం ఆగి;

'నీ దుంపతెగ! అసాధ్యుడిలా ఉన్నావే. ఊళ్ళోదిగి 24 గంటలన్నా కాలేదుగాని, అప్పుడే పిల్లని పటడం, విడవటం, బడాయి పోడందాకా వచ్చేశావే. ఓ దుష్యంతుడా! భరతుడు కనబడడేల?" అన్నాడు ఆనక.

'గురూ' అన్నాడు రాజా ఆపాదమస్తకం తలత్ మహమద్ కంఠంలా వణికిపోతూ.

'మలేరియావా?' అన్నాడు కొలంబస్.

'కాదు. లక్ష్మన్నరసు. ఎగస్ట్రా. షి ఈజ్ వాంటింగ్ టు హీరోయిన్ మీ. అంచేత డోంటు సీ. అటువేపు చూడకండి." అని ప్రాధేయపడ్డాడు రాజా.

కొలంబస్ దూరానఉన్న మేనక, లేక శకుంతలవేపు చూశాడు; రాజాని క్లోజప్‌లో పరిశీలించాడు. 'హారి పిడుగా. మొత్తానికి కథకుడివే. సినిమాకథంత పని చేశావు, అన్నాడు ఉత్సాహంగా.

'నో సార్. కథకుడుకాదండి నేను. ఆయామ్ వాంటింగ్ టు హీరో—"

'సర్లేవయ్యా. నిన్ను బెల్లించి ఇపుడెవడూ రైటరుగా బుక్ చేసెయ్యడులే. గ్రంథసాంగుడి వేనూ అంటున్నా.'

'గ్రంథసాంగ్సు ఎప్పుడూ రాయలేదండి. రాయగలననుకోండి.'

'భేష్ అలాగే. ఇప్పటికీచర్చనిక్కడ వదిలెయ్యి. ఆ అమ్మడెవరో పిలుస్తోందిగాని వెళ్ళి మాట్లాడు.'

'నోనోనోనో. ఇపుడొద్దండి డేంజర్. ఆ అమ్మాయి మంచి పిల్లే. కాని, పాపం నాతో హీరోయిను వేస్తానంటుంది. నేను చూస్తే పాపం—ముందరే ఇంత చిన్నవాళ్ళని ఎలా ఎంకరేజిచేస్తాను? ఆయామే హీరో ఆఫ్ సిక్స్ డ్రామాస్. భయపడుతుందికదా. స్టార్ వాల్యూకూడా లేదు. ముందర ఏ అంజలీ, సావిత్రీ, వైజయంతిమాలా వాళ్ళతోనో నాలుగైదు పిక్చర్లువేశాక 'చూస్తానన్నాను. లక్షున్నరసు ఇపుడే వెయ్యమంటుంది. యూ నోన్‌లీ సెల్మీ. మీరే చెప్పండి వాటు. హకాకనైయేబుల్. నేనెలా—"

"నా మాటవిని నువ్వు మీ ఊరి డేరా హాలులో ట్రాన్స్లేటరుగా చేరిపోరాదు?" అన్నాడు కొలంబస్. సిగరెట్ ముట్టిస్తూ.

"నో సార్. కాదండి."

'స్టాప్-ఆగు-ఆ పిల్ల సంగతి చూస్తావా లేదా? నేనే చూద్దునుగాని, కొంచెం భయంగా ఉంది. ఆ స్టుడియో కంకణాలతో కొడుతుందని...అవి పాడైపోతాయిగదా. అందుకు.'

'డోంటంటే డోంటేనండి.మనతోటకటే మాట. మనం ఇట్నుంచిలా పోదాంరాండి' అన్నాడు రాజా వెనక్కు తిరిగి కొలంబస్ చెయ్యిపట్టుకు లాగుతూ.

* * *

"పిలుత్తూంటే నీగ్గాదు? యాడకి లగెత్తుండావ్" అని కంచుగంట మోగింది రాజా చెవుల్లో.

జంకుతూనే వెనక్కి తిరిగాడు రాజా. 'దటీజ్ నాట్. అదికాదు నర్సూ' అంటూ సంజాయిషీ ఆరంభించాడు. దగ్గిరకొచ్చేసింది గదా అని.

"ఇదిగో బుల్లోడా! అలాటిఎంగిలికూతలు కుయిమోక నాకాడ. అడిగిందానికి జవా

(46- వ పేజీ చూడండి)

## బలే సోదరులు

అదీ బలంగా విరుచుకపడింది. పలక మీద బర్ బరా—బర్ బరా—వంద పిచ్చిగీతలు గీసేసింది.

దీనితో పలక మరింత విజృంభించింది. ఒకటే టిక్కు టిక్కు టిక్కు టిక్కు టెక్కు టెక్కున పలకపుల్లను తుక్కు తుక్కు క్రింద చిదగ్గొట్టేసింది.

పలకపుల్ల మాత్రం ఊరుకుంటుందా...ఒకటే పిచ్చిగీతలు...బర్ బరా...బర్ బరా సుద్ద పులిమినట్లు పలకనిండా పులిమేసింది.

పాపం పలక ఒకటే పిచ్చి గీతలతో పూర్తిగా మొద్దుబారిపోయింది.

పాపం పలకపుల్ల ఎందుకూ పనికి రాకుండా చిన్ని చిన్ని ముక్కముక్కలైపోయింది.

పలక మీద వ్రాయాలంటే ఏమీ కనిపించదు.

పలకపుల్ల పట్టుకుందామంటే చేతికి దొరకదు.

ఇదంతా చూసి ప్రక్కనే ఉన్న పుస్తకం చాల విచారపడింది.

'అయ్యో మీ రిద్దఱూ సోదరులు కదా...ఎందు కిలా కీచులాడుకుంటారు. పనికిమాలిన కజ్జాలతో పాడైపోతారు. ఒకరిమీద ఒకరు ఆధారపడిన మీరు ఇలా దెబ్బలాడుకోవడంవల్ల చూశారా ఎలా చెడిపోయారో...మీరు కలసి మెలసి ఉంటేనే రాణిస్తారు. లేకపోతే మరణిస్తారు.పోరునష్టం...పొందులాభం' అందీ.

పాపం పలకా, పలకపుల్లా ఈ మాటలు వినగానే ఎలా సిగ్గుపడిపోయారో ఏం చెప్పను! ★

## ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

(12-వ పేజీ తరువాయి)

బియ్యి. గంటనించి జెబ్బ లాడిపొయ్యేలా పిలత్తావుంటే, పల్లకుంటా వేందీఅంట" అంది నరసు దమాయింపుగా.

రాజుకి ముచ్చెమటలూ పోసేశాయి. అల్లంతదూరాన అంజలీదేవి, నాగేశ్వర్రావూ రేలంగి ఇంకా ఎవరెవరో వేషాల్లో నడిచి వెళ్తున్నారు. ఆటోగ్రాఫుల పుస్తకం ఉంటే, అందరిసంతకాలూ సంపాయించేదుంగదా అనుకున్నాడు. అంతలో గుండె గుభేలుమంది. వాళ్లు ఇటే చూస్తున్నట్టున్నారు.

'అయ్య బాబోయ్ ఇంకేమేనాఉందా. వాళ్ళు మానిసిగుర్తు పట్టేస్తే'--అనుకున్నాడు.

మరో స్టుడియోలోంచి సావిత్రి, ఎన్. టి. రామారావూ వస్తున్నారు.

ఓరిబాబోయ్ వీళ్లిటూ, వాళ్లటూ. ఎలాగా! లక్ష్మి నరసో, తనో ఇద్దరూనో అమాంతం మాయమైపోతే బాగుండునని ఆశపడ్డాడు రాజు. కాని ఆ సదుపాయం జరిగేలా కనబడలేదు. తెర వేలుపులు ఎడనించీ పెడనించీ దగ్గరికొచ్చేస్తున్నారు. రాజుకి ఉపాయంతోచలేదు. కోలంబస్, కిరాతార్జునీయంలో వరాహంలా - ఇతడికి రెండు తలలా? అనిపించేటంత వేగంగా ఇటూ అటూ, అటూ ఇటూచూస్తు ఆ గ్రూపుకీ ఈ గ్రూపుకీ నమస్తేలు విసుర్తున్నాడు, ఏ ఒకటేనా తగలకపోతుందా అని.

రాజుకి మతిపోతోంది. 'కైమాక్సినులో బ్యాంక్ గ్రౌండ్ మ్యూజిక్కులా' చెవులు హోరుమంటున్నాయి. "ఇంకేముంది. అంజలీ, సావిత్రీవాళ్ళూ నన్ను ఇక్కడ--ఇలా ఈ ఎగస్ట్రాతో చూసేస్తే, తరవాత హీరోయిను వెయ్యనంటారు. వాళ్లు హీరోయను వెయ్యకపోతే నేను ఎన్ని హీరోగోళ్లు వేసి ఏంలాభం మనసా?" అనుకొన్నాడు. అందుకని తక్షణం రంగు పిరాయించేశాడు.

'హు ఆర్ యూ—లక్ష్మి నరసూ? వాటీజ్ యువర్ నేమ్? నీపేరేమిటి?' అన్నాడు వీలైనంత గట్టిగా, గంభీరంగా చుట్టుపక్కల అందర్నీ ఆశ్చర్యపరచేటంత బెట్టుగా.

'ఎందీ?...ఏంది. నీపేరేటా ... వారినీ. బతేవోడివే—నీ సిగ్గు సట్టుబండలుగాను' అంది నరసు విరగబడినవ్వుతూ'

'వాళ్ళు', వీళ్ల వంక చూడకుండానే ఇందాకా రాకుండానే పదిగజాల అవతల ఉన్న ద్వారంలోంచే అటే వెళ్లిపోయారు, తీరా.

కోలంబస్ కూడా స్థిమితపడి సర్దుకుని, అలవాటుప్రకారం టెక్కునటించి, వీళ్ళ లోకంలోకి వచ్చాడు.

రాగానే అతనికంటికి ఆనింది పంచకల్యాణి గుర్రంలాఉన్న లక్ష్మినరసు.

'సో! నీపేరు లక్ష్మినరసు అన్నమాట.' అన్నాడు చనువుగా.

'మాటా లేదు గీటా లేదు...నాపేరు ఏదో ఓటి. నాతోటి నీకేటిమద్దిన.' అంది నరసు రుసరుసలాడుతూ.

'ఓరబ్బో. గుర్రంకట్టెయ్‌మరి. ఎవరితో మాట్లాడుతున్నావ్ తెలుసా? ఆయామె ప్రొడ్యూసర్ని బ్రదరిల్లా' అన్నాడు కోలంబస్ కొంచెం కోపంగా.

'ఒస్సి...నాకు తెల్లేటి నీ బెదరిల్లాతనం. ఒగ్గేయి కోతలు ... అవునుగాని రాజా! మద్దినాల కూడుదిని నాతో సూటింగ్ కొత్తాన్నావు......అదే పోవడమా. ఇంకా తిన్నావాలేదా. ఇలాటోల్లతో తిరిగితే ఏటి లాబం. కూడా గుడ్డా' అంది.

'నన్ను మన్నించు నరసూ' అన్నాడు రాజు పాశ్చాత్తాపంతో కుమిలిపోతూ.

ఈలోగా కోలంబస్, ఇకిలించి, మెళ్లో ఒంటిపేట రోల్డుగోల్డు గొలుసు పొగ్గా మెలిపెట్టి తిప్పుకున్నాడు. బంగారపు ముందరిపన్ను, ఈ గొలుసూ రూపంలో ధైర్యసాహసాలను ప్రదర్శించి, జేబులోంచి పదిహేను రూపాయల వాక్స్వాతంత్ర్యాన్ని తీసి లెక్కవేసినట్టుచూసి, పాడిదగ్గుదగ్గి, నరసుకు దగిరగా జరిగి "అయితే లక్ష్మి ఇవాళ కాల్ షీటు ఎక్కడ? — అదే ఏ పిక్చర్లో" అన్నాడు ఆప్యాయంగా భుజంమీద చేయి వేయబోతూ.

రాజుకి అతనితరహా నచ్చలేదు. కాస్త మోహమాటం, కొంచెం భయం వేసినా తెగించి, 'యూసీ. కోలంబస్ గారూ. అయామ్-నేను, నేనూ నరసూ - ఆయి మీనూ-మీరలా ముట్టుకోకండి' అని నసుగుతున్నాడు.

నరసుకి అంతకన్నా నచ్చలేదు కోలంబస్ చొరవ. అందుకని, కోలంబస్ కుసంబంధించినంతవరకూ, రాజ్యాంగంలో వాక్స్వాతంత్ర్యానికి సంబంధించిన సెక్షను పావుగంటదాకా పనిచేయడానికి వీల్లేనంత పవర్ ఫుల్ గా పుర్రచేత్తో జవాబిచ్చి, "మాపిటేలకేనా కొంపచేరు" అని రాజునిపురమాయించి చరచర నడిచి వెళ్ళిపోయింది.

* * *

'చురుకుపాలు ఒక్కరవ్వ ఎక్కువున్నట్టుంది' అన్నాడు కోలంబస్ పావుగంట తరవాత తేరుకుని.

'యస్సార్' అన్నాడు రాజు దిగ్భ్రాంతుడై.

'ఏమి యస్సారు మీ బొంద? గూబగుయ్యిమంది సార్! పైపెచ్చు పరువుపోతేను. ఎవరెవరు చూశారో ఏమిటో' అన్నాడు కొలంబస్. చుట్టూ కలయజూసి.

'నో సార్' అన్నాడు రాజు కంగారుపడి.

కొలంబస్‌కి ఒళ్లు మండిపోయింది. 'షటప్' అన్నాడు దూకుడుగా.

'ఆల్ రైట్ సార్' అన్నాడు రాజు దిక్క మొహం పెట్టేసి.

ఒకనిముషం ఎవరూ మాట్లాడలేదు.

'కాఫీ తాగుదాం పద' అన్నాడు కొలంబస్.

కూలబడి మంచి నీళ్ళు తాగాక, 'ఇంతకీ ఆ అమ్మాయి ఎవరు మీ చుట్టాలా? అన్నాడు కొలంబస్.

రాజు మొహంలో చిన్న సైజుదీపం లాటిదేదో వెలిగి ఆరిపోయింది. ఆలోచించాడు. తటపటాయించాడు. చివరికి తెగించి 'ఔను సార్' అనేశాడు తలవంచుకుని ముసిముసి నవ్వులు నవ్వుతూ.

'ఏవిటలా సిగ్గుపడిపోతున్నావు. కొంపతీసి ప్రేమించావా ఏమిటి?' అన్నాడు కొలంబస్ ఉత్సాహంగా.

'ఔను సార్. యస్.' అనేసరికే, నవ్వు అతని పెదిమల పరిహద్దు దాటిపోయింది. బలవంతాన ఆపుకుంటున్నాడు. ఆనందాన్ని, ఉత్సాహాన్ని అదుపు చెయ్యలేక భుజాలు నానాఅవస్థా పడుతున్నాయి.

'అలా భుజాలెగరెయ్యకు. జడ్డివాడనుకుంటారు ఎవరేనా... పెళ్ళాడుతున్నావా? లేకపోతే టెంపరరీ లవ్వేనా?'

'పెర్మనెంటే నండి'

'ఎప్పణ్ణించి.'

'నిజం చెప్పాలంటే ఇందాకనించే నండి. మిమ్మల్ని ఇలా చేత్తో అనలేము—'

'ఇలా అనటం ఏమిటి నీతలకాయ. చెంప ఛెళ్లుతుంది. గూబ గుయ్యిమంది—' అన్నాడు కొలంబస్ చెంప తడుముకొంటూ. రెండు గుక్కలు కాఫీ తాగేదాకా కొలంబస్ మళ్ళీ ప్రసన్నుడు కాలేదు. అయ్యాక, రాజు భుజం తట్టి, 'అయితే, మరి ఇందాక ఆ పిల్లని పలకరించడానికి ఎందుకు సిగ్గుపడ్డావు?...ఎవరన్నా చూస్తే పరువుపోతుందని భయమా?" అన్నాడు.

రాజు సిగ్గుపడ్డాడు. 'యస్సార్ అయాం మె హీరో బికాజ్...అందుకనండి. కానీ అది ఇపుడే వేస్తానంటుంది నాతోటి. నేను చూస్తే సావిత్రి వాళ్ళతో తప్ప హీరో వెయ్యనుగదా. దానికి చెప్తే తెలీదు. షి డోంట్నో బట్ హవా...అదంటే నాకు ఇష్టమే కాని, బట్ హవాకైనా పాసిబుల్ హియర్. ధటీజ్ బికాజ్ అంచేత అదికథ" అన్నాడు రాజు ఉద్రేకంగా.

"బ్రదర్ నువ్విక్కడ తప్పబుట్టావు అమెరికన్ పిక్చర్లలో వెయ్యాల్సినవాడివి...సర్లేగాని, డబ్బేమాత్రం ఉంది'

'ఇక్కడ జేబులో ఏం లేదండి. కొంచెం ఉంటే పొద్దున్న ఫీజు కట్టేశానండి. మరి నా పెట్టే బేడా పేపరాఫీసులో వదిలేశాను గదండి.'

'వెరిగుడ్! ఒక్కడుగు వెళ్ళొద్దాంరా చెబుతా. నాదగ్గర చెక్కుంది రేపుగాని మారదు.' అంటూ లేచాడు కొలంబస్. ఐదు నిముషాలలో ఇద్దరూ ఇవతలకొచ్చారు. కొలంబస్ దర్జాగా టాక్సీని పిలిచాడు.

* * *

పేపరాఫీసులో ఎవరూ లేరు. కుర్రాడు కునికిపాట్లు పడుతున్నాడు.

కొలంబస్, రాజు లోపలికెళ్ళారు. 'అన్నట్లు మర్చిపోయానండి-ఈ పెట్టె నాది కాదు. రైల్లో మారిపోయి ఎవరిదో నాకు వచ్చేసింది.' అన్నాడు రాజు.

"నిజం! లక్కీ ఫెలో. బహుశా దీన్నిండా నీకదృష్టం ఉంటే—"

"దీన్నిండా పాత పేపర్లున్నాయనుకుంటా"

'నాన్సెన్స్. అదృష్టంఉంటే, అవి నోట్ల కట్టలైపోవచ్చు. బంగారు నగలు కావచ్చు.'

"లేకపోతే?"

"నీ కర్మం. ఆడదానిశవం ఉండొచ్చు. చావుబాజా, గావుకేక, కాయరాజా, నవలల్లో శవాలన్నీ పేర్చి ఉండొచ్చు. తెరు తెరు" అన్నాడు కొలంబస్ ఆశగా లొట్టలు వేస్తూ.

తాళంచెవి అక్కరలేకుండానే పెట్టె మూత వచ్చేసింది. దాన్నిండా కాళీస్థలం, అందులో ఓమూల ఓ విచ్చ బేడ కాసు ఉన్నాయి.


రాజు కొంచెం ఆశ్చర్యపోయాడు 'బేడ కాసు దొరికినందుకు. కొలంబస్ కొయ్యబారిపోయాడు, బేడే ఉన్నందుకు; టాక్సీ వాడు బయటఉన్నాడని గుర్తుకురాగానే.


ఒక క్షణానికి తెప్పరిల్లి. హోరినీ ఇదేనా! 'పెట్టేబేడా' పేపరాఫీసులో ఉన్నాయన్నావు అంటూ విరగబడి నవ్వసాగాడు.

కొంతసేపటికి రాజుకుకూడా అందులో షోకు తెలిసింది. మరే! పెట్టే బేడా' అంటూ పెట్టె పైకెత్తి ఆడించి బేడ చేసే చప్పుడు వింటూ ఎంతో సంతోషంగా నవ్వాడు.

'ఇడియట్' అన్నాడు కొలంబస్ నవ్వాపుకుని కళ్ళనీరు తుడుచుకుంటూ. (సశేషం)


మెక్లీన్సు యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!






'వక్కమాటలను
వినని గాడిదకు
డొక్కబద్దలై పోలేదా!'
(—పంచతంత్రము)

'కిం కర్తవ్యమ్?' అనుకున్నాడు కొలంబస్. ఓక్షణం ఆలోచించి, 'భజగోవిందం' పాట తెలుసా, భ్రాజమానం?' అన్నాడు రాజు భుజం తట్టి.

'జ్ఞాపకం లేదండి'.

'భేష్. దార్లో కొస్తున్నావు. ఏది అడిగినా, 'రాదు' అనరాదు. గుర్తులేదు అనాలి. అన్నప్రాశం వంటబట్టిందన్న మాట. సినిమాకి పనికొస్తావు ఫరవాలేదు...సరేగాని టాక్సీ డ్రైవరు సంగతేమిటి?'

"టాక్సీడ్రైవరు చిత్రములో దేవానందూ వానియొక్క భార్య కల్పనా, బ్రాకెట్టు కార్తిక్ బ్రాకెట్టు అనందూ నటించిన ఈ చిత్రానికి—"

"హోల్డాన్. అదికాదు. మనగుమ్మంలో మన కోసం కాసుకూచున్న యొక్క టాక్సీడ్రైవరు సంగతి. వాడికి డబ్బివ్వక పోతే తోలు ఒలిచేస్తాడు."

"ఎవరిదండి?" అన్నాడు రాజు ఎందుకైనా మంచిదని.

"నీకే"

"అయ్యబాబోయ్ ఎలాగా?... డబ్బివ్వకపోతే మనని ఇంక ఎక్కనివ్వడా?"

"నిక్షేపంలా ఎక్కనిస్తాడు కాని మళ్ళీ దిగనివ్వడు"

'మీ బావగారు ప్రొడ్యూసరు గారు కదాండి. అక్కడికి కెళ్ళమని, గట్టిగా అరుద్దాం...డబ్బులిస్తారు అప్పుడేమో—'

'ఊహ మంచిదే. కాని, మా బావకి నేను కనబడితే, వాగ్గూడా డొక్క చీల్చి డోలు కట్టిస్తాడు. పొద్దుట ఆయన ఓ చెక్కిచ్చాడు. తీరా అది మార్చేసరికి ఒక...ఒక అడ్రెండు అప్పుతీసుకుంది.'

'అలాగాండి...మరి మీ బావకి చెప్పేస్తే ఆవిడ మళ్లా ఇచ్చేస్తుందని?'

'ఆవిడ మళ్లా ఇవ్వదుగా. అప్పుతీసేసుకుంది.'

'ఓహో అదాండి. మీకే ముందస్తుగా బాకీ అన్నమాట. భలేవారే.'

'షటప్'

'యస్సార్'

* * *

ఐదునిమిషాలయేసరికి బయట కారు హారన్ మోగడం మొదలుపెట్టింది. ఇంకో నిముషానికి టాక్సీడ్రైవర్ తల తొంగిచూచి తప్పకుంది.

'బ్రదర్ లాభం లేదు...లే' అన్నాడు కొలంబస్ నిట్టూర్చి.

'వెళితేఎలాగండి. వాడుతోలు ఒలిచేస్తాడన్నారుగదా?'

'ఔను. దానికేం చేస్తాం. వాడిష్టం.'

'అంటే, నన్నేగావాడు—'

'మరే నిన్నే.'

'అయ్యబాబోయ్. ఎలాగండి. ఐవిల్ హోల్డ్ యువర్ లెగ్స్. మీకాళ్లు పట్టుకుంటాను. దీజార్ నాట్ యువర్ హాండ్స్. ఇవి మీచేతులుకావు' అన్నాడు రాజు లెంపలెత్తిపోయి.

'నావికావోతే నీవా...షటప్'

'యస్సార్.'

తనమీద కాస్సేపు జాలిపడ్డాక రాజు మీద పడ్డాడు కొలంబస్. అనక తను లేచి, రాజును లెమ్మని భుజం తట్టాడు. లేచి పెట్టిపట్టుకు బయల్దేరమన్నాడు. మళ్ళీ "ఒద్దులే...నేనే పట్టుకుంటాను. నీకింకా చేతకాదు. చిన్నపెడి వేగా' అంటూ తనే పెట్టెపట్టుకుని రెండడుగులు వేసి, మళ్ళీ వెనక్కొచ్చి, పెట్టె తెరిచి అందులో విప్పు బేపతీసి జేబులో పడేసుకుని, పెట్టెమూసి బయల్దేరాడు. రాజు, వెనకే భయపడుతూ వస్తున్నాడు.

గుమ్మంలో టాక్సీ 'డ్రైవరు ఎదురై 'ఎన్నాసార్' అన్నాడు విసుగ్గా.

కొలంబస్ ధీమాగా నవ్వాడు; 'వెయిటింగ్ చార్జెస్ ఇస్తాన్లేవోయ్. డబ్బుతో పనిమాలావరకైంది' అంటూ; తక్షణం, కొలంబస్ చాలా బరువైన పెట్టె మోస్తున్నాడని డ్రైవరుకి అనిపించింది.

'ఇబిడీ తక్కుంగా' అన్నాడు ఆ పెట్టెని అందుకోబోయి.

'హ్హమమ్మ. నువ్వొద్దు. వెంటా. నాన్ మొయ్యాలే. నేనే మోస్తాంలే! అంటూ బరువు మొయ్యటాన్ని అభినయించి, కారులో కూర్చున్నాడు.

'పో వెరా పో' అన్నాడు. కొంతసేపటికి దీపాలు వెలిగాయి.

* * *

'అంగవిల్లు' అన్నాడు కొలంబస్ ఓయిల్లు చూపించి. ఆ యింటిదగ్గర బండి ఆగింది.

'ఇదు' అన్నాడు కొలంబస్ కారుదిగుతూ. రాజు ఎడంచేత్తో అవలీలగా ఆ పెట్టె తీయబోయాడు.

కొలంబస్ ఘాట్లున అతని చేతిమీద ఓటి వేశాడు. 'ఆ పెట్టెని ముట్టుకోవద్దన్నానా. డబ్బా మరోటా! బరువు. ప్రతిసారి దాన్నేం మోస్తావు' అని మందలించాడు.

'అందులో—' గొణగబోయాడు రాజు.

'మరేం భర్యాలేదు. ఈ బండి వాడు తెలుసులే' అంటూ చరచర రాజుని ఈడ్చుకుపోయి ఓ యింట్లో ప్రవేశించాడు కొలంబస్.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

లోపల ఎవరో మీసాలతనూ ఇతనూ, 'టార్జాన్ యండ్ ది జంగిల్ బౌన్' లో జానీ వీసిముల్లర్ కన్న, తరవాత టార్జానులు వేసిన లెక్స్ బార్కర్ ఎంత గొప్పవాడూ అన్న విషయమై పది నిముషాలు గుసగుస లాడు కున్నాక 'ఎడిటర్షి'ని అడక్కుండానే ఏకీభవించేశారు.

'ఇట్నుంచి అవతల వీధిలోకి దారుందా' అన్నాడు కొలంబస్.

'ఓ' అన్నాడు గూటంలా ఉన్న ఆ మీసాల అతను.

'థేంక్స్' అన్నాడు కొలంబస్.

రాజా అతనూ పెరటి గుమ్మంలోంచి పక్క వీధిలోకి వెళ్ళిపోయారు.

'పెట్టో?' అన్నాడు రాజా.

'పెట్టె వాడికి, లేడ మనకి' అంటూ నవ్వాడు కొలంబస్.

* * *

టాక్సీవాడు 45 నిమిషాలు కూర్చున్నాడు. బీడీలు అన్నీ అయిపోయాయి. లేచి, వెనకసీట్లో పెట్టె తంక నిశితంగా చూశాడు.

మళ్ళీ కొలంబస్ ప్రవేశించిన ఇంటి వేపు చూశాడు.

పెట్టె తెరిచిచూస్తే బాగుండదు.

చూసే దేముంది. తెలుస్తూనే ఉందిగా అనుకుని, మెల్లిగా టాక్సీని పదిగజాల దూరం తోసుకుపోయి అక్కడ లోపల కెక్కి ఇంజన్ స్టార్టుచేసి తుర్రుమన్నాడు.

'ముకాల్ పసింగో......అప్పడీ కూడ, వాల్పరించి నిమిషం నా మరియాద గత్తానె ఇరిండె. ఇదుకు మేలె ఎవనాలె మిడియం. ఇదిపోరుం......ఇది నమ అదిష్టం' అనుకున్నాడు వెనకసీటులో పెట్టెకేసి ఆప్యాయంగా చూస్తూ.

రాజా, కొలంబస్ మళ్ళీ కాఫీహోటల్లో చేరారు.


"ఏం? దిగులుగా వున్నావు? ఉపిరంబాగు లేదు?" అన్నాడు కొలంబస్ తన విజయానికి మురిసిపోతూ.

"ఏంలేదు. ఇందాకట్నుంచి ఆలోచిస్తున్నాను. పాపం లక్ష్మీన్నరసుని అలా అవమానం చేసేశానే అని. ఎంత కృతఘ్నుడిని అనుకుంటుందో! చేసే. ఎట్మోస్ రామారావునైతే పెద్ద బ్రాగొండు పొంగు పొడేవాణ్ణి ఇంక అసలిలా చెయ్యను. అది చెప్పినట్టే వింటాను. ఇద్దరం కలిసే గొప్పవాళ్ళం అవుతాం—" అన్నాడు రాజా.

కొలంబస్ జాలిగా నవ్వాడు. 'బ్రదర్ పుట్టి భ్రమ. అదెందుకు నిన్నెందుకు చేరదీసిందో నాకు తెలీదు కాని, తప్పొద్దన్న అది కనక రెండు పిక్చర్లలో హీరోయిను అయితే మొట్టమొదట మెడ పట్టి గెంటెంచేది నిన్నే. టోకరా ఇచ్చేది నీకే. అనుభవంమీద చెబుతున్నాను. ఎప్పుడూ ఇంకోళ్ళతో కలిసి పైకి రావాలని ఆశపడకు. పైకెక్కే వాడిపక్కన నించుంటే వాడెప్పుడూ నీనెత్తిని కాలు కాలు బెట్టి ఇంకో మెట్టెక్కాలని చూస్తాడు అవసరం వస్తే అందుకు సందేహించడు. సినిమాలేకాదు. ఎక్కడైనాఅంతే. ఇందెందుకు ఓకథ చెప్తాను విను.

చాలకాలం క్రితం రాజారావు, రామారావు అని ఇద్దరు బావమరుదు లుండేవారు. ఇద్దరూ వెళ్ళాళ్ళు అటూయిటూగా హాలీవుడ్ వచ్చారు సినిమాలోచేరాలని. రాజారావు చిన్నచిన్న వేషాలు సంపాదించడం మొదలెట్టినా, రామారావు ఇంకా వీధులవెంట తిరిగేస్థితిలోనే ఉంటూవచ్చాడు చాలా రోజులు. నిజానికి ఇతను ప్రజ్ఞావంతుడు కథలూ, పద్యాలూ పాటలూఅవీరాయడంలో కాస్త చెయ్యితిరిగినవాడు. నాటకాలు వేసి, నటనలోకూడా అనుభవం సంపాదించాడు. విటికన్న ముఖ్యం, అతని తెలివితేటలు. అందువల్లనే అలాఅవస్థ పడేవాడనుకో.

రాజారావుకి బతుకు తెరువు తెలుసు. ఎవరో డిస్ట్రిబ్యూటర్లనీ, మంచిచేసుకుని వాళ్ళవాడుగా ఉంటూ, వేషాలు సంపాదించేవాడు. సాధారణంగా సినిమాలో కథ ఆరంభం కావడానికి మొదట్లోనే చచ్చిపోయేవాళ్ళ వేషాలు దొరికేవి. అలాఉండగా ఒక టమిల్ పిక్చర్ డబ్ చేసేబేరం వచ్చింది. డిస్ట్రిబ్యూటర్లకి, 'గౌరవ—అడ్డమైనవాడూ' అయిన రాజారావు ఆ బేరాన్ని సంపాదించాడు. రచన, డబ్బింగు, డైరెక్షను, డైలాగులు చదవడం గట్రాఅన్నీ తనే చేసేటట్టు ఒప్పందం. మీరురాసిన దేమన్నా ఉంటే చూపించమన్నారు వాళ్ళు. మనవాడికి పాట్టకోసి చెప్పరైతే చేసినతరికి తే అతురముక్క కనబడ వాయి, ఇప్పుడే తస్తానుండండి అనిచెప్పి, రామారావు రూముకివెళ్ళి, అతగాడు రాసిన పుస్తకాలో అవీ పట్టుకొన్ని చూపించాడు. వాటిమీద టి. ఆర్. రావు అని పేరు ఉంది. రామారావు ఇంటిపేరు 'టి' వారుకే. అందుకని అలా వేయించుకున్నాడు. చిక్కు, రాజారావులక్కూ ఎక్కడంటే, రాజారావు ఇంటిపేరుకి కూడా 'టి' అనే అక్షరంతోనే మొదలవుతుంది అందుకని, వీడూ టి. ఆర్. రావు అవుతాడుగదా. సరే కాంట్రాక్టు రాసుకున్నారు. ఇప్పుడు డైలాగు రాసేవాడెవడు? పరాయివాడికి తెలిస్తే చిక్కని, అతను రామారావునే



ఆంధ్ర సాహిత్యసమితి ఆధ్వర్యాన పచ్చయప్ప కళాశాలలో జరిగిన అంతర్ కళాశాల ఏకాంక నాటికలపోటీలలో ఉత్తమ నటుడుగ ఎన్నికైన నిప్పాణి గిరిధర్

కూర్చోబెట్టి, పనిఇస్తాను చేస్తావా అన్నాడు. రామారావు సందేహించాడు.

అతని మేలుకోరిన ఒక పెద్దమనిషి, సినిమా అనుభవాలతో తలపండినవాడు ఒప్పుకోవద్దని సలహా ఇచ్చాడు

'అబ్బాయి! నువ్వు పైకిరావలసినవాడివి నీ ఫ్రెండు రాజారావూ అలాటివాడే. అందువల్ల మీయిద్దరు జాయింటుగా పైకిరాలేరు. ఎవడో ఒకడు ఇంకోడినెత్తిన కాలుపెట్టి పైకెక్కాలి అతనికి పనిఏమీ తెలీకపోయినా, అంతా తనే చేస్తాడని బేరం ఒప్పుకున్నాడు. కాబట్టి ప్రజ్ఞాశాలి. నీకు పనితెలిసినా, సందేహిస్తున్నావు. కాబట్టి నువ్వు లోకవ్యవహారంలో పరమవాజమ్మవి. అంచేత మీ కాంబినేషన్ నీకు మంచిదికాదు" అని మూరిపోశాడు.

కాని రాజారావు బలవంతం చేసినందువల్ల, రామారావు ఆ సలహాలు పట్టించుకోకుండా, పనిచేయడానికి ఒప్పేసుకున్నాడు.

ఇంక చెప్పేదేముంది. రాజారావు నానా హడావుడీచేసి పెద్దరికం చెలాయించేవాడు.

ఇతన్ని గది కదలొద్దని శాసించి, సినిమాకి డైలాగులూ పాటలూ అన్నీ రాయించేసుకున్నాడు. ఇదికాక, ఇంకా అడ్డమైన చాకిరీ చేయించుకొని ప్రొడక్షన్ ఖర్చులన్నీ జేబులో వేసుకునేవాడు. డబ్బింగులో, మూడు కారెక్టర్లకి రామారావు చేత డైలాగులు

(56-వ పేజీ చూడండి)



జోసీ ఫిలింస్‌వారి 'చందన్'లో మాలాసిన్హా

# శుభవార్త

కాబట్టి డబ్బురాని చిత్రాల నిర్మాతలకు పారితోషికలు సహాయం మహోపకారం కాగలదు.

ప్రముఖ దక్షిణభారత దర్శక నిర్మాత శ్రీ బి. ఎన్. రెడ్డిగారు కొంతకాలం క్రితం ఫిలింసెమినార్ సందర్భంలోనూ దరిమిలా కొన్ని సభలలోను సూచించినట్టు నిర్మాణ వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని, బహుమతి మొత్తాలను నిర్ణయించడం వాంఛనీయం.

## ప్రాంతీయ భాషాచిత్రాలు

మరో ముఖ్య విషయం, రాష్ట్రీయ స్థాయిలో బహుమతులుపొందిన చిత్రాలకు ఇటువంటి ప్రోత్సాహం లేకపోవడం. అఖిలభారతస్థాయిలో ప్రదర్శనకై చిత్రాలు నిర్మించేవారితప్ప, ప్రాంతీయ భాషా చిత్రాల నిర్మాతలు అందరూ ఈ బహుమతులు సంపాదించడానికి ప్రయత్నించే అవకాశం అంతగా ఉండదు. అందువల్ల రాష్ట్రపతి రజతపతకం పొందే చిత్రాలకు కూడా ఈవిధమైన ప్రోత్సాహం కల్పించి ఆదుకోవడం అవసరం.

ఈ బహుమతులకు కావలసిన సొమ్ము సమకూర్చడం కేంద్రానికి దుస్సాధ్యం అయినట్లయితే రాష్ట్రప్రభుత్వాలు ముందంజవేసి, కొంత తాముభరించి, మరికొంత కేంద్రప్రభుత్వం ఇచ్చేపద్ధతినైనా ఏర్పాటు చేయడం వాంఛనీయం. ★

## [illegible] సాహసం

చెప్పించాడు. ఎడిటింగ్ పనికి తన తరఫుమనిషి గాకూర్చోబెట్టి రాత్రిళ్ళుకూడా పని చేయించాడు. ఎంత లోకువగా వాడుకున్నాడంటే ఆఖరికి, డబ్బింగులో, తను కోపధారి డైలాగులు బాగా చెప్పడానికితగ్గ వేడి మూడ్ రావడానికని, రామారావుని నిలబెట్టి ఉత్తపుణ్యానికి తిట్టిపోసేవాడు. ఇంకా ఏం చెప్పను బ్రదర్. తల్చుకుంటే గ్లిసరిన్ లేకుండా కళ్ళనీళ్ళొస్తాయి. చివరికి ఏమైందనుకున్నావు?

ఒక్కరు హైటిల్సులో డైలాగులురాసిన వాడు టి. ఆర్. రావు అని వేయించాడు

"అదేమిటీ, టి. రామారావు అని వెయ్యరాదా, ఇంకెక్కడికన్నా వస్తే ఇది చూసి అయినా ఛాన్సిస్తారూ" అని అడిగాడు రామారావు.

"ఫరవాలేదు బ్రదర్ అలాగే ఉంచు. నాపేరు టి. రాజారావు. అంటే ఇద్దరికీ పనికొస్తుంది. నీదనినువ్వను నాదనినేనంటూ" అన్నాడు రాజారావు.

'పదిడబ్బున్నా పారెయ్యి రూముకి అద్దె కట్టాలి' అన్నాడు రామారావు.

'ఎంత'

'పదిహేను'

'వెరీగుడ్. పాతిక తీసుకో. పోయిరాని మూక్కాడా ఉంటుంది. గుడ్‌లక్!' అనేసి లేచి పోయాడు రాజారావు.

* * *

'19 వేల అడుగుల ఫిలిముకి డైలాగులూ, పాటలూరాసి, మూడుపెద్దకారెక్టర్లడబ్బింగుకి డైలాగులు చెప్పి, మూరెల్ల అహోరాత్రాలూ అడ్డమైన చాకిరీచేసినందుకు ఇదా ఫలితం' అని పెద్ద డైలాగురాసి చదువుకుని మరీ ఏడ్చాడు రామారావు.

ఆపైన, అతనుపని వెతుక్కుంటూ అక్కడా అక్కడా, ఫలానా పిక్చరుకి డైలాగులు రాసిన టి. ఆర్రావుని అని చెప్పుకునేవాడు.

కాని ఎవరూ నమ్మలేదు. రాజారావు పేరు కొట్టేస్తున్నాడనుకున్నారు. ఓ కోజాన రాజారావే తనకి తెలిసిన పలుగుర్లోనూ పెట్టి కడిగేశాడు ఇతన్ని. తప్పకాదూ ఇలాటి దొంగపనులు చేస్తావా అని.

చూశావా అదాడు, అతనికి సలహో ఇచ్చిన అనుభజ్ఞుడి మాటవింటే, ఇంత అవస్థ వచ్చేదా? ఇప్పుడు భవిష్యత్తుకూడా లేకుండా పోయింది. అని కథ ముగించాడు కొలంబస్.


రాజు బరువుగా నిట్టూర్చాడు.

"అన్నట్టు ఇంకో తమాషా విను. ఇది జరిగిన అర్నెల్లకి ఒక సింహళభాష పిక్చరు డబ్బింగు అవుతోందని వార్తవచ్చింది. మాటలూ పాటలూ రాస్తున్నవాడిపేరు టి. ఆర్. రావు అని తెలిసింది. రాజారావు అని రామారావు అనుకొన్నాడు. రామారావు పైకొస్తున్నాడేమోనని రాజారావు కూడలి పోయాడు. ఇంతకీ ఈ మిస్టరీ ఏమిటంటావు. ఆటి. ఆర్. రావు ఎవరంటావు?"

రాజు ఓ నిముషం ఆలోచించి బహుశా రాజారావే నేమో అన్నాడు.

'నీబొంద. కాదని చెప్పానుగా. ఈ టి. ఆర్. రావుపేరు రంగారావు!...యూసెలెస్ బ్రదర్. నువ్వు పనికిరావు. ఈ మాత్రం కనిపెట్టకపోతే ఏం లాభం?" అన్నాడు కొలంబస్. (ఇంకా ఉంది)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad




కొలంబసూ, రాజా హోటల్లోంచి ఇవతలకు వచ్చి నాలుగుఅడుగులు వేసేవరకు, వారిని ఒరుసుకుంటూ వచ్చి ఓ పెద్ద పాత కారు ఆగింది.

'బ్బబబ...బ్బాబ' అన్నాడు కొకొ క్కొలంబస్.

'య్యెయ్యెయ్యె య్యెక్కు' అన్నాడు కక క్కారులోని బబబబ్బావ,

కొలంబస్ మారుమాట లేకుండా కారులోకి భయపడ్డాడు. కారుదారిమీద కారు జారిపోయింది.

రాజుకి ఒక నిముషందాకా ఏమీ తెలియలేదు. ఒక ఫిలిములో కారెక్టరు ఇంకో ఫిలిం సెట్లోకి వస్తే, దానితాలూకు డైరెక్టరు చివాట్లేసి మళ్లీ అసలు కథలోకి లాక్కుపోయినంత మామూలుగా, కొలంబస్ వెళిపోయాడు. ఇలాటి ప్రమాదాలు మామూలే ననడానికి ఏ సినిమాచూసినా నిదర్శనం కనిపిస్తుందిగదా.

* * *

హారైజన్లోకి వెళిపోతున్న హీరోకి మల్లె, భారంగా అడుగులు వేసుకుంటూ, తలవంచుకు వెళిపోసాగాడు రాజు; నేపథ్య గీతం పాడుకుంటూ. అలా పోగా పోగా మెడనొప్పెట్టి తలఎత్తాడు. ఎదురుగా ఓ పెదగేటు కనబడింది. ఆ గేటు బార్లా తీసి ఉంది. దగ్గరకు వెళ్ళేసరికి దానిమీద ఓ చిన్న బోర్డు కటి ఉంది. అందు మీద 'Please keep the gate closed' అని రాసిఉంది.

(గేటు మూసి మరీ వెళ్ళండి అని తాత్పర్యం)

రాజు అది చదివేశాడు, తక్షణం ఆపని చేయబోయాడు.

'స్వాతంత్ర్యము నా జన్మహక్కు' ని అనేపాట గుర్తుకువచ్చింది.

ఎంత డబ్బుంటే మాత్రం, వీడెవడో చెబితే నేను చెయ్యడంఏమిటి అనుకున్నాడు ఆగిపోయి. దారంట పోయేవాళ్ళకి ఇలా పనులు చెప్పడం తప్పుకాదూ?

ఇంకోక్షణం తరవాత బయల్దేరబోయి మళ్ళీ ఆగిపోయాడు. వెయ్యకపోతే అదేం ముప్పో!...అసలు బాగుండదేమో...మానర్స్ లేవు అంటారు. కల్చర్ సున్న అనుకుంటారు. మెడ్రాసు వచ్చినపుడు మొవ్యారం వాడిలా ఉండడం బాగుండదు.

వేసేద్దాం అనుకున్నాడు గేటు తలుపుమీద చెయ్యివేసి.

వద్దుస్మీ అంది మనసు.

ఫరవాలేదులే అన్నాడు రాజు.

* * *

"వాడెవడో ఇడియట్లా వున్నాడే... కాని వాట్ గ్రేట్ యాక్టర్! సందిగ్ధావస్థని గ్రాండ్ గా పోర్ట్రే చేస్తున్నాడు" అన్నాడు ఆ యింటి పోర్టికోలో నిల్చున్న ప్రొడ్యూసరు.

ఆయనకి ఎడాపెడా నిల్చున్న సినీవంది మాగధులు నవ్వారు.

"హామ్లెట్ వేసిన లారెన్స్ ఒలీవియర్ 'టుబి ఆర్ నాటుబీ' సీనులో వీడికన్న ఏం పొడిచేశాడు ... ఈ మహానటుణ్ణి 'ది ఒలీవియర్ ఆఫ్ ఇండియా' అంటే తప్పేముంది. అహాహా...ఆ నటన ఎంత కొత్తగా ఉంది. నాకు బాగా నచ్చింది సార్ ... నేను మీకు ఎపుడూ చెపుతూ ఉంటాను. కొత్త నటులలో ట్యాలెంట్లు ఉంటాయని. నా మాటే రైటైంది. నేనే నెగ్గాను" అన్నాడు వందిమాగధులు.

"యాటదీ? ... యవుడనుకున్నారు ఆ యబ్బాయి. మీయిట్టం వచ్చినట్టు కూత్తన్నారు పాస్ కీసంతా' అంది ఆ వెనుకనే నిల్చున్న లక్ష్మి వరసు కోపంగా.

"నో నో. మిస్ వర్మా. అతను మంచి యాక్టరని చెబుతున్నాను వారికి. అంతే" అన్నాడు వందిమాగధులు.

'నివ్వేం సెప్పనక్కల్లే...అదంతా నా యవ్వారం.' అంది వరసు.

'అతన్నిట్టా పిలవ్వయ్యా' అన్నాడు— ప్రొడ్యూసరు.

వందిమాగధులు పిలిచాడు.

రాజు కొంచెం కంగారుపడ్డాడు. జంకుతూనే దగరికి వచ్చాడు.

"అబ్బే... నేనేం చెయ్యలేదండి ఆయామ గేట్ ఈకే బోర్డు...ఊరికే నే బోర్డుని గేటేస్తున్నా" అన్నాడు.

'ఏమిటీ?' అన్నాడు ప్రొడ్యూసరు.

"గార్డుని వేస్తూన్నానండి...అదికాదు మాటిన గేసేస్తున్నా" అన్నాడు రాజు తన అభిప్రాయాన్ని సాధ్యమైనంత స్పష్టంగా వివరిస్తూ.

'కంగారు గొద్దు' అన్నాడు ప్రొడ్యూసరు జాలిగానవ్వుతూ.

'యస్సార్. హేస్టీయానిమల్' అన్నాయి వందిమాగధులు.

ఈలోగా రాజు స్థిమితపడ్డాడు. ఇందాకటికన్న మంచివాక్యాలు ఆలోచించాడు.

"సారీ సార్!...అయామ్ గేసింగ్ ది గ్లోట్" అనేశాడు ధైర్యంగా నవ్వి.

ప్రొడ్యూసరుకి అభిమానం పెల్లుబికింది. 'వెరీ గుడ్. వండ్రఫుల్ ఎక్స్ప్రెషన్... నువ్వు డైలాగులు రాయొచ్చు. నీఅయిడియా నేను పసిగట్టేశాననుకో. గేటుమూసేస్తున్నానూ అంటావు. అంతేగా?'

రాజు హృదయంలో కృతజ్ఞత పరవళ్లు తొక్కింది.

"యస్సార్. మరేండి - అదేండి. మూసు గేటే—అహ, గేసు మూసేటుతున్నాను.."

హఠాత్తుగా ఆగిపోయాడు రాజు - అంద

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

రూ తనవంకే చిత్రంగా చూస్తున్నారని గమనించి.

అంతవరకు అతనికి కనబడకుండా ఆలావు పాటి ప్రొడ్యూసరు చాటున ఉండి, నవ్వు ఆపుకుంటున్న లక్షీన్నరసుకి జాలేసింది.

"రాజా నువ్వింక మాటాడకు. కూచో చెప్తా..." అని, "బాబాయ్, ఈతే నా మొగోడు. నేను చెప్పినోడు" అంటూ ప్రొడ్యూసరుకి రహస్యం చెప్పింది.

నాగేశ్వరరావుని పిక్చర్‌కి బుక్ చేయగలిగినంత సంతోషం వేసింది ఆయనకి.

'నువ్వేమిటి నేను చెప్పినవాడు ఫేస్' అన్నాడు ఎంతో సంతోషంతో. రాజా, నరసుని చూడగానే, సిగ్గుపడిపోయాడు.

'నువ్విక్కడి కెలా వచ్చావు' అన్నాడు, ని సేరియో జీర్ణంకాక. డైరెక్టరు పప్పులో కాలేశాడు అని పాఠకులు చివాట్లేసే ఘట్టాలు ఇలాటివే.

అయినా, లక్షీన్నరసు తను అక్కడికెందుకు వచ్చిందో, తనకి డబ్బుగల బాబాయి ఎలా దొరికాడో చెప్పదలచుకో లేదు. చెప్పేందుకు ఏమీ లేదు. అందుకని నవ్వేసింది.

బాబాయి ఉరఫ్ ప్రొడ్యూసరుగారు ఒహోహో అన్నారు హుషారుగా. 'పరవాలేదు గట్టివాడే...అమ్మాయి! నామాట విని రాత్రికి బొంబాయి మెయిలు ఎక్కెయ్యండి తెల్లారేసరికి కొండెక్కి పెళ్లి చేసి, రేపుసాయంత్రానికి దక్కా రావచ్చు' ఓరెండొందలకి చెక్కు రాసిస్తానుండు' అంటూ లోపలికెళ్లాడు.

'అక్కర్లేదయ్యా. నా కాడ కావా డబ్బుండాదిలే' అంది నరసు.

*  *  *

'వాట్? వాటీస్ దిస్' అన్నాడు రాజు; గదిలోంచి మిగతా పాత్రలు ఫేడౌట్ అయిపోయి, తనూ నరసూ మిగలగానే.

'వాటూ నేదు వీటూ నేదు బాబాయి సెప్పింది ఇనుకో నేదేటి. మనిద్దరం పెళ్ళి చేసుకుందారి. ఆనక సినిమాలో ఈకో యీరోయిను ఏసాలేద్దారిలే. మీ బామ్మకి ఉత్తరం ఆనక రాద్దారిలే" అంది నరసు.

"నోనో నరసూ నోనో. ట్రీటైమ్స్‌నోనో. నేను ఈవూరుకొచ్చి రెండ్రోజులైంది. రెండ్రోజుల్లోనూ బోల్డుమంది బోల్డు కథలు చెప్పారు. నేను యూస్‌లెస్ పనికి రావని కూడా చెప్పారు. ఇక్కడన్నీ టోకరాలు. నేను మావూరు వెళ్ళిపోతా. మాబామ్మకోసం బెంగెట్టుకున్నా. మాకు నాన్నా వాళ్లు లేరు గదా. ఒకతే ఉంటుందిపాపం. అందుకని వెళ్ళిపోతాను" అన్నాడు సోఫాలోంచి లేవబోయి.

నరసు విరగబడి నవ్వి అతన్ని మళ్ళీ కూలేసింది.

"మాకు రాజా నువ్వు ఏ మూర్తాన నాకంటబడ్డావో, నీమీద నాకు మనసైంది. నాకోసం సావుదెబ్బలుకూడా తిన్నావు. ఇంత మంచోడివి నిన్ను ఒగ్గనే ఒగ్గను. ఒకటే మాట." అంది.

"బట్. ఆయామ్ యూస్‌లెస్—"

"అయ్యో సీ్మ నాకాడ సదవమాక. ఊళ్లో కొచ్చినకాణ్ణించి నివ్వు దగుల్బాజీల ఎంట తిరిగి, అంతా అంతేననుకుంటున్నావు కాని, ఈడ ఎంతెంత కథలున్నాయో నీకు తెల్దు. ఇప్పుడే వత్తానుండు" అంటూ నరసు లేచి, అవతిలగది గుమ్మందగరకెళ్లి 'బాబోయ్! ఈ బుల్లోడు మనువూ గినువూ వొద్దని ఎల్లిపోతన్నాడు నూడు' అంది.

బాబయిగర్జిస్తూ హాల్లోకొచ్చాడు.'ఏవిటీ వెళ్తాడూ. ఎక్కడికిట. అవటూ ఎల్లుండి షూటింగ్ ఉంది. ఎల్లుండి రిహార్సలు. మీ యిద్దరికీ వేషాలున్నాయి. వేళకి రాపోతే ఎలాగనుకున్నావ్. హీరోవనుకున్నావా లేటుగా రాడానికి ఎగ్రీమెంటు... ఇంకా, కొత్తవాడివి. టైముకి రాపోతే యావజ్జీవ ఖైదు వేసేస్తారు," అన్నాడు.

రాజా బిక్కచచ్చిపోయి, నోరావలించి గుడ్లప్పగించి చూస్తూ కూర్చుండిపోయాడు.

"తెలిసిందా. ఇంకా వెళ్ళిపోతానంటావా?" అందినరసు.

"వెళ్లిపోతానంటే యావజ్జీవ ఖైదు అయిపోయాక వదిలేస్తారా పోనీ" అన్నాడు రాజా ఆశవదలక.

ప్రొడ్యూసరుగారు హిందీ సినీ విలన్‌లా నవ్వి చుట్టముట్టించాడు.

"ఫూల్! నీకు తెలితేటలున్నాయి గదా. అవి కొంచెం వాడిచూడు. నువ్వుచేసే నేరానికి నిజంగా ఏంచేస్తారో ఆలోచించి నువ్వే చెప్పు. యావజ్జీవ ఖైదు పూర్తి అయ్యాక వదలిపెడతా రంటావా?" అన్నాడాయన.

ఇష్టం లేకపోయినా ఆలోచించాడు రాజా.

"వద్రలండి...ఠవుకా ఉరిశిక్ష వేస్తారు. నాకు తెలుసనుకోండి. ఆఫ్‌కోర్సు నేను ఓ షార్ట్–'ప్రేమపిట్టలు' అనేదాంట్లో ఇల్లాగే ఎండింగు రాశాను" అన్నాడు కొంచెం ధైర్యం తెచ్చుకుని.

ప్రొడ్యూసరుగారు ఆనందంతో ఉప్పొంగిపోయి, చప్పట్లుకొట్టాడు.

"శభాష్ బేటా శెభాస్...నీకు కొంత బుర్ర ఉందనుకున్నాను గాని బొత్తిగా ఇంత బుర్రుందనుకో లేదు. నువ్వసలు డైరెక్టరు కావలసినవాడివి. ఈ ఐడియా ఎవరికీ చెప్పక. నెక్స్టు పిక్చరులో వాడేదాం. ఇంకేం క్వాలిఫికేషను లేకపోయినా ఇదొక్కటే చాలు సినిమాకి. మిగతావి చప్పునే వంటబడతాయిలే. ఈలోగా మా నరసుని పెళ్లాడి చిన్న వేషాలేస్తూ ఉండు. మా పిక్చరులో నే ఉన్నాయి రెండు. ఎల్లుండే స్టుడియోకి రండి. ముందు తిరుపతెళ్ళండి" అంటూ ఆయన గదిలోకి వెళ్లిపోయాడు.

రాజాకి, హఠాత్తుగా ఓకొత్త అయిడియా తట్టింది. తనకి నిజంగానే సినిమాల్లో వేషం దొరుకుతుందన్న మాట. ఎల్లుండే షూటింగుట ఓరి బాబోయ్ వండ్రఫుల్ రోయ్! అనుకున్నాడు.

అనుకుని ఎగరబోయాడు. నరసుదగ్గరగా జరిగి అతని స్థిమితపరచింది.

"నిజమే కదూ?" అన్నాడు నరసు మొహాని క్లోజప్‌లో చూస్తూ.

'కాదూ?' అంది నరసు.

'ఔను' అన్నాడు రాజా.

చెంపమీద చెంప సూపరింపోజు అవుతున్న మత్తులో, 'ఇది కలా ఇలా' అన్నాడు రాజా.


'వల' అంది నరసు అతని మెడచుట్టూ చేతులు వేస్తూ.

---

పి. ఎస్ :

విదారు పేరాలపైన నరసు, రాజాని సముదాయించే సీనులో 'మన పెళ్లయాక మీ బామ్మకు ఉత్తరం రాదాము' అంది. రాజాకి నాన్న లేడనీ, బామ్మే ఉందనీ నరసుకు ఎలా తెలుసు? రాజాకి ఈ సంగతి తెలిస్తే, పాసార్థిగాడు పప్పులో కాలేశాడు అని సినిమా పేపర్లో ఏకేసేవాడా? కాదు. అయినా రాజు పుటుపూర్వాలూ అతని డబ్బు లక్షున్నరకీ కాపలాగా ఒక్క బామ్మ మటుకే బతికుందన్న కిటుకూ లక్షీన్నరసుకి తెలుసని (వాళ్ళ బాబాయి ద్వారా) పాసార్థికి తెలుసు.

(అయిపోలేదు)



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

"స్సార్. వరహాలరాజు గారూ సార్ ..."

'ఎవరది' అన్నాడు సోఫామీద తల వాల్చి కన్ను లరమోడ్చి కూర్చున్న వరహాల రాజు; నరసుమీదనుంచి చూపుతీసి, వచ్చిన పెద్దమనిషికేసి తిప్పడానికి ప్రయత్నిస్తూ. ఎంత ప్రయత్నించినా, నున్నటి మెత్తటి పట్టుచీరమీద అది ఆమె మెడదాకా జరిగి తిరిగి జారిపడిపోతోంది. నరసు బడకంగా నవ్వి, మెల్లిగా మునివేళ్ళతో అతనిగడ్డం పట్టుకుని తలపైకెత్తి అటు వేపు తిప్పింది.

'థాంక్యూ. డార్లింగ్' అన్నాడు రాజు ముక్కు పుటాలు ఎగరేసి అటుచూడబోయి.

"మళ్లీ ఇటు నూడమాక జారిపడేవు" అంది నరసు కేరుతూనవ్వి.

రాజు, ఆ వచ్చినమనిషికేసి వింతగా చూశాడు.

"యస్; ఎవరుమీరు? సినిమాఛాన్సు కోసం వచ్చారా? సారీ. నోఛాన్సు. న్యూ టాలంట్లకి సినిమాస్కోపు లేదు.

"మీకొత్తవాళ్ళతో రిస్కు. డబ్బుగిట్టదు. అవస. ఒళ్లొంచి పనిచేస్కోరాదూ. పెలి వాడ్తూ సినిమాలో చేరతానవకపోతే.మా ప్రాణాలుపీకి లాభంఏమిటె...వాట్ నర్సూ—యూ మైరెట్స్? ...అందరూ సినిమా తీస్తే చూసేవాడెవడు. హహ్హహ్హ "అన్నాడు.

'నూసుపేపరాడోయేటో. సిత్తరంగా నూత్తన్నాడు మనకాసి. కసింత ఒల్లు దగ్గెరెట్టకమాటాడు బుల్లోడా!' అంది నరసు మెల్లిగా.

రాజు నిటారుగాలేచి కూచున్నాడు.

"పిడొన్ సర్. రాథలింట్రబుల్. తర వాత, అయివాంట్ పీసు. డోంట్ వాంట్ వార్ సార్ ...నా అభిమాన రచయిత వరహాల రాజు. అభిమాన ప్రొడ్యూసరుకూడా వరహాలరాజేనండి. అభిమాననటి, ఇగో, మా నరసు. డైరెక్టరు ఇంకాలేదు. అభిమాన సాంగ్స్ రైటరేమో వి. రాజు...ఇంకా, ఇంకేంకావాలి. గ్రేటెస్ట్ యాక్టర్ల పేర్లు... ఇపుడే కాదులెండి. రేపురండి. కాంట్రాక్టులు రేపు సంతకాలవుతాయి. అపుడు టెలిఫోన్ కొడతాను...రాసుకోరేం ఇవన్నీ? పెన్నూ కాయితం తెచ్చుకోలేదా? ఏమి నూసుపేపరయ్యా నీది."

ఆవచ్చిన పెద్దమనిషి వెనక్కి చూశాడు. ఎవరూ లేరు.

'మీరు తిడుతున్నది నన్నే?' అన్నాడు.

'నిన్నే. నువ్వు పేపర్లవాడివి కాదా?'

'కాదు'

'అయితే నేనూకాదు'

'మీరు పేపరువాడని నేను అనలేదండి'

'అదికాదు. నేను ఇందాకనించీ నీతో మాటాట్టం లేదూ అంటున్నా'

'మరి ఎవరితో మాటాడుతున్నారు?'

'ఎవరితో నూలేదు. అసలు మాటాటమే లేదు. నేను నిదరోతున్నాను. అయామ్ స్లీపింగ్.'

'అందికే వచ్చానండి మిమ్మల్ని లేపుదామని'

'ఎవరునువ్వు అలారం టైంపీసువా. సుడిమో గంటవా? తూ తూ బాకావా? హూవార్ యు? ఇక్కడ నీకేంపని?' అని కొప్పడ్డాడు రాజు.

'క్షమించండి నేను అసిస్టెంట్ డైరెక్టర్ని. 'పైవారం మరోకథ'లో వాణ్ణి. రెణ్ణెల్లనుంచి మీకోసం చూసి, చూసి, ఇవతలికి వచ్చేశాను మిమ్మల్ని తీసుకువెళ్దామని. యువర్ స్టోరీ ఈజ్ నాట్ మూవింగ్. తమరికవి కదలటంలేదు. నా పేరు రాయుడు, అని పథ నయంగా మనవిచేశాడు. రాయుడు.

'దానికీ నీకూ పంబంధంఏమిటి. చెప్పు. లేపోతే డొక్క చీల్చేస్తా' అన్నాడు రాజు ఉద్రేకంగా.

నరసు కంగారుపడి, 'ఇదేటిది మద్దిన? ఆడెవడో నేనెరగను. నేనెవడో—'

"అబ్బేబ్బే నీసంగతి గాదు నర్సూ. దానికీ నీకూ అంటే, నాకథ కదలడానికీ, వాడిపేరు రాయుడు అవడానికీ సంబంధం ఏమిటీ అంటున్నా. అంతే."

రాయుడు వినయంగా నవ్వాడు. 'క్షమించండి సార్. నాకూ మీకథకీ ఇంతవరకూ సంబంధం లేదు. నేను కొత్తకథలో వాణ్ణి అని చెప్పాను గదండి. నాకు ఇందులో పోర్షను లేపోయినా, ఇది జరగటల్లేదని, నేనే తెగించి వచ్చాను. తమరు దయ చెయ్యాలి. షూటింగ్‌కి అన్నీ సిద్ధంచేశాం. ఆర్టిస్టులు సెట్ మీదకు వచ్చేసి తమరికోసం కాసుకున్నారు." అన్నాడు రాయుడు.

రాజు అద్దందగ్గిరికి ఆశ్చర్యపోయి, తల దువ్వుకు వచ్చాడు.

'అయితే నాకథ ఎందుక్కదల్లేదు? ఎన్నాళ్ళనించి? ఇపుడు నేనవర్ని?' అన్నాడు సిగరెట్టు ముట్టించి.

రాయుడు మనవి చేశాడు. "రెణ్ణెల్ల క్రితం కాబోలు తమరు ఈ సోఫాలో కూర్చుని ఇది కలా ఇలా అన్నారు. "కాదు వల" అంటూ ఈ అమ్మడు గారు తమరి కంఠం చుట్టూ చేతులు వేశారు. ఆదరిమే నాతమరికి బోలెడు ఆస్తిఉందని, తమరు ప్రొడ్యూసరు

అనీ ఈ కథ రాస్తున్న పాసార్థిగారు హింటు కొట్టి పబ్లిసిటీ ఇచ్చారు."

తరువాత? తరువాత?" అన్నాడు రాజు

"తరవాతేంటండి. తరవాత, అంతే. మీ గుట్టు తెలిసిపోడంతో, మీ దగ్గిర ఎంత డబ్బుందో అంత తెలివితేటలూ, కరేజీ, ఇంకా బోల్డుటాలంట్లూ ఉన్నాయని మేం పసిగట్టేశాం అండి. మీకు సిల్కు_వరులూ, వాచీలు కోళ్ళు కుట్టించాం. మీ ఫాషన్ చాలా బాగుందని.మిమ్మల్ని ఇమిటేట్ చేసి,మీలాగే మేమూ కుట్టించుకున్నామండి. ఎలాగేనా మీ అంత ఫాషను మాకెలా వస్తుంది లెండి. మీరు హాలివుడ్డు, స్విజరాండూ, సోమాలీలాండూ అన్నీ టూరుచేసి, అక్కడి సినిమా ఇండష్ట్రినీ. ఫాషన్‌లనీ మాసి స్టడీచేసివచ్చిన వారు గదా...తరవాతేమో ఐదారుగురు యూరపియన్ యాక్టర్లు-ఆడ యాక్టరనమాట వాళ్ళందరూ మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటామన్నారండి. మీరేమో లక్ష్మీనరసుగారిని తప్ప ఇంకొకర్ని పెళ్ళాడనని చెప్పి వాళ్లని డైవర్సు చేసేశారట."

"ఓరి బాబోయ్. అంత గొప్ప వాణ్ణా నేను, విన్నావా నర్సూ"

"ఓరి బాబోయ్ అని ఇంకో రెండుసారు కూడా అనుకోవచ్చండి మీరు మేమం ధరం మీకు వినబడేలా అంటూనే ఉన్నాం వచ్చే కథలో. మీరు అక్కడికి రాక విన బ్లేరు."

"ఎందుకు రాలేదు నేను. కారు లేదా నాకు? డ్రైవరు సెలవుపెట్టాడా. కాల్ షీటు ఇవ్వనన్నాడా?" అన్నాడు రాజు కోపంగా.

"అది కాదండి ఆ పాసార్థితోలుకళ్ళాల మిమ్మల్ని —"

"ఏడి వాడు? ఎక్కడున్నాడు..."

"ఆవతలి కథలో ఉన్నారండి. మిమ్మల్ని తీకేసుకు రమ్మన్నారు.

"ఏం పొగరు"

"మరేండి వారికి ఒళ్ళు పొగరెక్కింది స్వల్పంగా! కానీ గట్టిగా అనమాకండి ఆయ నేగద మీకు డబ్బుగట్రా సప్లయి చేశాడు."

"ఏడిశాడు వాడిబొంద...ఐనా మనలో మనమాట ఎంతేం?"

"లక్షున్నర ఉంటుందని హింటు కొట్టాడండి"

"ఓరి బాబోయ్"

"మరేండి ఓరి బాబోయే. ఆఖరిమేనా తవరికి ఇంటలిజెంట్స్ టెయిలరింగ్ షాపులో గుడ్డలూ అవీ కుట్టించాం. ప్రొడక్షను పెట్టించి, బల్ల,ఫాను, బెల్లు, మరతలుపుకొని తెచ్చాం. మీరిపుడు పెద్ద ప్రొడ్యూసరు."

"ఓరి బాబోయ్. పెద్దడెరెకర్ని కానా?"

'పెద్ద డైరక్టర్లుకూడా నండి'

'పెద్ద యాక్టర్ని?'

'మరేండి పెద్ద యాక్టర్ని కూడా'

"ఇంకా, పెద్ద యాక్ట్రిస్సుని—అదొద్దులే. ఇంకా పెద్దవేమేంగా ఉండొచ్చు?"

'అన్నీనండి పెద్దరైటరు, లైటరు, టెలరు, వైటరు, డ్రైవరు, రైసరు, రీడరు, డీలరు, లీడరు ఎదపడితే అదేనండి.'

'సార్ వాల్యూ చాలాఉందా!'

'బోల్డు'

'అయితే, నేను రేటు పెంచొచ్చుగా,'

'ఒద్దండి- యాక్టర్లు వాళ్లంతట వాళ్లే పెంచేశారు.—'

'నాన్సెన్స్- వాళ్లు పెద్దవాళ్లైతే, రేటు ఎలా పెంచుతారో నేను పెద్ద ప్రొడ్యూసర్ని ఐనకొద్దీ, వాళ్ల రేటు అలాగే దించుతాను. చిన్న ప్రొడ్యూసరు లక్షువేలిస్తే పెద్దవాడు యాభైవేలివ్వాలి- అంతేనా?'

'అంతేనండి కాని, నెస్టు పిక్చరులో అలా బేరం చేద్దాం ఇపుడు వాళ్ల రేట్లకే అందర్నీ బుక్ చేసేశాం. అందుకని వదిలెయ్యండి. అదేనా డిస్ట్రిబ్యూటరు ఇచ్చుకుంటాడు. మన సొమ్మేంపోయె. వాళ్ళని కూడా బాగుపడనియ్యండి."

"వెరిగుడ్ పడనీ ఈ సారికి. అయితే ఇపుడు మనం పిక్చరు తీస్తున్నాం కదు? పేరేమిటి?"

'ప్రొడక్షన్ నెంబరు వన్ సార్'

'స్టోరీ ఏమిటి?'

రాయుడు, రాజు కళ్లలోకి పరిశీలనగా చూసి,ఫక్కున నవ్వాడు. "పిచ్చరు తియ్యకుండా, స్టోరీ ఏమిటండీ. మీరు మరీ విట్టిగా మాటాడుతారు! భలేవారే" అనేసరికి నవ్వు పెల్లుబికిపోయింది. విరగబడి నవ్వసాగాడు.

'కట్' అన్నాడు రాజు కోపంగా.

'లైట్సాఫ్' అని గావుకేక పెట్టాడు అసిస్టెంట్ డెరెకర్ రాయుడుఅలవాటుకొద్దీ

కునికిపాటుపడుతున్న నర్సు తుళ్లిపడింది.

"అబ్బ. యంత కేకేసినావు. నీజిమ్మడ. సచ్చినోడా" అని గొణుక్కుంది.

రాజు సిగుపడిపోయాడు తన తెలివి తక్కువకి "సారీ. బ్రదర్. ఇపుడే నిద్రలేచాను. అందులోనూ రాత్రి సెకండ్ షో కెళ్లాను. కాసిని అయిడియాలకోసం...ఏదో మాట జారింది ... అసలు నా అయిడియా ఊరికే కాంట్రు బుక్స్‌కి స్టోరీ రాశారా అని అంతేగాని పిక్చరు తియ్యకుండా స్టోరీ తయారుకాదని, ఆమాత్రం తెలీదూ?"— అన్నాడు ముసిముసినవ్వులు నవ్వుతూ.


రాయడు స్తిమితపడాడు. 'చెప్పలేనండి... కాని ఓటి చెబుతా. మిమ్మల్ని పూర్వాశ్రమంలో అందరూ యూస్‌లెస్ అన్నారందుకే. అనుభవం లేదుగదా.'

'పూర్వాశ్రమా? అదేమిటి? వాడెవడు?'

అన్నాడు రాజు.

"పూర్వం మీరు ఎవరండీ...ఉత్తిన్యూటాలంటేగదా. కొత్త యువకులు. అప్పుడు మీదగ్గిరేమున్నాయి. (రేకు) పెట్టె, (సత్తు) చేడా ఓజతచొక్కా లాగు,ఆకలూ, కాసిని ఆశయాలూ, వేస్టుపేపరూ అంతేగా. పాసార్థి చెప్పాక నేగదా మీ మెరిటు మాకు తెలిసింది. అపుడేకదా. హారి నీఇంత 'గొప్ప' వాణ్ణి అలా అన్నామే అని నాలిక్కరుచుకున్నాం...సర్లెండికాని, స్టుడియోకి బయల్దేరండి' ఆర్టిస్టులంతా కాసుకుని వుంటారు"

రాజు గంభీరంగా ఇంకో సిగరెట్టు ముట్టించి, 'కానీ. రిహార్సల్సు పూర్తి అయే సరికి అక్కడికి చేరుకోలేమా' అన్నాడు.

ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ఆక్మీ_యునైటెడ్ ఏజెన్సీస్,
పులిపాటివారివీధి, విజయవాడ-1,

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

రాయుడు, వులిక్కిపడి, తల పైకెత్తి చూసి పగలబడి నవ్వాడు. "విన్నారు... రిహార్సల్సా?... రిహార్సల్సే నా మూతన్నది?... సార్. మీరు చెప్పినట్లు ఈ రెండు అయిడియాలూ—ఏది స్టోరీ, రిహార్సల్సు అయిడియాలు రెండూ సినిమా పేపర్లకి ఇస్తే, కళ్ళకద్దుకు బాకుప్పలుకట్టి, లేదా బొవర్లు ఇచ్చి పబ్లిసిటి ఇస్తారు అన్ని దేశాల్లోనూ కూడా. నాకు, పక్కో పరకో దొరుకుతుంది. ఇవ్వమంటారా?

"ఎలా రాయుచ్చో కాంపులు చెప్తా అని గబగబ న్యూసు రాశాడు రాయుడు: హెడ్డింగు: నేటి నిర్మాతలస్థితి: దానికిందనే ఇంకో హెడ్డింగు. ఒక అమాయిక నిర్మాత బూజు భావాలు. దానికింద: ఈనాడు ఫిలిం ఫీల్డులోకి చాలామంది ప్రొడ్యూసరు ఎంటరయి పోతున్నారు వీరికి ఫిలిమ్మేకింగు గురించి ఏ బీ సీ డీలు కూడా తెలీకని షేర్ చేసి చెప్పొచ్చు. (అప్పచ్చిలాగ-ఇది హ్యూమరు లెండీ) రీసెంట్ గా ఏస్ ప్రొడ్యూసరు 'డాన్' గారు ఇచ్చిన స్టేటుమెంటులో అయిడియాలు చిత్తగించండి.

"ఈ నిర్మాత మాత్రుడికి, పిక్చరు కంప్లీటు కాకుండానే స్టోరీ ప్రిపేర్ (తయా) రవాలిట. కనీసం పిక్చరు ఏ సబ్జెక్టు (పెసరట్టు లాగ) గురించో రఫ్ అయిడియా ఏనా ఉండాల్ట. (డాల్డాలాగా).

"ఇంతే కాదు. షూటింగ్ స్టార్ట్ కాడానికి ముందు రిహార్సల్సు అనేవి వేస్తారని ఈ వెర్రిబాగుల నిర్మాత ఇనోసెంట్ అయిడియా - ఇలా బూజుపట్టిన భావాలవారు (అవాల్లాగ) నేటి మన నిర్మాతలు.

"ఎలా ఉందండి ఈ అయిడియా?" అన్నాడు రాయుడు ఒగురుస్తూ.

'ఏడిపినట్టుంది. ఇదిగనక ఎవడికేనా తెలిసిందో, నా కంపెనీలో నే కాదు ఏ కంపెనీలోనూ నీకు పుట్టగతుల్లేకుండా చేస్తా. కబర్దార్.' అన్నాడు వరహాలరాజు కసిగా. అని, కావలిస్తే అ అయిదో పదో వేసేయిస్తా. తీసుకో అని బ్రాకెట్లో చెప్పి, ఇంగ్లీషులో నవ్వాడు. ఐదో పదో కాదండీ పదో పరకో దొరుకుతుందన్నాను అని సరిదిద్దాడు రాయుడు.

తిరవాత ఇద్దరూ మరోవారం వచ్చే కథలోకి బయల్దేరారు. ★

(మరోవారం వచ్చేకథ)




## అరటి పండ్ల గుజ్జుతో కొత్త ఫలహారము

నిలువునా సగముగా కోయబడిన 6 పెద్ద అరటి పండ్లు, కస్టర్డ్ (బ్రౌన్ అండ్ పాల్సన్ కస్టర్డ్ పౌడర్తో తయారుచేయబడినది). స్ట్రాబెర్రీ జామ్. ½ కప్పు క్రీమ్

ఒక అరటి పండు సగం బద్ద మీద జామ్ పూసి, రెండవ సగము బద్దను దానిపైనుంచి రెండున్ను మెల్లగా అద్ది, ఒకటిపై నొకటి కుప్పగా గాజు గిన్నెలోవేసి దానిపైన కస్టర్డును పోసి, క్రీమను చిక్కని గుజ్జుగా అగునట్లు చిలికి మీద పోయండి. దానిపైన బాదము పప్పుగాని లేక పిస్తా అనుసార పప్పు గింజలనుగాని పొదగండి.

### ఆరోగ్యమునకు సులభ సాధనం

పిల్లలందరూ మీగడవంటి, రుచియైన, ఆరోగ్యకరమగు కస్టర్డును ఇష్టపడుదురు. అది ఆరోగ్యమును గలిగించు పాలతో నిండియున్నది. బ్రౌన్ అండ్ పాల్సన్ కస్టర్డ్ పౌడర్ శుద్ధమైన కాయగూరలనుండి తయారుచేయబడినట్టిది అని జ్ఞాపకముంచుకోండి. మీరు సరకులను కొనుటకు బజారుకు వెళ్ళినప్పుడు, బ్రౌన్ అండ్ పాల్సన్ చే తయారుచేయబడిన ఇతర రకముల పదార్థములైన — రైస్లి, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, బ్లమాంజ్ కోసం చూడండి.






**ఉచిత** ఉల్లాసకరమైన కొత్త ఫలహారముల పుస్తకము కోసం దిగువ ఫారమ్‌ను పూరించి పంపండి.

ఆంగ్ల, భాషలోనున్న మీ ఉచిత ఫలహారముల పుస్తకమును దయచేసి నాకు పంపుడు.

నా పేరు..................................................

నా చిరునామా..................................................


..................................................

తపాలాఖర్చుల నిమిత్తం 15 నయాపైసల తపాలాబిళ్లలను నేను ఇందుతో జతపర్చియున్నాను

డిపార్టుమెంటు A I W 4 కార్న్ ప్రొడక్ట్స్ కొ. (ఇండియా) ప్రైవేట్ లి.
పోస్టు బాక్సు నం. 994 బొంబాయి—1

కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,

ఏజెంట్లు : పార్రీ అండ్ కొ. లిమిటెడ్.



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలనచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

రాజు వెడలె రవితేజము లలరగ, రాయుడు వెనువెంటను నడవగ.

'కారు లేకపోడం బాగా లేదోయ్' అన్నాడు రాజు నాలుగడుగులు వేసి.

'మరేండి. ఏం బాగులేదు. కొనేసెయ్యండి.'

'ఏమిటి అన్నలింకా కారే కొనలేదా నేను! ప్రొడ్యూసరు పెట్టినా కారు కొనక పోడం ఏమిటోయ్!'

'మరేండి' అన్నాడు రాయుడు ముభావంగా.

'మాబు చేస్తారేమోనని భయంగా ఉందోయ్' అని భయపడ్డాడు రాజు పెద్ద వీధిలోకి రాగానే.

'ఏమిటండీ?'

'మాబు—అదే జనం నన్ను ముట్టడించేసి ఆటోగ్రాఫులూ అవీ కావాలంటారేమో నని...వెధవది. సినిమాలో ఉంటే ఇదే చిక్కు. స్వేచ్ఛా వాయువులూ గట్రా పీల్చలేం. ఎక్కడికెళ్ళినా—''

'టాక్సీలో పోదామండి' అన్నాడు. రాయుడు హఠాత్తుగా.

'పోదాం కాని నాకు సిగ్గు సుమీ. వెధవది టాక్సీ ఎక్కి సొంత ప్రొడక్షనుకి వెళ్లడమా. షేం షేం ప్రిల్లి అంటారు... అదే బెంగ'

'ఏం చేస్తాం కిష్టాస్ ఫాదర్ సైజువాడు గాడిదకాళ్ళు పట్టుకున్నాట లోగడ.'

'ఇప్పుడు మనం టాక్సీ కాళ్లు పట్టుకోవాలా?'

'ఇప్పుడు అక్కర్లేదండి. దిగేటప్పుడు డబ్బుల్లేకపోతే. దానికి చాలా టైముంటుంది' అని పకపక నవ్వాడు రాయుడు.

రాజుకి నవ్వురాలేదు. ఎందుకు రాలే దన్నట్టు చూశాడు రాయుడు.

'నీకేం తెలుసోయ్ డబ్బయిపోయిన ప్రొడ్యూసరు అవస్థ. నీకు అంతా నవ్వులాట గానే ఉంటుంది మా సమస్యలు వేరు'

'ఓరి బాబోయ్' అన్నాడు రాయుడు మెల్లిగా.

ఇద్దరూ బస్టాండు దగ్గరకు చేరి టాక్సీ కోసం నిల్చున్నారు.

రాయుడు దీర్ఘాలోచనలో బోర్లా పడి పోయాడు. రాజు సిగరెట్టు ముట్టించి దిక్కులు చూస్తూ నిలబడ్డాడు. ప్రజాభి ప్రాయం వినబడింది కొంచెం అసింటా.

'బ్రదర్ గోదాలోకి కొత్తగోడ్డుదిగిందంట విన్నావా?' అన్నాడు ఒక ప్రజ. అతని పేరు గురువు. కాబట్టి రెండోవాడి పేరు లఘువు అయితీరాలి.

'ఏమిటి కథ' అన్నాడు లఘువు గుడ్లు మిటకరించి గుటకలు వేస్తూ.

"ఏమి టేమిటి! మొత్తం తంత్రడపుల్ గొడ్డన్నమాట. పేరు రాజుట. సుద్ధ క్రాకు. వాడికి పిక్చర్ ఫినిష్ కాకుండా—ఆమాట కొస్తే మొదలేనా పెట్టకుండా కథ దేని గురించో, ఏమిటో చెప్పాలిట. ప్రాణాలు తీసేస్తున్నాట్టలే అసిస్టెంటు డైరక్టర్లవీ వాళ్ళవీని."

'ఏవిచిత్రం. నువ్వుమరీబడాయి. ఎప్పుడూ ఇలాటి నీలివార్తలే మోసుకొస్తావు. బుర్రున్న వాడెవడేనా నమ్ముతాడా?' అన్నాడు లఘువు తిప్పుకుంటూ.

గురువు నిట్టూర్చాడు. 'రైటే బ్రదర్. నమ్మడం కష్టమే. కాని అలా లఘువుగా కొట్టెయ్యకు. కావాలంటే ఇంకోటి చెబు తాను. రిహార్సలు వెయ్యమంటాట్ట. ఇది చాలా?"

'హరహరా' అన్నాడు లఘువు చెవులు మూసుకుని.

'రాయుడూ విన్నావా?'

'విన్నా.'

'మన్నా?'

'ఔనన్నా.'

'అన్నన్నా. ఎంత చిత్రం. ఎలా తెలి సింది అప్పుడే? ఇప్పుడేగా? మనం అను కున్నాం.'

'డేగా లేదు కాకీ లేదు సార్. దాని సంగతి అంతే. పుకార్ల స్పీడు అలాగే ఉంటుంది.

రోడ్డుమీద అటూ ఇటూపోయే కార్లలో వాళ్ళంతా, వీళ్ళవంకే చూసి ఫక్కున నవ్వు కుంటున్నారు.

'ఊరంతా తెలిసిపోయిందే.'

'అటుడికినటుడికి పోతోంది.'

'హా చంద్రమతీ'

'ఏదిగతి! బైదిబై ఎవరావిడ, యద్రసేమి'

* * *

'టాక్సీ రాలేదు. బస్సెక్కుదామండి.'

'కానీ'

'కానీ ఏమటిమళ్ళీ. ఏం సందేహం?'

'అబ్బే పరే కానిమ్మన్నాను.'

'ఎందుకు మీ దగ్గరలేదా కాన్లు.'

'నీకెక్కువాలా?'

'నాకొద్దు. మీకొక్కువాలేమోనని కానిమ్మంటున్నారుగదా.'

'అదా. మరీ బడాయి నువ్వు. ఏం తెలీ నట్టే.'

'ఒట్టు.'

'బస్సొచ్చింది. ఎక్కు.'

* * *

'ఇక్కడే దిగండి. ఈకాస్తంచి, అర మైలు నడవాలి.'

'వాలి అంటే గుర్తొచ్చింది. వాలి సుగ్రీవ పట్టెట్టు ఎలా ఉంటుందోయ్ రాయుడూ?'

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

'బ్రహ్మాండంగా ఉంటుందండి. కాని చాలా ఖర్చవుతుంది. సెట్టింగులూ, కాస్ట్యూములూ, పెద్ద ఆర్టిస్టులూ కావాలి.'

'దానికేముంది. వాలికీ, వాడి అలికీ బాక్సాఫీస్ స్టార్లని పెడదాం. మిగతా రోల్సుకి, చిన్న వాళ్ళని, కొత్త వాళ్ళనీ వేసుకుందాం. రోలుకో వంద ఎడ్వాన్సు పుచ్చుకోవచ్చు. బ్లాక్‌లో 50 అడుగుదాం' అన్నాడు రాజు ఉత్సాహంగా.

'నాకు ఆశ్చర్యంతో ఏం మాట్లాడానికీ తోచటం లేదుసార్. అంతేత నేనేం మాటాన్ను. మీరు చెప్పకుపోండి' అన్నాడు రాయుడు ఆశ్చర్యంతో.

రాజా సంబరపడిపోయాడు. 'చెప్పిందుకేముంది. మనం ఎంతసేపూ, ఆర్టుకి అన్యాయం చెయ్యకుండా, జాగర్తగా వాలి కథను వాల్మీకి రాసినటు తీసిపారేస్తే, పిక్చరులో సెట్లు, గిట్లూ, స్టార్లూ గీర్లూ లేకపోయినా, దద్చిపటూ హిట్టయి ఊరుకుంటుంది. సింపుల్' అన్నాడు.

రాయుడు ఈసారి తేలుకుట్టినట్టు ఉల్లిపడ్డాడు.

'వాట్ సార్. మీరు మరీ బొత్తిగా ఇంత అమాయకులు అనుకోలేదు. వాల్మీకివాళ్ల ఫిలిం కథలకన్న డ్రామెటిక్ రాస్తారనివాదించేకుంపులో కలిసిపోతే, మీకుభవిష్యత్తు లేదు. అసలు వాళ్ళకి ట్రీటుమెంటూ అది ఎలా తెలుస్తుందండి. అప్పటికి ఫ్రాయిడ్ పుటనే లేదు. సైకాలజీ అనేమాటే వినుండరువాళ్లు. అదే తెలీపోతే, ట్రీటుమెంటేం చేస్తారు. వాళ్ళని తప్పట్టడం లేదనుకుమండి. మీకు స్టుడియోలో ఇద్దరు ముగ్గుర్ని పరిచయం చేస్తాను. వాళ్ళు చెప్తారు మీకు వాలికథ ఎలా తియ్యాలో. అంతేగాని సొంతంగా మీరు ఇందులో దిక్కండి. దెబ్బతినేస్తారు. ఇదేం ఆర్టా మజాకా. ఇలా అన్నానని కోప్పడకండి. మీతమ్ముళ్ళాంటివాణ్ని. మీరు నన్ను పైకితేవాలి అసలు ఐ లవ్ ఆర్ట్. వెధవది ఆడేమిటో చిన్నప్పట్నించీ అంతేనుట నేను. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనుకోవచ్చునుకోండి. అయితేమటుకు నేను మరీ అన్యాయంట. చదవరా నాయనా అని మా నాయనా ఆయన నాయనా జాయింటుగా గోలతినా, నేను ఆర్టోయ్ బాబోయ్ ఆర్టోయ్ అని పొద్దస్తమానమూ ఒకాటే గోలట. దానికోసమే మావూళ్లో నిరుద్యోగం, ఈ వూళ్ళో మా ఫ్రెండు రాలీ సైకిలూ

VT 1310



త్యాగం చేసి, ఇలా బతికున్నాను. నాకే డబ్బుంటేనా, పెద్ద డైరెక్టర్నయిపోయేవాణ్ని" అన్నాడు రాయడు ఆయాసపడుతూ.

'మరేం ఫరవాలేదు ఇప్పుడొచ్చిందిగాని 'వాలి సుగ్రీవ' పిక్చరు నీకే ఇస్తాను. డోంట్ వరీ. ఆర్టంటే పడిచచ్చేవాళ్ళంటే పడిచచ్చే వాళ్ళలో నేనొక్కణ్ణి."

'బావుందండి మీరు ఒక్కరు కాపోతే ఇద్దరెలా అవుతారు. వచ్చేశామండి. స్టుడియోకి ఇక్కడ ఇద్దరు ముగ్గుర్ని పరిచయం చేస్తాను' అన్నాడు రాయడు.

* * *

'అయామే గ్రేట్ షోమన్' అన్నాడు ఇద్దరు ముగ్గురు.

'నాదిపూర్తిగా ఎంటర్టెయిన్‌మెంటాలిటీ అండి ప్రజల పాలిట అర్ధణాకీ, మొహం మొత్తిపోయి వేసు తీపిక్కేదాకా ఎంటర్టెయిన్‌మెంటు పెట్టేస్తాను. అయామే జీనియస్ అని, నా అసిస్టెంట్లూ, బంట్లూ అంతా అంటారు. నా వెనకే కాదు ఎదట కూడా ఆ ముక్కే నిర్భయంగా చెప్పేస్తారు. ఎండ్ ఐ లైక్ ఫ్రాంక్‌నెస్. నిర్మొహమాటంగా కుండ బద్దలు కొట్టినట్లు నిజం మాట్లాడే వాళ్లంటే ప్రాణం పెడతాను.' అన్నాడు ఇద్దరు ముగ్గురు ఇంకో క్షణం ఆగి.

'సరే అయితే మీరు వాలిసుగ్రీవ ఎంటర్టెయిన్‌మెంటాలిటిగా ఫిలిం తీస్తారా' అని నిర్మొహమాటంగా మొహం పెట్టి అడిగేశాడు రాజు.

'తీస్తాను' అని అంతకన్న నిర్మొహమాటముగా చెప్పేశాడు ఇద్దరు ముగురు.

'నాకు నిర్మొహమాటం అంటే చాలా యిష్టం. పడిచస్తాను' అన్నాడు రాజు.

'నేనూ అంతే...మనిద్దరికీస్పిరిచువల్‌గా అంటే ఆధ్యాత్మికంగా ఏకాభిప్రాయము కుదిరిందన్నమాట. ఇంక అన్ని అభిప్రాయాలూ ఒకటే. అంచేత మనము తీసే పిక్చరు—'

రాజు మెల్లిగా రాయడు వేపు జరిగి— 'ఏమిటంటాడ్నా?' అన్నాడు.

ఇద్దరు ముగ్గురు ఆ మాట విన్నాడు. విని నవ్వాడు. 'స్పేర్ టైములో—అంటే తీరిక వేళల్లో నేను అబిసీనియన్ ఫిలాసఫీ చదువుతానులెండి. అది నా హాబీ.'

'అయ్య బాబోయ్' అన్నాడు రాజు.

'ఔనండి. నేనసలే ఇంటలెక్చువల్‌ని. దానికితోడు మాడర్న్ జాసి. నాకు ట్రాజడీ మృత్యువు, చీకటి, శ్మశానం, ఆకుజోళ్ళు, చాలాయిష్టం. ఈసంగతి 'సినీమార్ పేపర్' నించి నన్ను ఇంటర్వ్యూ చెయ్యవచ్చిన అతనుకూడా చెప్పాడు. ఈఐదు సబ్జెక్టులమీద నేను డబుల్ డబుల్ వాల్యూమ్ క్వాలిటో రెండు బుక్సులు రాస్తున్నాను. భవుళా బిమల్‌రాయ్‌కి వాటిలో ఓదాన్ని, శాంతారాంకి వాటిలో ఇంకోదాన్ని, ఫిలిం తియ్యమని ఇస్తానని తెలుస్తోంది. వరల్డ్‌రైట్సు నారూములోనే ఉంటాయనుకోండి. ఇందాక నేం చెపుతున్నానూ?...మర్చిపోయాను. ఫర్గాట్. నాకిదో జబ్బండి. ఈ ఫర్గాటింగు. నాకు మరుపు వుందన్నమాట కూడా మర్చిపోతాను అప్పుడప్పుడు. హాయ్...హవ్వ... ఆబలింతలు—శిద్ద డొస్తాళ్ళి కాబోలు... హాయ్'

'మీరు వాలిసుగ్రీవ తీస్తానన్నారు' అన్నాడు రాజు—దొరికిన ఛాన్సు వదలకూడదని.

'హుమ్మయ్య వాలిసుగ్రీవ కదూ. యస్. అది నా స్పెషల్ సబ్జెక్టు మీరు ఎవర్నడిగినా నాదగ్గరకే పంపిస్తారు. ఓటోకాసులోంచే అది ఫిలిం తీస్తాననేవాణ్నట ... బాయ్. ప్రొడ్యూసరుగారు డబ్బులిస్తారుగానీ, గెట్ గుడ్ కాఫీ ఓ గోల్డ్‌ఫాక్ పెట్టెకూడా ... వాలికథలో తమాషా ఏమిటంటే, ... మీదగ్గిరో సిగరెట్టుందా ... వాడికీ రావణుడికీ ఒక కామనపోలిక ... ఏమిటిది ... చార్మినారా. ఐలవిట్ నాకు బలేయిష్టం... చార్మినారుకీ, రావణుడికీ, అయి మీన్ వాలికీ, పోలికేమిటంటే, — ఒక సైకాలజీ వుందండి. మీరు ఎప్పుడేనా చూశారో లేదోగాని. ఇప్పుడు రావణుడున్నాడా. చిన్నప్పట్నించీ హివాజ్ లవింగ్ దట్ గర్ల్ సీతా. ఆమాటకొస్తే పూర్వజన్మంనించీ అనాలి. అంటే, సీత ప్రీవియస్ బర్త్ అన్నమాట. ఏం. అలాంటపుడు, అతను ఎంత బాధపడతాడు? వాడూ హ్యూమన్‌బీయింగే. మానవమాత్రుడే. వాడిలోను బ్లడ్ పరిగెడుతోంది. అయినపుడు దిస్ యంగ్ డెవిల్ ఆఫ్ రామా—ఈ రాములవారువచ్చి ఆపిల్లని చటుక్కున పెళ్లాడేశాడు. ఏం?"

"వాలికథ" అన్నాడు రాజు భయపడుతూ.

'వస్తున్నా. అయామ్ కమింగ్. ఇదంతా వాలి సైకాలజీయేగా ... అంచేత నాచురల్లీ రావణా గాట్ యాంగ్రీ ... సో, హీస్టోల్ సీతా. ఆపిల్లని దొంగిలించాడు. వాలికేసు కూడా దాదాపు ఇంతే. దీనికి పార్లర్‌గా ఉంది. ఇతనుకూడా చిన్నప్పట్నించి, రుమని లవ్ చేసి ఉండాలి. అందుకని పొలిటికల్‌గా, రాజకీయంగా అల్లకల్లోలాలూ అపార్థాలూ వచ్చినపుడు, హీ మేడ్ గుడ్. బ్రదర్‌ని తరిమేసి రుమని కాజేశాడు రాముడొచ్చినపుడు, సుగ్రీవుడు అడగానే ఎందుకు సాయం చేస్తానన్నాడు? జస్ట్ ఫర్ దిస్ రీజన్. ఇదే కారణం. తన భార్యని రావణుడు ఎత్తుకుపోయాడుగదా. అలాగే, సుగ్రీవుడివైపుని వాలి చెక్కేశాడు. అదీ మెయిన్‌రీజన్. ఆబాధ తెలుసు కాబట్టే, సుగ్రీవుడికే సాయం చేశాడు. ఇంకోటి. రాముడు వాలిని చంపగానే మనం ఆసీను కట్ చేసి రావణాసురుడి సభని చూపించాలి. ఇలా ఈ బాణం తగిలి వాలి నేల కూలగానే అక్కడ రావణాసురుడి చేతిలో వైన్ గ్లాసో ఏదో జారిపడిపోవాలన్నమాట. పెద్దబాగ్రౌండ్ మ్యూజిక్. సిక్స్టీ డ్రమ్సూ థరీఫోర్ వైలిన్సూను. కామెరా సీత మీదకి పాన్. మళ్ళీ రావణుడిమీదకి కట్. టిల్ షాట్. క్లోజప్. 'ఏమిటి యపశకునము' అని డైలాగు. బ్రీఫ్‌గా, పవర్‌ఫుల్‌గా. ఈ ఇన్సిడెంటు రావణుడి భవిష్యత్తుమీద ఫోర్కాస్టులాటిదన్నమాట. దీన్ని మనం బాగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తే హిట్సు పడిపోతాయంతే. మన రామాయణం అపూర్వం, అనుత్తరం అయిపోతుంది." అని ఆగాడు ఇద్దరు ముగ్గురు రాజు మాట్లాడ్డానికి ఛాన్సు ఇచ్చి.

ఒక నిముషంలో రాజు కోలుకున్నాడు. "మరి మనం తీస్తున్నది వాలిసుగ్రీవకథకదండీ. వాలి బ్రదర్‌కి పోర్షన్ ఉన్నట్టులేదే... మీరు చెప్పేది రామాయణం ట్రీటుమెంటులావుంది."

ఇద్దరుముగ్గురు జాలిగానవ్వి, రాజు భుజం తట్టాడు. 'మరేం భయపడకండి. వాలి కథే తియ్యాలని మనకి శాసనం ఏమిటి. ఎవడా శాసించే వెధవ. డొక్క చీల్చి డోలుకట్టి ఆర్టెపాల్లో పెట్టేస్తాను. అంతగామనంతీసేది చివరికి రామాయణంగా తయారైతే పేరు మార్చేద్దాం. రామాయణం అనే పిలుద్దాం. వాటిజ్ దేర్, వాటిజ్ నేనేమ్. నాకు పేర్లలో నమ్మకం లేదు. అయామ్‌ది గ్రేటెస్ట్‌షోమాన్ నా అసిస్టెంట్లన్నట్టు. ఆల్మోస్ట్ ఏజీనియస్. పూర్తి జీనియస్‌నని పబ్లీకున ఒప్పేసుకోపోడానికి కారణం మాడెస్టీయే నంటే నమ్మండి. నిర్మొహమాటం అంటే ఉన్న అభిమానం కొద్దీ ఈ కాస్తేనా చెబుతున్నాను...ఇప్పుడు చూడండి. నేను వాలికథ మొదలుపెట్టి రామాయణంలోకి జారిపోయానంటే, ఎంత పరాకో మీరే చూసుకోండి. ఎవడేనా అలా చేసాడాఅని. అసలు రామాయణానికీ వాలిసుగ్రీవులకీ ఏమైనా సంబంధం ఉందా. అదేమిటి? విశ్వేవరు? అయినా నేను పరాకున ఇందులోకి జారిపోయానంటే, జీనియసువల్ల వచ్చేనష్టం మీరు గ్రహించగలరు."

"అదేమిటిసార్ అలా అంటారు. వాలి సుగ్రీవులకి రామాయణానికీ సంబంధం లేపోతే ఇంకేముందండి" అన్నాడు రాజు కొంచెం తటపటాయించి.

ఇద్దరు ముగ్గురు మళ్ళీ భళ్లున నవ్వాడు. 'అదటయ్యామాట! సంబంధం లేదంటే లేదనా. అన్నిటికీ అందరికీ ఎప్పుడూ ఏదో ఓ సంబంధం ఉంటూనే ఉంటుంది. రామా

(56 వ పేజీ చూడుడు)



'సెయింట్ జోన్' లో జీన్ సెబెర్గ్.

## విక్రమార్కుడి మార్కు సింహాసనం

(9 వ పేజీ తరువాయి)

యణానికీ భారతానికీ ఉంది; దానికీ హామ్లెట్ కీ వున్నది. దానికీ ఇంకా ఏది పడితే దానికీ సంబంధం ఉంది. రేపు మనం వాలి స్టోరీని తీసినపుడు ఫ్లాష్‌బాక్ లో భారత యుద్ధం, హామ్లెట్ లో ఘోష్టు సీను చూపిస్తాము లేదా."

'చూపిసామనుకోండి' అన్నాడు రాజు భయపడుతూ గుటక వేసి.

'ఇంకేం. అలాటపుడు, మరి వాటికి సంబంధం లేదనగలమా.'

'అవ లేమనుకోండి' అన్నాడు రాజు నసుగుతూ.

"అయినా రామాయణాన్ని 'ఆదికావ్యం' అంటారని మా మేష్టరు అన్నాడు."

'హాస్. అదానువు చెప్పేది. అది రైటైతే కావచ్చు. అంటే, రామాయణం ఫస్టున పబ్లిషు అయినట్టుంది. కాని భారత మేముందు జరిగినటు నాకు సుర్తు. ఇంక హామ్లెట్టంటావా. అది చాలా పాతది. వీటి కన్న ముందరదని మొన్న ఒక సీమదొర కూడా చెప్పాడు. ప్రింటు కావడానికి చాల రోజులు ముందర్నించీ దాన్ని డ్రామాఆడే వారుగదా. అయినా మనం ఓపని చెయ్యొచ్చు. పెద్ద బాక్సాఫీస్ అయిడియా. ప్రొడక్షనుతో పాటు మనం ఓ పేపరు మొదలుపెడదాం. అందులో ఓ కాంట్రవర్సీ. వాదప్రతివాదన వేదిక అని దానికి హెడ్డింగు.

"ఏదిముందు? హామ్లెట్టా, రామాయణావా, మహాభారతావా? ఏది ముందు జరిగింది? ఏది ఫస్టున పబ్లిషు అయింది? అని నోటీసు వేదాం. ఇందులో బయటపడే ట్రూతుని మా మహత్తర పౌరాణిక చిత్రము వాలిసుగ్రీవలో చేర్చుతాము అని కూడా బెదిరిద్దాం. అక్కడితో జనం దీని మీద కొట్టుకు ఛస్తారు. ప్రజలంటే వెర్రి వెధవలు. గొర్రెలమంద సైకాలజీ. ఇటు మంచి పబ్లిసిటీ; పిక్చరు గారంటీ హిట్టు. సరేనా?"

'సరేనండి' అన్నాడు రాజు బిక్క మొహం పెట్టి.

'మీరు ఢల్ గా ఉన్నారు. ఏది ఓ హండ్రెడు ఇలా పారెయ్యండి.'

'నో సార్. హండ్రెడ్ ఈజ్ బాంక్. అయామ్ పే చెక్. టుమారో మార్నింగ్ కమ్' అన్నాడు రాజు.

'వెరిగుడ్. సో. ఈ పిక్చరు సాకిస్తారుగా' అన్నాడు ఇద్దరు ముగురు.

'ఎంత మాటండి' అన్నాడు రాజు నవ్వి.

* * *

'మీరు చాలా అన్యాయంచేశారు. డైరక్షను నాకే ఇస్తానని ముందర చెప్పి, తీరా వాడికి మాటిచ్చారు" అన్నాడు అసిస్టెంట్ డైరెక్టరు రాయుడు కోపంగా, బాధగా.

'మా కేంగర్దోయ్' అన్నాడు రాజు అరు బయట గాలిపిల్చి మామయ్య అనుకుంటూ.

'ఏమోనండి మా మామయ్య పోయెం గ్నాపకం వస్తోంది. 'కుణకుణముల్ ప్రభు దివ్య చిత్రముల్' అని, అన్నాడు రాయుడు దిగులుగా.

(పై వారం ప్రొడక్షన్‌లో రాజు) ★

## న్యూఢిల్లీ లేఖ

(6-వ పేజీ తరువాయి

విశ్వసించను," అన్నాడు విన్‌స్టన్ చర్చిల్. నిజంగా ప్రజాస్వామ్యమన్నది హేతుబద్ధమయే వుండాలి; న్యాయం, ధర్మం దానికి ప్రాతిపదికలు. దీన్ని కాదనలేము.

అయితే మనదేశంలో – ముఖ్యంగా రాజధానిలో – ప్రజాస్వామ్యం ఎలా నడుస్తున్నదంటారు?

మనుషులు బహిరంగ వీధులలో తిష్ఠవేసి కూచుంటారు. అమ్మకూడదని నిషేధించిన తినుబండారాలనే అక్కడ బహిరంగంగా అమ్ముతుంటారు. ఈ విధంగా శాసన ధిక్కారం చేసేవారిపై ఎవరూ ఏవిధమైన చర్య తీసుకోరు. అథవా ఏదైనా చర్య తీసుకోవడమే జరిగిందో, పార్లమెంటులో కాంగ్రెస్ సభ్యులేగాపు కేకలుపెట్టి గగ్గోలు చేస్తారు!

ప్రభుత్వ స్థలాలను నిస్సంకోచంగా ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పాటుచేసుకుంటుంటే పార్లమెంటులోని ఢిల్లీ ప్రతినిధులు వీరికి అండగా నిలుస్తారు; అందుచేత ఆ స్థలాలను ఖాళీచేయడమంటూ జరగదు. ఈ విధంగా చట్టవిరుద్ధంగా ఢిల్లీలో దాదాపు 40 వేల అక్రమ నివాసాలు ఏర్పడాయి. చటవిరుద్ధమైన ఈ కట్టడాలను ఢిల్లీ పాలకులు చట్టబద్ధం చేసివేస్తున్నారు. భారత ప్రజల ధనాన్ని కోట్లకొలదీ వెచ్చించి ఈ న్యూఢిల్లీ నగరాన్ని నిర్మించారు. దీన్ని సక్రమమైన స్థితిలో వుంచడానికి ఒకవేపు కోటు ఖర్చవుతున్నాయి; మురికికూపాల నిర్మూలనకని మరి కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారు. న్యూఢిల్లీ మొత్తాన్నే ఒక పెద్ద మురికికూపంగా మార్చివేయడానికి ఎన్ని ప్రయత్నాలు జరగాలో అన్నీ మరొకవేపునుంచి జరుగుతున్నాయి. నగరం ఎలా తయారవుతున్నదో ప్రత్యక్షంగా చూడాలేగాని వర్ణించలేము. లిటన్ రోడ్డులోవున్న చైనా రాయబారి కార్యాలయానికి ఎదురుగా ఈమధ్యే ఒక మురికి కూపం వెలిసింది; ఇండియా గేట్ ప్రాంతమంతా గత పదేళ్లలో అక్కడ వర్ధిల్లిన హోటళ్ళతో నానా కశ్మలంగా నూ తయారైంది. దండిగా తిండి తినడమే పంజాబీ సంస్కృతికంతకూ మూలకందం! కాబట్టి నగరంలో ఇలాటి మురికికూపాల సంఖ్య పెరిగిపోవలసిందేగాని తరగదు.

ఇంతెందుకు? ఒక్కసారి న్యూఢిల్లీ పురపాలక సంఘ కార్యాలయానికి వెళ్లిచూస్తే చాలు అంతా తెలిసిపోతుంది. కార్యాలయ ఆవరణంలోనే ఒక మూల విరిగిపోయిన కుర్చీలు, నిరుపయోగమైన ఇతర కొయ్యసామాన్లూ కొండలలా కుప్పలు పడి వుంటాయి. వచ్చేపోయేవాళ్ళు నడిచే నడవాలలో రాసులమీద కాగితాల ఫైళు కుప్పలు కుప్పలుగా అడ్డదిడ్డంగా పెట్టివుంటాయి. ఆవరణంలో వున్న ఒక్క చిన్నతోట అదృశ్యమైపోతున్నది. తమ కార్యాలయాన్నే ఇంత అల్లకల్లోలంగా తయారుచేసిన పురపాలక సంఘం నగరంలో పారిశుద్ధ్యప్రమాణాల నేమి కాపాడగలదు? పురపాలక సంఘంలో సిక్కుల సంఖ్యాధిక్యత యథాప్రకారం వుండాలని ఈమధ్య కొందరు సిక్కు సభ్యులు హోం మంత్రి పంత్ వద్దకు రాయబారం వెళ్ళారు. పంత్ వారికి తగిన సమాధానంచెప్పి పంపించారు! ఇదీ మన రాజధాని స్థితి! ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad




"ఏమండోయ్! వరహాలరాజుగారూ!"

"ఎవరది! ఇలా కొంచెం దగ్గిర్గా క్లోజప్పులోకి రండి."

"నమస్కారమండి. నేను......గుర్తులేనూ?...రాయుణ్ణి! భవదీయుణ్ణి"

"గ్నాపకం రాలేదు. కొంచెం ప్లాష్ బాకులో మాట్లాడి మీ వెనకటికథ చెప్పండి" అన్నాడు రాజు నల్లకళ్లజోడులోంచి గంభీరంగా చూస్తూ.

రాయుడు వినయంగా నవ్వాడు. 'చెప్పటానికి నేను రెడీయే కానండి, వెనకటి కథంతా చెప్తే ఇప్పుడు కథకి చోటు చాలదని భయం. పాసార్థిగారు ఊరుకోరు.'

'వారట్టే దగాకోరులా ఉన్నారే. ఎక్కడా దొరకడు. బాక్సాఫీస్ ఫిలింరైటర్లకన్న అన్యాయం. నేను డబ్బులేక లాట్రీ కొడుంటే అప్పుడంతా రాసి, తీరా ప్రొడ్యూసర్నెవరికి పబ్లిసిటీ ఇవ్వాలని పరారీఅయిపోయాడు...డోంట్ కేర్. నీకథ చెప్పు. నువ్వెవరు?"

"నేను రాయుణ్ణిగదండీ. మీరూ నేనూ నాలుగైదు కథలనించి కలిసి తిరుగుతున్నాం. ఒక్కటే తాగి, ఒక్క సిగరెట్ కాల్చుకున్నవాళ్ళం..."

"హోహో. తెలిసింది. నువ్వు రాయుడి వన్నమాట. అసంగతి చెప్పవేం."

"చెప్పానండి."

"చదివితే చెప్పావుగాని ఇప్పుడేం చెయ్యటం. వాటీజ్ మై నెక్స్ట్ స్టెప్."

"ఎస్ పాసార్థిగార్ని కనుక్కోరాదండీ?"

"య్యాస్...కాదుకాదు చఫ్! వాడెవడు మధ్య నేనేం చెయ్యాలో చెప్పేందుకు. నా యిష్టం వచ్చినట్టు చేస్తాను. కొంతసే పిచ్చరు తీస్తాను. స్టుడియోకి నడు" అన్నాడు రాజు పాసార్థిమీద కోపం కొద్దీ.

రాయుడు మటుకు సై అనలేదు. కొంచెం గౌరవంగా, కొంత జాలిగా నవ్వాడు "సార్ పాసారి వద్దన్నా సరే, వరేనన్నా సరే; మీరు మాత్రం యిప్పుడు పిచ్చరు తియ్యలేరు."

"నటెన్. అయామే లాక్ టుపీస్. ఎందుకు తియ్యలేను."

"బట్ యువార్ నాట్ రా ఫిలింకోటా. ...మీదగ్గిర లక్షలక్షల డబ్భైవేల రూపాయలున్నా ఫిలిం తియ్యలేరు. ఇప్పుడు రా ఫిలిం దొరకటంలేదు. అందికే నేకదా కిందటిసారి నాకెళ్లముందర మీరుస్టుడియో మూటెత్తుకెళ్లి గల్లంతయిపోయారు. అవాళ ఫిలింలేక కాల్షీటు కాన్సిలైంది. అప్పట్నుంచి ఇంకా ఫిలిం తియ్యలేదేం మరి...మీకే ఆలోచించండి."

రాజు ఆశ్చర్యపడి లేచాక, నిజమే నా అన్నాడు. రాయుడి జవాబు వినకుండానే, అంచేతేననమాట నేను కనబట్టంలేదు అన్నాడు. మరిప్పుడెలా అన్నాడు.

రాయుడు ఎలా అని ప్రతిధ్వనించాడు.

"పోనీ పాసార్థి నడిగితే, రాఫిలింకోటా యిప్పించమని?"

"అయ్యన పోండి. ఆయనేం యిస్తాడు."

రాజు ఆలోచనలో మునిగిపోయి తేలాడు.

"వాడి సొమ్మేం పోయింది? కథలో ఉత్తుత్తి సినిమాకోసమే కదా ఈ కోటా" అన్నాడు తెలివిగా.

"ఉత్తుత్తి సినిమాలకోసం కోటాలగిరాకీ కూడా చాలా ఎక్కువగా ఉందండి. కొందరు నిజం సినిమాలు తియ్యడానికి ఉత్తుత్తి కోటాలు దొరకుతున్నాయి. మనలా ఉత్తుత్తి సినిమాలు తీసేవాళ్ళకేవీ?"

"నటన్...నే నెవరనుకుంటున్నావు. అయామే లాక్ టూపీస్. బిగ్ ప్రొడ్యూసర్ డైరెక్టర్ యాక్టర్. నాకు బోల్డు గ్లామరుంది!"

"నరేండి. మీకు సినిమామీద చాలా గ్లామరుంది."

* * *

"ఉత్తకాకిగోల"

* * *

'ఎవరది!' అన్నారు రాజూ రాయుడూ జాయింటుగా ఉలిక్కిపడి. ఒకళ్ళనొకళ్ళు చూసుకోడం అయ్యాక చుట్టూ చూశారు. ఎవరూ కనబళ్ళేదు. "ఎవరది మన్ని కాకిగోల అంటూ. నువ్వా?" అన్నాడు రాజు మెల్లిగా.

"కాదు. మీరా?"

"కాదు. ఎవరో_"

"ఎవరూ కనబట్టంలేదండీ...కాని".

"పాసార్థిగాడు కాదుగదా"

"కాదు. వాడలా అనడులెండి. కాని_ ఎవరో చెప్పనా! ఈ కథ చదువుతున్న వారనుకుంటా."

"నిజమే?"

"ఒట్టూ."

రాజు హఠాత్తుగా గాంభీర్యం పులుముకున్నాడు. కాలరు సర్దుకున్నాడు. కళ్ళజోడు తీసి తుడిచి మళ్ళీపెట్టుకున్నాడు. జోగ్గా పొడిదగ్గుదగ్గాడు. కీచి నటించాడు. ఆ కారే వస్తున్న ఆదికారు నాపాడు. మాట్లాడకుండా ఎక్కిపోయాడు. "స్టార్ట్" అన్నాడు ముక్తసరిగా.

'ఎంగా' అన్నాడు టాక్సీవాడు.

'ఇమ్మిడియట్లీ' అన్నాడు రాజు నాటీగా.

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

'అదు షర్తా౽బా డ్యూం గె అని శేట్టా, అది చొల్ల మా బేంగిరియే'

'స్టుడియో' అన్నాడు రాజు టూకీగా కోపంగా.

'ఇద్దో పరక్కారేం'

*　　*　　*

రాజు స్టుడియో హాలులో కూర్చున్నాడు.

"నెంబరు టూ ఫ్లోరు, కుడివైపు టాలోట మన షూటింగు పదండి" అన్నాడు రాయుడు దైన్యం కనుక్కొచ్చి.

శరపోలరాజు ఎంతో సంతోషంతో పొంగిపోతున్నాడు

"చూడగా చూడగా నేను సినిమావాళ్లలో కలిసిపోయినట్టే ఉంది" అన్నాడు

"కాక మరేమిటండీ ఫిలిం ప్రొడ్యూసరు అయి ఉండికూడా ఆశ్చర్యం ఏమిటండీ మరీ బడాయి. ఏదో ముతక సామెతవతుగా ఉంది మీరన్నది"

*　　*　　*

సెట్ మీద చీకటిగా నిశ్శబ్దంగా ఉంది ఒకరిద్దరు కునికిపాట్లు పడుతున్నారు ఒక పూలబాల, మేకప్‌మన్ కొసరికొసరి వేసిన పసరంతరంగును జాకెట్ మిరర్ లో పరిచూసి దిద్దుకుంటోంది 'మాతాత చచ్చిపోయి నాకు డబ్బురాగానే' తీసే నెస్ట్ పిక్చర్ లో తను ఆమెను ఎంత పైకి తీసుకురాబోతున్నాడో, మెల్లిగా చెబుతున్నాడు ఒక ప్రొడక్షన్ అసిస్టెంట్. ఏడిశావు పోదూ అంటోంది ఆమె హేళనగా. 'కాయ్‌నా రంగా' అని ఆ గిరీశాన్ని వెక్కిరిస్తున్నాడు ఒక అసిస్టెంట్ డైరెక్టరు ఓమూలనున్న ఈ ముగురు మినహా మిగతా వాళ్ళంతా దిగులుగా చూస్తున్నారు దళదిశలా.

సెట్ మధ్యన, కెమెరా నీడన, ఓకుర్చీలో ఒక గెరాజుతు పెద్దమనిషి సన్నగా, నల్లగా దిగులుగా కూర్చున్నాడు ఎపుగా పండిన జొన్నచేలో, కంకులబరువుకి తలవాల్చిన మొక్కలా, అయిడియాల భారంతో దాదాపు నడ్డివరకూ ఆయన వంగిపోయాడు మోకాళ్ళమీద మోచేతులాన్చి ఎడమ అరచేతిలో మొహం దాచేసుకుని, కుడిచేతి వేళ్ళతో ఒత్తుజుత్తును లాలిస్తున్నాడు.

రాజూ రాయుడూ సభామందిర మధ్యానికి వచ్చారు జోళ్ళు చప్పుడు చేసుకుంటూ సభలో ఉన్న వారంతా హడలిపోయి వింతగా చూశారు వారివంక హాలాహలం మింగబోతున్న శివుడిని దేవతలు అలా చూసి ఉండరు శిబిచక్రవర్తి పావురంకోసం అని తక్కెడలో ఎక్కుతున్నపుడు ఆయన ఫాన్‌లు అలాచూసి ఉండరు. సిడ్నీ కార్టన్ తన ప్రియురాలిసౌఖ్యంకోసం గిలటన్‌లో తలపెట్ట తలపడినపుడు ప్రేక్షకులు అలాచూసి ఉండరు అయితే పైవాళ్ళు ఓ గొప్ప కార్యం కోసం త్యాగం చేశారు మరి వీళ్ళు? వీళ్ళు దేనికోసం ఇంత త్యాగం చేస్తున్నారు? ఇంతటి సాహసం ఏల? అని పరిపరివిధాల తర్కించుకున్నారు డైరెక్టరుగారికి కోపం వస్తే వాళ్ళకి పుట్టగతులుండవే అని పరితపించారు ఇలా ఉండగా, దీనికి తోడుగా రాజు ప్రేశేగిపోయి కాళిదాసు తాలూకు 'రాభణాసురుడు' డైలాగులాటిది ఒకటి అనేశాడు

మొదట అతనూ ఓర్పు చూపాడు. కుర్చీలో ఆయన తనకి మర్యాద చేసాడేమో నని ఆయన ఎంతకీ కదలకపోయేసరికి, శ్రద్ధగా చూశాడు. తెలివైనవాడు కాబట్టి ఓహో అనుకున్నాడు కారణం ఊహించేసి

'ఎవరు పోయారూ?' అన్నాడు గట్టిగా.

రాయడికి పై ప్రాణాలు పైకిపోయాయి లోపలివి అరికాళ్ళదాకా దిగిపోయాయి

"ష్ ఎంతమాట అనేశారు ఆయనే డైరెక్టరుగారు మూడ్ లో ఉన్నారు ఇప్పుడే ఆయనకి అయిడియాలు అవుతున్నాయి" అన్నాడు రాయుడు భయభక్తులతో

అంతలోకే డైరెక్టరుగారే తలెత్తారు 'ఎవర్రా నువ్వు' అంది ఆయన మంద్రగ్రీవం.

"నేనండి ప్రొడ్యూసర్నండి తమరి యజమానిని" అన్నాడు రాజు వినయంగా

"ఓ కూర్చో మాటాడకు" అన్నాడు డైరెక్టరుగారు

రాజు కూర్చున్నాడు 'యాక్టర్లు ఎవరెవరండీ మ్యూజిక్కు ఎవరండీ పాటలు ఎవరండీ' అన్నాడు ఉత్సాహంగా

'సైలెన్స్' అని గావుకేక పెట్టాడు డైరెక్టరుగారు సైలెన్సు చక్కావచ్చి చేతులుకట్టుకు నిల్చుంది.

డైరెక్టరుగారు రాజుమీదకి అభిమానం రంగేసిన నవ్వు విసిరారు రాజు దానికి కృతజ్ఞత పులిమి ఆయనకి మళ్ళీ యిచ్చేశాడు.

'యాక్టరు ఇపుడిపుడేరారు రాత్రి ఏడింటికి వస్తారు. మ్యూజిక్ రెడీ అయినట్టే ఎవర్రా అక్కడ మ్యూజిక్ ఇలా తెండి' అన్నాడు డైరెక్టరు

సన్నటి నల్లటి కుర్రాడొకడు ఓ అట్టపెటి తెచ్చి అందిచ్చి నిల్చున్నాడు

'ఇతనేనా మ్యూజిక్ డైరెక్టరు?' అన్నాడు రాజు

'అబ్బే నేను కాదండి నాకేం తెలీదు' అన్నాడు కుర్రాడు తుళ్ళిపడి

డైరెక్టరు నవ్వాడు 'మ్మనం' అన్నాడు సగర్వంగా

'మీకు మ్యూజిక్ డైరెక్షనింగుకూడా వచ్చా?'


## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము శరీరాన్ని గుల్లచేయక మేకాకుండా యీ వ్యాధి తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము తొడల్లో తిమ్మిరి నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం ఆకలి గొంతు నోరు యెండుట దురదలు కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం శరీరమంతా పోట్లు కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ గడలు రాచపుండ్లు యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

వీనస్‌థారమ్ మాత్రలు వాడి అనేక వేల మంది తమబాధల నుండినివారణపొంది మృత్యు కరాళము నుండి రక్షింపబడిరి 'వీనస్ థారమ్' శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును వీనస్ థారమ్ కొద్ది వ్యయముతో సుఖముగా తేలికగా సేవించవచ్చును దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

దర: 50 మాత్రల సీసా రు 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము

లభించు స్థలము:

Venus Research Laboratory (A P W)

P O Box No 587, Calcutta



## కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం

వెల (సాదా) రు 3/-

(స్పెషల్) రు 5/-

(ఎక్‌స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజిప్యాకింగుప్రత్యేకం

P DEVEE & CO (A P) Calcutta-40

'మీకు రాదా!' అని ఉరిమాడు డైరెక్టరు.

'వచ్చునమకోండి. !' అన్నాడు రాజు నటకరించి

"మరింకే అలా అడుగుతారు. ఇదిగో ఇందులో పన్నెండు పాటలున్నాయి పద కొండే అనుకోండి పదకొండో దెబ్బో, పిక్చర్లో చాలుగోడి అన్నమాట అది సిక్స మినిట్ సాంగులెండి"

రాజు ఆశ్చర్యపోయాడు "ఎంత ఆశ్చర్యం! నేను విన్న ప్రొడ్యూసరు అయ్యాను యివాళికే మ్యూజికల్ రికార్డింగు ఫినిషింగయి పోయిందంటే-భలేగావుంది కదూ"

"కాగుమరి రికార్డింగేమిటి, ఈ సాంగ్సన్నీ హిట్ అయిన సాంగ్సే అందుకే అందరూ ప్రొడ్యూసర్లూ నా సెలక్షనంటే, పడి ఛస్తారు"

"ఏదీ చూడనివ్వండి" అన్నాడు రాజు అట్టపెట్టె అందుకుంటూ.

'వన్ మినిట్' అన్నాడు డైరెక్టరు ఆ పెట్టెమూత అదిమిపట్టి, 'ఇందులో ఎవ రెవరుంటారు గెస్ చెయ్యండి' అన్నాడు

రాజుకి అర్థం కాలేదు. 'ఎవరంటా రేమిటి ఇందులో మనషు లుంటారా?' అన్నాడు రాయుడితో మెల్లిగా.

"అయన్నే చెప్పమను" అన్నాడు రాయుడు నవ్వి

డైరెక్టరు అట్టహాసం చేశాడు "హాఫీ నయ్యార్, నౌషాద్, రామచంద్ర,— అఫ్ కోర్స్ శంకర జైకిషనూ, బర్మన్, బిశ్వాస్, వరకె అందలో సాంగుకోసం త్రిపాఠీ అక్కడికే మయింది ఇండియాస్ బాక్సాఫీస్ మ్యూజిక్ డైరెక్టర్స్ ఏడుగుర్ని మన పిక్చరుకి బుక్ చేశాం అన్నమాట చూస్కో మరి తడాఖా".

"ఓరి నాయనో! వాళ్ళలో ఒక్కొక్కడినే మనం భరించలేమని పేపర్లో రాశారే! ఏడుగుర్నీ ఇంకేమన్నా ఉందా మనం పిక్చరు తీస్తున్నామా? దివాలా ఎత్తుతున్నామా? వాళ్ళ సోడాలికే రోజు కిరవై రూపాయ లవుతాయట — సోడాలతో నీళ్ళోసుకుంటార్ట. — మంచినీళ్ళు అలవాటు లేక బాదంకీరూ గట్రా తాగుతారంట ఏర్కండిషన్ లేకపోతే గదంతా అయి పిక్కిరిం పోయిస్తారట"

"మరేం ఫరవాలేదు ఆధైర్యపడకుడు. నేను రోజుకి పదిరూపాయలు దాటకుండా చూస్తాను" అన్నాడు. హఠాత్తుగా వచ్చిన ఒక నడికారు మీసాలాయన చాలా ఉత్సాహంగా.

"మీరెవరు?"

(వారిపేరు 'వశేష' గిరి ఉద్యోగం ప్రొడక్షన్ మేనేజర్ గిరీ ఏలాంటి ఖర్చులో నైనా డబ్బు కొస్తాకూస్తా 'శేషం' మిగిల్చే వినికిడి). (వశేషం)


# కొల్గేట్ క్లోరోఫిల్ చిగుళ్లను గట్టిపరుస్తుందని

## వైద్యపరీక్షలో రుజువైంది!



**చిగుళ్లను బలపరుస్తుంది!**

కొల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్‌తో రోజూ పళ్లను క్రమంతప్పకుండా తోముకుంటే చిగుళ్లు గట్టిపడ డానికి అవసరమైన జీవకణాలు పెరుగగలవు.


**దుర్గంధాన్ని వెంటనే,గట్టిగా నిర్మూలిస్తుంది!**

ఇతర మామూలు టూత్ పేస్ట్‌లకంటే కొల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్ దుర్గంధాన్ని గట్టిగా నిర్మూలించగలదని ఇటీవల జరిగిన పరీక్షలో రుజువైంది

**దంతక్షయాన్ని నివారిస్తుంది!**


భుజించగానే కొల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్‌తో పళ్లు తోముకుంటే పళ్ల మెరుగును హరించే ఆమ్లాలను తగ్గించి, తద్వారా దంతక్షయాన్ని నివారించ గలదు'

**ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్ లేదు**




• నీటిలో కరిగే క్లోరోఫిలిన్స్ గలవు.

**ఇప్పుడు!** ఆదాయకరమైన పెద్దసైజులో దొరుకుతుంది



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

(గతవారం తరువాయి)

'వీరెవరు?'

'వీరి పేరు శేషగిరి. ప్రొడక్షను మానేజరు' అన్నాడు డైరెక్టరు.

అని, డబ్బు పొదుపు చెయ్యాలని ఊహూ ఉత్సాహపడిపోతున్న సశేషగిరివంక చూసి, 'గిరిగారూ! మీరేమీ పొదుపు చెయ్యక్కర్లే అదేదో నే చూస్తా...రాజుగారూ! మీరెవర్నీ నమ్మకండి. ప్రొడక్షన్ మానేజర్లని పెట్టుకోడం దురుసునోటి అప్పులాళ్ళ బిల్లు భోంచెయ్యడానికేనని గుర్తించుకోండి" అని ధైర్యం చెప్పాడు డైరెక్టరుగారు.

"సరే యిప్పుడు ఏం చేద్దాం. మూజిక్కు సంగతి చెప్పండి" అన్నాడు రాజు విసుగ్గా.

డైరెక్టరుగారు గ్రామఫోను తెప్పించారు. అటపెట్టె విప్పి, ఒక్కొక్క ప్లేటే పెట్టించారు.

గ్రామఫోను పెడుతున్నాయన, ఒకొక్క పాటకీ ముందు, దానిపేరు, మ్యూజిక్ డైరక్టరు పేరూ చెప్పి, పెడుతున్నాడు. ఇది శాడ్ సాంగ్, ఇది గ్లాడ్ సాంగ్, ఇది మాడ్ సాంగ్, మూడ్ సాంగ్, అని తీర్పు చెబుతున్నారు డైరెకరుగారు.

అయితే యిపుడు మనం హిందీ పిక్చరు తీస్తున్నామన్నమాట హారినీ! అన్నాడు రాజు తెలివితేటలన్నీ వాడేసి.

'నోనో తెలుగే. ఇది హిట్టయితే ఏకంగా టమిల్, హిందీలలో తీసిపారేద్దాం... ఇపుడు మీరు వింటున్నవి అన్నీ హిందీ హిట్ సాంగ్స్. వీటిని అన్నిటినీ మనం ఎడిట్ చేసి తెలుగు చేస్తూన్నాం ఇగో ఈయనే ఇవి ఎడిట్ చేసే ఆయన' అన్నాడు డైరెకరుగారు.

గ్రామఫోను పెడుతున్న పెద్దమనిషి గంభీరంగా రాజుకి దండం పెట్టాడు.

'మూజిక్ డైరెక్టరో మరి?' అన్నాడు రాజు.

"మూజిక్ డైరెక్టరు అంటూ వేరేతేరు వాళ్ళు చాలా అడుగుతారు. చెప్పినట్టు అందరూ వినరు. మనకు మూజికు ఎడిటరే ఉంటాడు. డైరెక్షను మనదే" అన్నారు డైరెక్టరుగారు. దగ్గిరేఉన్న కుర్రాడు ఆయన గుండెమీద తీరిగా కొట్టాడు.

రాజు బుర్రలో ఓ ఆలోచన మెరిసింది. ఏదో అనబోయి తగ్గాడు...తటపటాయించాడు. తెగించి లేచి, "డైరెక్టరుగారూ ఓ చిన్నమాట. అసింటారండి" అన్నాడు.

డైరెక్టరు కదల్లేదు. చుట్టూచూసి, హుంకరించాడు. అంతా దూరంగా వెళ్లారు 'చెప్పండి' అన్నాడాయన.

ఈ అయిడియా చూసిన రాజు ఆశ్చర్యానికి అంతులేదు. ఆనందానికి హద్దులేదు 'ఎలాగైనా డైరెక్టరంటే డైరెక్టరే' అన్నాడు.

"కాపోతే డైరెక్టరంటే ప్రొడ్యూసరెలా అవుతుంది."

"అదికాదుసార్. మీకెంత బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది! మనం అసింటా వెళ్ళాం అంటే, మిగతా వాళ్లని దూరంగా పంపేసి, మనం కదలకుండానే అసింటా వెళ్ళినట్టు చేశారు. అయిడియాకాదూ ఇది మరి!"

'అదా!' అన్నాడు డైరెక్టరుగారు ఇలాంటివి చాలా సహజమన్నట్టు.

రాజు, ఆయనదగ్గరగా జరిగాడు.

"చూడు గురూ! ఈ పిక్చర్లో కాంగ్సు తెలుగులోనే ఉంటాయిగదా! అవి మన్ని రాయనిస్తారూ? అయామే గుడ్ సాంగ్ రైటర్ :" అన్నాడు రాజు మెల్లిగా.

డైరెక్టరుగారు ఫెళ ఫెళ నవ్వేశారు కొంచెం అసింటా ఉన్న స్టుడియో కొండ గుహ 'ఎళ ఎళ' అని ప్రతిధ్వనించింది.

'భలే వాడివయ్యా ఈపిక్చరు నీది. నువ్వే ప్రొడ్యూసరువి. పాటలు రాయాలనుంటే నిన్ను అడ్డే వాడెవడు. దర్జాగా రాసెయ్ కాని ఒకటే చిక్కు నువ్వు పెద్దరైటరని నాకు తెలీదే. పసిగట్ట లేకపోయా. అందుకని ఏం చేశానంటే భావమరిది లేడూ—

'మీకు బామ్మర్ది ఉన్నాడా'

'ఉన్నాడు లే. వెధవ ఘోరుఘోరం తప్పి అడ్డగాడిదలా తిరుగుతూంటే - తప్పితే సెంగాని, వాడికీ యమ వెట్టుంది లే-సరే ఈలైను లో పెడదామని ఓడజనుపాటం ప్రసకాలు వాడిముందర పడేసి పాటలు రాయి వెధవా యీ అన్నాను. తీరా చూస్తే వాడన్నీ హిట్ సాంగ్స్ రాసేశాడు! దారుణంకదూ! అన్నీ బ్రహ్మాండంగా ఉన్నాయి. ముందరేమో, పాటకి వంద ఇప్పిద్దామనుకున్న వాణ్ణల్లా సంతోషం కొద్దీపాటకి నాలుగొందలు ఇప్పిస్తానన్నాను. వాడిబిల్లు చూస్తారుగదూ అన్నట్టు...ఇదో రాజుగారూ. ఒకటి చెబుతా. మనం కవులనెప్పుడూ బాధపెట్టకూడదు. అది చాలామహాపాపం. కాని సినిమావాళ్ళంతా అంతే. అన్నిటికీ తగలేస్తారుగాని కవిదగ్గర కొచ్చేసరికి బేరం ఆడతారు. పొదుపుచేసారు వందిచ్చి పదొందలికి బిల్లు రాయించుకుని, స్టార్లకిచ్చిన బ్లాకు డబ్బుని

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

పడుతుంటారు. దానికి కూడా తిప్పి తిప్పి ఏడిపిస్తారు. ఇది నాకిష్టం లేదు. అంచేత మీరుముందర కవిగాడికి ఇవ్వండి. పాటలన్నీ శేషైనవి."

రాజు ఈ గంభీరోపన్యాసానికి ఉబ్బితబ్బిబ్బయ్యాడు. అతనికి చాలా గర్వం కలిగింది. ముందే అదర్శకం పెని అన్నాడు. తప్పకుండా కవికి ఇచ్చేదామన్నాడు.

"కాని ఇంకొక్క రిక్వెస్టు సార్, నేను కొంచ్చు రాయలేకపోతే పాయెగాని, రాసిన వాటిలో ఎక్కడేనా 'అర్ణవము' అనే మాట పెట్టించండి. అది భలేపదండు లెండి. నాకు చాలాయిష్టం. ఎప్పటించో అదిపెట్టి పాట రాయాలనీ, అదిపెట్టి పిక్చరు తియ్యాలనీ కలలు గాంచుతున్నాను" అని ప్రాధేయపడ్డాడు.

ప్రొడ్యూసరు ముచ్చట చెల్లించాలని డైరెక్టరుకూడా ముచ్చటపడ్డాడు. అసలు అలాటి పెద్దమాటలు ఓపజనేనా ఉండా అన్నాడు. ఉంటే డిస్ట్రిబ్యూటర్సుకూడా తొరగా డబ్బివ్వచ్చును అన్నాడు. వెంటనే ఫ్లోరు అవతల గాలి పీలుస్తున్న తన బావమరదిని పిలిపించాడు.

'ఈనే కవిగారు!' అని పరిచయం చేశాడు. 'ఏరా అబ్బీ!' 'అర్ణవం'ట అదెక్కడేనా పెట్టావా పాటల్లో' అన్నాడు.

'లేదు బావా ఏమిటది?'

"నీబొంద ఎందుకు పెట్టలే? బుద్ధిలేదు? అర్ణవం అన్నమాట లేకుండా పాటలు రాసినవాడివి నువ్వెందుకు పనికొస్తావు? అసలు అదిలేకుండా వినడన్నా పాటలు రాస్తాడాఅని. వెంటనేపెట్టు" అని గర్జించాడు.

"పెడతానుబావా కాని అలాటి మాట లేదు: ఉన్నా ఇందులో పనికిరాదు" అన్నాడు బావమరిది ధైర్యంగా, ఓపక్క తలత్ మహమద్ కంఠంలా గజగజ వణికిపోతూ.

"ఛప్! ప్రొడ్యూసరుగారికన్న తెలుసా నీకు?"

జేబులోంచి కాయితాలు తీసి గబగబ చూసి, 'అయినా ఎక్కడా పట్టదుబావా. అన్నరైటుగా ఉన్నాయి. చోటూలేదు. సందర్భం కుదరదు' అన్నాడు బావమరది జంకుతూనే.

'పెటమంటే నీగాదూ... మూపరింపోజు చెయ్యి చోటులేపోతే... మీ కవిగాళ్ళతో ఇదే చిక్కు. చెబితే వినరు. తిడితే కనరు. స్వతంత్రం మింగేస్తున్నారు ప్రొడ్యూసర్లని గోల' అని మండిపడ్డారు డైరెక్టరుగారు.

బావమరిది ముందు దిక్కుమొహం పెట్టి అనక దుఃఖసముద్రంలో మునిగిపోయాడు.

ఇదంతా చూసి, రాజుకి ఏడుపొచ్చేసింది. భయం వేసింది.

'ఛీ! నామూలాన కదా కుటుంబ కలహం వచ్చింది. అర్ణవం కోసం కుటుంబంచ్ఛిద్రం అయిపోతే నా హృదయం భాండం భరించలేదు. సార్! అర్ణవం మానెయ్యండి' అన్నాడు భోరున ఏడుస్తూ, స్టుడియో ఆకాశంలోకి చూస్తూ.

డైరెక్టరుగారికీ ఈ సీను చూసే సరికి గుండెకరిగి దుఃఖం పొంగిపొరలి పోయింది.

అప్పుడు ముగ్గురూ ఏడిచేశారు. డైరెక్టరుగారూ, ప్రొడ్యూసరూ, కవీను.

కాసేపు ఏడిచాక, 'అర్ణవం ఎలాగో అలా పెట్టేయ్' అన్నారు డైరెక్టరు కళ్ళు తుడుచుకుంటూ.

'పెట్టేస్తాను బావా.' అన్నాడు బావమరిది ఎక్కిళ్ళు ఆపుకుంటూ.

'ఒద్దు' అన్నాడు రాజు ముక్కు చీదుకుంటూ.

పెడతాం అన్నారు వాళ్ళు; వద్దంటాడు రాజు.

రాజు ఎంత వద్దన్నా, అని ఏడిచినా వినకుండా నిర్దాక్షిణ్యంగా డైరెక్టరూ, కవీ కలిసి ఓ శాడ్ సాంగులో రెండు మాటలు కొట్టేసి అక్కడ అర్ణవం అనే మాట పెట్టేశారు.

అప్పుడు, "నా ఆత్మశాంతించింది. నా జీవితాశయం తీరింది. పాట కూడా చూడండి ఎంతో బావుందో! అర్ణవానికి అర్థం అభివృద్ధి అని ఈజీగా తెలిసిపోతోంది. ఓ కొత్త మాట ప్రజలికి చెప్పేస్తున్నాం. కొన్ని లక్షల కోట్ల మంది భారతీయులు ఈ పిచ్చరు చూసి, ఈ పాట విని, కష్టపడి పనిచేసి, అర్ణవాన్ని సాధిస్తారు" అన్నాడు రాజు ఆనంద బాష్పాలు కారుస్తూ.

"కౌను" అన్నారు డైరెక్టరూ కవీ కూడా ఆనంద బాష్పాలే కారుస్తూ.

* * *

ఈ ముగ్గుర్నీ లాంగ్ షాట్‌లో చూసిన ఒక వర్ధమాన నటుడి బుర్ర చురుగ్గా పని చేసింది. ఓహో అనుకున్నాడు.

తక్షణం అతని గుండె కరిగిపోయింది. అదంతా పైకి తన్ని కళ్ళలోంచి నీరై కారడం మొదలెట్టింది. చొరవచేసి, అతను గబగబ వాళ్ళ దగ్గరకు వచ్చాడు.

ముగ్గురో దర్జాగా ఉన్న డైరెక్టరుగారికే దండం పెట్టి గద్గద స్వరంతో 'సార్!' అన్నాడు. ఆ ముగ్గురూ ఇతని వంక చూశారు.

"సార్! మీర ధైర్యపడకండి. ఈ కష్టం మీకు రావాల్సిందికాదు. మీరే ఏడిస్తే, మాలాంటివాళ్ళం ఏంగాను. పోయినవాళ్ళతో మనమూ పోగలమూ! పోలేము. వారు లేరు. మనకిక లేరు. ఉన్నారారు... నాకు దుఃఖం వచ్చేస్తోంది. ఇవి సత్యకన్నీళ్ళు...గ్లిసరిన్ మీద ఒట్టు. మీ కుటుంబానికి నా సానుభూతి; వారి ఆత్మకు శాంతికలుగు గాక" అన్నాడు. అని వినయంగా వచ్చాడు.

డైరెక్టరుకీ, రాజుకీ, కవికీ నోటమాట లేదు. తెల్లబోయి విన్నారు.

'ఎవరోయ్ ఆ వారు.' ఎవరిమాట నువ్వు చెప్పేది.' అన్నాడు డైరెక్టరు.

వర్ధమానుడి గుండె గుభేలుమంది. "ఎవరూపోలేదా?" అన్నాడు మెల్లిగా, జంకుతూ.

"గెటౌట్ యిడియట్" అనిగావు కేక పెట్టాడు డైరెక్టరు.

* * *

"మనవాళ్ళెవరూ పోలేదుగా గాబట్టి బతికిపోశాం అనుకో. కాని, నిజంగా మనం దుఃఖంలోనే ఉంటే, ఈపాటికి ఇందాకటి వాడు మనపిచ్చర్‌లో ఏ హీరోవో హీరోయినో ఎట్ లీస్టు ఎక్‌స్ట్రానో అయిపోయేవాడు గదా పారబాటైపోయింది. కాని వాడు ఎంత తెలివైనవాడో చూశారా? ఎంతచొరవో చూశారా" అన్నాడు రాయుడు ఆరాత్రి నిద్రపోయే వేళ.

"ఔనౌను. భలే ఇంటెలిజెంట్ వాడు చాలా మంచివాడు." అన్నాడు రాజు.

"మరి అలాటి సూక్ష్మబుద్ధి, అలాటి చొరవా, సాహసం, మీలో సహజమేనా ఉన్నాయా? మీరు ఇంకొళ్ళ చుట్టాలకోసం పబ్లిక్గున అంత నాచురల్‌గా యాడవగలరా" అన్నాడు రాయుడు ఆవలిస్తూ.

"ఉహు."


"దెన్ యూ ఆస్క్! మీరు ఫిలిం ఫీల్డుకి పనికిరారు. వారసత్వంకలిపి ప్రొడ్యూసరు అయ్యారుగామట్టి సరిపోయింది కాని"— అన్నాడు రాయుడు. ★

(పై వారం మరో కథ)




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.




రాజు, ఆవలించి 'హేయ్ రాజ్' అనుకుని పడుకుని, అందమైన కలలు చూడడానికి 'వారదిగా కళ్ళు మూసుకుని పగటికలలు తయారు చేయడం మొదలు పెడుతున్నాడు. శ్రావ్యగానంలో అపశ్రుతిలా, చిక్కటి వెచ్చటి చీకటిలో హఠాత్తుగా వెలుగు పేలింది. ఆ ధాటికి అతని మెదడు అదిరి కలలు విరిగిపోయాయి. త్రుళ్ళిపడి 'ఎవరూ' అన్నాడు.

"నేనండి...అమ్మగోరు మిమ్మల్ని పిలత్తిన్నారుపాయంపడుకోడానికి. బయ్యంగా ఉందంట" అంది పనిపిల్ల సౌమ్యమయినంత నవ్వకుండా.

"సాయం! నేనూ?...ఏ అమ్మగారూ." అన్నాడు రాజు.

రాయుడుకూడా మేలుకున్నాడు. "ఏ అమ్మగారైతే మీకేమండి. ఆడది...అబల! నిస్సహాయురాలు. చీకటిలో ఒంటరిగా చలి భరించలేక సాయం పిలిస్తే వెళ్ళనంటారు... ఇదేం న్యాయం...మీకు ఎద లేదా? దయ లేదా?? లేపోతే రాదా??? లేదా సేవలేదా? అన్నాడు అతను వీరావేశంతో.

రాజు విసుక్కున్నాడు. "నువ్వు కాస్త ఆగవయ్యా......ఎవరో పరాయి ఆడది గాబోలు. ఏయ్‌పిల్లా...ఇపుడు నిదరోస్తాం దిటా, కావలిస్తే పొద్దున్న వస్తారుటా, అందాకా ఆంజనేయదండకం చదువుకో అని చెప్పు. కావలిస్తే రాయుడు వస్తాడు. నువ్వు కూడా వుండు. ఇంకా భయమయితే" అన్నాడు.

ఆ పిల మళ్ళీ దక్కొచ్చి, "దవడ పళ్ళు ఊడగొడతా రంటండి" అంది.

"ఎవరిదీ" అన్నాడు రాజు బద్ధకంగా.

"కనుక్కొత్తా నుండండి" అంది పిల్ల.

అప్పటికి రాజు ఉలికిపడి 'ఏయ్'అని గర్జించి ఆపిల్లని ఆపాడు.

'ఎవరే మీఅమ్మగారు?'

'అక్కడదాకా వచ్చారన్నమాటఅయ్యగారు. పిల్లాడోవ్! ఈ మొదవేషాలన్నీ నాకాడెయ్యమాక' అని కొత్తకంఠం వినబడింది.

'ఎవరీ ఆకాశవాణి' అని విస్తుపోయి తలెత్తిచూశాడు రాజు.

ఎదురుగా గుమ్మంమీద చీకటి ఇవతలగా వెలుగుకు అవతలగా, రెండింటికీ సరిహద్దుగా నిల్చుంది లక్ష్మి నరసు. ఐశ్వర్యానికి ఔదార్యంలాఉన్న నల్లంచు తెల్లచీర కట్టుకుంది. చేతకానిదాని అబద్ధంలా పల్చగానూ ఎదటి మనిషి ప్రజ్ఞని అణగద్రొక్కేవాడి ప్రయత్నంలా నల్లగానూ ఉన్న ఆరండీ రవిక తొడిగింది. అమాయకత్వంలా తెలగావున్న కళ్ళకి నల్లటికాటుక పెట్టుకుంది. కాటుక చక్రాలమధ్య రెండుదీపాలు వెలిగించింది. అవి మరీ హైపవర్ లాంపులు కాకపోయినా కాటికమధ్య ఉన్నందువల్ల రాజుకి దివ్యజ్యోతుల్లా కనిపించాయి. పాండ్స్ క్రీంతో నిగనిగలాడుతున్న ఆమె ముఖానికిమరీబంగారంతో పోటీచేసేసోమతు లేకపోయినా, వెనకాలఉన్న చిక్కటి చీకటి, వెలుగుమూలాన ఆచీకటికోచాయ తక్కువైనా నల్లగా మెరుస్తున్న జుట్టూ కలసి యథాశక్తి ఆముఖాన్ని ఆకర్షణీయంగా చేస్తున్నాయి. మొత్తానికి, ఆడదాని తెలివితేటలమీద అట్టే నమ్మకంలేని బ్రహ్మచారి, ఓమోస్తరుగా వేసిన అసంపూర్ణ వర్ణచిత్రంలా ఉంది నరసు.

'నువ్వా' అన్నాడు రాజు.

'గాపకం వచ్చానా?'

'లేదు. సారీ...ఎక్కడో చూసినట్టుండి గాని—'

'వోర్నీ నాయనో! అప్పుడే కల్లు నెత్తి మీనకెక్కినాయే...లచ్చిన్నరసునే మరిచిపోనావు...ఆ?'అని గదమాయించిందినరసు.

రాజుకి అంతా గుర్తొచ్చింది. నరసుని మరిచిపోయినందుకు ఒళ్ళు భచ్చిపోయి నట్టయింది.

'నన్ను క్షమించు నరసూ...నన్ను క్షమించు. ఏదో ప్రొడక్షన్ హడావుడిలో మర్చిపోయాను. మనం అసలు తిరపతి వెళ్ళి పెళ్ళి చేసుకోవలసిందికదూ...మీబాబాయి కూడా—అన్నట్టు మీబాబాయేరీ?'

'వత్తాడు...నూటింకొల్లాడుతే గాని...దా. ఆల్లో కూకుందారి. నువ్వేవేం సేసినావో అంతా సెప్పాలి దా' అంటూ ముందుకు వచ్చి రాజుని లేవదీసి తీసుకుపోయింది నరసు.

రాయుడు తెల్లబోయాడు. 'వోర్నీ బాబోయ్. మనవాడికి హీరోయిను గూడా ఉందే' అనుకుని.

'నాకు భయం వేస్తోంది. నీకు సాయం ఉండనా' అన్నాడు అందంబటే ఉన్న పనిపిల్లని చూసి.

'పల్లు రాలగొడతాను...ఈ సారి ఒవ్వురియో కనుక్కురావక్కలేదు బుల్లోడా' అని గిరుక్కునతిరిగిచక్కాబోయింది ఆపిల్ల.

* * *

హాల్లో, సోఫామీద నరసు తిల్లో పూల పరిమళం మధ్య, పల్చటిచీకటిమధ్య కూర్చుని గత రెండు రోజులూ తానెక్కడెక్కడికెళ్ళాడో, ఏమేం చేశాడో చెప్పాడు రాజు. చెబుతున్నకొద్దీ, తనకథ అతనికే వింతగా కనబడుతోంది. అక్కడక్కడ అది తనకథ కానే కాదన్న అనుమానం వేసింది. అనుమానం కలిగినపుడల్లా, ఈ సిరి, నరసు తనకు దక్కకుండా అంతర్ధానం కావచ్చునన్న అధైర్యం పట్టుకుంది.

'నేనెవరు?...(రాజుని) నాకిడచ్చక్కడిది...(లత్తున్నర ఆసిఉందిటగా)...ఎవరు చెప్పారు? (లక్ష్మీనరసు బాబాయి), వాడెవడు?...,'

'వాడెవడు. అసలు మీ బాబా యెవరు? నరసూ' అని అడిగాడు రాజు. ఆ ప్రశ్న

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

చీకట్లో చాలాసేపు తారట్లాడింది.

'ఎవరైతే నేనేం' అంది నరసు అతని జుట్టును సముదాయిస్తూ.

రాజుకి ఆ ప్రశ్నకి జవాబు తెలుసుకోవాలన్న పట్టుదల సడలిపోతోంది. నరసు మెత్తని చేతులు సముదాయిస్తూ ఉంటే, ఆమె మెత్తని మాట ఉపశ్రుతిగా వినిపిస్తూంటే, మెల్లిగా కళ్ళు మూసుకుని తనకి యిష్టమైన కలలు అల్లుకోవడానికి మళ్లీ మొదలు పెడుతున్నాడు.

"బాబాయి అంటే మా బాబే లే..." అంటోంది నరసు...

...బొంబాయికి ఇదివరకు చాలసబ్బుం జేది. నాటకాలవాళ్ళతో తిరిగేవాడు. నరసుతల్లి, ముత్యాలును చూసి ఒకప్పుడు సరదాపడ్డాడు. నాటకాల్లో వేషాలేయించి సినిమాల్లోకి ఎక్కించేస్తానన్నేవాడు. ఈ వైనం ముత్యాలు తమ్ముడికి తెలిసింది. ముత్యాల్ని పెళ్ళాడకపోతే, ఇతని డొక్క చీల్చిడోలు కట్టించి, ఇలాంటి 'యెదవ నాయాళ్ల' కథలను ఆ డోలుమీదే దండోరా వేయించాలని ప్రోగ్రాం వేసుకున్నాడు ముత్యాలు అన్నదమ్ముడు.

'దాన్నికనక పెళ్ళాడితే ఆస్తి యివ్వనని ఇతగాడితండ్రీ, నూతిలో దూకుతానని తల్లీ ప్రకటించారు. తల్లిదండ్రుల కార్యక్రమాలకన్న, బావమరది దేకొంచెం ఎక్కువ యిబ్బందిగా ఉన్నందువల్ల నరసుతండ్రి, అప్పట్లో ముత్యాలును వెంటబెట్టుకు చెన్నపట్నం వచ్చేశాడు ఐదేళ్ళు నానా అవస్థా పడ్డారిద్దరూ. ఆనకతండ్రి హరీమన్నాడు, తల్లి ఇంకో పెల్లాళ్ళకి కళ్లుమూసింది. అప్పుడు, ఇతగాడు స్వగ్రామం వెళ్ళి ఇల్లూ వాకిలీ ఆస్తి చిక్కబట్టుకుని, పూటుగా డబ్బు చేత బట్టుకు చక్కా వచ్చాడు. దరిద్రంలో ఉండగా, ముత్యాలు చాలామంది మాటలు నిజమని...నమ్మేస్తోందని అనుమానం కలిగినందువల్ల ఆమెమీద అతని ప్రేమ దిన దిన ప్రవర్ధమానంగా పెరగలేదు. చేతికి డబ్బు వచ్చేసరికి అతగాడికి, ముత్యాలుమీద మనసు పూర్తిగా విరిగిపోయింది. బుద్ధిలేదు విశ్వాసం లేదు అని తనకితనే నచ్చచెప్పుకుని, చెన్నపట్నంలో రైలుదిగేసరికి మనసు ఖరారు చేసుకుని, అతను యింటికి వెళ్లకుండా ఇంకో పేటలో సుభ్భరమైన యిల్లు తీసుకుని సినిమా తీసే వ్యాపారంలో దిగాడు. ఐదేళ్ల దరిద్రం వల్ల, కష్టాలు అవమానాలూ పడినమీదట రాటు దేలాడేమో, డబ్బువచ్చిన మీదట తెలివిగా మనుషుల్ని ఉపయోగించుకోవడం అవసరం లేనివాళ్ళని వదుల్చుకోడం నేర్చుకున్నాడు. అతడు కొత్తింట్లో దిగిన నెల్లాళ్లకి, ముత్యాలు అతని ఎడ్రసు సంపాదించి, వెళ్ళి మొత్తుకుంది. అప్పటికి నరసు నాలుగేళ్ళ పిల్ల.

ఆమె దుఃఖాన్ని వ్యాఖ్యానించడానికి 60 వయొలిన్‌లూ, 600 క్లారియొనెట్‌లూ కూడా చాలవు. లక్షమంది ఏస్మన్ రావు లు అనరు...

'పిల్లమొకం నూడు' అని కాళ్ళావేళ్ళా పడి ఏడిచింది.

'చూశాకనే ఈ నిర్ణయానికి వచ్చాను. అది నా కూతురుకాదు......నీకూ నాకూ ఋణం తీరిపోయింది...' అని దులిపేశాడు.

ముత్యాలుకు రోతపుట్టింది.

ఆ స్థితిలో మళ్ళీ తన తమ్ముణ్ని పిలిపించి మొగుడికి ఒళ్ళు హూనంచేయించాలని ఊహ పోయినా ఛీ ఎందుకులే అనుకునేటంత అసహ్యం వేసింది.

తరవాత ముత్యాలు, మనసు రాయిచేసుకొని పిల్లని పెంచడమే తనకి ముఖ్యం అని నచ్చచెప్పుకుని, అందుకోసం తనకు చేతనైన పద్ధతిలో జీవితాన్ని వినియోగించుకుంది.

ఆమెని కాదని కాదని కాలదన్నిన, అబ్బికి కూడా రోజులు అంతబాగా కలిసిరాలేదు. అతడు వాటాకలిపిన సినిమా దివాళాతీసింది. అయితే తలకాయలు యథాశక్తి మార్చి, ఎలాగో అలా ఓ మేడా కారూ నిలుపుకునే తెలివితేటలు మాత్రం గడించాడు.

ముత్యాలు ముసలిదై, నరసు పెద్దదైంది.

ఓ రోజున, సినిమాలో వేషానికి నరసు కావాలని ఒక షాఫరుద్దీన్ వచ్చి ఆమెను కంపెనీకి తీసుకెళ్లాడు.

నరసు తొలిసారిగా తండ్రితో మాట్లాడింది అక్కడే. అంతకుముందు చాలాసార్లు ముత్యాలు అతన్ని దూరంనించి చూపించి అదిగో ఆయనే నీ బాబు అని చెప్పింది. కాని దగ్గరకి వెళ్ళి పలకరించనివ్వలేదు. ఈసారి అనుకోకుండా ఈ దౌర్భాగ్యపు సన్నివేశం తటస్థపడగానే...నరసు నిలువెత్తున లేచిపోయి అతన్ని తిట్టిపోసి, ఆనక తనెవరో చెప్పేసింది. తండ్రి దాదాపుగా కూతురు కాళ్ళమీద పడ్డంతపనిచేశాడు. 'నేను మహాపాపిని నాకు ప్రాయశ్చిత్తం లేదు' అనికూడా అన్నాడు.

నరసు, 'మా యమ్మని మళ్లీ తెచ్చి యింట్లో బెట్టుకో' అని ప్రాయశ్చిత్తం సూచించినా అతనికి నచ్చలేదు...

ముత్యాలుకీ నచ్చలేదు. "కాళ్ళిరగ్గొడతాను...ఆడు ఈడకొచ్చినా, నువ్వాడకెళ్లినట్టు తెలిసినా" అంది కోపంగా.

'ఆడు ఈడకి' రాపోయినా నరసుమటుకు అడపాతడపా వెళ్ళి పలకరించి వచ్చేది. కొన్నాళ్లు, ఎవరైనా ఉన్నప్పుడు నరసుని పలకరించడానికి భయపడేవాడు తండ్రి. 'బాబాయ్ అని పిలవకు' అని సలహాకూడా యిచ్చాడు. కాని మెల్లిగా ధైర్యం తెచ్చుకొని ఆప్యాయంగా చూసుకునేవాడుకూతుర్ని. ఒకటి రెండు పత్రికలు వాళ్ల 'కథ'ను సీరియల్ గా రాయబోయాయి. 'డొక్క చీల్చేస్తాను' అని. చిన్నవాడు తన బావమరిది కట్టిన డైలాగుని ఆ పేపరు వాళ్లముందర వల్లించి వెళ్లాడతడు. ఇది చూచి నరసూ భయపడింది. 'ఫరవాలేదమ్మా' అన్నాడు తండ్రి. ఫరవాలేస్తే అడపా దడపా డబ్బిచ్చేవాడు. ముత్యాలు ఒప్పుకోలేదు.

'యాదవేసా తెయిపోక. డబ్బిత్తే చేదాయేం. వద్దంటానికి మనమేం సినిమాలో యేసాలం అనుకున్నావా?' అని నరసు తల్లిని కోప్పడింది.

ఈ నరసు అర్జన ఆరంభించాక హాయిగా ఆమెకే యిచ్చేసింది ముత్యాలు; గొణిగే హక్కుమినహా. వారంరోజులనాడు, నరసు, తరహాల రాజుకి ఆశ్రయం ఇచ్చిందని వినగానే, బాబాయి మండిపడ్డాడు. ఆనక, వాణ్ణొదిలెయ్యమన్నాడు. నరసు వినలేదు. తన కథలాగే కూతురు బతుకూ భయంకరంగా అవుతుందని భయపడి 'ఎల్లుండి తిరపతెళ్ళి పెళ్లాడెయ్యండి' అన్నాడు. తన విషయంలో ముత్యాలు చేసిన పొరబాటు కూతురు విషయంలో జరక్కుండా ఉండాలని...

మగతలోఉన్న రాజుకి ఈ కథలీలగా వినిపించి, లీలగానే అర్థం అయింది. తనకి డబ్బెలా వచ్చిందీ అన్న అతని మొదటి ప్రశ్న ఇంకా చీకట్లోనే తారట్లాడుతోంది. అది తేలక అతను మథనపడుతున్నాడు. ఇపుడు నరసు కథ విన్నాక భయంకూడా వేసింది. జీవితం ఇంత గంద్రగోళంగా ఉంటుందని అతనికి నమ్మకం కలగకపోయినా అనుమానం వేస్తోంది. తన సిలుకుచొక్కా, పరుపూ, నరసూ, కారూ, సినిమా, డైరెక్టరు అన్నీ పోతాయేమోనని భయం వేసింది.

నరసు దగ్గరగా ఉండడం, ఆమె చెయ్యి తన చెంప నిమురుతూ ఉండడం మాత్రమే అతనికి నచ్చాయి. చుట్టూరా వెచ్చని చీకటి కొంచెం ధైర్యం కలిగిస్తోంది. ఇంకా తెల్లారాలిగదా. ఈలోగా ఏం జరగదు. అందాకా ఫరవాలేదు అనుకుని, మళ్ళీ పగటికలల ఉత్పత్తికి ఉపక్రమిస్తున్నాడు.

* * *

హఠాత్తుగా ఆ చిక్కటి వెచ్చటి చీకట్లో –

చెరువులో రాయిలా, నిశ్శబ్దంలో గావు కేకలా, దాంపత్యంలో ద్రోహంలా, అబద్ధంలో నిజంలా, దరిద్రంలో డర్బీస్వీప్‌లా, ఆశలో నిరాశలా, మబ్బులో మెరుపులా, వీణాగానంలో తీగ తెగడంలా, మామూలు పత్రికలో యుద్ధ ప్రకటన వార్తలా, మృత్యువులో జీవితంలా, స్నేహంలో వంచనలా ప్రభుత్వంలో కుట్రలా, ఈ ఉపమానాల గంద్రగోళంగా వెకిలిగా వింతగా భయంకరంగా సహజంగా అద్భుతంగా హఠాత్తుగా ఆ గదిలోపలి చీకటిలోపలి అతని ప్రశ్నకి జవాబులా నూరుకొవ్వొత్తుల వెల్తురు బద్దలయేసరికి రాజుకి ఒళ్ళు ఝల్లుమంది. గుండె గుభేలుమంది.

నరసు ఠుళ్ళిపడిలేచి, చీరసర్దుకొని నిలబడి, 'ఎవరది' అంది. (సశేషం)



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

ఖైయస్, లైలాలు కూర్చుని కమ్మగా కబుర్లు చెప్పుకుంటూ ఉండగా ముక్కామల కృష్ణమూర్తి 'యింతలేసి' కళ్లు చేసుకుని, కొరడా ఝుళిపిస్తూ వచ్చిపడినప్పుడు ప్రేమికుల గుండెలు ఏమయ్యాయో, వాళ్ళు ఎంత ఆశ్చర్యపడ్డారో, ఎంత దుఃఖించారో, భయపడ్డారో, కోప్పడ్డారో, పడ్డారో, ఆ ఘట్టంలో వాళ్ల భావాలమీద సుబ్బరామన్‌గారు ఎన్ని వాయిద్యాలతో ఎలాటి స్వరాలతో సానుభూతి పలికించారో వరహాలరాజుకీ, లక్ష్మీనరసుకీ గుర్తుండి ఉండదు. కాని, ఆ క్షణంలో — వారం రోజుల క్రితం ఆంధ్రవారపత్రిక 12వ పుట చివర ఘనీభవించిపోయిన ఆ క్షణంతో పాటు వారూ కొయ్యబారిపోయారు. లైలా మజ్నూ చూడకపోయినా పైన చెప్పిన ఘట్టాన్ని అనుభవించి ఉంటారు.

ఈ వాక్యాలన్నీ, మన సినిమాలలో జరగబోయే ప్రమాదానికి సూచనగా ముందే వినిపించే సంగీతంలా ఉన్నా, ముక్కామల కృష్ణమూర్తి వరహాలరాజుని కొట్టే ప్రమాదం మటుకు లేదు.

ఆ గదిలోకి వచ్చిన మనిషి నరసు బాబాయి. అతని చేతిలో కొరడా లేదు. దీపం వెలగగానే లేచి నించుని 'ఎవరూ' అన్న నరసు వెంటనే కొయ్యబారిపోలేదు. 'నువ్వా బాబాయ్' అంది. అంతవరకూ మగతలో ఉన్న రాజు కూడా మెల్లిగా కళ్ళు తెరచి, రెపరెపలాడించి 'మీరా' అన్నాడు.

'షటప్. రాస్కెల్. గెరౌట్. చీట్' అన్నాడు బాబాయి తక్కువ మాటలలో ఎక్కువ భావాలు పొదిగి.

రాజు నవ్వాడు. తనవెనక ఎవరో ఉన్నట్టున్నారన్న దురభిప్రాయంతో, ఆ వెనక ఉన్న మనిషిని వెనకేసుకొస్తూ 'కోప్పడకండి సార్. పూర్ ఫెలో' అన్నాడు పెద్దమనిషిగా. 'షటప్! గెరౌట్' అన్నాడు బాబాయిమళ్ళీ. తెలుగుసినిమా కొరుకులు, తీసిన కథనే తీసినట్టు, వేసిన అయిడియానే వేసినట్టు, ఆయనా కొత్తమాటలు తట్టక పాతవే వాడాడు. పాతకథల సినిమాలలాగే అవీ కొంత పనిచేశాయి.

'ఎవరూ నన్నా?' అన్నాడు మాత్సబుద్ధ రాజు చటుక్కున వెనక్కి తిరిగి చూసుకుని.

చంద్రలేఖలో సెట్టింగులలా భారీ ఎత్తున ఉన్న ఒక పెద్దమనిషి, అతని బుద్దిలా సన్నగా పొట్టిగా, చూటానికి చుంచులా కనిపించు ఇంకో బులిమనిషీ బాబాయి వెనకాల బాక్ గ్రౌండ్ మ్యూజిక్‌లా నిల్చుని వున్నారు. కోపంలో మునిగితేలున్న బాబాయికి భాష అందటంలేదని వాళ్ళకు తట్టగానే ఇద్దరూ పుంజుకున్నారు.

"అక్క మా ఉక్కొతాన్... ఏన్ కుడాగు? ఉణ్ణాయ్‌నంబి తిణ్ణ్ పాణాయ్ కుడుక్కసిత్తవాణ నంబ అణావుక్కు వంజనై సెయ్యలా మండ్రయోజనై ఎణతిల్ ఇణ్ణేరమున్ పైత్తిక్కోండిరింద కుట్రవాలియే! ఉణ్ణయ్‌తాన్...ఏన్‌కుడాదు?" అన్నాడు పెద్దవాడు గుక్కపట్టి.

"ఆమ్ ఏన్ కుడాదు?" అని వంతపాడాడు చిన్న వాడు క్రింది మడమం నించి పై మడ్డమానికి షికారెళ్ళొచ్చి.

నరసు ఝడుసుకుంది. రాజు ఆమె వీపు తట్టాడు.

"అల" అని మళ్ళీ పుంజుకున్నాడు పెద్దవాడు. "అల్లే...ఇరండు లక్షం రూబా నోటు, ఉరుండురిండిరూపా పీట్టిల్ ఇరిందిరిక్క రదంద్రదు, మూంద్రదు నాళాహ మోసం పణ్ణిపాణోడ అణావిణ్ పణత్తియుం వాంగప్పార్‌త-యన్ పిన్నికణ్ణే...ఉణ్ణయ్‌త్తాన్! ఏన్‌కుడాగు?" అన్నాడు.

"ఆమ్...ఏన్‌కుడాదు" అన్నాడు చిన్నవాడు.

నరసు రెండు చెవులూ మూసుకుని 'బాబోయ్ వాళ్ళని ఆగమను బాబాయ్' అంది. అప్పటికి బాబాయి కోపంలోంచి తేరుకుని, మానవుడి స్థాయిని అందేసుకున్నాడు. అయితే తనకూడా వచ్చిన మిత్రులు పుంజుకుంటే, వాళ్లని ఆపడం ఓ పట్టాన తేమలదని తెలుసు. వాళ్లు. శివాజీ గణేశన్ భక్తులు గణేశన్, ఎం. జి. ఆర్. నిత్యజీవితంలో కూడా అలా గుక్క తిప్పుకోకుండా రీలుపొడుగు డైలాగులు మాట్లాడుతారని వాళ్లకి గట్టినమ్మకం. అంగుకని అవి సాధకంచేసుకు మరీ వచ్చారు చెన్నపట్నం. నరసు బాబాయి తీయబోయే డబుల్ వర్షన్ పిక్చరులో తమిళ చిత్రంలో వాళు వేషాలువేసే ప్రమాదం ఏర్పడింది. రెండు జిల్లాల డిస్ట్రిబ్యూటర్లు వీళ్ళుంటే డబ్బిస్తామన్నారు.

"లాభంలేదు తల్లీ, వాళ్ళు ఆగరు..."

"అల్లె..." అంటున్నాడు పెద్దవాడు మళ్ళీ.

వాళ్ళ గోల అణచడానికి బాబాయి కూడా అరిచాడు "వీళు ఆగరమ్మాయ్" అని.

లక్ష్మీనరసుకి ఒళ్ళు మండిపోయింది. చెంగు బిగించింది. దగ్గరున్న పళ్లెంతీసి విసిరింది. దెబ్బతగిలిన అరనిమిషానికి డైలాగు పూర్తిచేసి ఆగి, "అప్పా...కణ్మణీ!...ఎణ్ణయ్ ఏన్ అడిత్తాయ్ తాయే!" అన్నాడు.

"నోరుముయ్. మళ్లీ మాటాడితే మక్కెలిరగదంతా యదవ గోల యదవ యదవ గోలాని." అందినరసు.

"అయితే ఏమిటంటారు వాళ్లు మావగారూ?" అన్నాడు రాజు సిగరెట్టు తీస్తూ.

"షట్ గెరౌట్" అన్నాడు బాబాయి.

ఆయనకింకా కోపం పోలేదనడానికి భావంలో పునరుక్తిదోషం నిదర్శనం:

"నీగురించే. నువ్వేదో టోకరాయిచ్చినావంటున్నారు. రెండు లక్షల డబ్బుయింటి కాడుందని అబద్ధాలుచెప్పి మా బాబాయిని మోసంచేసినావంట. నన్నూ, మా బాబాయికాడ డబ్బునీ తీసుకు లగెత్తాలని సూస్తున్నావంట...అంతేనా బాబాయ్!" అంది వరసు.

"ఔను. దొంగవెధవ...మోసకారి. దగాకోరు. నాకే టోకరాయిస్తాడూ. ఎవడనుకుంటున్నాడో సుబ్బన్నంటే" అన్నాడు బాబాయి.

* * *

"థాంక్యూసార్" అన్నాడు పాసార్థి.

సుబ్బన్న వెనక్కి చూసి "నువ్వెవడవోయ్" అన్నాడు విసుగా.

"మీరు ముందర ఆశ్చర్యపోవాలండి. అర్థరాత్రిపూట ఎలా, ఎందుకువచ్చావుఅని. తరువాత నాచిరునామా అడగాలి...పోన్లెండి నాపేరు పాసార్థి. ఈకథ రాస్తున్నాను. మీ పేరు తెలీక బాబాయిఅనీ, వరసు నాన్న అనీ రాయలేక అవస్థపడుతున్నాను. పేరు చెప్పారు. అందుకు థాంక్స్" అన్నాడు పార్థసారథి.

"సంతోషించాంగాని గెటవుట్."

"సార్. మీకు యింత ఉపకారం చేస్తున్నా కృతజ్ఞత చూపకుండా పొమ్మంటున్నారు గదూ?" అని వెళ్ళిపోయాడు పార్థసారథి.

కృతజ్ఞత అన్నమాట వినగానే సుబ్బన్న వీరభద్రుడై పోయాడు. (అందుకే పాసార్థి ఫేడౌట్ అయిపోయాడు.)

సుబన్న ఒక్కసారిగా వరహాలరాజు మీదకి విరుచుకపడ్డాడు.

"ఇంకా యేం నించున్నావురా. లక్షన్నర ఆస్తి వుందని, ఫిలిం తీస్తాననీ బుకాయించి తిష్టవేస్తావూ? డబ్బు తింటావూ? విశ్వాసం లేకుండా. నీగుట్టు తెలిసిపోయిందిలే. బికారి వెధవా. దగాకోర్. ఫో" అన్నాడు.

"ఏదో ఒకటి తేల్చుకోండి. అతను దగాకోరు అయితే బికారి వెధవగా ఎలా ఉండగలడు?" అన్నాడు పాసార్థి నేపథ్యంలోంచి.

వరసుకికూడా తండ్రి తరహా నచ్చలేదు. ఆమె మనసుకి కళం వేసింది.

"అలా తిట్టకు బాబాయి. అడు నా మొగోడు..." అంది.

"నీకూ వాడికీ రుణం తీరిపోయింది. వాడితో మాటాడితే చంపేస్తా... బయటికి పోరా" అంటూ రాజు మెడమీద చెయ్యివేసి గెంటేశాడు సుబ్బన్న.

ఈ గొడవకి అప్పుడే నిద్ర లేచి వచ్చి అంతా చూస్తూన్న రాయుడికి ఢీకొట్టాడు తూలిపడ్డరాజు.

ఆప్తమిత్రుడిని చూడగానే దుఃఖం పొంగి వచ్చింది రాజుకి. "మామా వా రాయుడూ. మావగారు ఎంత అన్యాయం చేస్తున్నారో" అన్నాడు.

రాయుడు తమాషాగా నవ్వి, "సార్ మీరు పొరబడుతున్నారు. నన్ను ఫ్రెండో ఎవరో అనుకుని. సారీ...నా పేరు అంజనేయులు" అన్నాడు మర్యాదగానే.

రాజు తుళ్ళిపడి మిత్రుడి మొహంలోకి తేరిపారచూశాడు.

"నా మిత్రుడే! రాయుడే ఈమాటలన్నది!" అన్నాడు.

"కాదయ్యా, ఆంజనేయుల్నంటూ ఉంటే!" అన్నాడు రాయుడు.

వరసు రాజుదగరకి వెళ్ళబోయింది.

రాజు 'వరసూ,' అన్నాడు. వరసు 'రాజూ' అంది.

సుబ్బన హూంకరించి, ఒక గెంతువేసి రాయుడినీ రాజునీకూడా కలిపి తలుపవతలకి తోసేసి, తలుపేసి హుంకరించాడు మళ్ళీ.

బయట హోరున వానకురుస్తోంది.

రాజూ, రాయుడూ వరండాలో ఓమూల కూర్చున్నారు.

"నిజంగానే నీకు డబ్బులేదా రాజా?" అన్నాడు రాయుడు.

'ఉంది' అంది ఆ కాకి వాణి పాసార్థి గొంతు వేషంవేసుకుని.

"ఉందిట. లేకేం" అన్నాడు రాజు.

"చూశారా రాజుగారూ...ఇదేప్రపంచం. విశ్వాసం ఉండదు." అన్నాడు రాయుడు సగౌరవంగా.

రాజు మాటాడలేదు.

"యూస్సార్. కృతజ్ఞత అనేది ఎక్కడా లేదు. చూడండి. మీ ప్రేయసి వరసు... మీ మావగారు...వీళ్ళంతా తమరు దరిద్రులని తెలియగానే ఎలా వదిలేశారో.. కృతజ్ఞత అంటే ఓ కథ జ్ఞాపకంవచ్చింది... పాపం జమన్‌లాల్ టోప్కానీ, దిల్రుబాలా ఇంకా నాకళ్ల ముందు మెదుల్తునే ఉన్నారు... నేనప్పుడు బొంబాయిలో ఉండేవాణ్ణి. టోప్కానీ సింధీవాడు లెండి..."

—(మరోవారం వచ్చేకథ)

## ★ సమీక్ష: వర్మా ఫిలింస్‌వారి 'నైట్‌క్లబ్' ★

బొంబాయిలో నైట్ క్లబ్‌లనిఉంటాయిట. అక్కడి జీవితాన్ని ముక్కలు ముక్కలుగా కోసి కొట్టేసి వారికష్టసుఖాలను, ధర్మస్వరూపాన్ని హాలీవుడ్ ఓవర్ కోట్ లోంచి అవిష్కరించే మహోయజ్ఞానికి అంకితం అవుతున్న అపరాధ చిత్రాలలో ఇటీవలిది వర్మ ఫిలింస్ వారి 'నైట్ క్లబ్' పేరూ, తీరూ, సంగీతం కొన్ని సన్నివేశాలూ. మేడిన్ హాలీవుడ్ మార్కువే. ఇందులో అశోక్ కుమార్, కామినీకౌశల్, ముబారక్, మారుతి, ధుమల్, నిషి, హెలెన్, కె॥ ఎ॥ గోప్ నటించారు. దర్శకుడు నరేష్ సైగల్.

దేశకాల పరిస్థితిగతులకు అతీతమైన ఈ చిత్రాలను ఆధునిక కాశీమజిలీ అని కొందరన్నారు కానిఅదిసరికాదు. కాశీమజిలీ కథలు మనకిఅర్థం అవుతాయి. మనవిఅనిపిస్తాయి...


పూర్వము, లేదా — భవిష్యత్తులో బొంబాయి అను నగరమందలి శ్రీ సౌండు అను స్టుడియోలో 'నైట్ క్లబ్' అను ఫిలింసెట్ గలదు......అని కథ మొదలు పెట్టవచ్చును. ఆ క్లబ్ యజమాని ప్రాణ్ దుష్టుడు. పైగా ఉక్కపోస్తున్నా సరేనని ఓవర్ కోటు తొడుక్కుంటాడు. అంతే కాక దోపిడీలూ, ఖూనీలూ చేయిస్తూ ఉంటాడు. ఒకసారి, అర్జెంటుగా అవసరమై, తన పనివారిలో అజయ్ అనే యువకుడిని ఖర్చు రాయించేస్తాడు. అపుడు విజయ్ చెల్లెలు బిందు—అమాయిక, బాలిక అన్నను చంపిన వాడిమీద పగపట్టి జేబు దొంగతనాలు, సిగరెట్లు కాల్చడం (కామినీ కౌశల్ అభిమానులకు ప్రత్యేకాకర్షణ.) నేర్చుకుని, లాగుచొక్కా తొడిగి నైట్ క్లబ్‌లో ఉద్యోగం సంపాదిస్తుంది. అక్కడి వాళ్ళతో కలసి హుషారుగాదొంగతనాలూఅవీ చేస్తుంది. ఇన్స్పెక్టర్ కపూర్ కూడా విదారు మారువేషాలలో ఈ క్లబ్‌కివెళ్లి హంతకుడి భవనంలో భూగర్భమందిరాలూ, రహస్య ద్వారాలూ తెలుసుకుంటాడు. చివరకి ఇద్దరూకలసి దండెత్తి దుష్టుడిని దండించి డ్యూయెట్ పాడేస్తారు. ఈ లోగా మనం ఏడెనిమిది 'రాక్ ఎండ్ రోల్' బాణీపాటలు, వినవచ్చు. చాతనైతే ఆనందించి, మైమరచిపోవడానికి కృషి చేయవచ్చు... ఎప్పుడూ మంచిసంగీతం వినిపించే మదనమోహన్ ఈ సారి కథావస్తువుమీద గౌరవంకొద్దీ అన్నీ ఇవే పెట్టారు.

వీటిలో హెలెన్ డాన్సుకి ఉపయోగించినపాట (గీతా దత్ పాడినది) మటుకు బాగుంది. అలాగే హెలెనూ, ఆమె విన్యాసాలుకూడా ఆకర్షణీయంగా కనిపించవచ్చునవడానికి సందేహం లేదు. ఛాయాగ్రహణంకూడా బాగుంది.

ఈ చిత్రం మొత్తంమీదచాలాబాగున్నది అశోక్‌కుమార్ నటన. అతనిని ఎలాటి కథలోపడేసినా బాగుంటాడు.

కె. ఎ. గోప్‌కు బహుశా ఇది ఆఖరు చిత్రం అయిఉండాలి. అయినట్లయితే ఇది అతని ప్రజ్ఞకి మంచి నిదర్శనం అనతగ్గ చిత్రం. ఇందులో మితిదాటిన జేబుదొంగకు గోప్‌రూపకల్పన, నటన అద్భుతంగా, సరికొత్తగా ఉన్నాయి.

ఈ చిత్రం గతవారం మద్రాసు ప్లాజా టాకీస్‌లో విడుదల అయింది. ★



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

రాయుడు, ద్రిలుబాలతో క్రానీల విషాద గాథ మొదలుపెట్టేవరకు ఎగురుగా గేటుదగ్గర కారుఒకటి ఆగింది డ్రైవరు ఇవతలికివచ్చి గేటుతీసి, బండి తోలుకుని లోపలికి వస్తున్నాడు.

"లేవండిసార్ లేచి నించుని ఈసిగరెట్టు కాలుస్తూ పోజులో నిలబడండి చేపా" అన్నాడు రాయుడు హటాత్తుగా లేచి నిలబడి. రాజుకి బుర్రపని చేసేలోగానే శరీరం రాయుడి ఉత్తర్వును అమలు జరిపింది. అంతలోకే కారు పోర్టికోలో ఆగింది. అందులోంచి వల్లటి గుండ్రటి కాలీదిగి, గుండారి ఓసారి సరిసరి చేసుకుని "అణ్ణా ఇల్లైయో?" అంది తెల్లగా నవ్వి:

రాయుడు వెంటనే జవాబివ్వలేదు. "ఎవరు సుబ్బన్నగారేనా? లేరు. బెంగుళూరెళ్ళారు" అన్నాడు ఎటో చూస్తు. రాజేదో అనబోయి రాయుడు గిలగానే ఆగిపోయి, తెలబోయాడు. ఆవైనం చీకట్లో ప్రేక్షకులకు కొట్టొచ్చినట్టు కనబడనందువల్ల, రాయుడు పచ్చి అబద్ధాలు ఆడుతున్నట్టు పసిగట్టడానికి వీలులేక పోయింది.

ఆ వచ్చిన పెద్దమనిషి నొచ్చుకున్నాడు. "ఆ...చొ...చొ...చుప్రణా ఉంట్రని దాసె వసిణి. నేటికి పో ఉణని నేన్నా చెప్పి ఉంట్నే. పద్దుకొండు గంటకు బండి తెస్తుననికూడ చెప్తసె. యేమి ఇది. నిండా అక్రమంగా ఉండే" అన్నాడు జనాంతికంగారుగా.

రాయుడు గొంతు సరిచేసుకున్నాడు.

"అదేనండి. చెప్పారు. అర్జెంటు పనిగా బెంగ్లూరు..." అన్నాడు. తరవాత 'మీరు రాజన్ గారు' అని ఆరోపించాడు. ఆయన ఘను పిచ్చరు పెద్ద హిట్టయిందని ఉద్ఘాటించాడు. దారుణమైన హిటు అని పునరుద్ఘాటించాడు. ఇపుడు కొష్యాము పిక్చరు తీశారు అని వెల్లడించాడు. ఇది గారంటీ హిట్టవుతుందని హామీ ఇచ్చాడు భయపడ్డని ఉద్ఘోషించాడు. ఆ తరవాత వీరు రాజుగారు. ప్రొడ్యూసరు. పై పెచ్చు సుబ్బన్నగారికి అలుళ్ళు" అని పరిచయం చేశాడు రాజుని.

"రొంబసందోషం. అదిసరిదా...అప్పా తాంగళ్ యార్." అన్నాడు రాజన్ గారు ఆనందభరితుడై.

రాయుడు నీరుపడాడు. "ఝునిటోమన్ని గురించి మనం చెప్పుకోకూడదుగాని మనం కారెక్టరాక్టరం, ఏలనంటెండి. రెండు మూడు హిట్ పిక్చర్లలో చిన్న వేషాలుకూడా వేశాం" అన్నాడు.

* * *

మళ్ళీ పాతసమస్య వచ్చింది. రాజన్‌కి. సుబ్బన్నగారు లేరుగాబట్టి ఏంచెయ్యాలి అని.

వారి అల్లుడిగారిది చాలా మంచిచెయ్యి అని వెల్లడిచేశాడు రాయుడు. రాజు తక్షణం సిగరెట్టు పారేసి చేతులు వెనకదాచుకున్నాడు. రాయుడు బలవంతాన వాటిని ముందరికిలాగి రాజన్ చేతులో పెటాడు. ఆనక, రాజు హస్తవాసిపడి హిట్టయి ఊరుకున్న హిందీ, మలయాళీ, తమిళ పిక్చర్ల జాబితా ఒప్పగించాడు.

రాజన్ పరమానందభరితుడైపోయి, రాజుని కౌగలించుకుని, "మీరువచ్చిదా కావలెసార్. పిచ్చరు చూసిదా కావలె. మాకు మీ బ్లెస్సింగ్సు ఇచ్చిదా కావలె." అని అతన్ని లాక్కుపోయి కార్లో కూచోపెట్టి తను ఎక్కాడు. ఆనక ఏదో తోచి, సార్ మీరు కూడ వస్తురా" అంటూ వరండాలోకి చూసి అన్నాడు

"నేను వస్సిదా కావలె. రాజు ఎక్కడ పోతే అక్కడ ఉండిదా కావలె" అన్నాడు రాయుడు కారు సీటు అవతల యాలలోంచి.

రాజన్, ఈ చనువుదనం చూసి ఆశ్చర్యపడి లేవడం మరిచిపోయినందుని పొట్లుపడ సాగాడు.

రాజుకి నోటమాట లేదు.

కారు నేరుగా... స్టూడియోలో, ప్రివ్యూథియేటర్ దగ్గిర ఆగింది. అరు బయట కుర్చీలువేసి ఉన్నాయి. ఇద్దరు కుర్రాళ్ళు బీడీ కాలుస్తున్నారు. రాజన్ కారు దిగుతూనే రాజునీ, రాయుణ్ణీ కూర్చోమని, కుర్రాళ్ళని ఎటో పంపి, తను మరోవైపు వెళ్ళాడు హడావుడిగా.

"ఏమిటిదంతా బ్రదర్" అన్నాడు రాజు దగరో ఎవరూ లేకుండా చూసి.

"మీకు తెలీదాండి ఇంకా తెలీలేదా?" అన్నాడు రాయుడు ఆశ్చర్యంగా.

"నేనవేషా లెయ్యక చెప్పు" అన్నాడు రాజు ముక్తసరిగా.

రాయుడు జాలిపడ్డాడు.

"మీరు లాభం లేదు సార్ సినీఫీల్డుకి... ఇవన్నీ తెలీపోతే రేపొద్దున్న పెద్ద ప్రొడ్యూసరెలా అవుతారు?...ఇపుడు మన్ని తీసుకొచ్చాడే రాజన్ గారు. ఈయన టమిల్ ప్రొడ్యూసర నమాట ఈయన మొదటి పిచ్చరు తీసినపుడు, ఓ తమాషా అయింది. అవాళా ఇలాగే మే 18 తారీకు రాత్రి పన్నెండింటికి రాహుకాలం లేదని ఈయన షో వేసుకుంటున్నాడు ఇక్కడ అలా వేస్తారులే. డిస్ట్రిబ్యూటరూ, స్టార్లూ వాళ్ళవాళ్ళూ చూడడానికని. ఏం. అవాళ మీ మామగారు సుబ్బన్నగారు ఇక్కడే తిరుగుతున్నారు, ఎవరన్నా కారులో లిఫిచ్చి మాంబళంలో దిగబెడతారేమోనని. ఆయన కారు చెడిపోయింది. పళే ఇంతలోకి రాజన్ ఆయన్ని పలకరించా

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

ఓ నాలుగు గంట లాగితే తను దిగ చెడతానన్నాడు. అప్పటికి వీళ్ళకింకొంచెం పరిచయం వుంది. సరే, సరేనన్నాడు మా మావగారు. అయితే వచ్చి మా ఫిలిం చూడండి అని పిలిచాడు రాజన్. ఫిలిం మొదలెడు తూండగా ఎలకోటి తెరదగ్గర్నుంచి పరిగెత్తి వెళ్ళింది. అప్పుడు మా మావగారు ఎగ్గిరి గంతేసి, మా పిచ్చరు హిట్టవుతుంది రాజన్ గారూ, ఈ స్టుడియో ఎలక చాలాలక్కీ ఎలకో, షో వేసినప్పుడుగాని, రికార్డింగు టైములోగాని ఇది కనిపిస్తే ఆ పిచ్చరు హిట్టేనూ అని చెప్పాడు. రాజన్కి ఆ సంగతి కొద్దిగా తెలుసు.

ఆయన పొంగిపోయాడు ఆనందంతో. నిజ మేనండీ జుస్టు జ్ఞాపకమొచ్చింది! మా పిచ్చరు షూటింగు రికార్డింగు టైములోకూడా ఈ ఎలిదా వచ్చిందీ అని చెప్పాడు.

“అప్పుడు సుబ్బన్నగారు నవ్వి, ఈ ఎలక రావాలని ఎందరో తపస్సు చేస్తారండీ రాజనుగారూ.–మేకు షా డైరెక్టరు ఇది ఒక్కసారి కనిపిస్తే లక్షలు కుమ్మరిస్తారండీ బాబూ. మీరు గొప్ప అదృష్టవంతులు బాబోయ్! కాబట్టే వచ్చిందండి అన్నాడు. అంతలోకి—”

* * *

అంతలోకి ఒక రాజకుమారుడు ఆలావెళ్తున్నాడు. ఎవరో ఎక్కడినించో ఓ మంగళ హారతి పళ్ళెపట్టుకు వచ్చారు. అతడు హార తికళ్ళ కద్దుకుని, మూడుగుంజీలు తీసి ప్రసాదం పుచ్చుకుని, కారెక్కి వెళ్ళిపోయాడు.

అదేమిటన్నాడు కుతూహలంగా చూస్తున్న రాజు.

“వాళ్ళో పిచ్చరు తీస్తున్నారులే. ఇవాళ క్లైమాక్సుసీను తీశారు. అందులో దేవుణ్ణి కొప్పడ్డం అదీ ఉంటుంది. ఎందుకేనా మంచిదని షూటింగు ముందరా, అయిపోయాకా రెండుపూజలుచేసి హారతిపుచ్చుకుమరీ తీస్తారులే... నీకు తెలీదా? తరవాత ఈ ఫిలిం డబ్బాల పెట్టు ఒకటి తిరపతి వెళ్తుంది. అక్కడ స్పెషలు పూజా, హారతీ అయ్యాక నే పిక్చరు రిలీజు చేస్తారు. దేవుడితో గొడవగదా. వీళ్ళు తిటినట్టు దేవుడు లేకపోతే ఫరవాలేదుగాని, ఉంటే పగబట్టి పిచ్చరు హిట్టవకుండా చెయ్యొచ్చుగదా. అంచేత” అన్నాడు రాయుడు గంభీరంగా.

“హశారా” అన్నాడు రాజు.

‘హశారా లేదు కలకత్తా లేదు. వినండి సార్. ఏం? చివరకి రాజన్ సంగతి ఏమైందో తెలుసా, ఆపిచ్చరు సిల్వరు జూబిలీలు చేసుకుంది. అప్పట్నుంచి రాజన్కి ఆ స్టుడియో ఎలకన్నా, మా మావగారన్నా మహాగురి. ఆ పిచ్చరుకి మే 13-న అర్ధరాత్రి షో యిచ్చారుగదా. అది హిట్టయింది. అందుకని ఈపిచ్చరుకీ మే 13 నే అర్ధరాత్రే ఇస్తున్నారు. అవాళ సుబ్బన్నగారు ఆ పిచ్చరు చూసి రాజన్ కారులో పానగల్ పార్కుదాకా వెళ్ళారు. ఇవాళా అలా చేద్దామనే ఇతను ఇందాకా వచ్చాడు మీరు ఆయన అల్లుడనీ, మీ హొండుకూడా లక్కీదనీ చెప్పబట్టే మన్ని పిల్చాడనమాట.”

“మరి ఎలకో”

“ఎలక వస్తుంది. మా మావగారూ లేపోతే, ఎలకా రాపోతే ఇవాళ షో అసలు వెయ్యరంతే......చూశేః ఇప్పుడు రాజన్ గబగబా పరిగెత్తాడు. ఎందుకని?” అన్నాడు రాయుడు.

‘ఏమో.’

“ఎట్బే లాభంలేదు. ఉల్లిపాయ పకోడీలు చల్లితే ఎలక ఎక్కడున్నా వస్తుందని ఆయనకి ఆశ. అందుకని పకోడీలు తెప్పించడానికి పరిగెత్తాడు ఈమాత్రం తెలీదా?” అన్నాడు రాయుడు హేళనగా.

‘తెలీదు’ అన్నాడు రాజు.

“అయితే మీరు లాభం లేదు.” ★

(మరోవారం వచ్చే కథ)


## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు అసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి బొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు, నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

“వీనస్‌థారమ్” మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, “వీనస్ థారమ్” శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. “అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. “వీనస్ థారమ్” కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన అహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము;

Venus Research Laboratory (A.P.W)
P. O. Box No. 587, Calcutta.



పెరీరావారి

GLOW LINIMENT

గ్లో లినిమెంట్

దారుణమైన వెన్ను చట్టి నొప్పులను చిటికెలో వుటుమాయము చేయును

ఒక్కసారి మీ అంతట మీరు వాడి చూడండి. ఎంత శీఘ్రంగా దారుణమైన నొప్పులు పోతాయో మీకే తెలుస్తుంది. అవసరానికి అనువుగా దగ్గర ఒక సీసా ఉంచండి.

అతిగాంభ్రీక అమూల్యము

పెర్రీ షెరీ
ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-7

భారత దేశమంతటా స్టాకిస్టులు కావాలి

WPZ-9 TG




రాజు ఆవలించి, "నిద్దరొస్తోంది" అన్నాడు.

రాయుడు నవ్వాడు లాలనగా. "హాయ్... అమ్మయ్య... అలా ఆవలిస్తే గల్ది... హాయ్... చూస్తె హేవేళా అనుకుంటాడు రాజన్ గారు" అన్నాడు.

కాని రాజన్ గారు ఆ క్షణాన వీళ్ళని చూడకుండానే వీళ్ళనుగురించి చాలా అనుకుంటున్నాడు. సాధ్యమైనంత త్వరలో చూడాలని ఉవ్విళ్ళూరుతున్నాడు. 'మట్టప్పస్సింగో' అంటున్నాడు పళ్ళు గిట్టగరచుకు కోపం అదుపు చేసుకుంటూ. చూశాక ఏం చేస్తాడో ఆయన కూయివ్వటం లేదుగాని, ఆయన వెంట దూసుకుగా అంగలేస్తూ వస్తున్న సుబ్బన్న గారు మటుకు భారీ ఎత్తున కార్యక్రమాలను ప్రకటిస్తున్నాడు.

రాజునీ, రాయుణ్ణి జాయింటుగా తాళ్ళతో కట్టేసి హైపవర్ దీపాల కింద పడుకో బెట్టి స్విచ్చి నొక్కడం, రెండు మూడు గజాల తిమిశ డెలాగును వాళ్ళ చెవి దగ్గిర దడదడలాడించడం తరవాత చావకొట్టి చెవులుమూసి యూళ్ళిపోకుండా చూడడం ఆయన తాత్కాలిక కార్యక్రమావళిలో తొలి అంశాలు. ఇవి కాస్త అటూ ఇటూ మారినా ఇద్దరు పెనవాయిలకీ చెరి అరసజను చెంబుల సుడియో కాఫీ పటిం చెయ్యాలి అన్న శిక్షలో మాత్రం అరకప్పు కూడా తగ్గించవని ఆయన శపథం పట్టాడు.

దొంగ వెధవలు అన్నాడు. ఓ క్షణం ఆగకుండానే దగాకోరులు అన్నాడు. నన్ను మోసం చెయ్యడం గాక నా పేరుతో మిమ్మల్ని మోసం చేస్తారా రాజన్ సార్! అన్నాడు.

రాజన్ ఒగురుస్తున్నాడు ఉద్రేకంతో "అమా సార్.....వాడి మూతి బాగనె లేదు. నాకు మొదట్నే పట్టలేదు. ఏమా వీడిమూతి దొంగ పిల్లకాయ మాదిరిగా ఉండాది. చుప్పణ్ణా భారూ వీళ్ళే లేదంటూ డేమా. నంబకిట కతె వుకుస్తున్నాడా అని నిండా యోచన సేస్తిని... య్యేసు ఒక సమయం అట్టదా ఉండవచ్చు. అట్లని ఎంచిదా ఈ తొంగక్కిల్లాడి పిల్లకాయల్ని బండిలో పెట్టి తోలుకు వస్తే, కర్మం అడ కడవుళే. అద్దో పారు... కూచుకుని ఉండారు. కొరంగ పస్సంగో... చుప్పణ్ణా సార్. మీరు పోతూనే ఒద ఒద అని కొట్టి ఉప్పండి. తిరిటి రాస్కెల్. అయోగ్య ప్పయలె." అంటూ ఉత్సాహంగా అడుగేసి, 50 అడుగుల దూరాన ఉన్న రాజునీ రాయుణ్ణి చూపించాడు.

* * *

దరువరి! ఆ కిందటివారం రాజునీ రాయుణ్ణి గెంటేసి తలుపేసుకున్న సుబ్బన్నకి ఆ రోజు రాత్రి... సుడియోలో రాజన్ తమిళచిత్రం షో వుందని తెలుసు. రాజన్ వస్తాడనీ తెలుసు. ఎటొచ్చీ, వచ్చి వెళ్ళాడని మటుకు తెలీదు. సుబ్బన్న ఓ గంటసేపు చూసి, కారుతీసుకుని తనె బయల్దేరాడు రాజన్ ఏ కారణంవల్ల రాలేదో అనుకుని. తీరా సుడియో కళ్ళేసరికి ఉల్లిపాయ పకోడీలు పురమాయించడానికి గేటుదాకా వెళ్ళిన రాజన్ కనబడ్డాడు. ఇద్దరూ యథాశక్తి తెల్లబోయి మళ్ళీ యథాప్రకారం నల్లబడ్డాక, "మీరు బెంగుళూరు పోతిరని, మీ అలుడిని లోబుకోస్తిని. నిండా మంచి వేళ మీరె వసిరి" అన్నాడు రాజన్ సంతోషంగా.

సుబ్బన్న భగ్గుమన్నాడు. వేడితగ్గాక, తనకి తోచిన కొద్దిమాటలలో రాజూ రాయుడూ తనకు టోకరాయిచ్చిన రాక్షసులని చెప్పడించాడు. అపుడు ఆ యిద్దర్నీ తన్నడానికని ఈ యిద్దరూ దూసుకుగా ప్రివ్యూ థియేటరుకు బయల్దేరివచ్చారని చదువరికీ వాళ్ళకీ తెలుసుగాని, కుర్చీలో కూర్చున్న రాజూ రాయుడూ కల్లోకూడా అనుకోలేదు; కునికిపాట్లు పడుతున్నప్పటికీన్నీ. అందువల్ల సుబ్బన్న రాజన్ల కార్యక్రమం జయప్రదంగా నెరవేరింది.

* * *

రాత్రి రెండయింది.

కోడంబాకం హైరోడ్డుమీద ఇద్దరు పాంథులు మెల్లిగా నడుచుకుంటూ కుంటూ ఒకళ్ళనొకళ్ళు ఓదార్చుకుంటు కుంటూ నడుస్తున్నారు. ఈలపాట వినబడటం లేదు కాబట్టి వారు షికారెళుతున్నారని పొరబడలేము. దగ్గర కెళ్ళి చెప్పితేటు, లేపోతే టార్చిలైటు వెలిగించితే వాళ్ళిద్దరిలో ఒకడు వరహాలరాజు అనీ, రెండోవాడు రాయుడు అనీ సూక్ష్మబుద్ధులు చప్పునే పసిగట్టగలరు.

రాజు దవడలు రెండూ పొంగిఉండడమూ రాయుడు మొహం ఉబ్బిఉండడమూ చూసి వాళ్ళిద్దరూ గాకొన్న పబ్లిక్ ఎన్లార్జ్డ్ ఎడిషన్స్ అనుకోదలచుకున్నా, ఆ ఊహాకొద్దీ వీళ్ళు దేశవాళీసినిమాలో హీరో వేషాలకి తగిన పరిపోతారనుకోదలచుకొన్నా, కమిలిపోయిన రాజు కుడికన్ను గలుపుమూసి అది బ్యూటీస్పాట్ అని దురభిప్రాయపడదలచుకొన్నా సదరు వ్యక్తులు అలా అనుకోడానికి ముందు చట్టవిరిగేలా పొరపడి అందుకు ముందు తిప్పలో కాలు వేయాలి.

* * *

'కాళ్ళు పీకుతున్నాయి' అన్నాడు రాజు.

'హు. నాకు జీవితమే పీకుతోంది' అన్నాడు రాయుడు నీరసంగా.

రాజు మాటాడలేదు.

రిక్షా ఎక్కుదామని ఊహ పోయింది రాయుడికి.

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

డబ్బులేదని జ్ఞాపకం వచ్చింది రాజుకి.

రిక్షాని తిన్నగా సుబ్బన్న గారింటికి పట్టించి—ఆయన ఇపుడు స్టుడియోలో ఉన్నాడు కాబట్టి—లక్ష్మీన్నరసుని డబ్బు అడగవచ్చని ఉపాయం తట్టింది రాయుడికి.

కాని ఆ వేళకి సుబ్బన్న తిరిగి వచ్చి వుంటే, 'మళ్లీ ఇక్కడికి తయారయ్యారా' అని మళ్లీ చితగ్గొట్టవచ్చునని అనుమానం కలిగింది రాజుకి.

లక్ష్మీన్నరసు అడ్డుపడదా, ధర్మపత్ని గదా? అని ఆశ పడ్డాడు రాయుడు.

ఏమో ఎలాగైనా 'ఫీమేల్సు' గదా అని నిరాశపడ్డాడు రాజు. రాయుడు మాట్లాడలేదు.

* * *

'కాళ్లు పీకుతున్నాయి' అన్నాడు రాజు.

'జీవితమే పీకుతోంది' అన్నాడు రాయుడు.

రాజుకి కోపం వచ్చింది.

'ఇందాకోసారి చెప్పావు. ఇంకా ఎన్ని సార్లు వెదవడైలాగూ వెదవ నువ్వూను' అన్నాడు.

రాయుడు బాధగా నవ్వాడు.

"హు. మహా హీరో ఛాన్సిచ్చిన ప్రొడ్యూసర్లా మాటాడావే నా డైలాగు గురించి! నేను గట్టిగా ఓటి చెప్తే గుమ్మై పోతావు మళ్లీ...విను...

"కారో కావాలని మన్ను తీసుకొచ్చి సెమా కిందకొట్టి కేవలం వెధకలుగాకట్టి కనికరంలేకుండా కాళ్లు పీకుతున్నా, కాలం ఎంతయిందో గమనించకుండా, కడుపులో కరకరమంటున్నా కాఫీయేనా లేకుండా, కాలదన్ని—"

"అపెయ్..... కట్.....స్టాప్..... హోల్డాన్....క్లోజ్ ప్లీజ్" అన్నాడు రాజు కఠినంగా.

"నాకేం ఓపిక లేదండి. మీరు తిట్టారనే.."

"ఆ మాత్రం తిట్టకూడదా. నీకు యజమాన్ని గదా. కొప్పడానన్న కసికొద్దీ అలా కకారపు కర్కశపు కర్కటక పు డైలాగులతో నన్ను ఖడల కొడతావా క్రూరుడా నీకు కృతజ్ఞత లేదా?" అన్నాడు రాజు కోపంగా.

రాయుడు దిగులుగా నవ్వాడు. ఉన్న ఒక్క బీడీముక్కా పారేసుకుని హావిధిలీల! అనుకున్న బైరాగిలా:

"అనండిసార్. అనండి. ఆఖరికి మీరు గూడా కృతజ్ఞత లేదండి. హు. ఆ వరసనూ, దాని బాబాయీ మీకు డబ్బులేదని పుత్రాగానే వదిలేశారు. మీ చెయ్యి మంచిదని షో చూపడానికి కారో తీసికెళ్ళిన రాజన్, మీరు వెధవలు అని తెలియగానే ఈ అర్ధరాత్రి పూట మిమ్మల్ని వెళ్లగొట్టి కోడంబాక్కం రోడ్డు పొడుగు కొలవమన్నాడు? వాళ్లని మీరు తిట్టలేదు. పైపెచ్చు నన్నంటున్నారు. విశ్వాసం లేదని. ఇలాగే ఉంటుంది లోకం. అన్నట్టు ఇంకా కోక్రానీ కథ చెబుతూ ఉండగా నేకదూ ఈ రాజన్ గాడొచ్చి గొడవ పెడతే! వినండి చెబుతా.

కోక్రానీ మారువేషంలో ఉన్న మహానుభావుడు. త్యాగమూర్తి. కేవలం ఒక స్నేహితుడికిచ్చిన మాటకోసం, అతనిపట్ల విశ్వాసం కొద్దీ ఒక సైతానులాటి సెక్స్టాగ్రిక అక్రియంఇచ్చి ఆయినవారికీ కానివారికీ కూడా చెడ్డవాడై ఉద్యోగం పోగొట్టుకొని, భవిష్యత్తు నాశనంచేసుకొని ఇప్పుడు స్వగ్రామంలో డాల్ మోటా అమ్ముకు బతుకుతున్నాడు.


నేను బొంబాయిలో హీరో నవుదామని వెళినప్పుడు కోక్రానీ ఒకమంచి గుడ్డల కంపెనీలో గుమాస్తా చేస్తున్నాడు. నేను వాళ్ళయింట్లో అద్దెకుండేవాణ్ణి. పనిలేక కోక్రానీతో పాటు కొట్టుమీదే కూర్చుంటూండేవాణ్ణి. ఆ కొట్టు యజమానికి ఒక చిన్న ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో బుల్లివాటా ఉండేది. ఆ సంబంధాన్ని బట్టి సినిమావాళ్ళు కొందరు ఆ కొట్టులోనే గుడ్డలు కొనేవాళ్లు. కొన్ని కంపెనీలలో వేషాలకి కావలసినగుడ్డలన్నీ అక్కడే బేరం అయ్యేవి. అసలందుకే అతను డిస్ట్రిబ్యూషన్ వ్యాపారంలో వాటా కలపడం. అనుకోండి. సరే ఆకొట్టుకి గిరిధర్ లాల్ అని ఒక కాబోయే ప్రొడ్యూసరూ, అతని నెస్టు పిక్చర్ లో హీరోయిను వేసే దిల్రుబాలా తరచు వస్తుండేవాళ్ళు. దిల్రుబాల అసలు పేరు సీతానీలెండి. సింధీపిల్ల. చిదిమి దీపం పెట్టొచ్చు. అంత చక్కనిచుక్క. దానికి పూర్వాశ్రమంలో ఒక్క మొగుడు, నలుగురు పిల్లలూ ఉండేవాళ్లు. గిరిలాల్ తనషాడో ఫిలింయూనిట్ కి తారలు కావాలని ఎడ్వర్టయిజ్ మెంటుచేస్తే ఈపిల్ల అప్లికేషను వేసి చక్కావచ్చింది. ఆవెనకాలే మొగుడూ పిలలూ వచ్చారు. చాలాగొడవైందిలెండి. మాకాపరంలో చిచ్చుపెడతావా అని గిరిలాల్ తో పోట్లాడాడు ఆ వెర్రిబాగుల మొగుడు. పిల్లలువిడిచారు. అతనువిడిచాడు. నాదేముంది తీసుకెళ్లండి అన్నాడు గిరి. కాని, ఈ సీతానీ కదిలేనా? నీసీతాని ఎప్పుడో చచ్చిపోయింది. ఫోఫో. నాపేరు దిల్రుబాలఅంది. చేసేదిలేక ఓయేడుపుఏడిచి వెళ్లిపోయాడు. మొగుడు పిల్లల్ని తీసుకుని. ఆ గొడవలో మా నేస్తం కోక్రానీ, పెద్దమనిషిపాత్ర ధరించి గిరిలాల్ కి మాట సాయంచేశాడు. అంచేత గిరిలాల్, కోక్రానీకి తన 'షాడో యూనిట్'లో కారెక్టరాక్టరు వేషం ఇస్తానన్నాడు.

షాడో యూనిట్ అంటే మీకు తెలీదా? సినిమాలో సోమలింగాలన్నమాట. డబ్బూ గిబ్బూలేని వాళ్లు అదిన స్తేగిస్తే తియ్యబోయే చిత్రాలలో పనిచెయ్యబోయే రైటర్లు, నటులూ, పాటగాళ్లూ అందులో ఉంటారు. ఇప్పుడు ఈ గిరిలాల్ ఉన్నాడే ఇతను ఓ పెద్ద సినిమాప్రొడ్యూసరుకి సెక్రటరీ. ఎప్పుడో అప్పుడు అతనికి డబ్బు వస్తుందిగదా. అప్పటికి పలుకుబడి రెడీగా ఉంటుంది. అప్పుడుతీసే పిచ్చరుకి ఇప్పట్నుంచీ అయిదారుకథలు రాయించుకొని ఉంచుకుంటాడు. సినిమాకవులు కావాలని తహతహలాడే వాళ్లచేత. అలాగే కొందరు వర్ధమాన నటులకీ, మ్యూజిక్ డైరెక్టర్లకీ ఆశలు పెడుతూ ఉంటాడు. ఇదన్నమాట 'షాడో యూనిటు.' ఇంగ్లాండులో షాడో కాబినెట్ లు ఉండవూ? అలాగ. ఇలాటి షాడో కంపెనీలు ఫీల్డులో బోలు ఉంటాయి. సెక్రటరీలూ ప్రొడక్షన్ మానేజరు, డిస్ట్రిబ్యూషను ఆఫీసు మానేజర్లూ, కారు, షేరు వగైరా బ్రోకర్లూ ఎక్కువగా వీటినినడుపుతూ ఉంటారు. ఏం? ఇపుడు సీతానీ అనే దిల్రుబాల చేరింది గిరిలాల్ షాడో యూనిట్ లో. ఆమె అసలు ఫిలిం పేరు దిల్రుబా. అయితేనేం. న్యూమరాలజీ ప్రకారం ఓ అక్షరం తక్కువైందిటలే. అలా ఉంటే చెడిపికొట్టి ఊడిచేస్తుంది. అంచేత 'దిల్రుబాల' అన్నారు.

ఇలా ఉండగా గిరిలాల్ పదివేల రూపాయలు దాకా నిలవెయ్యడం పూర్తి అయింది. అప్పటికి దిల్రుబాల రెండు మూడు చిత్రాలలో చిన్న వేషాలేసి ఫిలిం ఫీల్డులో కొంత పేరు తెచ్చుకుంది. ఇంక రేపో మాపో ప్రొడక్షను కంపెనీ పెట్టాలని గిరిలాల్ సన్నాహాలు చేస్తూ ఉండగా, అతని యజమాని అయిన పెద్ద ప్రొడ్యూసరు విదేశయాత్రకి బయల్దేరి, ఇతన్ని కూడా రమ్మన్నాడు. మున్ముందు ఆయన సాయం అవసరం ఉంటుందన్న ఊహతో, గిరిలాల్ తన కార్యక్రమం ఆపుచేసుకుని. టూరుకు బయల్దేరాడు. కాని అతని గుండెల్లో రాయి పడింది. దిల్రుబాసంగతేమిటని. దిల్రుబాలకి ఎవరూలేరు. పైగా సినిమాలో వేషాలేస్తోంది. తీరా తను తిరిగి వచ్చే సరికి అవిడగారు తారామణి అయిపోతే తన మొహం చూస్తుందా? పోనీకూడా తీసికెళ్లిందికీ వీల్లేదు ఏం చెయ్యాలో అతనికి పాలుపోలేదు.

(సశేషం)

★




(గతవారం తరువాయి)

దిల్రుబాలకికూడా ఏమీ పాలుపోలేదు. ఆమెకి గిరిధరలాల్ అంటే చాలా యిష్టం. తను తారాపథం ఎక్కడానికి అతగాడే నిచ్చెనలు వేస్తాడనీ, ఎక్కాక అక్కడ హుషారుగా షికారు తిరగడానికి, కారూ, తోవదారీ వేయిస్తాడనీ ఆమె ఆశలు పెట్టుకుంది. అందువల్ల అతనికి తనమీద నమ్మకం గౌరవంపోకుండా ఉండాలి. తను అలా ఉన్నప్పటికీన్నీ అతనికి తెలుస్తుందా, తెలిసినా నమ్ముతాడా, ఎలా నమ్మించడం అని ఆమె మథనపడింది.

సమకాలికుడి రచన నడకా, సుమకోమలి నడతాకూడా ఎంత తీరుగాఉన్నా ఎక్కడో అక్కడ ఎందుకో అందుకు వంక పెట్టించుకోవడం పరిపాటి అని ఒక పెద్ద మనీషి లోకరీతిమీద 'శాన్స్క్రిటీక' చెప్పాడు.

ఈ ముక్కని దిల్రుబాల పుస్తకంలో చదువుకోవకపోయినా, జీవితంలో తెలుసుకుంది. అందువల్ల గిరిధరలాల్ మనసులో తనగురించిన చింత రవంతకూడా లేకుండా ఎలాసాగనంపడమూ అని ఆలోచించింది దిల్రుబాల.

ఇటు అతగాడూ ఈమెని ఎవరికి ఒప్పగించడమూ అని ఆలోచించాడు. తెగ ఆలోచించాడు. చెడఆలోచించాడు.

చివరికి తోక్రానీ మీదికి పోయింది అతని బుద్ధి. తోక్రానీని గిరి చాలాకాలంగా ఎరుగును. తోక్రానీ సంసారి. ఇద్దరు పిల్లలు. పైగా అతని జుట్టు నెరిసింది—తనంత కాకపోయినా... పైపెచ్చు తోక్రానీ భార్య గయ్యాళి. దానికితోడు అతడు భయస్తుడు. తనకు అడపాతడపా డబ్బు అవసరమైతే వడ్డీ, తను ఇచ్చేదాకా ఆ ఊసు ఎత్తకుండా ఊరుకున్న మహానుభావుడు. అంచేత గిరిధర్ లాల్ కు ఎంతో విశ్వాసం. తనకి అంత ఉన్నప్పుడు అందులో సగమేనా అతనికి ఉండదా అని తీర్మానించుకున్నాడు గిరి.

తోక్రానీకి తన సమస్యని వివరించి, ఈమెసంరక్షణభారం అతని భుజస్కంధాల మీద పెట్టడానికి ఆట్టేసేపు పట్టలేదు. అంతవరకు పరిచయం స్థాయిలో ఉంటూ వచ్చినవాళ్ళ సంబంధం అమాంతం స్నేహం అయిపోయింది. గిరివంటి పలుకుబడి గల ప్రొడ్యూసరు సెక్రటరీ, కాబోయే ప్రొడ్యూసరు తనదగ్గరకు స్వయంగా వచ్చి అడిగినందుకే పొంగిపోయాడు తోక్రానీ. 'మేరాసారా జిందగీ అప్ కో దేదూంగా గిర్ ధర్ బాబూ' అన్నాడు అతడు ఉద్వేగంతో వణికిపోతూ: "బస్ బస్" అన్నాడు గిరి తృప్తిగా. కాని, తోక్రాని, పొంగు చల్లారాక కొంచెం కుడి ఎడమా ఆలోచించాడు. ఇంట్లో బీబీ ఏమంటుందో, బేబీలు ఏమనుకుంటారో అని మూలిగాడు. తన షాపు యజమానికి ఈ సంగతి—ఇలా తోక్రానీ ఒక సినీ నటీమణిని తన యింట్లో ఉంచుకున్నాడని తెలిస్తే ఆయన ఏమంటాడో. నౌకరీ కేం తంటావో. తన వాడలో కోమియాల జోరు ఎక్కువగా ఉంది. వాళ్ళేంచేస్తారో. సినిమాలలో ఒక జాతివాడు ఓ పాట అందుకుంటే రెండో జాతివాళ్ళు—ఆడగానీండి మగగానీండి రెండో చరణం అందుకుంటారే—అసలు అలా అందుకునే దాకా ప్రాణం విలవిల లాడుతుందే—మరి ఈ కోమియాలు ఈలలూ అవీ వేస్తే దిల్రుబాల ఇట్నించి పాటలుఅందుకుంటే, తను ఏం చెయ్యగలడూ—ఆపాట వరస పొరుగు వాళ్ళకి నచ్చకపోయినా, దిల్రుబాల వరస తన భార్య ఇందిరానీకి నచ్చకపోయినా తను ఏం జవాబిస్తాడుకి...

గిరిధరలాల్ ఒక్క చిరునవ్వుతో తోక్రానీ ధర్మసందేహాలన్నీ చెరిగిపారేశాడు. నీ ఉద్యోగానికి నేను తియ్యబోయే పిక్చరులో యియ్యబోయే కారెక్టరు కారెక్టరు అడ్డు అన్నాడు. నీపరువుకి నా పిక్చరు వల్ల వచ్చే డబ్బు అడ్డు అన్నాడు. నీ బీబీ కోపానికి, దిల్రుబాల అడ్డు అన్నాడు.


అతడు టూరుకి బయలేరే రాత్రి, పెంద్రాళే దిల్రుబాలనీ, ఆమె తాలూకు సూటుకేసునీ, మూణ్ణెల్లకి మూడొందల రూపాయలనీ తోక్రానీకి ఒప్పగించి సెలవుతీసుకున్నాడు.

"నేను తిరిగి రావటానికి మూణ్ణెల్లు పడుతుంది. వస్తూనే సొంత ప్రొడక్షన్ ఆరంభిస్తాను. ఈలోగా దిల్రుబాల పెరగరాదు. తరగరాదు. ఏదైనా ఛాన్సులొస్తే చిన్న చిన్న వేషాలకే ఒప్పుకో. అదిగనక హఠాత్తుగా పైకొచ్చేసి పెద్దస్టారు అయిపోయే ప్రమాదం రాకుండా, అలాటి వేషాలు దొరక్కుండా చూడు. అది జరిగితే ఇది మన మొహం చూడదు. చూడకపోతే, ఆనక మన ప్రొడక్షన్ కి చవగ్గా ఇంత మంచిహీరోయిను దొరకదు...అయ్యో ఆమె అభివృద్ధికి అడ్డు పడడమూ అని శంకించకు. నేను వచ్చాక ఎలాగా పైకి తెచ్చేస్తాను గదా. అంచేత తప్పులేదు.

"ఏ కంపెనీకీ ఒంటరిగా వెళ్ళనీకు. వెలచేసా పెట్టి బిళ్ళు. దానికోసం నీకు రెండు వందలు ఇస్తున్నా. రాగానే ఇంకో రెండొందలూ, ఫిలింలో ఫస్టుక్లాస్ రోలూ ఇస్తాను."

ఇదీ తోక్రానీకి గిరిధర్ లాల్ నూరిపోసిన నీతి.

తరవాత దిల్రుబాలనుకూడా పక్కకిపిలిచి హితబోధ చేశాడు. బాలా! తోక్రానీని నీ తండ్రిగానో వీలైతే తాతయ్యగా చూసుకో. వాళ్ళావిడని మటుకు 'భాభీ' అనకు. దీదీ అను




# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చాలు. నేనులేను కాబట్టి కాస్త రంగుబట్టలూ అవీ తగ్గించు. ఎవర్నీ-ముఖ్యంగా సినిమావాళ్ళని నమ్మకు. స్టుడియోకి వెళ్ళితే తోడ్కొనిని కూడా తీసికెళ్ళు. పెద్దవేషాలు ఒప్పుకోకు. నువ్వు హీరోయిను వేషం ఆరణాలకి ఒప్పుకుని దక్కించుకున్నా ననుకున్నా, హీరోయినులు పావలాకే ఒప్పేసుకుని మూడో నాటికల్లా నిన్ను వెళ్ళగొట్టించేస్తారు. పడ్డ శ్రమ వృథా. అలా రెండుధాన్నులుపోతే జన్మలో ఇంక పైకిరావు. సెలవు. అన్నాడు గిరిలాల్.

అతని కళ్ళలో నీళ్ళుతిరిగాయి. దిల్లుబాల కళ్ళలోకూడా గ్లిసరిన్ లేకుండానే నీళ్ళుతిరిగాయి.

"కథ బలీయమని తెలుసూ" అన్నాయి అతని కళ్లు.

"-తెలుసు నాకు నీ మనసూ" అన్నాయి ఆమె కళ్లూ...

...తరవాతి చరణం తిరగేసి పాట పూర పాడింది దిల్లుబాల. ఆ మూణెల్లా దూరదేశాలలో గిరలాల్ పడ్డ బెంగశోభ అతని డైరీకి తెలుసు. ఇక్కడ దిల్లుబాల సంరక్షకుడు తోడ్కొనీపడ్డ శోభ అతనికికూడా పూర్తిగా తెలీదు. దిల్లుబాల అమాయిక. నాయిక కావాలన్న ఊహ ఒక్కదానికే ఆమె చిన్న మనసులో చోటుచాలనందువల్ల ఇతర ఆలోచనలకీ బెంగలకీ అందులోకి అడ్మిషన్ లభించ లేదు. అసలు దిల్లుబాలకి గిరిలాల్ మాట్ల తోసి రాజనాలని ఊహ లేదు. అతను చెప్పినట్టే చేసింది. అతను కాస్త రంగుబట్టలూ అవీ తగ్గించి కట్టుకోమని చెప్పాడు. దిల్లుబాల అలాగే చేసింది. లోగడ మువ్వాతిక గజం పెట్టి కుట్టించుకున, జాకెట్‌లు అవతలపారేసి, అరగజంతోనే కొత్తవి కుట్టించుకుంది. చీరెలు, లంగాలూ మరీ ముతకవిఉంటే, దేశంలో ప్రతి ఉత్పత్తి కృషికి అన్యాయం చేయడం అవుతుందని రంగుహంగుల సినీదేవతా వస్త్రాలు సంపాదించింది, వాటితో తోడ్కొనీ జలుబువదిలిపోవడమే కాకుండా మళ్ళీ రావడానికికూడా వీల్లేనంత కట్టుదిట్టం జరిగింది.

అంచేత ఇవన్నీ తోడ్కొనీ కంటికింపు కావడం బదులు కంటగింపుకు తోవతీశాయి. దానిమూలాన దిల్లుబాలకి అతనిమీద చిరాకువేసింది సరే ఓనాడు దిల్లుబాల తోడ్కొని దుకాణానికొచ్చి గుడ్డలు తీయించింది. షాపులో షేరు హోల్డరు మల్లె ఆమె ధాటిగా ఖరీదైనగుడ్డలు తీయించి గజాలూ ఫర్లాంగులకొద్దీ కోయించి కుప్పపోయిస్తుంటే తోడ్కొనీ ఉండబట్టలేకపోయాడు దిల్లుబాల దగర డబ్బు కొల్లలుగా లేదు.

(53 - వ పేజీ చూడండి)

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

(16-వ పేజీ తరువాయి)

ఆమెను ధరించడానికని గిరిధర్ లాల్ జూవెల్లర్సు కలిపి యిచ్చింది, మూడొందలే. ఇలా గుడ్డలు కొనేస్తే తనేంగాను? అరువు ఇప్పిస్తే షాపుయజమాని ఏమంటాడు?

చాలా ఆలోచించి కొంచెం తటపటాయించి "సీతానీ! డబ్బులేదని తెలుసుగదా గుడ్డలెందుకలా కోయించేస్తావు?" అన్నాడు లాలనగానే.

దిల్రుబాల పూర్వాశ్రమం పేరు సీతాని అని అతనికి తెలుసు. రేపొద్దున్న ఆమె స్టారు అయినా అంతా దిల్రుబాల అని పిలిస్తే సీతానీ అని పిలవగలపాటి చనువుగల వర్గంలో తనుండాలని ఇప్పట్నించీ ఆపేరు అలవాటు చేస్తున్నాడు.

సీతానీ అనే దిల్రుబాలకి ఒళ్ళు మండిపోయింది. చిన్న పిల్లననుకున్నావా అన్నిటికీ అలా అడ్డు తగులుతావు అంది. డబ్బులేనందుకు చిన్నబుచ్చుకోబోతోంది ఇదే అదను అనుకుని కోక్రాని ఇంకొంచెం పెద్దరికం వహించి ఆమెను మందలించబోయాడు.

"ఎక్స్క్యూజ్ మీ" అంది లావుపాటి కంఠం ఒకటి.

దాని తాలూకు శాల్తీ అరడుగుల రెండంగుళాల పొడుగు, అడుగున్నర వెడల్పు, తొమ్మిదంగుళాల దళసరీ ఉంది. నల్లగా ఉంది. అంచేత తెల్లటి సూటులో ఖన చేసింది. జేబులో చాలా డబ్బుంటుందన డానికి సూచనగా రెండు బంగారపు పళ్ళు ఉన్నాయి.

'జీ!' అన్నాడు కోక్రానీ, ఏంగుడ్డలు కావాలన్నట్టు చూస్తూ.

'నాక్కాదు ఆవిడకేం గావాలో ఇవ్వండి' అన్నాడు అతగాడు.

కోక్రానీ విస్తుపోయాడు.

"అందమైనవాళ్ళు అందమైనచీరెలు ఏరుకున్నపుడు డబ్బు అడ్డురాకూడదు. నేను సహించలేను" అన్నాడు తెల్లసూటులో నల్లాయన పచ్చగా నవ్వుతూ.

కోక్రాని ఇంకా తెలబోయాడు. అతను తెల్లబోతున్నకొద్దీ దిల్రుబాలకి ఉత్సాహం పొంగిపోతోంది. ఐదేళ్ళక్రితం కరాచీలో ఉండగా ఒకసారి దిల్రుబాల భర్తతో సినిమాకి వెళ్ళినపుడు ఎవడో ఆమెనిచూసి ఎరిగున్నట్లు ఇకిలించాడు. వాడిసాహసానికి అబ్బురపడి దిల్రుబాల సకిలించినట్టు నవ్వింది. చుట్టూఉన్నవాళ్ళు చూసి నవ్వుకున్నారు. దిల్రుబాల మొగుడికి సిగ్గుతో ఒళ్ళు చచ్చిపోయింది. ఇంటికొస్తున్నపుడు కోపం ఆపుకోలేక ఎవరూలేని సందులో హఠాత్తుగా ఆగి ఆమెని తిట్టడం మొదలెట్టాడు. దిల్రుబాల మొగుడి చాదస్తానికి నవ్వింది. అతను చెంప కాయ కొట్టాడు. ఆమెకి ఏడుపు బదులు కోపం వచ్చి తిక్క రేగింది. క్షణం తరవాత మొగుడి దెబ్బలతో చెంపమీద చెత్తరేగింది. ఆ స్థితిలో ఓలావుపాటి అల్లావుద్దీన్ అడ్డుపడి మొగుణ్ణి హడలగొట్టాడు. అంతవరకూ రెచ్చిపోతున్న భర్త, అల్లావుద్దీన్ చేయిచేసుకోగానే తెల్లబోయి 'మగర్ యే మేరీ బీబీ' అంటూ తగ్గిపోతున్నపుడు దిల్రుబాలకి పురతనపు కసికొద్దీ ఉత్సాహం పొంగిపోయింది...

తరవాత వారం రోజులు, భర్తని ఓదార్చి తను ఏడిచి, 'సదా నీ పాదదాసినే' అని ధైర్యం చెప్పింది. ఎంతచేసినా భర్త మళ్ళీ పాత స్థితికి రాలేదు. పైగా అన్నిటికీ ఆమెను శంకించడం, కొట్టడం మొదలెట్టాడు. అక్కడితో దిల్రుబాలకి క్రమంగా భర్తమీద, జీవితం మీదా కూడా మోజు విరిగిపోయింది- ముగ్గురు పిల్లల్ని కన్నప్పటికీన్నీ.

ఈ సారి అదే సన్నివేశం కొక్రానీ కొట్టులో జరిగింది. (పిల్లల్ని కనడం కాదని పాఠకులు గ్రహించ ప్రార్థన) కొక్రానీ మొగుడు కాపోయినా, సంరక్షకుడుగా తనని అవమానిస్తున్నాడు. ఇప్పుడు ఎవడో ఈ హీరో అడ్డుపడి తన శత్రువుని చితగ్గొట్టేలా ఉన్నాడు.

* * *


కొక్రానీ, ఎవరు మీరు? అన్నాడు.

'నాపేరు రాడ్రీగో. లిప్సన్ ఫిలింస్ గోవాలిమిటెడ్‌కి మేనేజింగ్ డైరక్టర్ని.'

దిల్రుబాల సంభ్రమాశ్చర్యాలతో అతని వంక చూసింది.

ఎవరీతడు? తనను స్వరలోకంలోకి తీసికెళ్ళడానికొచ్చిన దేవేంద్రుడా? రాక్షసుడినుండి రక్షించవచ్చిన రాజకుమారుడా? కేవలం వస్త్రదానం చేసి పోవచ్చిన లాల్జీయా?

(సశేషం)



కన్యాకుమారివద్ద నిర్మించిన మహాత్ముని స్మారకమందిరం.

ఫోటో: డి. అచ్యుతశెట్టి]



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

(గతవారం తరువాయి)

"ఐ యామ్ క్రిస్టొఫర్ రాడ్రీగో మడామ్!" అన్నాడు రాడ్రీగో దిల్రుబాల సందేహాలకు జవాబుగా.

"మేం దిల్రుబాలా హూఁ శుక్రియా" అంది దిల్రుబాల అందమైన హిందీ హీరోయిన్ల బాజాకు పోజులో. (అందమైన అన్న మాట కొంతవరకూ, పోజుకూడా వర్తించ గలదని గ్రహించ ప్రార్థన).

"మునియే, మెతో...దటీజ్ ... అయి మీన్-వుయ్ తో-హమ్ హై-లిస్బన్ ఫిలింస్ ప్రయివేట్ లిమిటెడ్-కో తో హమారా హై. హా మేక్ బడీ ఆఫ్సర్-ఏక్ ఇంటర్నేషనల్ ఆఫ్సర్ ఉతా హేంగే. మేరా మతలబ్ యే హైకి ఉన్కో అబ్ దూస్రీ హీరోయిన్ కీ రోల్ డాల్ నా క్యా. పసంద్ హైకి" అన్నాడు రాడ్రిగో హడావుడిగా. (లిస్బన్ ఫిలింస్ వారు ఒక పెద్ద ఇంటర్నేషనల్ ఫిలిం తీస్తున్నారు. అందులో మీకు రెండో హీరోయిను వేషం వెయ్యడం ఇష్టమేనా? అని తాత్పర్యం).

దిల్రుబాల నవ్వింది. "ఇదిగో చూడు పిల్లడా. నేను సింధీదాన్ని. నువ్వు గోవా వాడివి. నీకు ఇంగ్లీషూ, నాకు గోవనీసూ, మనిద్దరికీ హిందీ, కనీసం సింధీకూడా రావు. అంచేత నుబ్బరంగా తెలుగులో మాట్లాడు కుందాం ఎందుకొచ్చిన రంధి" అంది ఆ నవ్వు.

ఇంతసేపూ, టెన్నిస్ మాచ్ ప్రేక్షకుడిలా అటూ ఇటూ చూస్తున్న తోక్రానీ యిక ఉండబట్టలేకపోయాడు. "తేటేసితానీ జరాసునో" అంటూ అడ్డుపడబోయాడు.

"బస్ బస్" అని రాడ్రీగో అతన్ని కొనగోట దుమ్ము దులిపినట్టు ఫ్రేములోంచి మీటిపారేశాడు. తరవాత అతను, దిల్రుబాలా హడావుడిగా మాట్లాడేసుకున్నారు. ఆ పిల్ల లిస్బన్ ఫిలింస్ వారి బెస్టు పిక్చరులో సెకండు హీరోయినుకి ఒప్పేసుకుంది. అడ్వాన్సు అతిత్వరలో నే ఇచ్చేస్తానని రాడ్రీగో ఒప్పేసుకున్నాడు. రిహార్సల్సు రేపే నన్నాడు. తన ఎడ్రెసు కార్డిచ్చి, తోక్రానీవేపు హేళనగాచూసి నవ్వి, టోపీ సర్దుకుని వెళ్లిపోయాడు.

తక్షణం తోక్రానీ విజృంభించాడు. గిరిధరలాల్ దిల్రుబాలను తనకు ఒప్పగించాడన్నాడు. ఈలోగా ఆమెకు హాని రాకుండా చూసేపూచీ తనదన్నాడు. తన అనుమతి లేకుండా ఆమె ఇలా పైకొచ్చెయ్యడం బాగులేదన్నాడు. రాడ్రిగో పుట్టి పోకిరీ వెధవ అని వెల్లడించాడు. పోకిరీ వెధవల్ని నమ్మకూడదని హెచ్చరించాడు. తనకి దిల్రుబాల వరస నచ్చలేదన్నాడు.

'చుప్ రహో బాబా' అంది దిల్రుబాల టూకీగా, విసుగా.

తోక్రాని చిన్నబుచ్చుకున్నాడు. దుకాణంలో ఇతర గుమస్తాలు అటు తిరిగి నవ్వుకున్నారు. తోక్రానీ జన్మత్తి నలభయేళ్ళు దాటుతున్నా ఎన్నడూ అంతమాట అనలేదు, పడలేదు. ఇన్నాళ్ళకి ఈ వయసులో సినిమా మోజు పుట్టడం, దానికి అపశకునంలా ఇలాంటి మాట పడటం జరిగాయి. అన్నిటికన్న ముఖ్యం, ఇపుడు గిరిలాల్ కు తను యిచ్చినమాట గంగలో కలిసిపోయేలా ఉంది.

కట్టు తప్పుతున్న ఈ పిల్లని ఎలా అదుపు చెయ్యాలో అతనికి తోచలేదు. అప్పటికి తమాయించుకొన్నాడు.

* * *

ఆ రాత్రి తొమ్మిదింటికి దిల్రుబాల తోక్రానీ ఇంటికొచ్చింది. దుమ్మెత్తిపోసింది. తోక్రానీ భార్య ఇందిరానీకి ఇదేమీ బోధపడలేదు. చపాతిల కర్ర చేతబట్టుకున్నా, సంగతి తెలియనందువల్ల ఎవర్ని తన్నాలో తేలక ఆవిడ ఎత్తినచెయ్యి ఎత్తినట్టే ఉంచి చూస్తోంది - 'ఫ్రేముకట్టిన చైతన్యం'లా. తోక్రానీ కూతురు, పధ్నాలుగేళ్ల చిన్నది, పోట్లాటగురించి పట్టించుకోకుండా, తిన్నగా దిల్రుబాల దగ్గరకువెళ్లి ఆమె పైట చెంగు పరీక్ష చేసిచూసి, తన దుపట్టాతో పోల్చి చూచుకుని దిగులుపడుతోంది. ఇందిరానీకి చెయ్యి దించేందుకు ఇది ఓ మోస్తరు అవకాశంగా కనిపించి, చపాతీకర్ర సహా కూతురు నెత్తిన చెయ్యి దింపింది. ఆ పిల్ల మాతృభాషలో ఏడవడం, తల్లి ఫలానా అని చెప్పకోడానికి వీల్లేనిభాషలో కూతుర్ని తారస్థాయిలో మందలిస్తూ, ఎదురుగుండా ఉన్న 'బాజారీ' (దిల్రుబాల)ని దుమ్మెత్తిపొయ్యడం, వీళ్ళందర్నీ మించి దిల్రుబాల మూడు భాషలలో తోక్రానీని తిట్టడం, ఇన్ని కలకంఠ స్వరాలమధ్య రెండు సెకండ్లకి మూడుసార్లు చొప్పున తోక్రానీ, 'మగర్ సునో' అంటూ ఉండడం, ఇవిగాక ఇంట్లో



కన్యాకుమారివద్ద ప్రకృతిశోభ

ఫొటో: డి. అచ్యుతచెట్టి]

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

చిందర వందరగా ఉన్న (ఇంటివాళ్ళ, ఇరుగు పొరుగుల) చిల్లరమల్లర పిల్లల అల్లరి కేకలూ వగైరాలూ పొరుగు వాటాలలోంచి వినిపించే 'గృహమేజా స్వరసీమాకి' అందుకు నిదర్శనాలూ కలిసి, మొత్తంమీద కేకవాళ్ళ అప తాళ చిత్రాల టైటిల్ మ్యూజిక్ అనే భ్రమను కలిగిస్తున్నాయి. కొంచెం హారర్ చిత్రాలలో మొదటిక్షీనులా కనిపిస్తున్నాయి. ఈ భ్రమవల్ల ఎదటికొండ వాల్కానీ జనంతో కటకటలాడిపోతోంది. కిందని ఎవడో టిక్కెట్లు అమ్ముతున్నాడు.

ఇందులో సారాంశం: ఆ సాయంకాలం కోక్రానీ దిల్రుబాల ఇంటికి తాళంమీద తాళంవేసి చక్కావచ్చాడు. దిల్రుబాల మకాం గిరిలాల్ ఇంట్లోనే. రాత్రీగో ఫిలిం చేరంరాగానే ఆ యింట్లో ఏం అఘాయిత్యాలు జరుగుతాయో నని కోక్రానీ గుండె బేజారైపోయింది. కథ ప్రతిమించకుండానే దిల్రుబాలని ఇంటో తెచ్చిపెట్టుకోవడం మంచిదనుకున్నాడు. చెబితే వినే రకం కాదని, ఆ ఇంటికి తాళంమీద తాళం వేసి, చక్కావచ్చాడు.

*  *  *

'తాళం ఇచ్చెయి' అంది దిల్రుబాల.

'తాళం నేను ఇయ్యలేదు. గిరిలాల్ అప్పులవాళ్ళెవరో వచ్చి, వేసి వెళ్ళారు,' అన్నాడు కోక్రానీ.

'బద్దలు కొట్టేస్తాను.'

'అలాచేస్తే ఖైదులో పడేస్తారు నిన్ను.'

దిల్రుబాలకి ఏడుపొచ్చింది. ఇప్పుడెలా? నా బట్టలూ, నగలూ, లిప్‌స్టిక్కు, పౌడరూ అక్కడే ఉండిపోయాయే. బట్టల మాటెలా వున్నా, తెల్లారితే లిప్‌స్టిక్కు అది లేకపోతే ఎలా ప్రజలమొహం చూడడం అని ఏడిచింది.

"నువ్వు గిరిలాల్ వచ్చేదాకా ప్రజల మొహం చూడకపోతే నా తాతలు తిరిస్తారు" అన్నాడు కోక్రానీ కసిగా. ఇకనించి దిల్రుబాల తన యింట్లోనే ఉండాలని ఆర్డినెన్స్ జారీ చేశాడు. భార్య ఆమోదం లభిస్తుందన్న దురభిప్రాయంతో. అసలు దిల్రుబాల ఇంకో పావుగంట తరవాతవస్తే అతను భార్యకి సంగతి వివరించి ఒప్పించేవాడే. కాని ఆమె హఠాత్తుగా వచ్చి పడడంతో పొరుషం ప్రదర్శించక తప్పలేదు.

'దచ్చినా ఈ కొంపలో ఉండను' అంది దిల్రుబాల.

చచ్చినా నిన్నిక్కడ ఉండనివ్వను అంది గృహలక్ష్మి ఇందిరానీ.

'ఇది నా యిల్లు' అన్నాడు కోక్రానీ.

'అయితే నెత్తిన కట్టుకు ఊరేగు' అంది ఇందిరానీ.

కోక్రానీ మళ్ళీ జవాబు చెప్పేవాడే గాని, భార్య అన్న రెండు ముక్కలలో మూడు ఒత్తు అక్షరాలు పలకడంలో ఊతంకోసం ఆమె అనుకోకుండానే చాపాటిల కర్రతో అతని నెత్తిమీద తాళం వేసి, చిన్న పంట్య వేవన్‌కోసం గట్టి ఫుల్ స్టాప్ పెట్టింది.

అందువల్ల కోక్రానీ వాళ్ళ తండ్రి గారిని పైకి స్మరించుకుని ఉన్న పళంగా కూలబడిపోయాడు. రక్తం కంటజూసేసరికి ఇందిరానీ కెవ్వున కేకేసి కళ్ళు తిరిగి పడిపోయింది. మొహాన నీళ్ళు చల్లలేదని మొగుణ్ణి తిట్టిపోసింది. పిల్లలుకూడ బలుక్కున్నట్టు ఏడుస్తున్నారు. దిల్రుబాలకి ఏం పాలుపోక ఇందిరానీని నేదతీర్చబోయేవరకు ఇరుగు పొరుగు జనం వచ్చి తొంగిచూశారు.

దిల్రుబాల కోక్రానీ నెత్తి బద్దలు గొట్టి, అతని భార్య ఇందిరానీ పిక పిసిగేస్తోందని పుకారు తయారైంది...

రాత్రి పన్నెండింటికి ఈ సందడి తగ్గుతుంది; తెల్లవారేసరికి ఇందిరానీ సామాను సర్దుతుంది.

ఈ కొంపలో అదో, మేమో ఉండాలి తేల్చుకో అంది గుమ్మంలోకి బండి వచ్చాక.

"అది ఉండక తప్పదు. నేను లాల్ కి మాట ఇచ్చాను." అన్నాడు కోక్రానీ కిటికీ లోంచి ఎదురింటి కిటికీలోకి చూస్తూ. భార్యతో వాదించి లాభంలేదని తెలుసు. ఇన్నాళ్ళకి తొలిసారిగా ఎదిరించాడు.

తెలతెలవారుతూ ఉండగా పుట్టెడు విచారంతో కోపంతో పిల్లలతో పుట్టింటికి బయలుదేరింది. ఇరుగుపొరుగులు నిశ్శబ్దంగా సానుభూతి కారాలూ మిరియాలూ నూరుతున్నారు.

బండి కదులుతూ ఉండగా అంతవరకూ మాట్లాడకుండా మూల కుర్చీలో కూర్చున్న దిల్రుబాల, హఠాత్తుగా తేలు కుట్టినట్టు లేచి, కెవ్వున కేకేసి ఇవతలికి పరుగెత్తుకొచ్చింది "దీదీ! దీదీ! ఠహరో. ఠహరో!" అంటూ.


(మిగతా పైవారం)





కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14


ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.



నారసింహ లేహ్యము
బంగారముతో చేరినది. మేహము, క్షయ, విస్ఫోటకం వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు. డబ్బీ రు. 3-4-0. పోస్టేజిరు. 1-1-0
పి. వి. వి. ఆంధ్ర కంపెనీ ఆయుర్వేద వస్తువు
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

# విక్రమార్కుడి మార్కు సింహాసనం

ఎస్. పార్థసారథి



చప్పుడాగింది "ఈ వస్తువుని మీ సంసారంలో చిచ్చు పెట్టడం నాకు గిట్టదు." అంటూ దిల్రుబాల తన కాళ్ళమీదపడుతుందని ఇందిరాణీ దురాశ, శ్రీకాని భయమూ పడ్డారు.

దిల్రుబాలకి అంతదూరం ఊహాపోలేదు.

"అద్దం కనిపించలేదు. ఎక్కడపెట్టావ్ డీడీ" అంది.

ఈ కథ మొదట్నించి చూస్తున్న బండివాడికికూడా కోపం వచ్చింది దిల్రుబాల మాటకి. 'ఛల్' అని బండి ముందుకు తోలేడు.

ఇంక చెప్పేందుకేముంది గురూ. కేవలం మిత్రుడికిచ్చిన మాట నిలబెట్టుకోవడానికని శ్రీకాని ఇంత మహాత్యాగంచేసి, దిల్రుబాలని హాలాహల ధారిలా భరించాడు. అతని త్యాగం అక్కడితో నే ఆగలేదు. కంపెనీయజమాని, బలవంతాన ఉద్యోగంత్యాగం చేయించి ఆనెలకి జీతం డబ్బులు మూణ్నెల్ల నోటిసు బదులుగా చివాటు, పదిహేనేళ్ళ సర్వీసుకి నెలకి రెండుచొప్పున 30 అభాండాల గ్రాట్యుటిటీ ముట్టచెప్పాడు. అతని ఇంటి ఇరుగు పొరుగులవాళ్ళు లోకల్ సొసైటీలో పెద్దమనిషి స్థానం త్యాగం చేయించారు. మర్నాటికి పలుకుబడి త్యాగం చేయించారు మూడోనాటికి శ్రీకాని ఈ కంట్రకం భరించలేక సిగ్గూలజ్జా కూడా త్యాగం చేశాడు. ఇదంతా దేనికోసం? దిల్రుబాల కోసం ఆమెపురించి గిరిలాల్ కు చేసిన వాగ్దానం కోసం...అంతేకాదు ఇంకో పది రోజులుపోతే అన్నపానాల అవసరం విరించడానికి ఆకలిదప్పికలు కూడా వర్జించవలసి రాగల పరిస్థితి ఆరంభమైంది.

ఇంతికీ కారణమైన దిల్రుబాలకి కృతజ్ఞత ఉందా? బొత్తిగా లేదు. అసలామెను అదుపులో ఉంచడం కష్టమైపోయింది. ఆ వాడలో ఆడంగులంతా ఇతనిమీద కత్తిగట్టారు. కారణం వాళ్ళ తలాకు జీవిత భాగస్వాములంతా దిల్రుబాలకోసం హృదయ కవాటాలు తెరచి, అందులో అర్ధాంగి కోటాపోగా మిగతా (తమ తాలూకు) సగంవాటాలో వాటాలు అమ్మజూపి షేరు ఫోట్ చేయడం. దిల్రుబాలా పేట్రేగిపోతోంది. బాల్కనీలో నించుని పాటలు పాడడం, విరహ విన్యాసాలు చేయడం ఎక్కువైపోతోంది. వాడలో ఆడవాళ్ళంతా వీళ్ళని వెళ్ళగొట్టే పరిస్థితి ఏర్పడింది. దీనికి ఫిలింలో చాన్సువచ్చినా బాగుండు ననిపించింది శ్రీకానీ ప్రాణానికి. పోనీ వాళ్ళో చెప్పకుండా వాళ్ళందరినో లేచిపోరాదా అని అడిగేశాడు ఓ రోజున దుఃఖం ఆపులేక. దిల్రుబాల భోరున ఏడిచింది అపస్వరాల ఆర్కెస్ట్రాలా. నీతిలేవంతమాత్రాన నియమం చచ్చిందనుకున్నావా అని తిట్టిపోసింది. ఆ గొడవకి ఆమెని ఓదార్చవచ్చిన పెద్దమనుషుల తండాకి చాయ్ నాస్తాలు ఇచ్చేసరికి శ్రీకానీకి ఐదు రూపాయలు ఆరిపోయింది. హరిభగవంతుడా అనుకున్నాడు సింధీలో.

మూడోనాడు, దురదృష్టం.అష్టకష్టాలూ మారువేషాలు వేసుకుని చారి & చారిటాలెంట్ హంట్ సర్వీస్ (ప్రయివేట్ బట్ అన్ లిమిటెడ్) అనే రూపంలో వచ్చాయి. వి. వి. టి. హెచ్.' అంటే రెండు వేర్వేరు కార్తీలు. ఒక దానిపేరు ఓ. టి. దురాచారి; రెండోది ఓ. టి. అనాచారి. తద్దినం (ఈ ఘటం ఆరంభమైన ఆ రోజు) పొద్దునే ఈ రెండుచార్లూ వీధిలో పచార్లూ చేస్తూ ఉంటేగా శ్రీకానీ చూశాడు.

ఎవరు కావాలి అన్నాడు శ్రీకాని సినిమా వాసన పసిగట్టి.

'వేటాడుతున్నాం టాలంటు కోసం' అన్నారు చారి అండ్ చారి కంపెనీ దారులు.

శ్రీకానీ పొంగి పోయాడు. వెదకబోయిన తీగవీధిలోకే వచ్చనే అని. "ఇదిగో నే నే టాలంటుని, కనబట్టంలా ఇంకా ఎందుకు తిరుగుతారు. వెదకబోయిన తీగని నేనే" అన్నాడు.

'నువ్వా!తీగవా!!నయమే నవ్వపోతాగు' అన్నాడు అనాచారి జాలిగా హేళనగా నవ్వి.

'నేనే. హిడెన్‌టాలంటుని (అజ్ఞాత ప్రజ్ఞని)' అన్నాడు శ్రీకాని తన మాటలో టీ పోస్తూ (టీ ఉత్సాహము నిచ్చును).

'మీ మొహం' అన్నాడు దురాచారి. 'హిడెన్ టాలంట్లు కొట్టొచ్చినట్లు కనబడాలి. అదే కొండగుర్తు' అన్నాడు అతను అప్పుడే బాల్కనీలోకి వచ్చి నిలబడ్డ దిల్రుబాల ఉత్తరాన్ని చుస్తూ.

"అది కాక మేము ఆడటాలెంట్ కోసమే వెతుకుతున్నాం, మొగటాలెంట్లు అక్కర్లేదు' అన్నాడు అనాచారి.

దురాచారి జేబులోంచి ఓఫొటోతీశాడు. చూశాడు. కెవ్వన కేకేసి బాల్కనీ ఎక్కి

(61-వ పేజీ చూడండి)



# విక్రమార్కుడి మార్కు సింహాసనం

చలచిత్ర కథలు

ఎస్. పార్థసారథి

> **జరిగిన కథ**
> ఐదారు రోజుల క్రితం వరహాల రాజు చెన్నపట్నం వచ్చి సినిమాలో చేరబోయి, జారిపోయి, చేరానం టున్నాడు. జరిగిన ఈ కథలో జరగని కథ లేదుండదనీ గుమ్మడి కాయల దొంగలు బుజాలు తడుముకోవద్దనీ అతని మనవి. ..వా॥

కొట్టూ, దిగజారిపోయిన ఆశలూ ఈడ్చుకుంటూ ఇద్దరూ మెల్లిగా సుబ్బన్న బంగాళాకు చేరేవరకూ వర్షం ప్రారంభమైంది.

సుబ్బన్న గారు కోపంగా ఉంటారు. ఇప్పుడు లేపొద్దుపొద్దున్న మాటాడదాం. అందాకా ఈ వరండాలో చలిగాలి పీలుస్తూ షవర్ బాతూ కొస్తూ తీసుకుందాం అన్నాడు రాయుడు. రాజు మాటాడలేదు. చలికి వణికిపోతున్నాడు.

రాయుడు మెల్లిగా వెచ్చని కబురతో కలపన్ని అందులో బంగళాకట్టె అందులో రాజును పడుకోపెట్టి, తను దాని తలూకు గెస్టుహౌస్ లోకి వెళ్లి తలుపేసుకు పడుకున్నాడు.

*   *   *

తెలతెలవారుతూ ఉండగా రాజుని ఎవరో గట్టిగా కుదిపిలేపి పదపదమని వంటగదిలోకి తీసుకెళ్లారు. కలత నిద్రలో కంగారులో ఏం జరిగిందో తెలీక తెల్లబోతున్న రాజుకి "రాజా! నా రాజా" అని ఓదారుస్తున్న సరసు ఆప్యాయమైన కంఠం, వెచ్చని స్పర్శ అనుభవానికి రావడంతో దుఃఖం పెలుబికి పోయింది "బామ్మా యింటికొచ్చేస్తా" అని కావురుమన్నాడు.

లక్షిన్నరసు అతని వీపు తట్టింది. జరిగింది మర్చిపొమ్మంది. గట్టిగా ఏడవకు బాబాయి లేస్తాడంది. ఆసందర్భం పురస్కరించుకొని బాబాయిమీద కచ్చి తెలుగులో నిశిత విమర్శ చేసింది.

"ఇయ్యాలకొక్క రోజు-మాపిటేలదాకా యాడవున్నా పల్లకుండా పడుండు. నేను ఈ యెడవ మూ లోకంలోంచి వచ్చేస్తా. రేపు మనం తిరుపతెల్లి మనువాడదారి. ఆనాక కలో గంజో కాఫీయో టీయో తాగి బతుకుదారి. నీకు డబ్బులేదుగందాని వదిలి పొయ్యేటంత యదవరకం కాదు నేను" అంది ఉద్వేగంతో.

రాజు పూర్తిగా మేలుకున్నాడు. అతని కింకొ దిగులు కలిగింది.

"అయ్యో వద్దు సరూ నాలాంటి దిక్కు లేనివానికై నీయొక్క డబ్బుగల బాబాయితో సంబంధాలు తెంచుకుని నాతో కలిసి అవస్థలు పడకు. ఇది సినీమా కాదు జీవితం. ఎపీయం వారిది కాదు. నిజం జీవితం." అన్నాడు బాధగా.

సరసు అమాంతం అతన్ని కౌగలించుకు ముద్దుపెట్టుకుంది.

అంతవరకు పోర్షసులేనివాడులా దిక్కులు చూస్తున్న రాయుడు ఉలిక్కిపడ్డాడు. "వాటీజ్ దిస్. వార్నింగ్ లెస్ కిస్ : ఇంకా నయం పెద్దాయనవాళ్ళు చూశారు కాదు" అన్నాడు.

రాజు ఈ లోకంలో లేడు. డ్రీం సీక్వెన్సులో తిరుగుతున్నాడు.

అందుకని సరసు, రాయుడికే కర్తవ్యం ఉపదేశించింది. బాబాయి లేవకుండా బయటికి పొమ్మంది. గబగబ కాఫీ కాచి యిచ్చింది. ఐదు రూపాయలు రాజు జేబులో పెట్టింది.

"అల్లాల్లా తిరిగి సందేళకి మన పాతింటికిరా" అంది.

అంతలో రాయుడు హాల్లోకివెళ్ళి వచ్చి "సినిమాకెళ్తాం సినిమాకెళ్తాం" అన్నాడు. హాల్లో అతనికి, సుబ్బన్నకి వచ్చిన ఇన్విటేషన్ కార్డులు రెండు దొరికాయి.

"ఏం పిచ్చరు" అంది సరసు.

"యమపిచ్చరులే. ఇంతవరకు యిట్టాంటిది రాలేదు." అన్నాడు రాయుడు.

అన్ని కాలాలకీ, అన్ని దేశాలకీ సరిపడే కథ అది. "ఒక టమిల్ ఫోక్ లోర హీరో ఒక తెలుగు సోషల్ హీరోయిన్ని లవ్ చేసి, కన్నడ పౌరాణిక విలన్తో పోరాడి రాక్ ఎండ్ రోల్ డాన్సు చేస్తాడు ఇందులో" అని ఆ పిక్చరు ప్రొడ్యూసర్లూ డిస్ట్రిబ్యూటర్లూ అనుకుంటూ ఉండగా రాయుడు విన్నాడు.

రాజుని వంటింట్లో దాచి, రాయుడు బజారుకెళ్ళి అరగంటలో షార్క్ స్కిన్ క్లాక్ షర్టులు రెండూ, గాబర్డిన్ లాగులు రెండూ అద్దెకి తెచ్చేశాడు.

రాజుకి అవిలో డిగి, వడవడం వేర్పి, పది నిమిషాలలో పెరటిదోవన వీధిలోకి తీసుకొచ్చాడు.

తొణుకూ, బెణుకూ లేకుండా ఆజ్ఞలు ఇస్తూఉన్న రాయుడు హఠాత్తుగా చాలా గొప్పవాడిలా కనిపించాడు రాజుకి. అతని మీద చాలా గౌరవం నమ్మకం కలిగాయి.

"నువ్వు గొప్ప ప్రొడ్యూసరు అవుతావు" అని రాయుడు ధైర్యం చెబుతూ ఉంటే, మన సినిమాలలో చీకటిగా ఉండాల్సిన సీనులో వెలుగు కిరణాలలా నిరాశతో నిండాల్సిన అతని మనసులో చాలా ఆశలు మిలమిల్లాడాయి.

హోటలులో పూటుగా టిఫిను లగాయించి, ఆంధ్రా కిళ్ళీ బిగించి బస్సెక్కే వరకూ రాయుడు దివ్యతేజంలో ధగధగలాడిపోతున్నాడు. (ఏ డిస్ట్రిబ్యూటరువల్లనో ముతావల్లనో) అభిశప్తుడైన ఏ తెర వేలుపో, కాడి లూకియర్ కాబోయి మానేసి పద

# ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

కొండో కంబళి బన్నలో తిరుగుతున్నా నుకున్నారు చూచినవారు.


ఫిలిం ఫిల్మ్ ప్రివ్యూ థియేటర్ అయిన బొరగన్ సినిమాకి బస్ స్టాండునుండి ఉత్సాహంగా దూకుడుగా అంగలు వేస్తున్న రాయుడిని, పలకరించడానికి కూడా గుండెలు చాలలేదు రాజుకి.

బారులు బారులుగా పోతున్న కార్లలో జనం చాలామంది ఇతనికేసిచూసి చేయిఊపుతున్నారు. కారు రివేరులో ఉన్నందువల్ల కారుగా నడుస్తున్న వాడిలా కనిపించాడు రాయడు. వందనాలు అందుకొంటున్న కొద్దీ అతని తేజస్సు కొత్త స్టుడిబేకర్ దీపాలలా కళ్ళు మిరుమిట్లు గొలుపుతోంది. సినిమా మాడోరీలలో చాలవటి హఠాత్తుగా మూలవటి సైజుకి పెరిగినట్టు అతని ఒడ్డు పొడుగూకూడా పెరిగినట్టు కనిపించింది రాజుకి.

మరోవంక అతనికి కలల్లోమాత్రం పరిచయం ఉంటున్న హీరోలూ, హీరోయిన్లూ, విలన్లూ, కార్లలో దూసుకు వెళిపోతుంటే కళ్ళు తిరిగిపోతున్నాయి.

అల్లంతదూరాన సినిమా గేటుదగిర చేరిన జనసమూహం చూసేసరికి ఇంకా తిరిగిపోయాయి. వాటికితోడు ఉదయపు ఎదురెండ, పొద్దుటి పెసరట్టులో నూనె పైత్యం కూడబలుక్కుని ప్రముఖపాత్ర నిర్వహించడంతో పైత్యం ఎక్కువై కళ్ళు బైర్లుగమ్మి సినిమా గేటుకి ఎదురువేపురోడ్డు వారన కూలబడిపోయాడు రాజు.


మీరు మలబార్ గ్లోరి టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది మిక్కిలి సరి.




ది వెజిటబుల్ సోప్ వర్క్సు,
కోజికోడ్-1.


రాయుడు ఈసారి కంగారు పడలేదు, రాత్రి అనుభవంవల్ల.

లేవయ్యా. లే. ముందుకు రావలసిన వాడివి ఇలాఅయితే ఎలాఅన్నాడు రాజుకి అడ్డునిలబడి, కార్లవారికి కులాసాగా కనిపిస్తూ. ఐదునిమిషాలయినా రాజు లేవలేదు. రాయడు వెనక్కి తిరిగిచూస్తే ఏడుస్తున్నాడు. ముచ్చెమటలు పోసేశాయి. రెండు చేతులతోను కళ్ళుమూసుకున్నాడు.

“నేను రాలేను” అన్నాడు.

రాయడు అతనిజుట్టు నిమిరాడు వాత్సల్యంతో. “రాజా. ఎందుకీ విచారం... భయపడకండి లెండి. రండి. నేనున్నానుగా” అని అభయమిచ్చాడు.

రాజు దీనంగా చూశాడు రాయడివంక. తలఅడ్డంగా తాటించాడు. “ఇందరు గొప్పవాళ్ళు—వణుకుతున్నాయి నాకాళ్ళు” అన్నాడు.

“మరేం ఖర్మలేదు మీరూ గొప్పవారే. నేను చెప్పాలా. మీ అంతట మీరే అవాలి. ఇంకొ గంటలో అనేస్తారు. పదండి ఊలోగా జంకకండి. మిమ్మల్ని ఈ గొప్పవాళ్ళు ముఖ్యనించి నడిపించాల్సిన సోఫాలో కూలేసే పూచీనాది. అంతవరకు మీరువా డ్రైవింగ్ లోఉన్న కారు సీరింగులు అనుకోండి లేదా నేను తొడుక్కున్న చొక్కాలు అనుకోండి. మిగతా దంతా నేను చూసుకుంటా మీరు కళ్ళు మూసుకువడకండి నడవడమే మీపని. అపని చెయ్యండి అనక ఏమవుతుందని బెంగవద్దు అది నేను చూస్తాను. పదండి మీరు గొప్పవారు. అన్నాడు రాయుడు.

పెద్దమనిషి ఇన్నిసార్లు చెబుతున్నాడు గదా అని రాజు అమాట నమ్మేసి దానిమీద నిలబడ్డాడు మెల్లిగా. కాని అతనికి హఠాత్తుగా మళ్ళీ దిగులు కమ్ముకొచ్చింది.

గురో లాభంలేదు నన్ను రమ్మనక అంతమంది పెదవాళు దీన్నిండా ఉన్నారు. ఇది కళ. అదేమో మనదగ్గర లేదు. డబ్బా లేదనుకో నేను అన్ఫిట్టు. రాను. నేను రపు గొప్ప పాద్యూసర్ని అయిపోతే ఇంకేమున్నా ఉందా? వీళు నాకన్న చిన్నవాళ్ళయిపోరుకీ వీళ్ళందరికీ నేను ఆగ్నలిచ్చి పనిచేయించాలి. భయపెట్టాలి. ఆర్టుకి సర్వీసు చేయించాలి ఒరిబాబోయ్ నావల్ల కాదు. చచ్చినా ఒప్పుకోను. నాకళ్ళు తిరిగి పోతున్నాయి బాబోయ్ అన్నాడు.

అని కళ్ళు తెరిచేసరికి ఎదురుగా గేటుమీద 80 అడుగుల ఎత్తున నిలబడ్డ హీరోయిను బొమ్మ కొట్ అఫ్ ఫోకస్ లో కొళ్ళీ మసకబారి మళ్ళీ మెల్లిగా రూపుదేలింది. కళామతల్లి రాజుకి కనిపించింది:

ఆమె [illegible]

కుంది ‘పుల్లప్రాశి’లు పొదిగిన కిరీటం ధరించింది. రెండుచేతుల్లో రెండుగిన్నెలున్నాయి ఒక దానిమీద కళ అని రాసిఉంది! రెండో దానిమీద బాక్సాఫీస్ అని ఉంది! వాళ్ళ ఖిల్యాల పరిమాణంలో (అప్ప తెలుగులో లిలిపుట్ లనమాట) ఉన్న మనుషులు గిన్నెల చుట్టూ సందడిగా తిరుగుతున్నారు. కొందరు కళ ఉన్న గిన్నె వేపు మరికొందరు బాక్సాఫీసు పాత్ర వేపూ వెళుతున్నారు. కొందరు కళవేపు పోతున్న వారిని బాక్సాఫీసు పగాలతో వెనక్కి లాగుతున్నారు. కొందరు తొందరలో ఎవరికాలో తగిలి మూర్ఛపడుతున్నారు. బండలాపడి ఉన్న కొందరు ఎవరుకాలో తగిలి తిగునలేచి పరిగెడుతున్నారు. నవ్వుతున్నారు నవ్వుకుంటున్నారు. ఏడుస్తున్నారు. ఏడ్చుకొంటున్నారు. కొందరు పొట్టివాళ్ళు పొడుగువాళ్ళ మీదకి పొట్టివాళ్ళ నిచ్చెనలు వేసి ఎక్కుతున్నారు. కొందరు పొట్టివాళ్ళు పొడుగు వటికున్నారు వాళ్ళనిచూసి ఎవరో చప్పట్లు కొడుతున్నారు. వాళ్ళని ఎవరో వెక్కిరిస్తున్నారు. కొందరు అటువాళ్ళని ఇటు లాగుతున్నారు. పునాదులు లేని ఒక తెల్లగోడమీది గోలుసుల బొమ్మలు ఆడబోయిన బొమ్మల్ని చిటుకు చిటుకు కుడుతున్నాయి. కొన్నిటిని ముద్దెటుకుంటున్నాయి. కొన్నిటికి హైపోడెర్మిక్ సిరంజ్ షాట్ లు ఇచ్చి మత్తెక్కిస్తున్నాయి. బొలెడుజనం ఆ గోడకేసిచూసి నవ్వుతున్నారు. వెక్కిరిస్తున్నారు కొందరు అందుమీదకి ఎగబాక జూస్తున్నారు. కొందరు జారిపోతున్నారు. అందు కెవరో ఏడుస్తున్నారు. వాళ్ళ కెవరో రూపాయికి రాయికి ఓదారుస్తున్నారు ఈరహాస్యాన్నెవరో అరుస్తున్నారు. వాళ్ళకెవరో కరుస్తున్నారు. ఎవరో కొందరికి నళ్ళు మూస్తున్నారు. ఇంకొందరి కళ్ళు మూస్తున్నారు. జీవితం ఆక్సిడెజ్ కావడానికి ఇంధనమైన ధనం మాహాత్మ్యాన్ని తెలిపే ఉద్గ్రంథం పెక్కుబుక్కును శ్రద్ధగా చదువుకుంటున్న ఒక సినిమాక్క ద్రౌపది దరిచేరిన ఒక దుశ్శాసనుడు పైట దిగలాగేస్తున్నాడు; మరో చండశాసనుడు అదివల్ల కాదని ఎగలాగుతున్నాడు. ఆవిడ ఇదేం పట్టించుకోకుండా బుద్ధిగా బుక్కు చదువుకుంటోంది...

ఈ సమ్మోహనకరమైన మనోహరమైన బీభత్సమైన భయంకరమైన చలచ్చిత్ర విశ్వరూపం చూసి దిగ్భ్రమచెంది, రెండుచేతులు పైకెత్తి నమస్కారంపెట్టి మైకం కమ్మి పడిపోతున్న రాజుని. రాయుడు పట్టుకున్నాడు. అసన్ని వేదానికి మంద్రస్వరంలో వ్యాఖ్యానించాడు రాయుడు.

“రాజా! అదే జనుల పాలిట ఆకర్షణ, వికర్షణ, ఆనందదాయిని, అనారోగ్యకారిణి, జీవనప్రదాయిని, కళావని, రసధుని, ప్రా

కని, వాకని, కని, అని, ఘని అయినచలనచిత్ర పరిశ్రమ విచిత్ర చిత్రం. దర్శించి తరించు. ఓ రాజా! ప్రపంచంలో అన్ని రంగాలలో ఉన్న చైతన్యం యావత్తు ఇక్కడ పుంజీభవించింది జీవననాడి ఇక్కడ ఉధృతంగా స్పందిస్తుంది. ఇది బొత్తిగా కళ కాదు. ఉత్తి డబ్బు కాదు. జీవితం.. దానికి చెల్లియం అద్దం... పెద్ద అబద్ధం. గొప్ప నిజం. లక్షపొరలు కమ్మిన నిజం. లక్షరూపాలు ధరించగల జీవనఖనిజం. వెలుగూనీడ, నిజం అబద్ధం, దురాశానిరాశ, డబ్బూ కళా, సోలో డ్యూయెట్, దురాశ నిరాశ, లాంగ్ షాట్ క్లోజప్, ఖుర్రా గర్రా, కామెడీ ట్రాజెడీ, ఫేడిన్ ఫేడవుట్, శాంతం కోపం, కృతజ్ఞత-కృతఘ్నత, స్తుతీ నింద, కుడి ఎడమ, ఎక్జయట్ మెంటు, సెక్జయట్ మెంటు, ప్రేమ ద్వేషం, నీతి జాతి, అచ్చులూ హల్లులూ 'అలా' 'వలా' ఇలా ఇలాకళా తలా తిలా అన్నీ ఉంటాయి. శ్రీనివాసులూ శ్రీనివాసరావులూ స్క్రీనివాస మూర్తులూ ఇంకా, అనేక రకాల కచట తపలూ ఉంటారు. భూలోకంమీద మజిలీ కొచ్చిన మానవుడు ఈ చాయలకొస్తే మిగతా స్థలాలలో కన్న ఎక్కువ అవతారాలెత్తుతాడు. కష్టసుఖాలతో, గుణావగుణాలతో సంఘర్షణపడి అతడి హృదయం సాన పట్టిన వజ్రం అవుతుంది. మనసు పక్వం అవుతుంది. జీవితం ఆరముగుతుంది. ఇక్కడే జీవనరాగసుధ రుచి తెలుస్తుంది, జీవనరాగం కనిపిస్తుంది, వినిపిస్తుంది. అనుభవానికి దొరుకుతుంది. మందగించిన చైతన్యానికి చైతన్యం అబ్బుతుంది. ఓ రాజా! ఇక భయపడకు. లే ముందడుగు వేసి మందిలోకి రా... ఇంకో నిమిషం తరవాత వదిలి పొమ్మన్నా పోవు. నీలో భయం బయటపడడానికి భయపడుతుంది. సిగ్గు సిగ్గుపడుతుంది. ప్రతిపనికీ నువ్వు పనికిరావని సణ్గాయి నొక్కులు నొక్కే నీలోని సంకోచం సంకోచం చెందుతుంది. నీ ఆత్మవిశ్వాసం కాలరెత్తుకు బయటకొస్తుంది. ఈ తెర వేలుపులస్వర్గసీమలో ప్రవేశించడానికి మార్గంలో వాతావరణం ఎలాటిదో దాని ప్రభావం ఏమిటో తెలుసుకోడానికి నన్ను మ్యుట్నీకుగా వాడుకో. వావిన కాలేరా. షార్క్ స్కిన్ చొక్కా గాబర్డిన్ లాగూ, రిస్టువాచీ, ఉంగరం సర్దుకో. అవే ఈ వాతావరణం నీకు హాని చెయ్యకుండా రక్షించే కవచకుండలాలు. జేబులో పర్స్ నీకు షాకు ఎబ్సార్బర్, శే. కాలరెత్తుకో, మొహాన టెక్కు తగిలించుకుని టెక్కుంగా ఎగరేయ్ చిన్నవాళ్ళు ఎదురైతే వంగు చెయ్యి. పెద్దలయితే తగిపోయి స్నేహం నటించు. పద: రాజా నీకు జయము గాక... వెదిబె గేటులో గూర్ఖావాడి దగ్గర జంకకేం?" అంటూ ముందడుగు వేశాడు రాయడు.

పదినిముషాలలో ఇహలోకాన్ని మర్చిపోయాడు రాజా. ఇంకా సినిమా ఆరంభం కానందువల్ల పెందరాళే వచ్చిన పెద్దలంతా మేడమీద వరండాలో తిరుగుతున్నారు. చిరునవ్వు, సానుభూతి. గర్వం, కృతజ్ఞత, ప్రేమ పరాకు, చిరాకూ పెదిమలమీద, కళ్ళ క్రింది గీతలమీద, ముక్కుపుటాలమీద, మెడమీద, కళ్ళలోను, కను రెప్పలమీద, భ్రుకుటిమీదా తగిలించుకుని, ఒళ్ళంతా కళ్లున్న దేవరాజారావుల మల్లె తిరుగుతున్నారు జనం. అర్ధనారీశ్వరుడి వేషం కట్టే భాగవతుడిముఖాన తెరలాగే వీళ్ళూ సందర్భోచితంగా భావప్రకటన చేస్తున్నపుడు అన్యభావాలను దాచెయ్యడానికని దేవతావస్త్రాలతో నేసిన పేలి తెరలపొరలువిద్దంగా ఉంచుకున్నారు. జీవిత నాటకంలో మహానటులను ఎన్నిక చేసి సన్మానం చెయ్యాలనుకునే వాడిపని అసాధ్యం అనిపించేటంత మెలకువతో - క్షణంలో సగంలో మోస్తరు మార్చుకల కెలడోస్కోప్ లో గాజు పూసల చైతన్యంతో హావభావాలను ఆవిష్కరిస్తున్నారు. ఆచ్ఛాదిస్తున్నారు. తెరలుమరీ పల్చన అనిపించినపుడు కొన్ని భావాలను దాచడానికి భాషను ఉపయోగిస్తున్నారు. కొందరు అతిశయోక్తులలాంటివస్త్రాలు ధరించారు. కొందరు వంది మాగధులను తొడుక్కున్నారు. కొందరు వినయ్రమతిని వలెవాటు వేసుకున్నారు నాకసలు గర్వం లేదన్న గర్వం కొద్దీ. కొందరు బనీనుతొడుక్కు వచ్చే సివాటిచుట్టూరా "ఇక్కడ చొక్కా ఉండాలి నిజానికి" అని సూచించే లైన్ స్కెచ్ తొడుక్కున్నారు.

అందులో ఈదుకుపోతూ ఉండగా రాజు హఠాత్తుగా తన భుజం జాసుకుని 'ఇదేమిటిదీ' అని, అంతలోనే 'అరే! ఎగిరిపోయిందే' అని ఆశ్చర్యపోయాడు.

"అవి చూపులు. అంతేలే. తూనీగల్లాంటివి. పూలవనంలో తుమ్మెదలాంటివి. బొమ్మల కొట్టులో పిల్లాడిలాంటివి. చీరలదుకాణంలో ఆడదానివంటివి. వందసినిమా ఛాయాన్నల మధ్య వర్ధమాన నటుడివంటివి. అవి ఎక్కడా నిలవలేవు" అన్నాడురాయుడు మెల్లిగా నవ్వుతూ.

'చూడు రాజా చూడు. చూసి నేర్చుకో. రంగులు కలపడం, మార్పుచేయం నేర్చుకో. పసుపుమీద నీలంవేస్తే ఆకుపచ్చ. నిజంమీద అబద్ధం చరిస్తే కల్పన అవుతుంది. అదుగో ఆయన చూడు. ఆయనకి మన వెనకాయన అంటే మంట. అయినా నవ్వుతున్నాడు..థ కీనో. అనూయ మీద ప్రేమ అలికితే బిజినెస్...విను... ఈ పాతాయన ఆ కొత్తాయినని మెచ్చుకుంటున్నాడు. బాధకి చాలీచాలని శివిని కప్పితే దైన్యం. ఎదటివాడి దైన్యంమీద హేళన ఒంపితే హైన్యం. విషాదంమీద చిరునవ్వు తెరవేస్తే కరుణ.

"విను...రాజా విను...కబుర్లు వి

హలో సార్! మీ ట్యూనుని...గారుకొట్టేసి వాడేసుకుంటున్నారు కేసు పెట్టరాదూ... ఈన కేసుపెటి రచ్చకెక్కిస్తే బొంబాయి వాడూ, వాడు కేసువేస్తే హాలీవుడ్ వాడూ కేసులు వేసెయ్యరూ?...

ఆయన ఒక పల్లవి కడితే అది పది పిల్లల్ని పెడుతుంది. హలో. నమస్తే సార్ మీ మాటే. మీ పల్లవి మోతగా ఉందనీ...నమస్కారమండోయ్ కులాసా? హి...హి... చూశాదు...కుడ్డవి...నమ వే!...మీమాటే! దయ లేదంటున్నాను. మాడుకోజాల్నుంచి మిమ్మల్ని చూడాలని...హలో! కులా.."

రాయుడికి తెలిసినాయన కనిపించాడు. హలో అన్నాడు రాయుడు.

"ఏం బ్రదర్?" అన్నాడు రాయుడి నేస్తం ఇతనివంక చూడబోయి. కాని ఆ చూపు చూస్తూ వుండగానే రాయుడు భుజం మీంచి ఎగిరి, వెనకాల వున్న ఇంకో పెద్దాయన కళ్ళమీద వాలింది. రాయుడు తన నేస్తం కోసం చెయి జాచి ముందుకు వెళ్ళబోయాడు. నేస్తం నేరుగా వచ్చి ఇతన్ని ఢీకొని, సారీ అని, వెనకాయన దగ్గిరకి వెళ్ళబోయి, అంతలోకే ఆయన ఇంకెవరివేపో చూస్తూ హిప్నాటైజ్ అయి ఎటో పోతున్నందువల్ల వెనక్కి తిరిగి రాయుణ్ణి పలకరించబోయి, మానేసి, ఎవరో తారని చూసి నమస్కారం విసిరి, అది గమ్యస్థానం చేరకుండా మధ్యలో కింద పడినందువల్ల దాన్ని తీసుకు దులిపి ఇంకోటో విసిరి.........

* * *

రాజాగారూ మనం లోపలికి పోదాం పదండి సీట్లుండవు అన్నాడు రాయుడు.

"హలో రాజా" అంటూ ఎవరో అడ్డుపడ్డారు.

అతడు నరహోలరాజా శాల్యసేన్ని హితుడూ మానసామా తిథి మొదలైన ఆరు నాటకాల రచయితా అయిన రత్నం!

ఇద్దరూ గబగబా ఆశ్చర్యపోయాక రత్నం తనసంగతి టూకీగా చెప్పాడు.

రాజా విస్మయపోయాక అంతనికం [?] లేదు. పైగా రాజా వాళ్ళబామ్మ మంచం పట్టి చిక్కి సగమైపోయిందీ. ఉత్తరం రాయడానికి ఎడ్రసు తెలీదు. అందుకని రత్నం తిన్నగా మద్రాసు వచ్చేశాడు. టిక్కెట్టు తనొక్కడికే కొన్నా, అదృష్టం ఎలాగో అతనికూడా వచ్చేసింది. అవిడసిఫార్సువల్ల, రాజాని వెతకడంలో రత్నం కలుసుకున్న కొందరు తమిళ సినిమావాళ్ళు అతని ఆరు నాటకాలూ కొనేసి డబ్బులిచ్చారు.

(54-పేజీ చూడండి)

## ★ విక్రమార్కుడి మార్కు సింహాసనం ★

(23-వ పేజీ తరువాయి)

అన్నీ డబుల్ వర్షను పిక్చర్లే. తను ఇలా దారుణంగా గొప్పవాడై పోతూ ఉండగా నిన్న రాత్రి తన ప్రొడ్యూసర్లు తనకి సుబ్బన్నని పరిచయం చేశారు. తను మామూలుగానే వరహాలరాజు సంగతి అడిగేసరికి "వాడు తెలుసు. వెధవ. మోసగాడు ఇప్పుడే వెళ్ళగొట్టాం" అన్నాడు సుబ్బన్నగారు. పోరినీ! మూడు లక్షల రూపాయల ఆస్తిపరుడికి ఎంత అవమానం జరిగిందీఅన్నాడు తను అంతే ఆమాటతో సుబ్బన్నగారు మూర్ఛపోయారు. పొద్దున్న లేచిందగ్గిరనించీ వెతుకుతున్నారు. ఇందాకనే వాళ్ళమ్మాయి వరసు, రాజుకు హానిజరగదని ఒట్టు పెట్టించుకు చెప్పింది—ఇలా రాజా రాయకుపారగన్‌లో ప్రెస్టేకళ్ళాసు అని. అందరూపరిగెత్తుకొచ్చారు అదీ కథ. ఇదిగో సుబ్బన్నగారు.

రాజు పక్కకితిరిగి చూశాడు. సుబ్బన్నగారు కటుకూ కటుకూ వాలిక్కరిచేసుకుంటున్నాడు.

"నిన్ను అలా చేసినందుకు పశ్చాత్తాపం. ఒద్దన్నా మానటంలేదు వాలిక కరుచుకోడం" అన్నాడు సుబ్బన్నగారి వంది మాగధులు. అని సుబ్బన్న జెబ్బ పట్టుకున్నాడు లేపోతే ఆయన భోరున ఏడిచి రాజుకాళ్ళమీద పడపోయేవాడే.

* * *

అందరూ లోపలకూర్చున్నాక సుబ్బన్నగారు తుమాపణ చెప్తున్నారు. "వెంటనే పిక్చరుతీదాం. అలుడా నువ్వేం చేస్తావు చెప్పు. హీరో వేస్తావా? నాగేశ్వర్రావుకి బొమ్మ ఇస్తావా. పోనీ రాస్తావా? వచ్చకపోతే సముద్రాల సీనియర్ని ఎంకరేజ్ చేదాం. డెరెక్షను చేస్తావా? వదంటే కె. వి. ని పెకి తెద్దాం. కమాన్ చెప్పు" అన్నాడు ఉత్సాహంగా.

"నేను పిక్చరు తియ్యనండి. మావూరు పోతా" అన్నాడు రాజు వాళ్ళ బొమ్మని తలుచుకుని.

సుబ్బనగారు కొయ్యబారి నేరుకుని "ఛంపేవు అలుడా! పిక్చరు తీసి తీరాలి నీలాంటి యువ రకం కావాలి ఫిల్ముకి. నేనప్పుడే నీ ఆసరా చూసుకుని మన కంపెనీకి డిస్ట్రిబ్యూషన్ మాట్లాడేశా. అప్పుడే ఫస్టు ఇనిస్టాలు మెంటు డబ్బు తీసుకుని కొత్త కారుకి ఎడ్వాన్సు కట్టాను. ఇపుడు నువ్వు మతాబా కాల్చేస్తే చచ్చానే. ఆడబ్బంతా మళ్ళీ ఎక్కడ తెను—" అన్నాడు.

రాజు ఆలోచించి, చివరకి సరే అన్నాడు. కాని, స్టోరీ మా రత్నంచేత రాయించాలి అన్నాడు.

"సారీ గురో నాకు టైము లేదు. నేను తర్టీన్ ఫిలింస్‌కి రాస్తున్నాను. జూన్ 1968 దాకా ఆగితేనీకురాస్తాను"అన్నాడురత్నం.

"కటు అయిదూ ప్లస్ పద హైదు. రెండోఅంకె బ్లాకు" అన్నాడు అతని తాలూకు వంది మాగధరావు.

"ఓరి బాబోయ్! చూస్తుఉండగా ఎంత వాడి వయ్యావు."

"నువు చూశేదుగా" అన్నాడు రత్నం బ్రిలియంట్‌గా.

"నా కన్న వెనక—"

"—వచ్చిన కొమ్ములు వాడి" అన్నాడు రత్నం మరీ బ్రిలియంట్‌గా.

"[illegible]" అన్నాడు వంది మాగధులు ఆనందం పట్టలేక.

* * *

ప్రదర్శనం ఆరంభమైంది. సుబ్బన్న, రాజు చెవిలో, ప్రొడక్షన్ ప్రోగ్రాం అంతా ఏకరువు పెడుతున్నాడు.

రెండో రీలులోనే హీరో వచ్చాడు "నా హృదయాన్ని నీకు—" అన్నాడు క్లోజప్‌లో.

"అర్పిస్తున్నాను" అన్నాడు మిడ్ షాట్‌లో. ఎటొచ్చీ ఈ రెండో షాట్ ఉన్న ఫ్రేములో అతనిబొమ్మ కనిపించలేదు. అతను ఉండవలసినంత మేరా వలగా ఖాళీగా ఉంది. మిగతా భాగంనిండా హీరోయిను ఉంది. ఆ తరవాతకూడా హీరోబొమ్మ కనిపించటంలేదు. అతను ఉండే మేర ఖాళీగానే ఉంటోంది.

అదేమిటి అన్నాడు రాజు.

"హీరో, వరసగా ఇరవై కాల్‌షీట్లకు గైరు హాజరైపోయాడు. మిగతా వాళ్ళు వచ్చినందువల్ల హీరో చోటుని మాస్క్ చేసి ఫిలిం తీసేశారు" అన్నాడు ముందువరుసలో కూర్చున్న ఆ ఫిలిం ప్రొడ్యూసరు.

'ఇలా ఎన్ని రీలుంది' అన్నాడు రాజు.

"పన్నెండూ, అయితే నేం. డబుల్ కాల్‌షీట్లు పెటి రెండురోజుల్లో తీసి కలిపేస్తాం లెండి. రిలీజు అవతలెల్లుండిగా ఆర్టిస్టు పెద్దవాడు. ఇట్టే నటించేస్తాడు." అన్నాడు ప్రొడ్యూసరు.

"ఆయిడియ" అన్నాడు రత్నం హఠాత్తుగా. "రాజా! మనవూళ్ళో ఓసారి ఇలాగే ఫిలిం వేస్తూఉంటే ఒక యాక్టరు ఊడిపోయాడు గురుతే? వాణ్ణి మనం మళ్ళీ ఆ ఖాళీలోకి ఎక్కించేశాం ... నువ్వు ఈ పిక్చరో ఖాళీ ఎంతుందో. అంతా ఉన్నావు గదా?"

'సెబాష్' అన్నాడు వందిమాగధులు.

"ఫొసాను అలుడా ప్రొడ్యూసరు గారికి అభ్యంతరం లేకపోతే ఈ ఖాళీలోకి నువ్వెక్కిపో. నేనూ మన డిస్ట్రిబ్యూటరూ, నిఖలగం అంతా కలిసి నిన్ను పెకితోసేస్తాం అందులో ఎక్కిపో" అన్నాడు.

ప్రొడ్యూసరు గారు రెడీయే అన్నారు.

"మరి పదమూడో రీలులోంచి పాతహీరో వస్తాడే. ఎలా కలుస్తుంది" అన్నాడు రాజు.

"దానికేం ఫరవాలేదు. నీకు ఎవడో ఋషి శాపం ఇచ్చి, నువ్వింకనించి ఫలానా హీరోలాగా కనిపించుగాక అని శాపం ఇస్తున్నట్టుగా ఓ రెండొందల అడుగుల ఫిలిం తీసి పన్నెండో రీలు చివర అతికేస్తె సరి!" అన్నాడు రత్నం.

"ఇసు మామూలుగా హీరోలు రెండేసి రోల్సు వేస్తే, మనవాంటో ఇద్దరు హీరోలు ఒకరోలే వేశారని పబ్లిసిటీ చెయ్యొచ్చు" అన్నాడు ప్రొడ్యూసరు.

ఇక నేం పదండండే పదండన్నారు. అంతాకలిసి తెరదగిర కెళ్ళారు.

[illegible]


పెరీరావారి

**షిమార్**

కుటుంబానికంతా ఉపయోగ పడు దగ్గు నివారిణి

**దగ్గులు, జలుబులు**

మరియు

**బ్రాంకైటీస్ బాధలను**

**మటుమాయము చేయును**

ఈ జబ్బులకే గాకుండా గొంతు, ఊపిరితిత్తులు, రొమ్ము జబ్బులకు అమోఘమైన వైద్యుల పట్టి నమ్మకపు సలహా ఈ దివ్య ఔషధమే.

Shemar TRADE MARK

విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లిమిటెడ్
ఔషధాల తయారీదారులు
మద్రాసు-7

కావలె దేశమంతటా స్టాకిస్టులు కావాలె

ఆగండి. వాన విగేస్తోంది. హీరో యిను గబుక్కున నువ్వె తరనొచ్చు" అన్నాడు రాజా.

తరవాత సీనులో తుఫాను. హీరో ఉండాల్సినచోటు బండకి అంటిపెట్టుకుని వణుకుతోంది. తెర ఉరిమింది. పిడుగు పడింది. భోరునవాన. హోరున గాలి.

"స్తిమితంగా ఉంది. ఎక్కుపో. గుడ్ లక్" అన్నాడు రత్నం.

రాజా బలగం అతన్ని పైకెత్తి హీరో కాళీలోకి తోసేసింది...

చేతులు దులుపుకుని అంతా మళ్లీ వచ్చి బాల్కనీలో తృప్తిగా కూర్చున్నారు.

తెరమీద హీరో కాళీలో రాజా సద్దుకుని ఝాంమని నటించేస్తున్నాడు.

"మనవాడు గట్టివాడే!" అన్నాడు రత్నం, అన్నాడు సుబ్బన్న, అన్నారు వాళ్ళిద్దరి వందిమాగధులిద్దరూ.

ప్రొడ్యూసరు, అవతలికి వెళ్ళి ఆనకంపెనీకి టెలిఫోను చేసి వచ్చాడు.

* * *

దూరంగా సినిమాపేటలోని ప్రొడక్షన్ ఆఫీసులో కునికిపాట్లు పడుతూ కూర్చున్న పబ్లిసిటీ అసిస్టెంటు, లేచిఅగలించి సిగరెట్టు ముట్టించి, ఫోనులో ప్రొడ్యూసరు ఇచ్చిన ఆజ్ఞ ప్రకారం, పత్రికలకు పంపడానికని కొత్త హీరో వరహాలరాజు గురించి పాంఫ్లెట్ తయారు చేయడం మొదలుపెట్టాడు.

"వెండి తెరకు ఎక్సెల్ ఫిలింస్ వారు సమర్పించు కొత్త హీరో......గారు (ఊరు...) చలన చిత్ర జగతి ప్రగతికే హీరో కాగలవాడు. ఈయన కవి రచయిత, గాయకుడు, సంగీత దర్శకుడు మొ॥. బహుశా హీరో పనే కాక, తీరిక వేళల్లో మిగతా కవి గాయకుడు, డైరెక్టరుల పాత్రలూ నిర్వహించవచ్చు. అసలు బాల్యము నుండీ ఈ నటయువ.కి.కి.కి., ఉగుపాలతో పెట్టిన విద్య

ఎక్సెల్ ఫిలింస్ వారి బ్రహ్మాండమైన తాజా పౌరాణిక జానపద చిత్రంలో...గారు సాంఘిక హీరోగా అత్యద్భుతమైన నటన ప్రదర్శిస్తున్నాడు. చిత్రం విడుదల అయి, ఎన్నిసన్మానాలు కాగానే వీరి నటన మహోత్తమంగా ఉన్నదని పలువురు ప్రశంసించ సంసిద్ధంగా ఉన్నారు.

...గారు యువద్భారత.కి.కాగల డనడానికి ఎంతో సందేహము లేదు... అని శ్రీయుత...గారు అన్నారు. శ్రీయుత ...గారు చాలా గొప్పవారని డా॥...గారూ కొందరు దొరలూ లోగడ చెప్పడం లోకవిదితమే. డా॥...గారూ కొందరు దొరలూ కూడా ఎంతో చాలా గొప్పవారని ఎక్సెల్ ఫిలింస్ వారి కొత్త...శ్రీ...గారు చాలా సారు అన్నారు:

శ్రీ...గారు నవ యువకులు. వీరు బాల్యము నుండే...... ★

(అయిపోయింది)


# కాల్గేట్‌కు నిదర్శనమున్నది!
# కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో

ఒకే ఒకసారి తోముకుంటే



## దంతక్షయానికి కారణమైన క్రిములను నూటికి 85 వంతులు అది తొలగిస్తుంది

— భుజించినవెంటనే కాల్గేట్‌తో దంతములను తోముకోవడంవల్ల దంతక్షయాన్ని ఎక్కువగా చాల మందికి అరికట్టును. దంతశాస్త్ర చరిత్రలో మరి ఏవి ఇట్టి గుణము యిచ్చినట్లు ప్రచురింప బడలేదు.



## దుర్గంధాన్ని ఆపుతుంది తక్షణమే

— 10 మంది మీద జరిపిన శాస్త్ర పరిశోధనలవలన అందులో 7 గురికి నోటి దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే పోగొట్టినట్లు రుజువైంది.




## ప్రజలందరికి హితమైనది

— దేశమందంతటా విరివిగా వాడ బడుచున్న ముఖ్యమైన టూత్ పేస్టులలో కాల్గేట్ మార్కు గలవే ఎక్కువ హితవుగానుండి ప్రజాదరణ పొందుచున్నట్లు తెలుస్తున్నది.

కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటిని చేస్తుంది! దంతములను పరిశుభ్రము చేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంత క్షయాన్ని నిరోధిస్తుంది!

ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్న టూత్ పేస్టు.




ఎకానమి సైజు కొనండి— అదా చేసుకోండి.

సత్ఫలితాలకు కాల్గేట్ టూత్ బ్రష్‌నే ఎల్లప్పుడూ వాడండి

DCG/37